

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI



ఆదివారం | 28-4-2024 | పేజీలు: 18 + 28 పేజీల ఆదివారం అనుబంధం | వెల (Price) : Rs. 8.00 | సంపుటి (Volume) : 65 సంచిక (Issue) : 12 | విజయవాడ సిటీ**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంతరుతువు, చైత్రమాసం, బహుళపక్షం, తిథి: చవితి ఉ. 8.22 తదుపరి పంచమి; నక్షత్రం: మూల తె. 4.49 తదుపరి పూర్వాషాఢ; వర్జ్యం: మ. 12.35-2.12, తె. 3.11-4.49; దుర్ముహూర్తం: సా. 4.50-5.40; అమృతఘడియలు: రా. 10.19-11.56; రాహుకాలం: సా. 4.30-6.00, సూర్యోదయం: 5.54; సూర్యాస్తమయం: 6.30

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru





మన బాణం.. బంగారం

హ్యాట్రిక్ స్వర్ణాలతో జ్యోతి సురేఖ రికార్డు

భారత్ ఖాతాలో ఐదు పతకాలు | ఆర్చరీ వరల్డ్ కప్ స్టేజ్-1

షాంఘై: అంతర్జాతీయ స్థాయిలో పసిడి పతకాలు కొల్లగొట్టడం అలవాటుగా మార్చుకున్న తెలుగు ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ మరోసారి అదరహో అనిపించింది. వరల్డ్ కప్ స్టేజ్-1లో ఏకంగా మూడు స్వర్ణాలు సాధించి కాంపౌండ్ ఆర్చరీలో తనకు ఎదురు లేదని నిరూపించింది. ఈ విజయవాడ ఆర్చర్ వ్యక్తిగత, టీమ్, మిక్స్‌డ్ విభాగాల్లో విజేతగా నిలిచి అరుదైన పసిడి పతకాల హ్యాట్రిక్ నమోదు చేసింది. ఇక..కాంపౌండ్ ఆర్చరీలో భారత జట్లు మొత్తంగా ఐదు పతకాలు అందుకున్నాయి. కాంపౌండ్ విభాగంలో భారత్ తన ఆధిపత్యాన్ని చాటుతూ మహిళలు, పురుషులు, మిక్స్‌డ్ టీమ్ విభాగాల్లో పసిడి పతకాలను క్లీన్‌స్వీప్ చేసింది. ఇందులో రెండింటిలో జ్యోతి సురేఖ పాత్ర ఉండడం విశేషం. శనివారం తొలుత జరిగిన మహిళల కాంపౌండ్ టీమ్ విభాగంలో జ్యోతి సురేఖ, అదితీ స్వామి, పర్నీత్ కౌర్‌తో కూడిన భారత త్రయం 236-225తో మర్సిల్లా, ఇరినీ, ఎలీసాతో కూడిన ఇటలీ జట్టును ఓడించి స్వర్ణం కైవసం చేసుకుంది. అనంతరం మిక్స్‌డ్ ఫైనల్లో అభిషేక్ వర్మ జతగా జ్యోతి సురేఖ 158-157తో లిసెల్, రోబిన్ (ఎస్తోనియా) ద్వయాన్ని ఓడించి రెండో పసిడి పతకాన్ని ఖాతాలో వేసుకుంది.

వ్యక్తిగత విభాగంతో హ్యాట్రిక్: మహిళల వ్యక్తిగత విభాగం ఫైనల్లో వరల్డ్ నెం.2 జోతి సురేఖ, టాప్‌సీడ్ ఆండ్రియా బెకెరా (మెక్సికో) నువ్వా నేనా అనేలా తలపడ్డారు. ఫలితంగా 146-146తో స్కోరు సమమై పోరు షూటాఫ్‌కు దారి తీసింది. అందులోనూ ఇద్దరు 9-9 పాయింట్లతో నిలిచారు. కానీ జ్యోతి బాణం ఇన్నర్ రింగ్‌కు దగ్గరగా ఉండడంతో స్వర్ణ పతకాన్ని ఆమెకు ప్రకటించారు. దాంతో 27ఏళ్ల సురేఖ వరల్డ్ కప్‌లో హ్యాట్రిక్ పసిడి పతకాలు నెగ్గిన రెండో భారత ఆర్చర్‌గా రికార్డులకెక్కింది. 2021లో వరల్డ్ కప్ స్టేజ్-3లో దీపికా కుమారి ఈ ఫీట్ సాధించింది. నిరుడు ఆసియా క్రీడల్లోనూ సురేఖ 3 స్వర్ణాలు గెలిచిన సంగతి తెలిసిందే. పురుషుల టీమ్ కేటగిరీలో అభిషేక్, ప్రియాన్ష్, ప్రథమేష్‌తో కూడిన భారత బృందం 238-231తో నెదర్లాండ్స్‌ను ఓడించి స్వర్ణం చేజిక్కించుకుంది. పురుషుల వ్యక్తిగత విభాగంలో ప్రియాన్ష్ రజత పతకం నెగ్గాడు.

అయినా.. గుర్తింపేదీ!

- ప్రోత్సాహకాలు ఎందుకు ఇవ్వలేదో వారికే తెలియాలి
- ఆ రెండు ఘనతలు అందుకుంటా

ఆంధ్రజ్యోతితో జ్యోతి సురేఖ

ఆర్చరీ ప్రపంచ కప్ కాంపౌండ్ విభాగంలో వరుస పతకాలతో రికార్డుల దుమ్ము దులుపుతున్న జ్యోతి సురేఖ తాను సాధించాల్సిన ఘనతలు ఇంకా రెండున్నాయి అంటోంది. వాటిని త్వరలోనే అందుకుంటానంటున్న ఈ తెలుగమ్మాయి.. ఇప్పటికీ తన ప్రతిభకు తగినంత గుర్తింపు దక్కలేదని బాధపడుతోంది. ఆ మధ్య అత్యున్నత క్రీడా పురస్కారం ఖేల్‌రత్నకు తనను ఎంపిక చేయకపోవడమే ఇందుకు నిదర్శనమని అంటోంది. ఇవే కాదు.. క్రీడా ప్రోత్సాహకాల విషయంలోనూ తనకు వివక్ష ఎదురవుతోందంటున్న జ్యోతి సురేఖతో ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ.

ఒకేరోజు మూడు స్వర్ణాలు సాధించడం ఎలా అనిపిస్తోంది?

నా 18 ఏళ్ల ఆర్చరీ కెరీర్‌లో ఒకే వరల్డ్‌కప్‌లో ఒకేరోజు మూడు స్వర్ణాలు అందుకోవడం నాకిదే తొలిసారి. భారత్ తరఫున కాంపౌండ్ ఆర్చరీలో ఈ ఘనత సాధించిన తొలి ఆర్చర్‌ను నేనే అని తెలిశాక మరింత ఆనందంగా అనిపించింది. గతంలో ఆసియా క్రీడల్లోనూ మూడు స్వర్ణాలు గెలిచా. ఇక.. నేను సాధించాల్సిన ఘనతలు రెండున్నాయి. ఒకటి ప్రపంచంలోని టాప్-8 ఆర్చర్లు పోటీపడే వరల్డ్‌కప్ ఫైనల్స్‌లో విజేతగా నిలవడం.. రెండోది వరల్డ్ నెంబర్ వన్ కిరీటం అందుకోవడం. ఈ రెండు త్వరలో సాధిస్తానన్న విశ్వాసముంది.

వరల్డ్‌కప్‌నకు ఎలా సన్నద్ధమయ్యావు?

వరల్డ్‌కప్ ట్రయల్స్ ముందు, జనవరిలో అమ్మ (దుర్గ)కు మేజర్ శస్త్ర చికిత్స అయింది. ఆ సమయంలో నాన్న (సురేంద్ర), నేను చాలా ఆందోళన చెందాం. అమ్మ ప్రస్తుతం కోలుకుంటోంది. ఈ సంఘటన నుంచి తేరుకొని, వరల్డ్‌కప్‌కు సన్నద్ధమవడం కెరీర్‌లోనే నేను ఎదుర్కొన్న క్లిష్టమైన దశ. నేను ఈ వరల్డ్‌కప్‌లో మూడు స్వర్ణాలు సాధించానని తెలియడంతో అమ్మ ఆనందానికి అవధులు లేవు.

క్రీడా పురస్కారం ఖేల్‌రత్న రాకపోవడానికి కారణాలేంటి?



గత ఏడాది సాధించిన పతకాలు చూసి ఈసారి ఖేల్‌రత్న పురస్కారం వస్తుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నా. కానీ, రాకపోయే సరికి చాలా వేదనకు గురయ్యా. ఎందుకిలా జరిగిందో అర్థం కాలేదు. తెర వెనుక ప్రయత్నాలు చేయడం మా కుటుంబానికి తెలియదు. అయినా పురస్కారాలనేవి ప్రతిభకు గీటు రాయి కాదు. మన కష్టానికి ఒక గుర్తింపు మాత్రమే అని తెలుసుకొని, ఆ బాధ నుంచి బయటపడ్డా. ఈసారైనా ప్రభుత్వం నా కష్టాన్ని, నా విజయాలను గుర్తించి ఇస్తే సంతోషం.

ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం ఎలా ఉంది?

ప్రభుత్వ ప్రోత్సాహం, సహకారంపై ఆధారపడి నేను ఈ ప్రయాణం ప్రారంభించలేదు. ప్రపంచ ఆర్చరీలో దేశానికి ఒక గుర్తింపు తీసుకురావాలి, ఆర్చరీ చరిత్రలో నా కంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించాలనే లక్ష్యంతో కష్టపడుతున్నా. నా సీనియర్లు, సమకాలిన క్రీడాకారులకు తెలుగు రాష్ట్రాల్లో ఇంటి స్థలాలు, నగదు ప్రోత్సాహకాలు జీఓలతో సంబంధం లేకుండా ఇచ్చారు. నా దగ్గరకు వచ్చేసరికి పాలసీ ప్రకారం ఇస్తామంటారు. ఒక్క నా విషయంలోనే ఇలా ఎందుకు వ్యవహరిస్తారో వారికే తెలియాలి. దీనిపై ఇంకా లోతుగా మాట్లాడితే వివాదమవుతుందేమో!

(ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి-హైదరాబాద్)

ఫ్రేజర్ ధనాధన్

ప్లేఆఫ్స్ రేసులో ఢిల్లీ ● పోరాడి ఓడిన ముంబై ● తిలక్, డేవిడ్ పోరాటం వృథా



జేక్ ఫ్రేజర్ (27 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్స్‌లతో 84)

న్యూఢిల్లీ: ఆఖరి ఓవర్ వరకూ ఉత్కంఠగా సాగిన మరో హైస్కోరింగ్ మ్యాచ్‌లో గట్టెక్కిన ఢిల్లీ క్యాపిటల్స్.. ఐపీఎల్‌లో నాకౌట్ అవకాశాలను సజీవంగా ఉంచుకొంది. 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' జేక్ ఫ్రేజర్ (27 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్స్‌లతో 84) సుడిగాలి అర్ధ శతకంతో శనివారం జరిగిన పోరులో ఢిల్లీ 10 పరుగులతో ముంబై ఇండియన్స్‌పై గెలిచింది. తొలుత ఢిల్లీ 20 ఓవర్లలో 257/4 స్కోరు చేసింది. స్టబ్స్ (25 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 48 నాటౌట్), హోప్ (17 బంతుల్లో 5 సిక్సర్లతో 41), అభిషేక్ పోరెల్ (36) అదరగొట్టారు. ఛేదనలో ముంబై 247/9తో లీగ్‌లో తమ అత్యధిక స్కోరు చేసినా ఓటమి తప్పలేదు. తిలక్ వర్మ (32 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 63), హార్దిక్ పాండ్యా (24 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 46), టిమ్ డేవిడ్ (17 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లతో 37) పోరాడారు. రసిక్, ముకేశ్ చెరో 3 వికెట్లు తీశారు.

టాపార్డర్ విఫలం: భారీ ఛేదనలో రోహిత్ (8), ఇషాన్ (20), సూర్యకుమార్ (26) వికెట్లు చేజార్చుకొన్న ముంబై పవర్‌ప్లేలో 65/3తో నిలిచింది. ఈ దశలో తిలక్, కెప్టెన్ హార్దిక్ నాలుగో వికెట్‌కు 71 పరుగుల భాగస్వామ్యంతో జట్టును మ్యాచ్‌లో నిలిపారు. అయితే, 13వ ఓవర్‌లో పాండ్యా, నేహల్ (4)ను రసిక్ అవుట్ చేయడంతో.. ముంబై 140/5తో పీకల్లోతు కష్టాల్లో పడింది. కానీ, తిలక్, డేవిడ్ ఆరో వికెట్‌కు 29 బంతుల్లో 70 రన్స్ జోడించి మ్యాచ్‌పై ఆశలు రేపారు. చివరి 3 ఓవర్లలో విజయానికి 64 రన్స్ కావాలి. ఈ దశలో 18వ ఓవర్‌లో ముకేష్ బౌలింగ్‌లో డేవిడ్ 6,4,6తో చెలరేగినా.. వికెట్ల ముందు దొరికిపోయాడు. తర్వాత నబి (7) వెనుదిరిగాడు. చివరి ఓవర్‌లో గెలుపునకు 25 పరుగులు అవసరమవగా.. తొలి బంతికి తిలక్ రనౌటవడంతో ముంబైకి ఓటమి తప్పలేదు.

బాదుడే బాదుడు: ఓపెనర్ ఫ్రేజర్ విధ్వంసానికి తోడు డెత్ ఓవర్లలో స్టబ్స్ మెరుపులు మెరిపించడంతో.. ఐపీఎల్ చరిత్రలోనే ఢిల్లీ తమ భారీ స్కోరు చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ తొలి బంతి నుంచే విరుచుకుపడింది. ఉడ్ వేసిన మొదటి ఓవర్‌లో ఫ్రేజర్ 4,4,6,4తో 19 రన్స్ పిండుకొన్నాడు. తర్వాత బుమ్రా బౌలింగ్‌లో 4,6 బాదాడు. ఈ క్రమంలో 15 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకొన్న ఫ్రేజర్.. ఈ సీజన్‌లో తన ఫాస్టెస్ట్ ఫిఫ్టీ రికార్డును తానే అధిగమించాడు. మరో ఓపెనర్ అభిషేక్ రాణించడంతో.. పవర్‌ప్లే ముగిసేసరికి ఢిల్లీ 92/0తో పటిష్ఠ స్థితిలో నిలిచింది. కానీ, 8వ ఓవర్‌లో ఫ్రేజర్‌ను చావ్లా అవుట్ చేయడంతో తొలి వికెట్‌కు 114 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత అభిషేక్ వెనుదిరిగినా.. హోప్, పంత్ (19 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 29) రెండో వికెట్‌కు 53 రన్స్ జోడించారు. హోప్ స్థానంలో వచ్చిన స్టబ్స్ 18వ ఓవర్‌లో ఉడ్ బౌలింగ్‌లో 5 ఫోర్లు, సిక్స్‌తో 26 రన్స్ రాబట్టాడు. పంత్‌ను బుమ్రా అవుట్ చేసినా.. అక్షర్(11 నాటౌట్), స్టబ్స్ కలిసి స్కోరును 250 దాటించారు.



తిలక్ (32 బంతుల్లో 63)

నేటి మ్యాచ్‌లు

గుజరాత్ x బెంగళూరు	మ.3.30 గం. నుంచి
చెన్నై x హైదరాబాద్	రాత్రి 7.30 గం. నుంచి

పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ఫ.తే	పా	నె.రరే
రాజస్థాన్	9	8	1	0	16	0.694
కోల్‌కతా	8	5	3	0	10	0.972
హైదరాబాద్	8	5	3	0	10	0.577
లఖ్‌నవూ	9	5	4	0	10	0.059
ఢిల్లీ	10	5	5	0	10	-0.276
చెన్నై	8	4	4	0	8	0.415
గుజరాత్	9	4	5	0	8	-0.974
పంజాబ్	9	3	6	0	6	-0.187
ముంబై	9	3	6	0	6	-0.261
బెంగళూరు	9	2	7	0	4	-0.721

గమనిక: ఆ: ఆడినవి; గె: గెల్చినవి; ఓ: ఓడినవి; ఫ.తే: ఫలితం తేలనివి; పా: పాయింట్లు; నె.రరే: నెట్ రన్‌రేట్

స్కోరుబోర్డు

ఢిల్లీ: జేక్ ఫ్రేజర్ (సి) నబి (బి) చావ్లా 84, అభిషేక్ పోరెల్ (సి) ఇషాన్ (బి) నబి 36, హోప్ (సి) తిలక్ (బి) ఉడ్ 41, పంత్ (సి) రోహిత్ (బి) బుమ్రా 29, స్టబ్స్ (నాటౌట్) 48, అక్షర్ (నాటౌట్) 11; **ఎక్స్‌ట్రాలు: 8; మొత్తం: 20 ఓవర్లలో 257/4; వికెట్ల పతనం:** 1-114, 2-127, 3-180, 4-235; **బౌలింగ్:** ల్యూక్ ఉడ్ 4-0-68-1, బుమ్రా 4-0-35-1, తుషార 4-0-56-0, చావ్లా 4-0-36-1, హార్దిక్ 2-0-41-0, నబి 2-0-20-1.

ముంబై: ఇషాన్ (సి) అక్షర్ (బి) ముకేశ్ 20, రోహిత్ (సి) హోప్ (బి) ఖలీల్ 8, సూర్య (సి) విలియమ్స్ (బి) ఖలీల్ 26, తిలక్ (రనౌట్) 63, హార్దిక్ (సి) ముకేశ్ (బి) రసిక్ 46, నేహల్ (సి) పంత్ (బి) రసిక్ 4, డేవిడ్ (ఎల్బీ) ముకేశ్ 37, నబి (సి) హోప్ (బి) రసిక్ 7, చావ్లా (సి) హోప్ (బి) ముకేశ్ 10, ఉడ్ (నాటౌట్) 10; **ఎక్స్‌ట్రాలు: 17; మొత్తం: 20 ఓవర్లలో 247/9; వికెట్ల పతనం:** 1-35, 2-45, 3-65, 4-136, 5-140, 6-210, 7-223, 8-234, 9-247; **బౌలింగ్:** లిజాడ్ విలియమ్స్ 3-0-34-0, ఖలీల్ 4-0-45-2, ముకేష్ 4-0-59-3, కుల్దీప్ 3-0-47-0, అక్షర్ 2-0-24-0, రసిక్ 4-0-34-3.



రాజస్థాన్.. తగ్గేదేలె!

శాంసన్, జురెల్ అర్ధసెంచరీలు
లఖ్‌నవూపై విజయం

లఖ్‌నవూ: నిలకడైన ఆటతీరుతో ప్రత్యర్థులపై ఆధిపత్యం చాటుకుంటున్న రాజస్థాన్ రాయల్స్ ఖాతాలో వరుసగా నాలుగో విజయం. కెప్టెన్ సంజూ శాంసన్ (33 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సర్లతో 71 నాటౌట్), ధ్రువ్ జురెల్ (34 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 52 నాటౌట్) అజేయ అర్ధసెంచరీలతో శనివారం లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో నెగ్గింది. అలాగే 16 పాయింట్లతో తమ టాప్ స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకున్న రాయల్స్ దాదాపుగా ప్లేఆఫ్స్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా లఖ్‌నవూ 20 ఓవర్లలో 5 వికెట్లకు 196 పరుగులు చేసింది. రాహుల్ (76), దీపక్ హుడా (50) అర్ధసెంచరీలు సాధించారు. ఛేదనలో రాజస్థాన్ 19 ఓవర్లలో 3 వికెట్లకు 199 పరుగులు చేసి గెలిచింది. బట్లర్ (34), జైస్వాల్ (24) పర్వాలేదనిపించారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా శాంసన్ నిలిచాడు.

సెంచరీ భాగస్వామ్యంతో..: ఛేదనలో ఆర్ఆర్ ఓపెనర్లు జైస్వాల్, బట్లర్ తొలి వికెట్‌కు 60 పరుగులతో శుభారంభం అందించారు. వెంటవెంటనే ఈ ఇద్దరూ అవుటైనా కెప్టెన్ శాంసన్ అండగా నిలిచాడు. రియాగ్ (14) నిరాశపరిచినా ధ్రువ్ జురెల్ సహకరించాడు. నిలకడైన ఆటతీరుతో శాంసన్, జురెల్ బౌలర్లను ఒత్తిడిలోకి నెడుతూ బౌండరీలతో చెలరేగారు. 14వ ఓవర్‌లో జురెల్ 4,6,4,4తో 20 రన్స్ సమకూరాయి. అటు శాంసన్ చెలరేగి 18వ ఓవర్‌లో రెండు సిక్సర్లతో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఆ వెంటనే జురెల్ సైతం ఈ ఫీట్ సాధించాడు. ఇక 19వ ఓవర్‌లో 4,6 బాదిన శాంసన్ మ్యాచ్‌ను ముగించాడు.

రాహుల్ కెప్టెన్సీ ఇన్నింగ్స్: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ రాహుల్, దీపక్ హుడా మాత్రమే కీలకంగా నిలిచారు. అలాగే ఆఖరి మూడు ఓవర్లలో రాజస్థాన్ బౌలర్లు ప్రభావం చూపి 24 పరుగులే ఇచ్చి కట్టడి చేశారు. పేసర్ బౌల్ట్ ఎప్పటిలాగే తొలి ఓవర్‌లోనే డికాక్ (8) వికెట్‌తో షాకిచ్చాడు. ఇక స్టొయినిస్‌ను రెండో ఓవర్‌లోనే సందీప్ శర్మ డకౌట్ చేయడంతో లఖ్‌నవూ 11/2 స్కోరుతో తడబాటుకు లోనైంది. కానీ కెప్టెన్ రాహుల్, దీపక్ హుడా బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ఇద్దరూ ఓవర్‌కో బౌండరీ ఉండేలా ఆడారు. ఎనిమిదో ఓవర్‌లో రాహుల్ 6,6,4తో 21 రన్స్ రాబట్టాడు. ఇదే జోరుతో రాహుల్ 31 బంతుల్లో.. హుడా 30 బంతుల్లో అర్ధసెంచరీలు పూర్తి చేశారు. అయితే మూడో వికెట్‌కు 62 బంతుల్లోనే 115 పరుగులు జత చేరాక 13వ ఓవర్‌లో హుడాను అశ్విన్ అవుట్ చేశాడు. ఆ తర్వాత లఖ్‌నవూ ఆటతీరు కూడా గాడి తప్పింది. డెత్ ఓవర్లలో పరుగులు నెమ్మదించడంతో పాటు నికోలస్ పూరన్ (11), రాహుల్‌ల వికెట్లను కూడా కోల్పోయింది. దీంతో స్కోరు 200 దాటలేకపోయింది.

స్కోరుబోర్డు

లఖ్‌నవూ: డికాక్ (బి) బౌల్ట్ 8, రాహుల్ (సి) బౌల్ట్ (బి) అవేశ్ 76, స్టొయినిస్ (బి) సందీప్ 0, దీపక్ హుడా (సి) పావెల్ (బి) అశ్విన్ 50, పూరన్ (సి) బౌల్ట్ (బి) సందీప్ 11, బదోని (నాటౌట్) 18, క్రునాల్ (నాటౌట్) 15, **ఎక్స్‌ట్రాలు: 18; మొత్తం: 20 ఓవర్లలో 196/5; వికెట్ల పతనం:** 1-8, 2-11, 3-126, 4-150, 5-173; **బౌలింగ్:** బౌల్ట్ 4-0-41-1, సందీప్ 4-0-31-2, అవేశ్ 4-0-42-1, అశ్విన్ 4-0-39-1, చాహల్ 4-0-41-0.

రాజస్థాన్: జైస్వాల్ (సి) బిష్ణోయ్ (బి) స్టొయినిస్ 24, బట్లర్ (బి) యశ్ 34, శాంసన్ (నాటౌట్) 71, పరాగ్ (సి) బదోని (బి) అమిత్ 14, జురెల్ (నాటౌట్) 52, **ఎక్స్‌ట్రాలు: 4; మొత్తం: 19 ఓవర్లలో 199/3; వికెట్ల పతనం:** 1-60, 2-60, 3-78; **బౌలింగ్:** హెన్రీ 3-0-32-0, మొహిసిన్ 4-0-52-0, యశ్ ఠాకూర్ 4-0-50-1, స్టొయినిస్ 1-0-3-1, క్రునాల్ 4-0-24-0, అమిత్ మిశ్రా 2-0-20-1, రవి బిష్ణోయ్ 1-0-16-0.

ఫిడే మహిళల గ్రాండ్ ప్రీకి హంపి, హారిక, వైశాలి

న్యూఢిల్లీ: భారత మహిళల గ్రాండ్‌మాస్టర్స్ త్రయం కోనేరు హంపి, హారిక, ఆర్.వైశాలి ప్రతిష్ఠాత్మక ఫిడే మహిళల గ్రాండ్ ప్రీ (డబ్ల్యూజీపీ) సిరీస్‌లో చోటు దక్కించుకున్నారు. ఇటీవల క్యాండిడేట్స్ టోర్నీలో హంపి రెండో, వైశాలి నాలుగో స్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. 2024-25 డబ్ల్యూజీపీ ఎడిషన్ కోసం ఇప్పటికే 14 మంది క్రీడాకారిణులు అర్హత సాధించగా.. మరో ఆరుగురిని ఇతర టోర్నీల ద్వారా నామినేట్ చేస్తారు.

ఆరంభం అదిరె..

థామస్, ఉబెర్ కప్‌లో భారత జట్ల గెలుపు

చెంగ్డూ (చైనా): థామస్, ఉబెర్ కప్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత జట్లు శుభారంభం చేశాయి. పురుషుల థామస్ కప్ గ్రూప్ 'సి'లో..డిఫెండింగ్ చాంప్ భారత్ 4-1తో థాయ్‌లాండ్‌ను చిత్తు చేసింది. ఉబెర్ కప్ గ్రూప్ 'ఎ'లో భారత మహిళల జట్టు 4-1తో కెనడాను ఓడించింది. తొలుత అస్మిత 26-24, 24-22తో మిచెల్లీకి షాకివ్వగా, డబుల్స్‌లో ప్రియ/శ్రుతి 21-12, 21-10తో కాథరిన్/జెస్లిన్‌పై, ఇషారాణి 21-13, 21-12తో యు జాంగ్‌పై, అన్మోల్ 21-15, 21-11తో జాంగ్‌పై నెగ్గారు. రెండో డబుల్స్‌లో సిమ్రాన్/రితిక 19-21, 15-21తో జాకీ/క్రిస్టల్ చేతిలో ఓడారు. థాయ్‌లాండ్‌తో ఆరంభ మ్యాచ్‌లో ప్రణయ్ 20-22, 14-21తో వితిద్ చేతిలో ఓడాడు. కానీ డబుల్స్‌లో సాత్విక్/చిరాగ్ 21-19, 19-21, 21-12తో సుఖ్‌పన్/పక్కాపోన్‌పై, లక్ష్యసేన్ 21-12, 19-21, 21-16తో పనిచ్‌ఫోన్‌పై, అర్జున్/కపిల 21-19, 21-15తో పన్‌పనిచ్/సోథోన్‌పై, శ్రీకాంత్ 21-9, 21-5తో సరన్ జమ్‌శ్రీపై గెలిచారు.

ట్రయల్స్‌లో ఇషా టాప్

న్యూఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్ ట్రయల్స్ తొలి రెండు దశల్లో ఇషా సింగ్ అగ్రస్థానంలో నిలిచింది. శనివారం జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో ఇషా 244.9 స్కోరుతో అగ్రస్థానం లో నిలవగా, రిథమ్ రెండు, పాలక్ మూడు, మను భాకర్ ఐదో స్థానాలకు పరిమితమయ్యారు. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పురుషుల్లో దివ్యాన్ష్, మహిళల్లో ఎలెవెనిల్, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో అర్జున్ టాప్‌లో నిలిచారు.

బిజినెస్

ఆల్ ఇన్ వన్ బీమా పాలసీ

బీమా విస్తార్ పేరుతో త్వరలో విడుదల
వార్షిక ప్రీమియం రూ. 1,500!?

హైదరాబాద్: ఇకపై జీవిత, ఆరోగ్య, ప్రమాద, స్థిరాస్తి బీమా పథకాలను విడివిడిగా కొనుగోలు చేయాల్సిన బెడద తప్పనుంది. వీటన్నింటికీ కవరేజీ కల్పించే ఆల్ ఇన్ వన్ ఇన్సూరెన్స్ పాలసీ 'బీమా విస్తార్' త్వరలో అందుబాటులోకి రాబోతోంది. భారత బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ) ఇందుకు సంబంధించిన విధివిధానాలను ప్రకటించనుంది. ఈ పాలసీ ప్రీమియం, విధివిధానాలపై నిర్ణయం తీసుకునేందుకు ఈ శుక్రవారంతో ముగిసిన రెండు రోజుల మేథోమధన కార్యక్రమం బీమా మంథన్‌లో బీమా కంపెనీల సారథులు, ఐఆర్‌డీఏఐ అధికారుల మధ్య చర్చ జరిగింది. ఈ వ్యక్తిగత బీమా పథకం వార్షిక ప్రీమియంను అందరికీ అందుబాటులో ఉండేలా రూ.1,500 స్థాయిలో నిర్ణయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బీమా విస్తార్ పాలసీలో రూ.2 లక్షల చొప్పున జీవిత, వ్యక్తిగత ప్రమాద, ప్రాపర్టీ కవరేజీని ప్రతిపాదించినట్లు సమాచారం.

వైద్య చికిత్స విషయానికొస్తే, ఎలాంటి బిల్లులు, పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేకుండానే రోజుకు రూ.500 చొప్పున పది రోజులకు, గరిష్ఠంగా రూ.5,000 కవరేజీ అందించే అవకాశం ఉంది. అయితే, క్లెయిమ్ సెటిల్‌మెంట్ ప్రక్రియ మాత్రం కవరేజీని బట్టి మారనుంది. దేశంలో అందరికీ బీమా కవరేజీని కల్పించడమే బీమా విస్తార్ ముఖ్యోద్దేశం. అందుకోసం ఈ పథకానికి గ్రామీణ స్థాయి వరకు ప్రాచుర్యం కల్పించాలని ఐఆర్‌డీఏఐ భావిస్తోంది. అందులో భాగంగా ఈ పాలసీని విక్రయించే ఏజెంట్లకు 10 శాతం కమీషన్ చెల్లించే అవకాశం ఉంది.

ఐసీఐసీఐ బ్యాంక్ లాభం రూ.11,672 కోట్లు

వాటాదారులకు ఒక్కో షేరుకు రూ.10 డివిడెండ్

ముంబై: మార్చి 31తో ముగిసిన 2023-24 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికాని (క్యూ4)కి ఐసీఐసీఐ బ్యాంక్ ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన 18.5 శాతం వృద్ధితో రూ.11,672 కోట్లకు చేరుకుంది. మొండిబకాయిలతో పాటు ఇతర అవసరాలకు కేటాయింపులు గణనీయంగా తగ్గడం ఇందుకు దోహదపడింది. కాగా, క్యూ4లో బ్యాంక్ స్టాండ్ఎలోన్ నికర లాభం 17.4 శాతం వృద్ధితో రూ.10,708 కోట్లుగా నమోదైంది. 2023-24 ఆర్థిక సంవత్సరం మొత్తానికి బ్యాంక్ స్టాండ్ఎలోన్ లాభం రూ.40,888 కోట్లకు పుంజుకుంది. అంతక్రితం ఆర్థిక సంవత్సరం (2022-23)లో ఇది రూ.31,896 కోట్లుగా ఉంది.

- నాలుగో త్రైమాసికంలో ఐసీఐసీఐ బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) వార్షిక ప్రాతిపదికన 8.1 శాతం పెరిగి రూ.19,093 కోట్లకు చేరుకుంది.
- సమీక్షా కాలానికి బ్యాంక్ కేటాయింపులు సగానికి పైగా తగ్గి రూ.718 కోట్లకు పరిమితమయ్యాయి. కాగా, డిపాజిట్లలో 19 శాతం, రుణాల్లో 19.4 శాతం వృద్ధి నమోదైంది.
- గడిచిన మూడు నెలల్లో కొత్తగా రూ.5,139 కోట్ల రుణాలు మొండి పద్దుల్లోకి చేరాయి. అందులో రూ.4,900 కోట్లు రిటైల్ రుణాలేనని బ్యాంక్ తెలిపింది.
- మార్చి 31 నాటికి బ్యాంక్ మొండి బకాయిలు లేదా స్థూల నిరర్థక ఆస్తులు (గ్రాస్ ఎన్‌పీఏ) 2.16 శాతానికి తగ్గాయి.
- 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను బ్యాంక్ వాటాదారులకు ఒక్కో షేరుకు రూ.10 డివిడెండ్ ప్రకటించింది.

భారత్‌లో షార్ప్ డిస్‌ప్లే ప్లాంట్

1,000 ఎకరాల్లో ఏర్పాటు యోచన ● రూ.25,000-42,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టే అవకాశం

- యూనిట్ ఏర్పాటుకు స్థలం కోసం

తెలంగాణ సహా పలు రాష్ట్రాలతో చర్చలు



న్యూఢిల్లీ: జపాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్ కంపెనీ షార్ప్ సుమారు 300-500 కోట్ల డాలర్ల (రూ.25,000-42,000 కోట్లు) మేర పెట్టుబడులతో భారత్‌లో అత్యాధునిక (సిరీస్ 10) డిజిటల్ తెరల (డిస్‌ప్లే) తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. ఇందుకోసం షార్ప్ ఉన్నతాధికారులు ఈ వారంలో కేంద్ర ఐటీ, సమాచార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసినట్లు ఓ ఆంగ్ల దినపత్రిక కథనం పేర్కొంది. ప్రస్తుతం జపాన్‌లో ఉన్న ప్లాంట్ కంటే పెద్దగా, 1,000 ఎకరాల స్థలంలో భారత యూనిట్‌ను ఏర్పాటు చేయాలని షార్ప్ భావిస్తోంది. తద్వారా భారత మార్కెట్ అవసరాలు తీర్చడంతో పాటు ఇతర దేశాలకూ ఇక్కడి నుంచే డిస్‌ప్లే యూనిట్లను ఎగుమతి చేయాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. ఈ గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన స్థల సమీకరణ కోసం తెలంగాణతో పాటు గుజరాత్, మహారాష్ట్ర ప్రభుత్వాలతోనూ షార్ప్ ప్రతినిధులు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నందున షార్ప్ ప్లాంట్ ఏర్పాటుకు అనుమతులు లభించేందుకు మరో 10 నెలల వరకు సమయం పట్టే అవకాశం ఉంది. ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చే ప్రభుత్వం షార్ప్ కంపెనీ ప్రతిపాదనపై నిర్ణయం తీసుకోనుంది.

దేశంలో సెమీకండక్టర్ల తయారీని ప్రోత్సహించేందుకు కేంద్రం 1,000 కోట్ల డాలర్ల విలువైన భారీ ప్రోత్సాహకాల పథకాన్ని ప్రకటించింది. షార్ప్ కంటే ముందు ఇజ్రాయెల్‌కు చెందిన చిప్ తయారీ సంస్థ టవర్ సెమీకండక్టర్స్ సైతం రూ.90,000 కోట్ల పెట్టుబడులతో భారత్‌లో ఫ్యాబ్ యూనిట్ ఏర్పాటుకు అనుమతి కోసం ప్రభుత్వాన్ని సంప్రదించింది.

యస్ బ్యాంక్ లాభంలో రెండింతల వృద్ధి

ముంబై: గడిచిన ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన త్రైమాసికంలో యస్ బ్యాంక్ నికర లాభం స్టాండ్ఎలోన్ ప్రాతిపదికన రెండింతల వృద్ధితో రూ.452 కోట్లుగా నమోదైంది. 2022-23 ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో నికర లాభం రూ.202.43 కోట్లుగా ఉంది. ఆదాయ పన్ను రిటర్నులపై వడ్డీ సహా ఆదాయ పన్ను రైట్‌బ్యాక్‌తో లబ్ధి పొందటం ఈ త్రైమాసికంలో ఎంతగానో కలిసివచ్చిందని పేర్కొంది. అయితే ప్రయారిటీ సెక్టార్ లెండింగ్ (పీఎస్ఎల్) నిబంధనలను కచ్చితంగా పాటించాల్సి రావటంతో లాభం పరిమిత స్థాయిలో ఉందని తెలిపింది. త్రైమాసిక సమీక్షా కాలంలో నికర వడ్డీ ఆదాయ 2.3 శాతం వృద్ధితో రూ.2,153 కోట్లకు చేరుకుందని బ్యాంక్ వెల్లడించింది. కాగా మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి గాను నికర లాభం ఏకంగా 74 శాతం వృద్ధితో రూ.1,251 కోట్లకు చేరుకుందని యస్ బ్యాంక్ తెలిపింది.

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	72,930 ▲	66,850 ▲	87,500 ▼
ముంబై	72,448 ▲	66,362 ▲	81,374 ▲

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

28వ తేదీ

హైదరాబాద్	350	విజయవాడ	350
వరంగల్	352	గోదావరి	350
చిత్తూరు	453	విశాఖపట్నం	400

డజను గుడ్లు రూ.60

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	127	గోదావరి	133
వరంగల్	127	విజయవాడ	133
కరీంనగర్	127	గుంటూరు	135
మహబూబ్‌నగర్	127	ఒంగోలు	135
కర్నూలు	127	చిత్తూరు	130
విశాఖపట్నం	125		

- **తగ్గిన ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ లాభం**

ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్.. మార్చితో ముగిసిన చివరి త్రైమాసికంలో నికర లాభం 10శాతం క్షీణించి రూ.724 కోట్లకు పరిమితమైంది. మొండి బకాయిల (ఎన్‌పీఏ)కు చేసిన కేటాయింపులు పెరగటమే ఇందుకు కారణమని బ్యాంక్ పేర్కొంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో బ్యాంక్ నికర లాభం రూ.803 కోట్లుగా ఉంది. కాగా త్రైమాసిక సమీక్షా కాలంలో మొత్తం ఆదాయం మాత్రం రూ.7,822 కోట్ల నుంచి రూ.9,861 కోట్లకు పెరిగింది. ఇదే సమయంలో వడ్డీ ఆదాయం కూడా రూ.6,424 కోట్ల నుంచి రూ.8,219 కోట్లకు చేరుకుంది. మార్చి త్రైమాసికంలో స్థూల ఎన్‌పీఏలు 2.51 శాతం నుంచి 1.88 శాతానికి తగ్గగా నికర ఎన్‌పీఏలు కూడా 0.86 శాతం నుంచి 0.60 శాతానికి తగ్గినట్లు పేర్కొంది.

- **మార్చి**తో ముగిసిన చివరి త్రైమాసికంలో వెల్‌స్పన్ లివింగ్ రూ.2,616.70 కోట్ల ఆదాయంపై రూ.146 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. 2022-23 ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే ఆదాయం 20 శాతం, లాభం 16 శాతం వృద్ధి చెందింది. సమీక్షా కాలంలో దేశీయ కన్స్యూమర్ వ్యాపారం 12.2 శాతం, ఫ్లోరింగ్ వ్యాపారం రెండింతలు పెరిగింది.

పూరీ విమానాశ్రయ అభివృద్ధి రేసులో జీఎంఆర్!

అదానీ గ్రూప్, ఫెయిర్‌ఫాక్స్ కూడా..



హైదరాబాద్: ఒడిశాలోని పవిత్ర పుణ్యక్షేత్రం పూరీ సమీపంలో సిపాసారుబాలీ వద్ద ఏర్పాటు చేయనున్న కొత్త విమానాశ్రయ అభివృద్ధికి అదానీ గ్రూప్, జీఎంఆర్ గ్రూప్, ఫెయిర్‌ఫాక్స్ పోటీపడుతున్నాయి. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో ఒడిశా ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఐడీసీఓ) రూ.2,203 కోట్ల పెట్టుబడితో ఈ ఎయిర్‌పోర్ట్‌ను అభివృద్ధి చేయనుంది. కొత్తగా ఏర్పాటు చేయనున్న విమానాశ్రయం కోసం ఈ ఏడాది ఫిబ్రవరిలో ఐడీసీఓ టెండర్లను ఆహ్వానించింది. ఈ నెల 26న జరిగిన రెండో ప్రీ-బిడ్ సమావేశంలో అదానీ ఎయిర్‌పోర్ట్స్, ఫెయిర్‌ఫాక్స్, జీఎంఆర్ గ్రూప్‌నకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో విమానాశ్రయ అభివృద్ధి, అనుమతులు, కాలపరిమితికి సంబంధించి పలు ప్రశ్నలను మూడు కంపెనీల ప్రతినిధులు లేవనెత్తగా మే 10న వీటికి సంబంధిత అధికార వర్గాలు సమాధానం ఇవ్వనున్నట్లు సమాచారం. ఈ వివరాలను అందుకున్న తర్వాత ఆసక్తి కలిగిన బిడ్డర్లు తమ టెండర్‌ను జూన్ 4వ తేదీ వరకు దాఖలు చేయాల్సి ఉంటుంది. అదే నెల 5న టెండర్‌ను తెరవనున్నారు.

2,203 కోట్లతో అభివృద్ధి: ఈ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని మొత్తం 1,184 ఎకరాల్లో రూ.2,203 కోట్లతో ఐడీసీఓ అభివృద్ధి చేయనుంది. తొలి దశలో ఏటా 46 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే విధంగా దీన్ని అభివృద్ధి చేయనున్నారు. ఆ తర్వాత రెండో దశలో ఏటా 1.01 కోట్ల మంది, మూడో దశలో 1.66 కోట్ల మంది ప్రయాణికులు ప్రయాణించేలా అభివృద్ధి చేయాలని ఐడీసీఓ నిర్ణయించింది. ఈ విమానాశ్రయానికి రాకపోకలు సాగించేందుకు ఐడీసీఓ నాలుగు లేన్ల రహదారిని అభివృద్ధి చేయనుంది. అయితే తొలిదశలో అంతర్జాతీయ విమానాశ్రయంగా అభివృద్ధి చేయాలనే అంశం రెగ్యులేటరీ అనుమతులకు లోబడి ఉంటుందని ఐడీసీఓ స్పష్టం చేసింది.



www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI



ఆదివారం | 28-4-2024 | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | విజయవాడ సిటీ



సేవపైనా సాధింపులు!



కూటమి అభ్యర్థుల ట్రస్టులపై కొరడా

అన్నింటా రాజకీయమే చూసే... అన్నింటినీ రాజకీయం చేసే వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి 'సేవ'లోనూ రాజకీయాన్నే చూస్తున్నారు. జగన్ రాజకీయాల్లోకి రాకముందే... ఇంకా చెప్పాలంటే ఆయన పుట్టకముందు నుంచే సేవాభావంతో ఏర్పాటైన ట్రస్టులను వేధించి, సాధించే పనిలో పడ్డారు. కారణం... ఆయా ట్రస్టులను నడుపుతున్నది తెలుగుదేశం పార్టీ నాయకులు కావడమే! తాను సొంతంగా పైసా తీసి ప్రజలకు పంచింది లేదుకానీ... ప్రజలకు సేవ చేస్తున్న ట్రస్టులను మాత్రం వేధిస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఆయా ట్రస్టుల కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా వేయాలని ఆదేశించారు.

స్వచ్ఛంద సేవా సంస్థలకు 'రాజకీయ' మకిలి

కేన్సర్ ఆస్పత్రి నిర్వహణలో బాలకృష్ణ ట్రస్టు

తండ్రి పేరిట ధూళిపాళ్ల డీవీసీ చారిటబుల్

దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్

ఎన్నికలవేళ వాటి ఉనికిపై జగన్‌కు తగని అనుమానం!


శూలశోధన చేయాలంటూ అధికారులకు ఆదేశం

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

ఎన్నికల వేళ సీఎం జగన్ తన వికృత రూపాన్ని ప్రదర్శిస్తున్నారు. దశాబ్దాల తరబడి పేద ప్రజలకు అంతోఇంతో సేవలందిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థలపై కన్నేశారు. అధికారంలోకి వచ్చీరాగానే పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లను ధ్వంసం చేసినట్లే, ఇప్పుడు ఎన్నికలవేళ టీడీపీ, మిత్రపక్షాల అభ్యర్థులకు సంబంధించిన స్వచ్ఛంద సంస్థలపై విరుచుకుపడుతున్నారు. "ఆ సంస్థలు ఎందుకు పుట్టాయి? ఏం చేస్తున్నాయి? సేవ ముసుగులో అవేం చేస్తున్నాయి? వాటికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ట్రస్ట్ పేరిట ఎన్నికల్లో అభ్యర్థులు ఏమైనా ప్రచారం చేసుకుంటున్నారా? వాటిపై నిఘావేసి తనిఖీలు చేయండి. వాటి కదలికలను నియంత్రించండి. సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది ఎవరైనా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారా? తదితర సమాచారాన్ని అందించండి" అని రకరకాల ఆంక్షలతో ప్రభుత్వం సంబంధిత అధికారులకు ఉత్తర్వులు ఇచ్చింది. ఇందులో చాలా సంస్థలు పదేళ్లపైబడే ఉన్నాయి. కొన్ని పాతిక ముప్పైఏళ్ల నుంచీ పనిచేస్తున్నవి ఉన్నాయి. ఉదాహరణకు బనగానపల్లెకు చెందిన జనార్దన్‌రెడ్డి కుటుంబానికి చెందిన అరుణభారతి ట్రస్ట్ 1976 నుంచి నడుస్తోంది. చంద్రబాబుకు చెందిన ఎన్టీఆర్ ట్రస్ట్ ఈనాటిది కాదు. కేన్సర్ రోగుల పాలిట సంజీవని లాంటి బసవతారకం కేన్సర్ ఫౌండేషన్ గత కొన్ని దశాబ్దాలుగా సేవలందిస్తోంది. అంతెందుకు... స్వయానా జగన్ గతంలో ఓ ట్రస్ట్ పేరిట కడప జిల్లాలో అనధికారికంగా చక్రం తిప్పారు. అధికారిక సమావేశాల్లో ఆ ట్రస్ట్ పేరిట పాల్గొనేవారు. ఆ ట్రస్ట్ ఏమైందో ఎవ్వరికీ తెలియదు. కానీ, ఇతరుల సంస్థలపై

మిగతా 10వ పేజీలో...

జగన్ అండతో కేసీఆర్ స్కెచ్!



తాను ఓడిపోతున్న విషయమే తెలుసుకోలేకపోయిన కేసీఆర్.. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ మళ్లీ అధికారంలోకి వస్తారని చెప్పడాన్ని సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం లేదు. కాకపోతే ఈ వ్యాఖ్యల వల్ల లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ నష్టం జరుగుతుందని భారత రాష్ట్ర సమితి నాయకులు ఆందోళన చెందుతున్నారు.

గత ఏడాది చివరిలో తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బరిలో దిగకుండా దూరంగా ఉండటం వల్ల కాంగ్రెస్ పార్టీకి పరోక్షంగా లాభించింది. ఒకరకంగా ఇది కేసీఆర్‌కు చంద్రబాబు ఇచ్చిన రిటన్ గిఫ్ట్.

జగన్మోహన్ రెడ్డి- షర్మిల రాజకీయ రణక్షేత్రంలో ఎదురెదురుగా మోహరించడంతో ఇడుపులపాయ అంతఃపుర రహస్యాలు వెలుగులోకి వస్తున్నాయి. జగన్ నిజస్వరూపం ప్రజలకు తెలుస్తోంది.

జగన్ రెడ్డిని గుడ్డిగా సమర్థించే పేటీఎం బ్యాచ్‌కు కూడా బ్యాండేజ్ వ్యవహారాన్ని సమర్థించడం ఇబ్బందిగా మారింది. తనపై హత్యాయత్నం జరిగిందని ప్రచారం చేసుకొని లబ్ధిపొందాలని అనుకున్నారు గానీ.. శనివారంనాడు ఆయనను చూస్తే కుట్ల గురించి దేవుడెరుగు, గాయం తాలూకు ఆనవాళ్లు కూడా పెద్దగా కనిపించలేదు.

ఏపీ ప్రజలు, ముఖ్యంగా తనను సమర్థించే వాళ్లు వెర్రి వెంగళప్పలని జగన్మోహన్ రెడ్డి బలంగా నమ్ముతున్నారు. నీతి, నిజాయితీల గురించి పెద్ద పెద్ద మాటలు చెబుతున్నారు. దజనుకు పైగా అవినీతి కేసులలో నిందితుడిగా ఉండి కూడా అవినీతికి ఆస్కారం లేని పాలన అందించానని చెప్పుకొనే దుస్సాహసానికి పాల్పడుతున్నారు.

కొత్త పలుకు -ఆర్కే విశ్లేషణ 4లో

పోలవరానికి అడ్డంకులు సృష్టించిందే జగన్ కాగా... 'ఎన్ని అడ్డంకులు ఎదురైనా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు అడుగులు వేశాం' అని 2024 మేనిఫెస్టోలో చెప్పుకోవడం జనం చెవిలో పూలుపెట్టడం కాక మరేమిటో!

'కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలు ఇచ్చాం' అని మేనిఫెస్టోలో గొప్పగా చెప్పారు. ఎన్నికల షెడ్యూలుకు ముందు జగన్ ఆడిన 'గేటు నాటకం' జనం మరిచిపోయి ఉంటారనే నమ్మకంతోనే ఈ అబద్ధం చెప్పారా?

గీత, బైబిల్, ఖురాన్ సాక్షిగా..

అబద్ధాలే చెబుతాం!



మేనిఫెస్టో పేరుతో మరోసారి జగన్ మాయ

99 శాతం హామీలు అమలు చేసేశారట

మద్య నిషేధం, జాబ్ కేలండర్, డీఎస్సీ ఎక్కడ?

ఉద్యోగులకు సీపీఎస్ రద్దు టోకరా!

వచ్చే ఐదేళ్లకు 'పోలవరం' వాయిదా

కులాల కార్పొరేషన్లకు నిధులంటూ మోసం

మీ 'ప్రోత్సాహం'తో వచ్చిన పరిశ్రమలు ఏవీ?

ఐదేళ్లలో పింఛన్లు మరో 500 పెంపునకు హామీ

గత ఎన్నికల్లో చెప్పిన కీలక అంశాలు మాయం

కడప స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్ ఊసే లేదు

మళ్లీ తెరపైకి మూడు రాజధానుల పాట

ఇప్పటిదాకా 17 బోధనాస్పత్రులు కట్టామని గొప్ప

తాజాగా నిర్మిస్తామంటూ మడత.. హార్బర్లదీ అదే గతి

'భగవద్గీత, బైబిల్, ఖురాన్' సాక్షిగా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి మరో మాయా మేనిఫెస్టో విడుదల చేశారు. పాత పథకాలకు పేర్లు మార్చి, లెక్కకు మిక్కిలి అప్పులు చేసి బటన్ నొక్కడం మినహా మరేమీ చేయలేని జగన్మోహన్ రెడ్డి... 'రాబోయే ఐదేళ్లలో' అంటూ మరోసారి జనం చెవిలో పూలు పెట్టేందుకు ప్రయత్నించారు. యువత, దళితులు,

మిగతా 2వ పేజీలో...



వైసీపీ మేనిఫెస్టోపై సమగ్ర విశ్లేషణ నేటి జన కేతనంలో



డాక్టర్ సునీత 'వైద్యం'

జగన్ గాయం 'మాయం'

అక్కడేం పని ధనుంజయ్?

మేనిఫెస్టో విడుదలలో ఐఏఎస్

99.5% హామీలు పూర్తి చేశామా అని అడిగిన జగన్ 14

అవునన్న సీఎంవో కార్యదర్శి

ఎన్నికలకు ముందే జగన్ అస్త్రసన్యాసం

జనం ఓటేయరని తెలిసిపోయింది.. మేనిఫెస్టోతో చేతులెత్తేశాడు: చంద్రబాబు

రైతులకు ఏం చేస్తాడో చెప్పలేదు.. ప్రాజెక్టుల పూర్తి ఎప్పుడో చెప్పలేదు?

చెప్పినవన్నీ చేశానంటున్నాడు.. మళ్లీ ప్రజలను ఏమార్చే యత్నం

నాయకుడంటే ఒక విజన్ ఉండాలి.. సంపద సృష్టించడం తెలియాలి

ఒక్క చాన్స్ ఇచ్చిన పాపానికి రాష్ట్రం సర్వనాశనం

జగన్‌ది కిమ్ మనస్తత్వం.. ఏదోరకంగా ప్రజలను ఏడిపిస్తుంటాడు

సంపూర్ణ మద్యనిషేధం చేశాడా?.. జాబ్ కేలెండర్ ఇచ్చాడా?

14 లక్షల కోట్ల అప్పు తెచ్చాడు.. ఈసారి ఓటేస్తే మీ ఆస్తులూ దక్కవ్

ఏ రాష్ట్రం ఇవ్వనంత ఫిట్‌మెంట్ ఇచ్చా.. ఎక్కువ పీఆర్‌సీ ఇచ్చా 14

ఉద్యోగ వర్గాలు ఆలోచించుకోవాలి.. ప్రజాగళంలో బాబు సూచన



నెల్లూరు జిల్లా కోవూరు సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

రాష్ట్రం కోసమే మళ్లీ ఎన్డీయేలోకి!

హోదాపైనే బీజేపీతో విభేదించా.. మరే సమస్యలూ లేవు

రాష్ట్ర భవిష్యత్‌ను జగన్ నాశనం చేశాడు 11

'ఇండియా టుడే' ఇంటర్వ్యూలో చంద్రబాబు

జగన్ వస్తే జనం ఇళ్లూ తాకట్టే!



కాకినాడ రూరల్ ఇంద్రపాలెం సభలో పవన్‌కల్యాణ్ అభివాదం

ప్రమాదకర పాలసీలు తెస్తున్నారు

మళ్లీ వస్తే మనల్ని రోడ్డుకు లాగేస్తారు 10

ఎవరినీ బతకనివ్వని దుర్మార్గుడు మిథున్

ద్వారంపూడి, కన్నబాబుతో నరకం స్పెల్లింగ్ రాయిస్తా

ఎమ్మెల్యే కన్నబాబూ సిగ్గుందా... ఏం బతుకు నీది

ఒకప్పుడు డొక్కు స్కూటర్ ఇప్పుడు వెయ్యికోట్ల ఆస్తా

చిరంజీవి భిక్షతో ఎదిగి.. జగన్ పక్కన నిలబడ్డావు

ఎన్నికల ప్రచార సభల్లో నిప్పులు చెరిగిన పవన్

సురేఖ తీన్‌మార్



ప్రపంచ కప్‌లో హ్యాట్రిక్ స్వర్ణాలతో తెలుగు ఆర్చర్ జ్యోతి సురేఖ రికార్డు

-వివరాలు స్పోర్ట్స్‌లో



పాడేరు సభలో మాట్లాడుతున్న షర్మిల

3 రాజధానుల పేరుతో జనం చేతిలో చిప్ప

జగన్ హయాంలో రాష్ట్రం డ్రగ్స్ మయం

అభివృద్ధిని గాలికొదిలేశారు

మద్యం అమ్మకాల్లో ముందుకు తీసుకెళ్లారు

నాసిరకం మద్యంతో ప్రజల జీవితాలతో ఆటలు

ఉద్యోగాలు భర్తీ చేయకుండా ఐదేళ్లుగా ఏం చేస్తున్నారు?

అసలు జగన్‌కు ఓటెందుకు వెయ్యాలి?.. షర్మిల ఫైర్

పాడేరు, అనకాపల్లి, అరకులోయ, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): 'ఐదేళ్ల పాలనలో జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయి మయం చేశాడు. అభివృద్ధి, సంక్షేమం వదిలేసి రాష్ట్రాన్ని మద్యం అమ్మకాల్లో ముందుకు తీసుకువెళ్లారు' అని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా కేంద్రమైన పాడేరు, అరకులోయ, అనకాపల్లి జిల్లా పాయకరావుపేటల్లో శనివారం ఏపీ న్యాయయాత్ర సభలో ఆమె మాట్లాడారు. 'మద్యాన్ని నిషేధిస్తామని చెప్పిన జగన్... దేశంలో ఎక్కడా లేని నాసిరకం మద్యం తీసుకువచ్చి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. రాష్ట్రంలో అమ్మే మద్యానికి ట్యాక్స్‌లు, ఆడిట్‌లు కూడా లేవంటే ఆశ్చర్యంగానే ఉంది. చంద్రబాబు రూ.2 లక్షల కోట్లు అప్పు చేస్తే, జగన్మోహన్‌రెడ్డి

మిగతా 14వ పేజీలో...

జనం ఆస్తిపై జగన్ కన్ను

ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఆపి.. జిరాక్సులతో సరి

నిరసనలను పట్టించుకోకుండా సబ్‌రిజిస్ట్రార్లకు ఆదేశాలు జారీ

క్రిటికల్ రివర్ అనే కంపెనీ వద్ద స్టోర్

అలా ప్రైవేటు చేతుల్లోకి ప్రజల ఆస్తుల వివరాలు, వేలిముద్రలు

జగన్ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో వివాదాల్లోకి భూములు

తమవేనని నిరూపించుకోవాలంటే ఒరిజినల్స్ కావాలి

అవి దక్కకుండా చేయడమే జగన్ వ్యూహం.. భూములు లాక్కునే ప్లాన్

ఒకవేళ తిరిగి గెలిస్తే ఉధృతంగా అమలు!

స్టాంపు పేపర్ కొనుక్కునేది ప్రజలు. దానిపై డాక్యుమెంట్ రాయించుకునేది ప్రజలు. వాటిని చదివి , ఈసీలో చెక్ చేసి సంతకాలు పెట్టడం మాత్రమే ప్రభుత్వాధికారుల పని. జగన్ తెచ్చిన జిరాక్సు రిజిస్ట్రేషన్ల విధానంలో స్టాంపుపేపర్లను ప్రభుత్వం ఎత్తేసింది. కంప్యూటర్‌లో ఫారం నింపి, దాన్ని రిజిస్ట్రేషన్‌కు పంపాలి. దానిపై రెండు పార్టీలు, సబ్‌రిజిస్ట్రార్ సంతకాలు పెట్టి, దాన్ని స్కాన్ చేసి ఆ ఇమేజ్‌ని ఆ ఆస్తి కొనుగోలు చేసిన వారి ఫోన్‌కో , ఈ మెయిల్‌కో పంపుతారు. దాన్ని ప్రింట్ తీస్తే వచ్చే జిరాక్సులే ఇక నుంచి ఆస్తిపత్రాలు! ప్రభుత్వ కార్యాలయాలు, భూములు నుంచి రాష్ట్ర సచివాలయం దాకా అన్నింటిని ఇప్పటికే తాకట్టుకు తరలించిన జగన్...జనం ఆస్తిపత్రాలను సైతం తనఖా పెట్టేందుకు ఈ విధానాన్ని పకడ్బందీగా తెరపైకి తెచ్చారు. ఒకవేళ గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తే... ఉధృతంగా ఈ విధానాన్ని అమలు చేసే ఆలోచనలో జగన్ ఉన్నారు. 2

పెన్షనర్లకు ఇబ్బంది కలగకూడదు

పింఛన్లు, ఇతర పథకాలను ప్రభుత్వ ఉద్యోగులతో పంపిణీ చేయించాలి

ఏర్పాట్లు సరిగా లేవని ఫిర్యాదులొచ్చాయ్

నిబంధనలు పక్కాగా పాటించండి 11

వలంటీర్లను దూరం పెట్టాల్సిందే

సీఎస్‌కు కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు





అబ్ కీ బార్?

రెండో దశలో 66.7% పోలింగ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: లోక్‌సభ ఎన్నికల రెండో దశలో 66.7% పోలింగ్ నమోదైంది. రెండో దశలో 13 రాష్ట్రాల్లోని 88 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగాయి. 2019 ఎన్నికలతో పోల్చితే పోలింగ్ శాతం తగ్గింది. క్రితంసారి రెండో దశలో 13 రాష్ట్రాల్లోని 95 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరగగా 69.64 శాతం పోలింగ్ నమోదయింది. మొదటి దశలోనూ ఓటింగ్ శాతం తగ్గింది. తీవ్రమైన ఎండలే ఓటింగ్ తగ్గడానికి కారణంగా భావిస్తున్నారు. కాగా, కర్ణాటకలో 69.56% పోలింగ్ నమోదైంది. కర్ణాటకలో శుక్రవారం 14 స్థానాలకు పోలింగ్ నిర్వహించారు.

నా అరెస్టు చట్టవిరుద్ధం

» కౌంటర్ అఫిడవిట్‌లో కేజ్రీవాల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో లోక్‌సభ ఎన్నికలకు ముందు తనను అరెస్టు చేయడం చట్టవిరుద్ధమని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ శనివారం సుప్రీంకోర్టుకు తెలిపారు. స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికలు జరగాల్సిన సమయంలో తనను దురుద్దేశంతో ఈడీ అక్రమంగా అరెస్టు చేసిందని పేర్కొన్నారు. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ పిటిషన్‌పై ఈడీ అఫిడవిట్ దాఖలు చేయగా దానికి ఆయన కౌంటర్ దాఖలు చేశారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినప్పుడు తనను అరెస్టు చేసిన తీరు, సమయం ఈడీ నిరంకుశత్వానికి అద్దం పడుతోందన్నారు. తనకు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వాలని ఈడీ సాక్షులను బలవంతం చేసిందన్నారు. గోవా ఎన్నికల ప్రచారంలో 'సౌత్ గ్రూపు' నుంచి నిధులు అందాయని నిరూపించడానికి ఈడీ దగ్గర ఎటువంటి ఆధారాలు లేవని కేజ్రీవాల్ అన్నారు. కాగా, జైలులో కేజ్రీవాల్ ఆరోగ్యంగానే ఉన్నారని ఎయిమ్స్ వైద్య బృందం ధ్రువీకరించింది. ఆయనకు ఇస్తున్న మందుల మోతాదు మార్చాల్సిన అవసరం లేదని పేర్కొంది.

హెలికాప్టర్‌లో జారిపడ్డ మమత

కోల్‌కతా, ఏప్రిల్ 27: పశ్చిమబెంగాల్ సీఎం మమత మరోసారి గాయపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బర్ధమాన్ జిల్లాలోని దుర్గాపూర్ నుంచి అసన్‌సోల్‌కు వెళ్లేందుకు శనివారం ఆమె హెలికాప్టర్ ఎక్కారు. లోపలికి వెళ్లి తన సీటులో కూర్చునే సమయంలో అదుపు తప్పి పడిపోయారు. సెక్యూరిటీ సిబ్బంది వెంటనే ఆమెను పైకి లేపారు. స్వల్ప గాయాలైనప్పటికీ దీదీ అసన్‌సోల్‌కు వెళ్లి పార్టీ అభ్యర్థి శతృఘ్న సిన్హాకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఇటీవలే మమత తన నివాసంలో జారిపడగా.. ఆమె నుదుటికి గాయమైంది.

ఈవీఎంలను ప్రశ్నించిన కాంగ్రెస్ క్షమాపణలు చెప్పాలి

వాస్కో (గోవా), ఏప్రిల్ 27: ఈవీఎంల పనితీరుపై అనుమానాలు వ్యక్తం చేసి ప్రశ్నించినందుకు కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ప్రధాని మోదీ డిమాండు చేశారు. శనివారం ఆయన ఇక్కడ జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ ఈవీఎంలపై సందేహాలు ఉన్నాయని చెప్పి కాంగ్రెస్ పార్టీ ప్రజలను రెచ్చగొట్టిందన్నారు. గోవా దేశభక్తుల నిలయమని, గొప్ప ఆలయాలు, చర్చిలు ఉన్న ప్రాంతమని ప్రశంసించారు. గోవాను అంతర్జాతీయ కాన్ఫరెన్స్ హబ్‌గా మార్చుతామని తెలిపారు. దేశంలో ఒలింపిక్స్ నిర్వహణకు బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

ఈసారైనా హస్తవాసి?

కేంద్రంలో పదేళ్లుగా అధికారానికి కాంగ్రెస్ దూరం.. మూడోసారీ ఓడితే మనుగడకు మరిన్ని కష్టాలు

» రాహుల్ యాత్రల ఇమేజ్‌పై ఆశలు

అది 2004 సంవత్సరం..! సార్వత్రిక ఎన్నికలకు కొద్దిగా ముందు సమయం. వాజ్‌పేయీ లాంటి నాయకుడి హవాలో ఆరేళ్ల పాటు కేంద్రంలో అధికారానికి దూరమైంది కాంగ్రెస్ పార్టీ. మూడోసారీ ఓడితే ఇక అంతే సంగతులు అనే పరిస్థితి. దీంతో నాడు కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్న సోనియాగాంధీ నేరుగా రంగంలోకి దిగారు. లాలూ, ములాయం, పాసవాన్, సుర్జీత్, పవార్ తదితర కీలక నేతలను ఒప్పించి, మెప్పించి యూపీఏను ఏర్పాటు చేశారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో ఈ కూటమి విజయకేతనం ఎగురవేసింది. పదేళ్లు అధికారంలో కొనసాగింది.

ఇది 2024 సంవత్సరం..! దేశాన్ని కమ్మేసిన మోదీ మేనియాతో.. వరుసగా రెండుసార్లు ఎన్నికల్లో పరాజయం పాలై దశాబ్ద నుంచి ప్రతిపక్షానికి పరిమితమైంది కాంగ్రెస్ పార్టీ. ఇక ఇప్పుడు కూడా ఓటమి ఎదురైతే మనుగడ కష్టమే. సోనియా కుమారుడు, ఆ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ నాయకత్వానికే సవాల్. పైగా భారత్ జోడో అంటూ దేశవ్యాప్తంగా రెండు యాత్రలు చేసినా విఫలమయ్యారనే బలమైన ముద్ర పడుతుంది. అందుకే అప్పటి యూపీఏ తరహాలో.. "ఇండియా" కూటమి కట్టి.. పోరాడుతోంది. కీలక నాయకులను కోల్పోయి.. పలు రాష్ట్రాల్లో ఓడిపోయిన ఆ పార్టీకి ప్రస్తుత లోక్ సభ ఎన్నికలు చావో రేవో. రాహుల్ సైతం ఈసారి 2004 నాటి ఫలితాలు వస్తాయని అంటున్నారు. తద్వారా మోదీ నేతృత్వంలోని బీజేపీని నిలువరించగలమనే భావనను అటు ప్రజలు, ఇటు ఇండియా కూటమి పార్టీల్లో వ్యాపింపజేస్తున్నారు. అప్పట్లో వాజపేయీ ప్రభుత్వం 'దేశం వెలిగిపోతోంది' అంటూ ప్రచారం చేసి భంగపడిందని, మోదీ సర్కారు సైతం ఇదే తరహా ఫలితం ఎదురవుతుందని చెబుతూ ఆత్మవిశ్వాసం నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఇక పార్టీ పరంగా చూస్తే రాహుల్ సాగించిన జోడో యాత్రలు తమ వైపు ప్రజలు మొగ్గేలా చేశాయని కాంగ్రెస్ పెద్ద ఆశలే పెట్టుకుంది. కర్ణాటక, తెలంగాణలో గెలిచిన ఉత్సాహంతో ఎన్నికల షెడ్యూల్ వెలువడడానికి ముందే 'హామీలను' వెల్లడించింది. హస్తం పార్టీ ఇలా ప్రకటించడం బహుశా ఇదే తొలిసారి.



ప్రణాళికలు విఫలమైనా..

వాస్తవానికి కూటమి కట్టడం నుంచి.. 400 స్థానాల్లో బీజేపీపై 'ఇండియా' తరఫున ఒక్కరే అభ్యర్థిని నిలపాలని ప్రతిపాదించి ఈ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ బాగానే వ్యూహ రచన చేసింది. అయితే, బెంగాల్‌లో కాంగ్రెస్‌కు సీట్లే ఇవ్వం పొమ్మని మమత తేల్చి చెప్పి ఒంటరిగా పోటీకి దిగారు. కేరళలో లెఫ్ట్ కూటమి కూడా ఇదే తీరున సొంతంగా బరిలో దిగింది. ఇక ఇండియా కూటమి ఏర్పాటుకు వెన్నెముకగా నిలిచిన బిహార్ సీఎం నీతీశ్ కుమార్‌ను బీజేపీ లాగేసుకుంది. యూపీలో ఆర్‌ఎల్‌డీనీ తమవైపు తిప్పుకొంది. ప్రజాదరణ ఉన్న ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ జైలు పాలయ్యారు. రాజకీయంగా ఇన్ని ఒడిదొడుకులున్నా కాంగ్రెస్ మాత్రం ఆశతో ముందుకుసాగుతోంది.

ప్రచారంలో ధాటి

2019లో మోదీని తక్కువ అంచనా వేసిన కాంగ్రెస్ బోల్తా పడింది. రాఫెల్ డీల్‌లో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ.. చౌకీదార్ చోర్ హై అంటూ మోదీని గట్టిగా నిందించింది. పేదలకు కనీస ఆదాయం కల్పిస్తామంటూ ప్రధానంగా ప్రచారం చేసింది. ఇప్పుడు మాత్రం 'కుల గణన'ను తెర పైకి తెచ్చింది. తద్వారా ఓబీసీలు తమ వైపు మొగ్గుచూపుతారని, ఇది బ్రహ్మాస్త్రం అని భావిస్తోంది. మరో వైపు సంక్షేమ మంత్రంలో భాగంగా నాటి కనీస ఆదాయ హామీని మెరుగుపరిచి 'న్యాయ్' హామీల్లో చేర్చింది. వీటికితోడు ఎలక్టోరల్ బాండ్స్‌తో బీజేపీ అధికారాన్ని అడ్డుపెట్టుకుని బెదిరింపులకు దిగి లాభం పొందిందంటూ దాడికి దిగుతోంది. వీటికి తోడు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన మోదీ ఆ హామీని విస్మరించడం, రైతుల ఆదాయం పెరగకపోవడం, ధరలు మండిపోవడం.. ఈ అంశాల ప్రభావం ఓట్ల రూపంలో కనిపిస్తుందని కాంగ్రెస్ లెక్కలు వేస్తోంది.

- సెంట్రల్ డెస్క్

సొంతంగా కొంత.. కూటమి పార్టీలు కొంత

తెలంగాణ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలపై కాంగ్రెస్ ఎక్కువ ఆశలు పెట్టుకుంది. గత ఎన్నికల్లో కర్ణాటకలో 1, తెలంగాణలో 3 సీట్లకు పరిమితమైన హస్తం పార్టీ.. ఇప్పుడు మాత్రం ఈ రాష్ట్రాల్లో 25 పైగా స్థానాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇక 2019లో కేరళలో 18 సీట్లను కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి గెలుచుకుంది. ఈసారీ అక్కడ మెరుగైన ఫలితాలను ఆశిస్తోంది. తమిళనాడులో డీఎంకే, యూపీలో సమాజ్‌వాదీ, బిహార్‌లో ఆర్జేడీ, మహారాష్ట్రలో మహా వికాస్ అఘాడీ, ఝార్ఖండ్‌లో జేఎంఎం.. ఇలా ఎక్కడికక్కడ ఇండియా కూటమిలోని ప్రాంతీయ పార్టీలు సత్తా చాటాల్సి ఉంది. అటు బెంగాల్‌లో టీఎంసీ సైతం అధిక సీట్లు సాధించాలి. కాగా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్‌లపై కాంగ్రెస్‌కు పెద్దగా అంచనాల్లేవని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే, 25 సీట్లున్న రాజస్థాన్‌లో మాత్రం బీజేపీని అడ్డుకుంటామని భావిస్తోంది. అలాగైతేనే మోదీని ఇంటికి పంపాలన్న కాంగ్రెస్ లక్ష్యం నెరవేరుతుంది.

మోదీ అబద్ధాల ఫ్యాక్టరీ

» త్వరలోనే మూత ఖాయం: ఖర్గే



బార్పేట(అసోం), ఏప్రిల్ 27: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోపై బీజేపీ నేతలు విషం చిమ్ముతున్నారని ఆ పార్టీ అధ్యక్షుడు ఖర్గే విమర్శించారు. ముఖ్యంగా ప్రధాని మోదీని అబద్ధాల ఫ్యాక్టరీగా అభివర్ణించారు. ఇది త్వరలోనే మూతబడుతుందని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ముస్లిం లీగ్‌ను పోలి ఉందన్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో అసోంలోని బార్పేట జిల్లాలో ఉన్న కయాకుచి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి తరఫున నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఖర్గే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఇండియా కూటమి ఖచ్చితంగా అధికారంలోకి వచ్చి తీరుతుంది. మేం అధికారంలోకి రాగానే పేదల జీవితాలు బాగుచేయడంపై దృష్టి పెడతాం" అని తెలిపారు. మోదీని అబద్ధాల నాయకుడిగా అభివర్ణించారు. "ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు. నల్లధనాన్ని వెనక్కి తెచ్చి దేశంలోని ప్రతి పౌరుని ఖాతాలో రూ.15 లక్షల చొప్పున వేస్తామన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్నారు. ఇవన్నీ ఏమయ్యాయి? మోదీ ఓ అబద్ధాల కర్మాగారం. చివరకు కాంగ్రెస్ మేనిఫెస్టో ముస్లింలీగ్‌ను పోలి ఉందని చెబుతున్నారు. నోటికి ఏ అబద్ధం వస్తే అది చెబుతున్నారు. ఆయనలో ఓటమి భయం పెరిగిపోయి.. నిరంతరం కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు" అని ఖర్గే నిప్పులు చెరిగారు. కేంద్రంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ అన్నారు. "రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపగల ధీరుడిగా మోదీకి భజన చేస్తున్నారు. మరి దేశంలో పేదరికాన్ని ఆదేవిధంగా ఆయన ఎందుకు నిర్మూలించలేకపోతున్నారు?" అని ఆమె ప్రశ్నించారు.

బీజేపీ మళ్లీ వస్తే రిజర్వేషన్లు రద్దు: రాహుల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసి, రాజ్యాంగాన్ని మార్చివేయడమే బీజేపీ లక్ష్యమని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. వారు మళ్లీ అధికారంలోకి వస్తే దళితులు, గిరిజనులు, బీసీలకు రిజర్వేషన్లు ఎత్తివేస్తారని చెప్పారు. ఇందుకు ఆ పార్టీ నాయకులు చేస్తున్న ప్రకటనలు, వ్యాఖ్యలే నిదర్శనమని తెలిపారు. కాంగ్రెస్ ఉన్నంతవరకు ఏ శక్తీ రిజర్వేషన్లను తొలగించలేదని హామీ ఇచ్చారు. ఈ మేరకు శనివారం హిందీలో ట్వీట్ చేశారు. రిజర్వేషన్లను ఎత్తివేయాలన్నది బీజేపీ ఆలోచన కాగా, ఆ పార్టీ మాత్రం కాంగ్రెస్ వస్తే రిజర్వేషన్లు తీసివేస్తారని తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు.

దేశమంతా నన్నే కోరుతోంది: రాబర్ట్ వాద్రా

రుషికేష్, ఏప్రిల్ 27: కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "దేశమంతా నన్నే కోరుతోంది. రాజకీయాల్లోకి రమ్మంటోంది. ప్రజలు మార్పును కోరుకుంటున్నారు. బీజేపీ నుంచి ఈ దేశానికి విమోచనం కలిగించాలని భావిస్తున్నారు. దేశ ప్రజలంతా ఇప్పుడు గాంధీల కుటుంబంతోనే ఉన్నారు. రాహుల్, ప్రియాంకా గాంధీలు ఎంత కష్టపడుతున్నారో వారు చూస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను దుర్వినియోగం చేస్తున్న తీరుపై మండిపడుతున్నారు" అని వాద్రా వ్యాఖ్యానించారు. ఉత్తరాఖండ్‌లోని రుషికేష్‌లో ఆయన మాట్లాడుతూ.. అమేఠీ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు.

జనం ఆస్తిపై జగన్ కన్ను

ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఇవ్వొద్దు.. జిరాక్సులు మాత్రమే ఇవ్వండి...

సబ్‌రిజిస్ట్రార్లకు ప్రభుత్వం హుకుం

అమరావతి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): జనాల ఆస్తులపై జగన్ ప్రభుత్వం కన్నేసింది. రాష్ట్రమంతటా ఎన్నికల హడావుడి ఉంది. విపక్షాలన్నీ రాజకీయ ప్రచారాల్లో తలమునకలై ఉన్నాయి. జనాల ఆస్తులను కొట్టేసే తన కుట్రను అమలు చేయడానికి జగన్ సరిగ్గా ఈ సమయాన్నే ఎంచుకున్నారు. ప్రజలకు వారి ఆస్తుల ఒరిజినల్ పత్రాలు ఇవ్వకూడదని నిర్ణయించారు. ప్రభుత్వం వద్ద ప్రజల ఆస్తుల డేటాను, వారి వేలిముద్రలను కంప్యూటర్‌లో భద్రపర్చుతున్నారు. నిజానికి, ప్రభుత్వ ఆస్తులు అమ్మేయాలన్న విధానాన్ని హైకోర్టు అడ్డుకోవడంతో ప్రభుత్వ కార్యాలయాలు, భూములు, భవనాలను తాకట్టు పెట్టి సీఎం జగన్ గత ఐదేళ్లుగా అప్పులు తెస్తున్నారు. రాబోయే 25 ఏళ్ల కాలానికి మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టారు. తాజాగా రాష్ట్రంలోని గనులు, ప్రభుత్వానికి పక్కరాష్ట్రాల్లో ఉన్న గనులను కూడా తాకట్టు పెట్టి, ఖనిజాభివృద్ధి కార్పొరేషన్‌లో వాటాలను అమ్మేసి అప్పులు తెస్తున్నారు. ఆఖరికి రాష్ట్ర సచివాలయం కూడా తాకట్టు పెట్టి అప్పు తెచ్చారు. ప్రభుత్వ కార్యాలయాల తాకట్టు, అమ్మకాలు జగన్ అనుకున్నట్టుగా సాఫీగా సాగుతున్నాయి. ఇప్పుడు ఇంకో అడుగు ముందుకు వేశారు. జనం వద్ద వారి ఆస్తులకు సంబంధించిన ఒరిజినల్స్ లేకుండాచేసి.. వాటిని ప్రభుత్వ పెద్దలు తమకు సన్నిహిత కంపెనీ అయిన 'క్రిటికల్ రివర్'కు అప్పజెప్పారు. జనాల ఆస్తులు వారికి తెలీకుండా అమ్మేయడమో, తాకట్టు పెట్టడమో చేయబోతున్నారు. గతంలో ఈ డేటా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎన్ఐసీ వద్ద ఉండేది. ఇప్పుడు జగన్ ఉద్దేశపూర్వకంగా ఎన్ఐసీని పక్కకు నెట్టి, క్రిటికల్ రివర్‌ని తెరపైకి తీసుకొచ్చారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే ఈ ఆస్తుల డేటా, వేలిముద్రలను ఉపయోగించుకుని వాటిని అమ్మొచ్చు, తాకట్టుపెట్టొచ్చు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం ద్వారా సక్రమంగా ఉన్న భూములను సైతం వివాదాల్లోకి నెట్టి బ్లాక్‌మెయిలింగ్‌కు దిగి జనాలందరినీ తమ గుప్పిట్లోకి తెచ్చుకునే మాస్టర్‌ప్లాన్‌కు తెరతీశారు.

ఒకరోజులో ఎంతమందికైనా...

రాష్ట్రవ్యాప్తంగా 16 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 135 రకాల డాక్యుమెంట్లను పూర్తిగా జిరాక్సులే ఇవ్వాలని జగన్ ప్రభుత్వం హుకుం జారీ చేసింది. ఎట్టిపరిస్థితుల్లోనూ ఒరిజినల్ పత్రాలు ఇవ్వకూడదని గట్టిగా చెప్పారు. మరో 15 రోజుల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్యాలయాల్లోనూ జిరాక్సు పత్రాలనే కంపల్సరీ చేస్తారు. ఏదైనా ఆస్తిని కొనుగోలు చేయాలంటే అమ్మే వ్యక్తి వద్ద ఒరిజినల్ పత్రాలు చూసి కొనుగోలు చేస్తాం. కానీ, ఇక నుంచి ఒరిజినల్ పత్రాలుండవు. ఈ జిరాక్సులతో ఒక ఆస్తిని ఒకే రోజు ముగ్గురికి అమ్మొచ్చు. ఉదాహరణకు, వైజాగ్‌లోని ఆనందపురం, ద్వారకానగర్, మధురవాడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను పరిగణనలోకి తీసుకుంటే.. ఒక వ్యక్తి తన వద్దఉన్న జిరాక్సు ఆస్తి పత్రాలను చూపించి ఉదయం పదిన్నర గంటలకు ఆనందపురంలో ఒక వ్యక్తికి అమ్మేసి, మధ్యాహ్నం మధురవాడ రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిధిలో అదే ఆస్తికి సంబంధించిన మరో జిరాక్సును చూపించి ఇంకో వ్యక్తికి, సాయంత్రం ద్వారకానగర్ కార్యాలయం పరిధిలో ఇంకో జిరాక్సును చూపించి మరో వ్యక్తికి అమ్మేయొచ్చు. ఈ 3 కార్యాలయాల్లోని సబ్‌రిజిస్ట్రార్లు ఈసీ చెక్ చేసినప్పుడు అమ్ముతున్న వ్యక్తి పేరు మీదే చూపిస్తుంది. ఆస్తి అమ్మకాలకు సంబంధించిన మార్పులు ఈసీలో కనిపించాలంటే 24 గంటలు గడవాలి. ఈ లోపు ఆ జిరాక్సు పత్రాలతో ఎంతమందికైనా అమ్ముకోవచ్చు. అదే ఒరిజినల్ డాక్యుమెంట్ ఉంటే ఇవన్నీ కుదరవు.



వివాదాల్లోకి నెట్టి.. ఆ తర్వాత ఒరిజినల్స్ లేకుండా చేసి

జనాల ఆస్తులను వివాదాల్లోకి నెట్టి లబ్ధిపొందడానికి, వైసీపీకి బలం చేకూర్చడానికి జగన్ మాస్టర్ ప్లాన్ వేశారు. ముందుగా సక్రమంగా ఉన్న భూములన్నింటినీ ల్యాండ్ టైటిలింగ్ చట్టం పేరుతో వివాదాల రిజిస్టర్లోకి ఎక్కిస్తారు. టైటిల్ రిజిస్టర్ ఆఫీసర్ ఎవరనేది చట్టంలో ఎక్కడా రాయలేదు. రెండేళ్లలోగా ఆ భూమి యజమాని అది తనదే అని ఆ ఆఫీసర్ వద్ద నిరూపించుకోలేకపోతే తర్వాత హైకోర్టులో తేల్చుకోవాలి. ఎంతమంది సామాన్యులు లక్షల్లో ఖర్చులు భరించి హైకోర్టు వరకు వెళ్లగలరు?

వేలిముద్రల రిజిస్టర్లు మాయం

జనాల ఆస్తులు కొట్టేసే మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా ముందుగా రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో వేలిముద్రల రిజిస్టర్లు ఎత్తేశారు. ఆస్తి తమదని నిరూపించుకోవడానికి ఒరిజినల్ ఉండదు, వేలిముద్రల రిజిస్టర్ ఉండదు. పైగా రిజిస్ట్రేషన్ సందర్భంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇరుపార్టీలు వేసే వేలిముద్రలుంటాయి. వాటిని క్రిటికల్ రివర్ అనే కంపెనీ డిజిటల్‌గా స్టోర్ చేస్తుంది. పైగా పాతవిధానంలో ఒరిజినల్ పత్రాలపై ప్రతి పేపర్‌పై అమ్మేవ్యక్తి ఫిజికల్‌గా సంతకం పెడతాడు. ఈ కొత్త విధానంలో ఫిజికల్ సంతకాలు ఉండవు. వేలిముద్రల తొడుగులతో ఎన్నెన్ని నేరాలు, ఘోరాలు జరుగుతున్నాయో ప్రతి రోజూ చూస్తూనే ఉన్నాం. అలాంటిది ప్రజల ఆస్తుల వివరాలతో పాటు, ప్రజల వేలిముద్రలను కూడా ఒక ప్రైవేటు కంపెనీ వద్ద ప్రభుత్వం దాచడం జగన్ కుట్రలో భాగమే.

గీత, బైబిల్, ఖురాన్ సాక్షిగా...

అబద్ధాలే చెబుతాం!

(మొదటి పేజీ తరువాయి)

బీసీలు, కాపులు, అగ్రవర్ణ పేదలు... ఇలా ఏ వర్గాన్నీ వదలకుండా అందరినీ మాయ చేశారు. 'వచ్చే ఐదేళ్లలో ఇవి చేస్తాం' అంటూ ఓ పెద్ద జాబితా ఇచ్చి... 'గత ఐదేళ్లలో ఇవేవీ చేయలేదు' అని జగన్ స్వయంగా ఒప్పుకొన్నారు. శనివారం ఆయన వైసీపీ మేనిఫెస్టోను విడుదల చేశారు.

99 శాతం అమలు చేశారా?

2019 ఎన్నికల మేనిఫెస్టోలో 99శాతం హామీలు అమలు చేశాం' అనే అబద్ధంతో 2024 ఎన్నికల ప్రణాళికను మొదలుపెట్టారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు, మెగా డీఎస్సీ మాటే లేదు, ఉద్యోగుల సీపీఎస్ రద్దుకాలేదు, మద్య నిషేధం ఊసే లేదు, కాంట్రాక్టు/ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ పూర్తిగా జరగలేదు... ఇలా చెప్పుకొంటూ పోతే ఎన్నెన్నో! అయినాసరే... '99 శాతం హామీలు అమలు చేశాం' అని జగన్ చెప్పుకోవడం విశేషం. '2019లో చెప్పినట్లుగా పరిశ్రమలకు ప్రోత్సాహమిచ్చాం' అని కూడా చెప్పారు. వైసీపీ ఇచ్చిన ప్రోత్సాహకాల కారణంగా వచ్చిన పెట్టుబడులు ఎన్ని, పరిశ్రమలు ఏవి అనే ప్రశ్నలకూ సమాధానం చెబితే బాగుండేది! 2019 ఎన్నికల ముందు కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తామని గర్జించిన జగన్... తానే కేంద్రం ముందు మెడవంచిన సంగతి తెలిసిందే. తాజా మేనిఫెస్టోలోనూ హోదా ప్రస్తావన తెచ్చారు. కాకపోతే... గతంలోలా గర్జనలు లేవు. 'ప్రత్యేక హోదా కోసం నిరంతర కృషి కొనసాగిస్తాం' అని తేల్చేశారు.

'వచ్చే ఐదేళ్లలో పూర్తిచేస్తాం' అంటూ 2024 మేనిఫెస్టోలో ఒక జాబితా ఇచ్చారు. అందులో... మొట్టమొదటిదే పోలవరం! 2020 జూన్‌కు పూర్తి, 2021కిపూర్తి, 2022కు పూర్తి.. అంటూ పోలవరాన్ని సాగదీస్తూనే ఉన్నారు. ఇప్పుడు... 'వచ్చే ఐదేళ్లకు వాయిదా వేశారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు కట్టేశామని వైసీపీ పలుమార్లు గొప్పలు చెప్పుకొంది. మొదలుపెట్టి, వదిలేసిన పనులనూ పూర్తయిన వాటి ఖాతాలో వేసింది. ఎందుకో, ఏమోగానీ... 'టూచ్, అవేవీ పూర్తికాలేదు. వచ్చే ఐదేళ్లలో పూర్తిచేస్తాం' అని తాజా మేనిఫెస్టోలో పేర్కొంది. ఎప్పుడో పూర్తి కావాల్సిన భోగాపురం ఎయిర్‌పోర్టును కూడా 'వచ్చే ఐదేళ్లలో' అంటూ లెక్కలు మార్చేశారు.

కార్పొరేషన్లకు నిధులు ఇచ్చారా?

రకరకాల కార్పొరేషన్లు పెట్టి... వాటి ద్వారా వందలకోట్లు ఖర్చు చేశామని మేనిఫెస్టోలో గొప్పలకు పోయారు. నిజానికి... కేవలం పదుగురికి పదవులు ఇచ్చేందుకే వైఎస్ జగన్ కులానికో కార్పొరేషన్ పెట్టారు. కానీ... వాటికి నిధులూ లేవు, విధులూ లేవు. అందరికీ అమలు చేసే పథకాలనే ఆయా కార్పొరేషన్ల ద్వారా అమలు చేసినట్లుగా చూపించి...దానిని సదరు కులానికి జరిగిన ప్రత్యేక లబ్ధిగా చూపించడం జగన్ మార్కు మాయ! చేసింది కొంత... చేసినట్లు చెప్పుకొంటున్నది మాత్రం కొండంత! ఇదీ... జగన్ తీరు! మొదలుపెట్టినవీ పూర్తి చేసినట్లుగా చెప్పుకొంటూ... చివరికి జర్నలిస్టులకూ కుచ్చుటోపీ పెట్టేందుకు ప్రయత్నించారు. 60 శాతం ప్రభుత్వ వ్యయంతో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు 'శ్రీకారం' చుట్టాం అని గొప్పగా చెప్పారు. ఎన్నికల ముందు దరఖాస్తులు తీసుకోవడం తప్ప రాష్ట్రంలో ఏ జిల్లాలోనూ ఇళ్ల స్థలాల కేటాయింపు పూర్తికాలేదన్నది అసలు వాస్తవం. సామాజిక పింఛను రూ.2వేల నుంచి 3 వేలు చేస్తానన్నది 2019లో జగన్ ఇచ్చిన హామీ. కానీ... దీనిని నాలుగు విడతల్లో రూ.250 చొప్పున పెంచుతూ పోయారు. ఇప్పుడు దానిని రూ.3500 చేస్తారట! అది కూడా 2029 నాటికి!

- అమరావతి, ఆంధ్రజ్యోతి

సూపర్ సిక్స్ ముందు.. జగన్ మేనిఫెస్టో వెలవెల!

» అభివృద్ధి చేయలేనని సీఎం చేతులెత్తేశారు

» పింఛన్లపై అవ్వాతాతలకు షాకిచ్చారు: టీడీపీ

» ఎల్లుండి కూటమి మేనిఫెస్టో విడుదల

అమరావతి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజలకు తామిచ్చిన సూపర్ సిక్స్ హామీల ముందు సీఎం జగన్ మేనిఫెస్టో తేలిపోయిందని టీడీపీ వ్యాఖ్యానించింది. అందులో అభివృద్ధి ఊసే లేదని.. అభివృద్ధి చేయలేనని జగన్ చేతులెత్తేశారని విమర్శించింది. టీడీపీ అధికార ప్రతినిధి జీవీ రెడ్డి, ఎమ్మెల్సీ అశోక్‌బాబు శనివారమిక్కడ తమ పార్టీ కేంద్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 'అవ్వా తాతలకు జగన్ షాక్ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వారికి నెలకు రూ.4 వేలు పింఛను ఇస్తానని చంద్రబాబు హామీఇస్తే తాను నాలుగేళ్లపాటు కేవలం రూ.3 వేలే ఇస్తానని జగన్ చెప్పారు. ఎప్పుడో 2028లో రూ.250 పెంచుతానన్నారు. 2019 మేనిఫెస్టోలో మద్యపాన నిషేధం చేసి ఓట్లడుగుతానని చెప్పారు. ఇప్పుడా ఊసే లేదు. 25 మంది ఎంపీలను గెలిపిస్తే ప్రత్యేక హోదా తెస్తానని పోయినసారి డంబాలు పలికి ఈసారి దాని మాటే ఎత్తలేదు. పోలవరం ప్రాజెక్టును ఏడాదిలో పూర్తి చేస్తానని గతంలో చెప్పి ఈసారి పోలవరం అన్న పదమే లేకుండా జాగ్రత్తపడ్డారు. వైసీపీ మేనిఫెస్టో చూసి ఆ పార్టీ శ్రేణులే తిట్టుకుంటున్నాయి' అని అశోక్‌బాబు వ్యాఖ్యానించారు. ఇప్పుడున్న రాష్ట్ర బడ్జెట్ రూ.2.20 లక్షల కోట్లని, ఐదేళ్లలో ఇది రూ.4 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉన్నా ఇంకా పాత హామీలే కొనసాగిస్తానని జగన్ చెప్పడం సిగ్గుచేటని జీవీ రెడ్డి విమర్శించారు. '2014-19 మధ్య కాలంలో రైతు భరోసా కింద జగన్ రాష్ట్రంలోని రైతులకు ఒక్కో కుటుంబానికి రూ.37,500 ఇచ్చారు. టీడీపీ హయాంలో రుణ మాఫీ కింద ఒక్కో రైతుకు రూ.75 వేలు ప్రయోజనం చేకూరింది. అన్నదాత పథకం కింద రైతులకు రూ.20 వేలు ఇస్తామని టీడీపీ చెబితే తాను కేవలం రూ.16 వేలే ఇస్తానని జగన్ చెబుతున్నారు. మద్య నిషేధం, కరెంటు చార్జీలు, ఇసుక, పెట్రోలు, డీజిల్‌పై తాను ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారు. పాతిక లక్షల ఇళ్లు నిర్మిస్తామన్న హామీ నెరవేరలేదు. అంగన్‌వాడీ, ఆశా, హోంగార్డులను మోసగించారు. సీపీఎస్ రద్దు, మెగా డీఎస్సీపై మాట తప్పాడు. మేనిఫెస్టోలో 85 శాతం హామీలు అమలు చేయలేదు. కానీ 99% అమలు చేశామని అసత్యాలు చెబుతున్నాడు. తనకు మేనిఫెస్టో బైబిల్, ఖురాన్, భగవద్గీతతో సమానమంటూ ఆ పవిత్ర గ్రంథాలను కూడా జగన్ అవమానిస్తున్నాడు' అని విమర్శించారు. కాగా.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తమ మేనిఫెస్టోను ఈ నెల 30వ తేదీన విడుదల చేయనున్నాయి. మూడు పార్టీల ముఖ్య నేతలు సంయుక్తంగా దీనిని విడుదల చేస్తారు.

రైల్వే జోన్‌కు జగనే శాపం!

» భూములు ఇవ్వకే ఏర్పాటు కాలేదు

» కూటమి వస్తేనే కల సాకారం

» టీడీపీ, జనసేన, బీజేపీ స్పష్టీకరణ

అమరావతి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): సీఎం జగన్ చేష్టలు విశాఖలో రైల్వేజోన్‌కు శాపంగా మారాయని టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు ధ్వజమెత్తాయి. రాష్ట్ర ప్రభుత్వం భూములు ఇవ్వకపోవడం వల్లే విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు కాలేదని, దానిని కప్పిపుచ్చుకోవడానికి సీఎం జగన్, మంత్రి బొత్స కుంటి సాకులతో కాలక్షేపం చేస్తున్నారని దుయ్యబట్టాయి. ఈ మూడు పార్టీల అధికార ప్రతినిధులు లంకా దినకర్(బీజేపీ), పిల్లి మాణిక్యాలరావు(టీడీపీ), గౌతమ్ (జనసేన) శనివారమిక్కడ టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రైల్వే జోన్ విశాఖకు తేవాలన్న చిత్తశుద్ధి జగన్‌కు, వైసీపీకి లేవు. అసత్యాలు చెప్పడంలో చూపించే శ్రద్ధ జోన్ ఏర్పాటుపై లేదు. ప్రభుత్వం భూములు ఇవ్వకపోవడం వల్లే రాష్ట్రానికి రైల్వే జోన్ రాలేదని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ చెబితే దాన్ని వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. విశాఖలో రైల్వే స్థలాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని దానికి బదులుగా ముడసర్లోవ రిజర్వాయర్ వద్ద 52ఎకరాలు ఇచ్చింది. ఆ భూమిని రైల్వే జోన్‌కు ఇచ్చామని బొత్స అబద్ధాలు చెబుతున్నారు. నిబంధనల ప్రకారం రిజర్వాయర్ ముంపు ప్రాంతంలో ఉన్న ఆ భూమికి చుట్టూ 800ఎకరాల్లో ఏ నిర్మాణం చేపట్టకూడదు. మరి రైల్వే జోన్ భవనాల నిర్మాణం ఎలా చేస్తారు? దీనిపై ప్రజల్లో తీవ్ర విమర్శలు రావడంతో 2023 డిసెంబరులో వేరే భూమిని కేటాయించారు. కానీ దాన్ని రైల్వేశాఖకు బదలాయించలేదు. దానిపై నా విమర్శలు రావడంతో ఇటీవల భూముల బదలాయింపు జరిగింది. ఇవే భూములు 2019లోనే ఇచ్చి ఉంటే ఈ సరికి జోన్ ఆచరణలోకి వచ్చేది. జోన్‌కు కేంద్రం 2020-21 బడ్జెట్‌లో రూ.106 కోట్లు కేటాయించింది. భూముల్లేక ఆ నిధులు మురిగిపోయాయి. 2009-14మధ్య కాంగ్రెస్ ఈ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులకు ఏడాదికి సగటున రూ.886 కోట్లు మాత్రమే ఇచ్చింది. ఎన్డీయే ప్రభుత్వం దానిని రూ.7,500 కోట్లకు పెంచింది. రాష్ట్రంలో రూ.70 వేల కోట్ల విలువైన పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ఇంత చేస్తుంటే ఇంకా కేంద్రాన్ని తప్పుబట్టడానికి వైసీపీ మంత్రులకు సిగ్గుండాలి' అని దినకర్ విమర్శించారు. సీఎం ఉత్తరాంధ్రకు ద్రోహం చేస్తున్నా ఈ ప్రాంతానికి చెందిన బొత్సకు మాట్లాడే శక్తి లేదని మాణిక్యాలరావు ఎద్దేవా చేశారు. వరదలు వస్తే మునిగిపోయే స్థలం ఇచ్చి.. అందులో రైల్వే జోన్ కట్టలేదని బొత్స చెప్పడం దుర్మార్గమని గౌతమ్ అన్నారు. కూటమి ప్రభుత్వం వస్తేనే రైల్వే జోన్ ఏర్పాటు కల సాకారమవుతుందని చెప్పారు.



www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru







అసెంబ్లీకి 2,705, లోక్‌సభకు 503

ఆమోదం పొందిన నామినేషన్లు

- పార్లమెంటుకు అత్యధికంగా నంద్యాలలో అసెంబ్లీకి అత్యధికంగా తిరుపతిలో పోటీ
- రేపటి వరకు ఉపసంహరణకు గడువు
- సీఈవో ముఖేశ్‌కుమార్ మీనా వెల్లడి



3కే రన్‌ను ప్రారంభిస్తున్న రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

అమరావతి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి దాఖలైన నామినేషన్లలో అసెంబ్లీకి 2,705, లోక్‌సభకు 503 నామినేషన్లను ఆమోదించినట్టు ఎన్నికల ప్రధానాధికారి(సీఈవో) ముఖేశ్‌కుమార్ మీనా వెల్లడించారు. అదేవిధంగా ఎంపీ స్థానాలకు సంబంధించి 183, అసెంబ్లీ స్థానాలకు సంబంధించి 939 నామినేషన్లను తిరస్కరించినట్లు తెలిపారు. ఈ నెల 18 నుంచి 25 వరకు 25 పార్లమెంటు స్థానాలకు మొత్తం 686 నామినేషన్లు, 175 అసెంబ్లీ స్థానాలకు మొత్తం 3,644 నామినేషన్లు దాఖలైనట్లు చెప్పారు. లోక్‌సభకు సంబంధించి అత్యధికంగా గుంటూరు స్థానంలో 47, అత్యల్పంగా శ్రీకాకుళం స్థానానికి 16 నామినేషన్లు దాఖలయ్యాయన్నారు. పరిశీలన అనంతరం.. అత్యధికంగా నంద్యాల పార్లమెంటు స్థానంలో 36, అత్యల్పంగా రాజమండ్రి పార్లమెంటు స్థానంలో 12 నామినేషన్లు ఆమోదం పొందినట్టు వివరించారు. అసెంబ్లీ స్థానాలకు సంబంధించి అత్యధికంగా తిరుపతిలో 52, అత్యల్పంగా చోడవరంలో 8 నామినేషన్లు దాఖలయ్యాయన్నారు. పరిశీలన అనంతరం అత్యధికంగా తిరుపతిలో 48, అత్యల్పంగా చోడవరంలో 6 నామినేషన్లు ఆమోదం పొందాయని తెలిపారు. ఈ నెల 29 వరకు(సోమవారం) నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉందన్నారు.

ఓటింగ్ శాతం పెంచుదాం

గుంటూరు తూర్పు, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): గత ఎన్నికల్లో 79 శాతం ఓటింగ్ నమోదైంది.. ఈసారి 83 శాతానికి పెంచేలా కృషి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) ముఖేష్ కుమార్ మీనా చెప్పారు. లెట్స్ ఓట్ సంస్థ, జిల్లా యంత్రాంగం.. తొలిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్న యువతతో కలిసి శనివారం గుంటూరులో 3కే వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మీనా ప్రారంభించి, విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో 18-19 సంవత్సరాల వయస్సున్న ఓటర్లు గత ఏడాది అక్టోబరులో జారీ చేసిన ఓటర్ల జాబితాలో 2.5 లక్షలు మంది ఉంటే.. అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సేవా సంస్థల కృషి వల్ల వారి సంఖ్య 10.3 లక్షలకు చేరిందన్నారు.

వైసీపీ కుట్రలో సీఎస్ భాగస్వామి: పాతూరి

అమరావతి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): 'సామాజిక పెన్షన్ల పంపిణీలో అధికార యంత్రాంగం ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తోంది. వైసీపీకి రాజకీయ లబ్ధి చేకూర్చే కుట్రలో భాగమైంది' అని బీజేపీ నాయకుడు పాతూరి నాగభూషణం విమర్శించారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ముందు జాగ్రత్తగా కలెక్టర్లతో సమీక్షించకపోవడం, మూడు రోజుల పాటు పెన్షన్లు పంపిణీ చేస్తామంటూ వక్రభాష్యం చెప్పడం కుట్రలో భాగమే' అని తెలిపారు.

జగన్ మేనిఫెస్టోని ప్రజలు నమ్మరు: యామినీ శర్మ

అమరావతి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఓట్ల కోసం వైసీపీ అధినేత జగన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోను రాష్ట్ర ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మరని బీజేపీ అధికార ప్రతినిధి సాదినేని యామినీ శర్మ అన్నారు. ఆమె శనివారం ఓ ప్రకటన విడుదల చేస్తూ... 'మద్య నిషేధం చేస్తానని మాటిచ్చావ్..మహిళల మంగళ సూత్రాలు పోతున్నా ఆదాయమే ముఖ్యమని అనుకొంటున్నావు. బీసీలు వెన్నుముక అన్నావ్..వారిని మాటలతో మభ్యపెట్టావు. రైతులకు ఏటా రూ.12,500 ఇస్తానన్నావ్..నరేంద్ర మోదీ ఇచ్చే రూ.6 వేలు అందులో కలిపేసి మోసగించావు. అమ్మఒడిలో రూ.రెండు వేలు కోత కోశావు. అంగన్వాడీలకు తెలంగాణ కన్నా ఎక్కువ ఇస్తానని, అడిగితే లాఠీలతో కొట్టించావు. నిరుద్యోగులకు జనవరిలో కేలండర్, ఉద్యోగులకు ఓపీఎస్ అన్నావ్... అన్నీ విస్మరించి ఇప్పుడు మరోసారి మభ్యపెడుతున్నావు' అంటూ యామినీ శర్మ ఎద్దేవా చేశారు.

మరింత హీటు..

వడగాడ్పుల గుప్పిట్లో తూర్పు, దక్షిణ భారతం



ధర్మవరంలో ఎండ వేడికి దగ్ధమవుతున్న ద్విచక్ర వాహనం

- మే 2 వరకు గాడ్పుల తీవ్రత
- రాయలసీమ, కోస్తా, తెలంగాణాల్లో 44 డిగ్రీలకుపైగా నమోదు
- మే 9 నాటికి మరింత పెరిగే అవకాశం
- భారత వాతావరణ శాఖ హెచ్చరిక

అమరావతి, విశాఖపట్నం ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): వేసవి ఎండల తీవ్రత పెరుగుతుండడంతో తూర్పు, దక్షిణ భారతాల్లోని అనేక ప్రాంతాలు వడగాడ్పుల గుప్పిట్లో చిక్కుకున్నాయి. ఇంకా తూర్పు భారతానికి ఆనుకుని మధ్య, ఉత్తరాదిలో పలు ప్రాంతాల్లో వడగాడ్పులు వీస్తున్నాయి. ఈ ప్రాంతాల్లో శుక్రవారం ప్రారంభమైన వడగాడ్పుల తీవ్రత వచ్చే నెల రెండో తేదీ వరకు కొనసాగుతుందని, తరువాత తొమ్మిదో తేదీ వరకూ మధ్యస్థంగా ఉంటుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ నెల 26వ తేదీ నుంచి వచ్చే నెల తొమ్మిదో తేదీ వరకూ దేశంలో పరిస్థితులపై భారత వాతావరణ శాఖ బులెటిన్ విడుదల చేసింది. ఈనెల 26 నుంచి వచ్చే నెల రెండో తేదీ వరకు రాయలసీమలోని అనేక ప్రాంతాలు, కోస్తాంధ్ర, తెలంగాణ, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో పలు ప్రాంతాలు, తమిళనాడు, పుదుచ్చేరి, జార్ఖండ్‌లలో పగటి ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలకుపైగా నమోదవుతాయని పేర్కొంది. బిహార్, ఉత్తరప్రదేశ్‌లో తూర్పు ప్రాంతం, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్ తదితర ప్రాంతాల్లో 42 డిగ్రీల వరకు నమోదవుతుందని తెలిపింది. ఈ వారంలో పశ్చిమ బెంగాల్‌లో అనేక ప్రాంతాల్లో తీవ్ర వడగాడ్పులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్‌లో వడగాడ్పులు వీస్తాయని, తమిళనాడు, కేరళ, కర్ణాటకలోని తీర ప్రాంతాలు, కొంకణ్, గోవా, మేఘాలయ, త్రిపుర, అసోంలలో వేడి వాతావరణం, ఎండలు కాస్తాయని హెచ్చరించింది. వచ్చే నెల రెండు నుంచి తొమ్మిదో తేదీ వరకూ ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయి. ఈ సమయంలో ఉత్తరప్రదేశ్ నుంచి పశ్చిమ బెంగాల్ వరకు, ఒడిశా నుంచి తమిళనాడు వరకు, ఛత్తీస్‌గఢ్ నుంచి గుజరాత్ వరకు వడగాడ్పులు ప్రభావం మధ్యస్థంగా ఉంటుందని పేర్కొంది. ఒకపక్క ఉష్ణోగ్రతలు పెరగడం, మరోవైపు గాడ్పులు వీయనున్నందున దేశంలో అనేక ప్రాంతాలు వేడెక్కుతాయి.

'ఎండ మంట'కు బైక్ దగ్ధం

- శ్రీసత్యసాయి జిల్లాలో ఘటన

ధర్మవరం, ఏప్రిల్ 27: శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని మదీనా మసీదు వద్ద నిలిపిన ఓ ద్విచక్ర వాహనం ఎండ తీవ్రతకు మంటలు చెలరేగి దగ్ధమైంది. వాహనదారుడు శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో రోడ్డు పక్కన తన స్కూటర్‌ను పార్కింగ్ చేసి వెళ్లాడు. నీడ లేకపోవడంతో అధిక ఉష్ణోగ్రత కారణంగా మంటలు చెలరేగాయి. స్థానికులు ఆర్పేందుకు ప్రయత్నించినా సాధ్యం కాలేదు. వాహనం కాలి బూడిదైంది. ధర్మవరం పట్టణంలో శనివారం 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

చాగలమర్రిలో 45.9 డిగ్రీలు

రాష్ట్రంలో ఎండ మరింత తీవ్రం కానున్నది. రానున్న రెండు రోజులు 1-2 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. ఉత్తరాంధ్రలోని కొన్ని మండలాల్లో 46-47డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. మరిన్ని మండలాల్లో వడగాడ్పుల తీవ్రత పెరిగే అవకాశముంది. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 148 మండలాల్లో వడగాడ్పుల ప్రభావం చూపనుంది. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లోని 58 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీస్తాయని వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. శనివారం 77 మండలాల్లో తీవ్రంగా, 98 మండలాల్లో మోస్తరు వడగాడ్పులు వీచాయి. నంద్యాల జిల్లా చామలమర్రిలో రికార్డు స్థాయిలో 45.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఏడాదిలో ఇదే అత్యధికం. ఇక, తిరుపతి జిల్లా రేణిగుంటలో 45.7, కడప జిల్లా ఖాజీపేట, మన్యం జిల్లా సాలూరులో 45.2, విజయనగరం జిల్లా గజపతినగరం, కర్నూలు జిల్లా కోడుమూరులో 44.8, అనంతపురం జిల్లా తాడిపత్రిలో 44.4, పల్నాడు జిల్లా మాచర్ల, శ్రీకాకుళం జిల్లా బూర్జలో 44.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు దక్షిణ ఛత్తీస్‌గఢ్ పరిసరాల్లో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం, మహారాష్ట్ర నుంచి కర్ణాటక, రాయలసీమ మీదుగా తమిళనాడు వరకు విస్తరించిన ఉపరితల ద్రోణి ప్రభావంలో అక్కడక్కడా వర్షాలు కురిశాయి. రానున్న 24 గంటల్లో కోస్తాలో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

LAND FOR SALE
(AP) ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని అమరావతికి 45KM లో విజయవాడ to జగదల్‌పూర్ NH-30, హైవేకు ఆనుకొని 50 ఎకరాలు ఏదైన ఆర్గనైజేషన్‌కు లేదా సంస్థకు అయినా అనుకూలమైన భూమి అమ్మకానికి కలదు.
సంప్ర :96036 56199,85004 48573
AJB-181698

టీడీపీలోకి కోడి కత్తి శ్రీను కుటుంబం

ముమ్మిడివరం, ఏప్రిల్ 27: కోడి కత్తి శ్రీను కుటుంబ సభ్యులు శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన జనిపల్లి తాతారావు (కోడి కత్తి శ్రీను తండ్రి), జనిపల్లి సావిత్రి (తల్లి), జనిపల్లి సుబ్బరాజు (అన్నయ్య) జనిపల్లి వెంకటేశ్వరరావు (చిన్నాన్న), జనిపల్లి నాగేశ్వరరావు లకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ముమ్మిడివరం అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం ఠాణేలంక పెదపేటలో జరిగిన ఈ కార్యక్రమంలో జనిపల్లి శ్రీనివాసరావు (కోడి కత్తి శ్రీను) మాట్లాడుతూ ఐదేళ్లపాటు సెంట్రల్ జైలులో మగ్గిపోతున్న సమయంలో వైసీపీ నాయకులు మినహా మిగిలిన రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు తనకు అండగా నిలిచాయన్నారు.

పాలీసెట్‌కు 88.74 శాతం హాజరు

అమరావతి, (ఆంధ్రజ్యోతి): డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు శనివారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పాలీసెట్‌కు 88.74 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. 1,59,989 మంది పాలీసెట్‌కు దరఖాస్తు చేసుకోగా, 1,41,978 మంది పరీక్ష రాశారు. 442 కేంద్రాల్లో పరీక్ష జరిగింది. సెట్ ప్రాథమిక కీని ఈ నెల 30న విడుదల చేస్తామని, మే 10 లోపు ఫలితాలు ఇస్తామని నైపుణ్యాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
ద.మ. రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చును

బహిరంగ ఇ-టెండరు ప్రకటన నం. DRM/Works/SC/32-42/2024/OT, తేది. 24.04.2024
PUB/0381

భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారుచే తేది. 22.05.2024న 14.00 గం. ల వరకు దిగువ పనుల కొరకు ఇ-టెండర్ కోరబడుచున్నవి.

క్ర.సం నం. 01.ఇ-టెండరు నం.:32_CO_SC_24_OT. పనిపేరు:. BPQ-KZJ, KZJ-KI,WD-SC&SC-KZJ సెక్షన్‌లు: త్రూ రైల్ రెన్యూవల్ (ఎస్) పని & కంప్లీట్ ట్రాక్ రెన్యూవల్ (ఎస్) తో కనెక్షన్‌లోని SR.DEN/NORTH/SC, SR.DEN/WEST/SC&DEN/CENTRAL/SC సెక్షన్‌ల క్రింద వివిధ లొకేషన్‌ల వద్ద సిటులో మొబైల్ ఫ్లాష్ బట్ వెల్డింగ్ ప్లాంట్ యొక్క మీన్స్‌చే రైల్ జాయింట్స్ 60కెజి/52కెజి యొక్క వెల్డింగ్. సుమారు టెండరు విలువ రూ: 8,64,56,399/- బయానా: రూ:5,82,300/-, పూర్తి చేయు కాలం: 12 నెలలు. నిర్వహణ కాలం: నెలలు: లేదు.

క్ర.సం నం. 02.ఇ-టెండరు నం.:33_CR_SC_24_OT. పనిపేరు:. SC-KZJ సెక్షన్: SSE/P.WAY/CR KZJ అధికార పరిధి క్రింద స్లాబ్ వగైరాల యొక్క పికింగ్ అప్, డీపీడింగ్, కెజిడ్‌కెజె యార్డ్ ద్వారా ఇంప్రూవింగ్ ట్రాక్ డ్రైనేజ్ యొక్క రిపేర్లు/మెరుగుదలలు. సుమారు టెండరు విలువ రూ: 1,00,22,765/- బయానా: రూ:2,00,200/-, పూర్తి చేయు కాలం: 12 నెలలు. నిర్వహణ కాలం:నెలలు: లేదు.

క్ర.సం నం. 03.ఇ-టెండరు నం.:34_S_SC_24_OT. పనిపేరు: DKJ-MUGR సెక్షన్: AWM-MUGR స్టేషన్ మధ్య కి.మీ. 101/7-8 వద్ద బ్రిడ్జ్ నం.152 కొరకు 3x12.2 మీ.ల పిఎస్‌సి స్లాబ్స్‌తో 3x12.20 మీ.ల స్టీల్ గిర్డర్ల పెంపుదల రిప్లేస్‌మెంట్ ప్రతిపాదన. సుమారు టెండరు విలువ రూ: 1,54,28,120/- బయానా రూ. 2,27,200/-, పూర్తి చేయు కాలం: 09 నెలలు. నిర్వహణ కాలం:నెలలు: 36.

క్ర.సం నం. 04.ఇ-టెండరు నం.:35_S_SC_24_OT. పనిపేరు:. SW 1) డోర్నకల్ జంక్షన్: డోర్నకల్ సరకు నిర్వహణ డిపో: సరకు నిర్వహణ సదుపాయాల యొక్క పెంపుదల. SW 2) డోర్నకల్ జంక్షన్: డోర్నకల్ వద్ద హెల్త్ యూనిట్ యొక్క మెరుగుదల. SW 3) కెజిడ్‌కెజె-బిజడ్‌కెజె సెక్షన్: డోర్నకల్ వద్ద రైల్వే ఇన్‌స్టిట్యూట్& కమ్యూనిటీ హాళ్లకు రినోవేషన్/రిప్లేస్‌మెంట్. SW 4) డికెజె - ఎంయుజిఆర్ సెక్షన్: భద్రాచలం రోడ్ వద్ద రైల్వే ఇన్‌స్టిట్యూట్& కమ్యూనిటీ హాళ్లకు రినోవేషన్/రిప్లేస్‌మెంట్. సుమారు టెండరు విలువ రూ: 3,02,86,375/- బయానా: రూ: 3,01,500/-, పూర్తి చేయు కాలం: 09 నెలలు. నిర్వహణ కాలం: నెలలు: 36.

క్ర.సం నం. 05. ఇ-టెండరు నం.:36_N_SC_24_OT. పనిపేరు: BPQ-KZJ సెక్షన్: ADEN-RDM సబ్ డివిజన్ క్రింద ఒపిఎల్-ఐఎంకెటి స్టేషన్‌ల మధ్య కి.మీ. 342/19-21 వద్ద కి.మీ. 343/23-25 నుండి ఎల్‌సి నం.14 వద్ద ఎల్‌సి నం.13 నుండి లింక్ రోడ్ ఏర్పాటుకు కి.మీ. 343/23-25 వద్ద మాన్డ్ లెవల్ క్రాసింగ్ నం.13 యొక్క క్లోజర్ ప్రతిపాదన. సుమారు టెండరు విలువ రూ: 1,66,58,018/- బయానా: రూ:2,33,300/-, పూర్తి చేయు కాలం: 09 నెలలు. నిర్వహణ కాలం: నెలలు: 36.

క్ర.సం నం. 06. ఇ-టెండరు నం.:37_N_SC_24_OT. పనిపేరు: 2 సంవత్సరాల కొరకు Sr.DEN/North/SC అధికార పరిధిలోని RDM, PDPL, SKZR, BPA, WIRR, MAGH వద్ద RDM, MCI, BPA, SKZR TTM రెస్ట్ హౌస్‌ల వద్ద RDM, MCI, KRMR, BPA, SKZR & BPQ & సబార్డినేట్ రెస్ట్ హౌసెస్ వద్ద ఆఫీసర్స్ రెస్ట్ హౌస్‌ల కొరకు నిర్వహణ సర్వీసులు మరియు హౌస్ కీపింగ్ ఏర్పాట్లు. సుమారు టెండరు విలువ రూ: 79,57,871/- బయానా: రూ:1,59,200/-, పూర్తి చేయు కాలం: 24 నెలలు. నిర్వహణ కాలం: నెలలు: లేదు.

క్ర.సం నం. 07. ఇ-టెండరు నం.:38_NW_SC_24_OT. పనిపేరు: KHNP-KLBG సెక్షన్: టన్నెల్ అప్రోచ్‌ల వద్ద సైడ్ డ్రైన్‌ల యొక్క నిర్మాణం మరియు టన్నెల్ లోని ట్రాలీ రిఫ్యూజెస్ వద్ద టన్నెల్ వాల్ లకు పటిష్టపరచుట. సుమారు టెండరు విలువ రూ: 1,53,63,664/- బయానా: రూ:2,26,900/-, పూర్తి చేయు కాలం: 06 నెలలు. నిర్వహణ కాలం: నెలలు: 36.

క్ర.సం నం. 08. ఇ-టెండరు నం.:39_NW_SC_24_OT. పనిపేరు: VKB-PRLI సెక్షన్: SW1) జన్వాల్ - స్టేషన్ బిల్డింగ్ రిహాబిలిటేషన్. 2) హెచ్‌ఇఆర్ - స్టేషన్ బిల్డింగ్ రిహాబిలిటేషన్. సుమారు టెండరు విలువ రూ: 3,29,71,578/- బయానా: రూ:3,14,900/-, పూర్తి చేయు కాలం: 09 నెలలు. నిర్వహణ కాలం: నెలలు: 36.

క్ర.సం నం. 09. ఇ-టెండరు నం.:40_NW_SC_24_OT. పనిపేరు: PDPL-NZB సెక్షన్: DEN/NW/SC అధికార పరిధిలోని ADEN/KRMR - సబ్ డివిజన్ క్రింద బ్రిడ్జ్ రక్షణ పనులు రిపేర్లు. సుమారు టెండరు విలువ రూ: 1,46,90,273/- బయానా: రూ:2,23,500/-, పూర్తి చేయు కాలం: 12 నెలలు. నిర్వహణ కాలం: నెలలు: 06.

క్ర.సం నం. 10. ఇ-టెండరు నం.:41_W_SC_24_OT. పనిపేరు: SC-WD సెక్షన్: SW 1) సేరం - సేరం వద్ద పిఎఫ్-1 యొక్క కాపింగ్ వాల్ మరియు ప్లాట్‌ఫామ్ సర్ఫేస్‌కు అభివృద్ధి పనులు. 2) సెరం - సెరం వద్ద పిఎఫ్ -1 పై సిఓపి యొక్క ఏర్పాటు మరియు ప్లాట్ ఫామ్ ఫెన్సింగ్‌కు అభివృద్ధి పనులు. సుమారు టెండరు విలువ రూ: 3,20,50,037/- బయానా: రూ:3,10,300/-, పూర్తి చేయు కాలం: 09 నెలలు. నిర్వహణ కాలం: నెలలు: 06.

క్ర.సం నం. 11. ఇ-టెండరు నం.:42_BRS_SC_24_OT. పనిపేరు: SC-WD సెక్షన్: SW 1) SC-WD సెక్షన్ యొక్క SC-HSJ స్టేషన్ల మధ్య కి.మి. 190/37 - 41 వద్ద స్పాన్ 4x17.19 మీటర్ల యొక్క బ్రిడ్జ్ నం.239 అప్ గిర్డర్ల కొరోడెడ్ టాప్ ఫ్లేంజ్ యొక్క రీప్లేస్‌మెంట్. SW 2) SC-WD సెక్షన్ యొక్క SC-HSJ స్టేషన్ల మధ్య కి.మి. 190/38 - 42 వద్ద స్పాన్ 4x17.19 మీటర్ల యొక్క బ్రిడ్జ్ నం.239డిఎన్ యొక్క గిర్డర్ల కొరోడెడ్ టాప్ ఫ్లేంజ్ యొక్క రీప్లేస్‌మెంట్.

సుమారు టెండరు విలువ రూ: 78,20,147/- బయానా: రూ:1,56,400/-, పూర్తి చేయు కాలం: 03 నెలలు. నిర్వహణ కాలం: నెలలు: 06.

1. టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
2. కాగోరు టెండరుదారులందరూ బయానా (వర్తించినచో)ను ఆన్‌లైన్ చెల్లింపులు/బిజి ద్వారా మాత్రమే చెల్లించవలసిందిగా కోరబడు చున్నారు.
3. ఏ కారణం తెలుపకనే టెండరును రద్దు చేయు హక్కు రైల్వే కలిగి ఉంది.
4. కాగోరు టెండరుదారులందరూ GSTIN గుర్తింపు నంబర్లు పొంది వారి ఆఫర్లతోపాటు దాఖలు చేయవలెను.
Sr. DEN / కో-ఆర్డినేషన్ / సికింద్రాబాద్

ఇ-టెండరు ప్రకటన నం.434/DRM/W/GNT OF తేది: 25.04.2024
PUB/0384
దిగువ సంతకందారు 21.05.2024న 15.30 గం.వరకు దిగువ తెలిపిన పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.1. టెండరు ఐడి: 2676 ఎస్ఆర్. డిఇఎన్/డిఇఎన్: వెస్ట్. పని వివరణ: గుంటూరు- కృష్ణ కెనాల్ నుండి గుంటూరు స్టేషన్ వరకు కొత్త పైప్ లైన్ ఫేజ్-4 పని: ప్రస్తుత కృష్ణ బ్రిడ్జి (వెస్ట్) మరియు ఇతర అనుబంధ పనులతో పాటు కొత్త పైప్ లైన్ వేయుట. సుమారు విలువ రూ. 3,01,75,770/-, బిడ్ సెక్యూరిటీ రూ. 3,00,900/-

క్ర.సం.2. టెండరు ఐడి: 2677 ఎస్ఆర్. డిఇఎన్/డిఇఎన్: వెస్ట్. పని వివరణ: ఎస్‌డబ్ల్యు-1: డిఇఎన్/వెస్ట్/జిఎన్‌టి సెక్షన్‌లోని సర్వీస్ భవనాలు మరియు స్టేషన్‌లకు మెరుగుదలలు, ఎస్‌డబ్ల్యు-2: డిఇఎన్/వెస్ట్/జిఎన్‌టి సెక్షన్‌లోని సిబ్బంది క్వార్టర్లకు మెరుగుదలలు. సుమారు విలువ రూ. 1,57,72,880/-, బిడ్ సెక్యూరిటీ రూ. 2,28,900/-

1.ఇ-బిడ్ల ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేది 21.05.2024న 15.30 గం.వరకు. సవివర సమాచారం కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in కు లాగిన్ కాగలరు.
2. తదుపరి ఏవేని సమాచారం/సవరణ ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా తెలియజేయబడును.
డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు), గుంటూరు.

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా)
PUB/0385
భారత రాష్ట్రపతి తరుపున, చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్మాణం, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండరు కోరుచున్నారు.

క్ర.సం.1. టెండరు కోరుతూ ప్రకటన నం: టెండరు నం. ఇ29సిటిఆర్‌డిఎస్‌సి 01-2024-25, తేది: 24.04.2024. పని పేరు: దక్షిణ మధ్య రైల్వేలోని గుంటూరు డివిజన్‌పై తెనాలి-గుంటూరు-కృష్ణ కెనాల్ సెక్షన్ (డబుల్ లైన్)లోని మల్టీ పనులు మరియు ఫీడర్‌తో 2x25కెవి ఎటి ఫీడింగ్ విధానంకు ప్రస్తుత 1x25కెవి విధానం యొక్క ఓహెచ్ఇ అప్‌గ్రేడేషన్ యొక్క డిజైన్, సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పని చేయుంచుట. వివరాలు: అంచనా వ్యయం: రూ. 27,42,11,398.06/-, బయానా/బిడ్ సెక్యూరిటీ రూ. 15,21,100/-, దాక్యుమెంట్ ధర రూ. ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకొనగలరు., పూర్తి చేయుటకాలం: 9 నెలలు, బిడ్డింగ్ విధానం: రెండు ప్యాకెట్ విధానం, ముగింపు తేది: 20.05.2024న 15.00 గం.కు.

1.బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ http://ireps.gov.inకు లాగిన్ కాగలరు.
2. బిడ్డర్లు IREPS.gov.in ద్వారా బిడ్ సెక్యూరిటీ కల్పించవలెను లేదా షెడ్యూల్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి బ్యాంక్ గ్యారంటీ బాండ్‌ను దాఖలు చేయవలసి ఉంటుంది. బ్యాంక్ గ్యారంటీ బాండ్ అనుబంధం-VII ప్రకారం ఉండవలెను మరియు అది సదరు కాలం వరకు చెల్లుబాటు అవుతుంది.
3. టెండరుదారు టెండరు ముగింపు కాలం అయినట్టి సదరు పదిహేను రోజుల కాలంలోగా మాత్రమే వారి ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయవలెను.
4. టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది) కొరకు టెండరు దాఖలు ప్రారంభ కాలం తేది వరకు గమనించగలరు.
డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్-II/ (నిర్మాణం), సికింద్రాబాద్

బహిరంగ ఇ-టెండరు ప్రకటన నం.DRM/Works/BZA/12/2024, తేది: 26.04.2024
PUB/0387
భారత రాష్ట్రపతి తరుపున, దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఒక్కో తేదీన 15.00 గం.వరకు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.1. టెండరు నం.ఇ-15-ఈస్ట్-బిజడ్‌ఎ-2024. పని వివరాలు- పని పేరు: ఎస్‌డబ్ల్యు-1: రాయనపాడు వద్ద వ్యాగన్ వర్క్‌షాప్ కాలనీలోని క్వార్టర్లకు ప్రత్యేక మరమ్మతులు పనులు. ఎస్‌డబ్ల్యు-2: డబ్ల్యుడబ్ల్యుఎస్/ఆర్‌ఎవైపిఎస్‌లోని బాడీ షాప్, వీల్ షాప్ మరియు ఇతర స్టీల్ స్ట్రక్చర్లలోని స్టీల్ స్ట్రక్చర్ పెయింటింగ్. పూర్తి చేయుకాలం: 12 (పన్నెండు) నెలలు, టెండరు విలువ రూ. 2,62,95,354/-, బయానా రూ. 2,81,500/-, ముగింపు తేది: 08.05.2024

క్ర.సం.2. టెండరు నం. ఇ-05-సెంట్రల్-2024. పని వివరాలు- పని పేరు: ఎస్‌డబ్ల్యు-1: తెనాలి- ఎస్ఎస్ఇ/డబ్ల్యు/డిఇఎల్ సెక్షన్‌లోని సిబ్బంది క్వార్టర్ల ఏర్పాట్లు ఈస్ట్ కాలనీ స్టాఫ్ క్వార్టర్లు, వాటర్ సరఫరా మరియు డ్రైనేజీ మరమ్మతులు. ఎస్‌డబ్ల్యు-2. ఎస్ఎస్ఇ/పనులు/బిపిపి సెక్షన్‌లో స్టాఫ్ క్వార్టర్ల యొక్క ఏర్పాట్లు ఈస్ట్ కాలనీ స్టాఫ్ క్వార్టర్లు, వాటర్ సరఫరా మరియు డ్రైనేజీకు మరమ్మతులు. పూర్తి చేయుకాలం: 06 (ఆరు) నెలలు, టెండరు విలువ రూ. 1,48,99,620/-, బయానా రూ. 2,24,500/-, ముగింపు తేది: 16.05.2024

క్ర.సం.3. టెండరు నం.ఇ-11-సౌత్-2024. పని వివరాలు- పని పేరు: విజయవాడ డివిజన్: వివిధ ప్రదేశాల వద్ద టైం టు టైం యుటిలైజ్ కాంట్రాక్టర్ల సెల్ఫ్-ప్రొపెల్లెడ్ రైల్ కమ్ రోడ్/మొబైల్ ఎఫ్‌బిడబ్ల్యు ప్లాంట్స్ జారీ అన్ని కరెక్షన్ స్లిప్స్‌తో ఆర్‌డిఎస్‌ఓ/ఎల్ఓ ద్వారా ప్రమాణించబడిన రైల్స్ (రిప్రింట్-ఏప్రిల్ 2022) యొక్క ఫ్లాష్ బట్ వెల్డింగ్ కొరకు ఐఆర్ మాన్యువల్‌కు అండర్ ట్రాఫిక్ బ్లాక్ కన్ఫర్మింగ్ 90 యుటిఎస్ రైల్స్ (అనుబంధం-1 ప్రకారం యార్డ్‌లు & ప్రదేశాలు) ఫ్లాష్ బట్ వెల్డింగ్ సరఫరా మరియు అమలుపరచడం. పూర్తి చేయుకాలం: 12 (పన్నెండు) నెలలు, టెండరు విలువ రూ. 4,65,18,746/-, బయానా రూ. 3,82,600/-, ముగింపు తేది: 14.05.2024

క్ర.సం.4. టెండరు నం.ఇ-13-నార్త్-బిజడ్‌ఎ-2024. పని వివరాలు- పని పేరు: విజయవాడ-విశాఖపట్నం సెక్షన్: డిఇఎన్/నార్త్/బిజడ్‌ఎ అధికారపరిధిలోని ఎడిఇఎన్/ఆర్‌జెవై, ఎడిఇఎన్/ఎస్ఎల్ఓ & ఎడిఇఎన్/తుని సబ్ డివిజన్‌లోని అప్ మరియు డౌన్ లైన్స్‌పై వివిధ ప్రదేశాల వద్ద గేజ్ ఫేస్ & నాన్ గేజ్ ఫేస్ రెండింటిపై ఇన్ సర్వీస్ రైల్స్ పెయింటింగ్. పూర్తి చేయుకాలం: 12 (పన్నెండు) నెలలు, టెండరు విలువ రూ. 3,23,86,775/-, బయానా రూ. 3,11,900/-, ముగింపు తేది: 15.05.2024

క్ర.సం.5. టెండరు నం. ఇ-14-నార్త్-బిజడ్‌ఎ-2024. పని వివరాలు- పని పేరు: పుల్లా మరియు తాడి స్టేషన్‌ల మధ్యన గ్యాంగ్ రెస్ట్ రూమ్స్ మరియు గ్యాంగ్ సిబ్బంది షెడ్ల ఏర్పాటు. (అంబ్రెల్లా వర్క్ ప్రాజెక్ట్ ఐడి: 11.06.64.23.3.55.002 ఆఫ్ 2023-24) (ప్రదేశాలు: ఎడిఇఎన్/ఆర్‌జెవై సబ్ డివిజన్-కేమీ. 551/28 & 540/12 వద్ద ఎల్‌సి నం. 402 మరియు గ్యాంగ్ సిబ్బంది షెడ్స్ (2 నం.లు) వద్ద సిఐఎల్, సియు వద్ద గ్యాంగ్ రెస్ట్ రూమ్స్ (3 నం.లు). ఎడిఇఎన్/ ఎస్ఎల్ఓ సబ్‌డివిజన్-తుని-పైలేటం &ఎకెపి మరియు గ్యాంగ్ సిబ్బంది షెడ్స్- ఎన్ఎపిఎల్ వద్ద గ్యాంగ్ రెస్ట్ రూమ్స్ (2 నం.లు) - ఎస్ఎస్ఇ/పి.వే/ఎస్ఎల్ఓ సెక్షన్-1 నం.& ఎస్ఎస్ఇ/పి.వే/పిఎపి సెక్షన్-1 నం. మరియు గ్యాంగ్ సిబ్బంది షెడ్స్ (5 నం.లు)- ఎస్ఎస్ఇ/పి.వే/ఎస్ఎల్ఓ సెక్షన్-2 నం.లు.& ఎస్ఎస్ఇ/పి.వే/పిఎపి సెక్షన్-3 నం.లు మరియు ఎడిఇఎన్/తుని సబ్ డివిజన్-గ్యాంగ్ రెస్ట్ రూమ్స్ (3 నం.లు). పూర్తి చేయుకాలం: 09 (తొమ్మిది) నెలలు, టెండరు విలువ రూ. 1,78,66,831/-, బయానా రూ. 2,39,300/-, ముగింపు తేది: 15.05.2024

క్ర.సం.6. టెండరు నం.ఇ-15-నార్త్-బిజడ్‌ఎ-2024. పని వివరాలు- పని పేరు: బిజడ్‌ఎ-విఎస్‌కెపి సెక్షన్- డిఇఎన్/నార్త్/బిజడ్‌ఎ అధికారపరిధిలోని ఎల్‌సి నం.లు- 367, 387, 391, 392, 394, 402, 475 & 475ఎ (8-నం.లు) వద్ద నీటి సౌకర్యం ఏర్పాటు మరియు ఎల్‌సి నం.లు- 364, 365, 366, 367, 369, 378, 379, 380, 387, 388, 394, 400, 402 & 475ఎ (14 నం.లు) కొరకు టాయిలెట్ సౌకర్యం ఏర్పాటు. పూర్తి చేయాల్సిన కాలం: 09 (తొమ్మిది) నెలలు, టెండరు విలువ: రూ. 2,11,18,476/-, బయానా: రూ. 2,55,600/-, ముగింపు తేది: 15.05.2024.

క్ర.సం. 7 టెండరు నం.: E-05-Bridges-BZA-2024, పని వివరాలు: పని పేరు: బిజడ్‌ఎ డివిజన్: బిజడ్‌ఎ-విఎస్‌కెపి సెక్షన్: ఎడిఇఎన్/బిఆర్/ఎస్/బిజడ్‌ఎ అధికారిక పరిధిలో SSE/Br-II/RJY సెక్షన్‌లో బిఆర్ నం. 248ఎ (రైల్-కమ్-రోడ్ బ్రిడ్జి)పై పాపైపుల డ్రైనేజ్ స్పౌట్ రిప్లేస్‌మెంట్ మరియు టాప్ డెక్ పోర్షన్ కరోడెడ్ మెంబర్స్‌కు అదనపు ప్లేట్స్ ఏర్పాటు, గాల్వనైజ్ మెంబర్స్‌తో కరోడెడ్ మెంబర్స్ రిప్లేస్‌మెంట్. పూర్తి చేయాల్సిన కాలం: 12 (పన్నెండు) నెలలు, టెండరు విలువ: రూ.6,81,46,241/-, బయానా: రూ.4,90,700/-, ముగింపు తేది: 21.05.2024.

క్ర.సం. 8 టెండరు నం: ఇ-06-(బ్రిడ్జెస్-బిజెడ్‌ఎ-2024, పని వివరాలు- పని పేరు: బిజెడ్‌ఎ డివిజన్: బిజెడ్‌ఎ-విఎస్‌కెపి సెక్షన్:- బ్రిడ్జి నం.510 అప్ మరియు డౌన్, 615 అప్ & డౌన్ వద్ద ఇన్‌స్పెక్షన్ ఏర్పాట్లు మరియు సైడ్ ఫుట్ పాత్ ఏర్పాటు మరియు ఎస్ఎస్ఇ/బిఆర్/ఐ/ఆర్‌జెవై సెక్షన్‌లో బిబిఎం-ఎకెపి స్టేషన్ల మధ్యన కిమీ 744/17-29 వద్ద 703 అప్ మరియు తునిగ్ని స్టేషన్ల మధ్యన కిమీ 682/18-30 వద్ద 544 డౌన్ కొరకు టాప్ బూమ్ ఇన్‌స్పెక్షన్ ఏర్పాట్లు, అబట్‌మెంట్-1 (తుని ఎండ్)పై ఉన్నట్టి రోలర్ మరియు రాకర్ మరియు స్పాన్ 1లో బే నం. 1 ప్రస్తుతం ఉన్నట్టి పాడైపోయినట్టి బాటమ్ బూమ్ రిప్లేస్‌మెంట్. పూర్తి చేయాల్సిన కాలం: 09 (తొమ్మిది) నెలలు, టెండరు విలువ: రూ.2,16,24,185/-, బయానా: రూ.2,58,100/-, ముగింపు తేది: 21.05.2024.

క్ర.సం.9 టెండరు నం: ఇ-07-(బ్రిడ్జెస్-బిజెడ్‌ఎ-2024, పని వివరాలు: పని పేరు: బిజెడ్‌ఎ డివిజన్-బిజెడ్‌ఎ-విఎస్‌కెపి సెక్షన్: ఎడిఇఎన్/బిఆర్/ఎస్/బిజెడ్‌ఎ అధికార పరిధిలో ఎస్ఎస్ఇ/బిఆర్-2/ఆర్‌జెవై సెక్షన్‌లో బిఆర్ నం. 248ఎ (రైల్-కమ్-రోడ్ బ్రిడ్జి)పై టాప్ బూమ్ లెవల్ వద్ద ఇన్‌స్పెక్షన్ సదుపాయాలు ఏర్పాటు మరియు అమర్చుట. పూర్తి చేయాల్సిన కాలం: 12 (పన్నెండు) నెలలు, టెండరు విలువ: రూ.3,50,17,623/-, బయానా: రూ.3,25,100/-, ముగింపు తేది: 21.05.2024

క్ర.సం.10. టెండరు నం: ఇ-08-(బ్రిడ్జెస్-బిజెడ్‌ఎ-2024, పని వివరాలు: పని పేరు: బిజెడ్‌ఎ డివిజన్: బిజెడ్‌ఎ-విఎస్‌కెపి సెక్షన్: ఎడిఇఎన్/బిఆర్/ఎస్/బిజెడ్‌ఎ అధికారిక పరిధిలో ఎస్ఎస్ఇ/బిఆర్/ఐ/ఆర్‌జెవైలోని 452 అప్ & డౌన్ మరియు బిఆర్ నంబర్లు 615 అప్ &డౌన్, 510 అప్ &డౌన్, 470 అప్ &డౌన్, 460 అప్ &డౌన్ మరియు 452 అప్ &డౌన్ సెక్షన్ బ్రిడ్జెస్ మరియు బిబిఎం-ఎకెపి స్టేషన్ల మధ్యన కిమీ 744/17-29 వద్ద బిఆర్ నం.703 అప్ మరియు తుని-జిఎల్‌యు స్టేషన్ మధ్యన కిమీ 682/18-30 వద్ద బిఆర్ నం. 544 డౌన్ మరియు ఎస్ఎస్ఇ/బిఆర్-2/ఆర్‌జెవై సెక్షన్‌లో 8డౌన్, 102 డౌన్, 248/ఏ & 248/బి సెక్షన్ బ్రిడ్జెస్ మరియు బిఆర్ నం. 248ఎ (రైల్-కమ్-రోడ్ బ్రిడ్జెస్) లో ఫ్లోర్ సిస్టమ్‌లోని క్రాస్ గర్డర్స్ మెటలైజింగ్. పూర్తి చేయాల్సిన కాలం: 09 (తొమ్మిది) నెలలు, టెండరు విలువ: రూ.2,51,49,448/-, బయానా: రూ.2,75,800/-, ముగింపు తేది: 21.05.2024.

1) కాగోరు టెండరుదారులు ఏదేని టెండరు కొరకు ఏదేని మార్పులు/సవరణ గమనించుటకు టెండరు ముగింపు తేదీనకు ముందు వెబ్‌సైట్ "www.ireps.gov.in"ను దర్శించవలసిందిగా సూచించబడుతున్నారు.
డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు), విజయవాడ

సవరణ నం. E-04-BZA-2024, తేది: 26.04.2024
PUB/0386
ఈ టెండర్ సూచిత వివరాలు కొరకు ఇ-టెండర్ ప్రకటన నం. డిఆర్ఎం/పనులు/బిజడ్ఎ/09/2024 తేది 15.03.2024 క్రింద టెండరు నం. ఇ-సౌత్-01-బ్రిడ్జెస్-బిజడ్ఎ-2024 కొరకుచేసిన మరియు బిడ్లకు సవరించుబడినది మరియు ఐఆర్ఇపిఎస్‌లో అప్‌లోడ్ చేయబడినది.
A0485 డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు), విజయవాడ

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ : https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.

भारतीय समुद्री विश्वविद्यालय
INDIAN MARITIME UNIVERSITY
(A Central University under the Ministry of Ports, Shipping and Waterways, Govt. of India)
Established by an Act of the Parliament in 2008

Admission Open for AY 2024 - 25
Be a Part of the Growth Story of Maritime Sector of India!

UG PROGRAMMES
- B.Tech. (Marine Engineering)
- B.Tech. (Naval Architecture & Ocean Engineering)
- B.Tech. (Naval Architecture & Ship Building)
- B.Sc. (Nautical Science)
- BBA (Logistics, Retailing and E - Commerce)
- BBA - Apprenticeship Embedded Maritime Logistics (Students will receive a stipend of Rs. 7,000 per month during their apprenticeship period)

DIPLOMA PROGRAMME
- Diploma in Nautical Science 1-Year

PG PROGRAMMES
- MBA (International Transportation &Logistics Management)
- MBA (Port & Shipping Management)
- M.Tech. (Marine Technology)
- M.Tech. (Naval Architecture & Ocean Engineering)
- M.Tech. (Dredging & Harbour Engineering)

Admission Mechanism:
i. UG (B.Tech, B.Sc., DNS,) & PG (MBA, M.Tech.) -IMU CET
ii. BBA - CUET (UG) /12th Class marks
There is no IMU - CET for BBA programmes.

QR Code for IMU CET Registration | QR Code for BBA Registration

Last Dates:
Registration Closing Date (IMU-CET): 05.05.2024
Registration Closing Date (BBA): 30.06.2024

Query, if any, please write to:
For IMU-CET: cet24@imu.ac.in | For BBA: bba24@imu.ac.in
For more information visit : www.imu.edu.in
@IMU Headquarters imu_headquarters @IMU_HQ
Helpline: 044-2453 9027/28

भारतीय समुद्री विश्वविद्यालय
INDIAN MARITIME UNIVERSITY
(A Central University under the Ministry of Ports, Shipping and Waterways, Govt. of India)
Established by an Act of the Parliament in 2008



Programmes offered:
MBA International Transportation & Logistics Management (Chennai/Kochi/Kolkata/Visakhapatnam)
MBA Port & Shipping Management (Chennai/Kochi)
BBA Logistics, Retailing & E-Commerce (Chennai/Kochi)
BBA Apprenticeship Embedded Maritime Logistics (Visakhapatnam)
Students of BBA Apprenticeship Embedded Maritime Logistics will receive a Stipend of ₹ 7,000/- per month during their apprenticeship period.

Entry Mechanisms:
i. BBA - CUET (UG) /12th Class marks
ii. MBA - IMU-CET/CAT/MAT/CMAT

QR code for MBA Registration | QR Code for BBA Registration

Important Dates:
Registration Closing Date (MBA): 05.05.2024
Registration Closing Date (BBA): 30.06.2024

Query, if any, please write to:
For IMU-CET: cet24@imu.ac.in | For BBA : bba24@imu.ac.in
For more information visit : www.imu.edu.in
@IMU Headquarters imu_headquaters @IMU_HQ
Helpline: 044-2453 9027/28

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

▪ ఆర్కే

RK



కొత్తపలుకు

జగన్ అండతో కేసీఆర్ స్కెచ్!

అధికారంలో ఉన్నప్పుడు నియంతలుగా ప్రవర్తిస్తూ కనుసైగతో రాజకీయాలను శాసించగలం అని విర్రవీగిన రాజకీయ నాయకులకు ఎన్నికల్లో ఓడిపోగానే ప్రజాస్వామ్య విలువలు, హక్కులు గుర్తుకొస్తాయి. ఆత్మవిశ్వాసం వేరు, అహంకారం వేరు అని అధికారంలో ఉన్నప్పుడు గుర్తించరు. తమకు ఎదురే ఉండదని భావించడం అహంకారం అవుతుంది. సవాళ్లు ఎదురైనా వాటిని అధిగమించగలనని భావించడం ఆత్మవిశ్వాసం అవుతుంది. తనకు సవాళ్లే ఎదురుకావని అనుకోవడం అహంకారం అవుతుంది. ఇందుకు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చక్కటి ఉదాహరణ. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన ఎలా ప్రవర్తించారో మనం చూశాం. ఇప్పుడు అధికారం కోల్పోయాక కొంచెం కొంచెంగా తత్త్వం బోధపడుతోంది.

> మొత్తానికి జగన్‌రెడ్డి శనివారం బ్యాండేజ్ లేకుండా దర్శనమిచ్చారు. తనపై హత్యాయత్నం జరిగిందని ప్రచారం చేసుకొని లబ్ధిపొందాలని అనుకున్నారు గానీ.. శనివారంనాడు ఆయనను చూస్తే కుట్ల గురించి దేవుడెరుగు, గాయం తాలూకు ఆనవాళ్లు కూడా కనిపించలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ముఖ్యంగా తనను సమర్థించే వాళ్లు వెర్రి వెంగళప్పలని జగన్మోహన్ రెడ్డి బలంగా నమ్ముతున్నారు. నీతి, నిజాయితీల గురించి పెద్ద పెద్ద మాటలు చెబుతున్నారు. డజనుకు పైగా అవినీతి కేసులలో నిందితుడిగా ఉండి కూడా అవినీతికి ఆస్కారం లేని పాలన అందించానని చెప్పుకొనే దుస్సాహసానికి పాల్పడుతున్నారు. అన్నాచెల్లెళ్ల మధ్య సాగుతున్న మాటల యుద్ధంలో ప్రజలు ఎవరి మాటలను నమ్ముతారో తెలియాలంటే జూన్ 4వ తేదీ వరకు వేచి చూడవలసిందే. అడ్డదారిలో అధికారంలోకి రావాలనుకుంటున్న కేసీఆర్ ఆశలపై జగన్‌రెడ్డి అండ్ కో నీళ్లు చల్లుతారా? లేక ఆ ఆశలు చిగురింపజేస్తారా? న్యాయం కోసం పోరాడుతున్న డాక్టర్ సునీతకు ప్రజల నైతిక మద్దతు లభిస్తుందా? లేదా? వంటి ప్రశ్నలకు సమాధానం లభించాలంటే ఓట్ల లెక్కింపు వరకు వేచి ఉండక తప్పదు!

మీడియా అవసరాన్ని కూడా గుర్తించారు. ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం మీడియా ప్రతినిధులు ప్రశ్నలు వేయాలనుకుంటే కసురుకునేవారు. తెలంగాణ వ్యతిరేకులుగా ముద్ర వేసేవారు. ప్రభుత్వ వ్యతిరేక వార్తలను ప్రచురించిన పత్రికలలో పనిచేసే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కూడా ఇవ్వబోనని ప్రకటించే వరకు వెళ్లారు. ఇది గతం. ఇప్పుడు కేసీఆర్ పనిగట్టుకొని టీవీ చానళ్లలో కూర్చొని గంటల తరబడి మాట్లాడాల్సిన పరిస్థితి. అంతమాత్రాన కేసీఆర్‌లో మార్పు వచ్చిందని, ఆయనలో అహంకారం పోయిందని భావించడానికి లేదు. అధికారంలో ఉన్నప్పుడు మీడియాను అణగదొక్కే ప్రయత్నం చేసిన కేసీఆర్‌కు, ఇప్పుడు కూడా తత్త్వం బోధపడలేదు. ప్రభుత్వ చర్యలను విమర్శించడం, ప్రశ్నించడమే తెలంగాణ ద్రోహం అన్నట్టుగా విరుచుకుపడిన ఆ పెద్ద మనిషి ఇప్పుడు కాకా మీడియా, బాకా మీడియా అంటూ మీడియాను నిందించే దుస్సాహసానికి పాల్పడ్డారు. ఎన్నికల్లో తాను ఎందుకు ఓడిపోయానో గుర్తించడానికి కేసీఆర్ నిరాకరిస్తున్నట్టుగా ఉంది. ఓటమికి తానే బాధ్యుడినని తెలుసుకోకపోవడం అహంభావమే అవుతుంది. తాను అధికారం నుంచి తప్పుకొన్న ఈ ఐదు నెలల్లోనే తెలంగాణ గోస పడుతోందని, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, తన పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని కేసీఆర్ భ్రమిస్తున్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన పార్టీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయలేకపోతే ప్రజలు మళ్లీ కేసీఆర్‌నే ఆదరించవచ్చు. అయితే అందుకు ఎన్నికలు జరిగే వరకు వేచిచూడాలి. కానీ కేసీఆర్‌కు అంత ఓపిక ఉన్నట్టు లేదు. తెలంగాణ రాష్ట్రాన్ని తాను మాత్రమే ముఖ్యమంత్రిగా పాలించగలనని, మిగతావాళ్లు ముఖ్యమంత్రులుగా పనికిరారని కేసీఆర్ ఇప్పటికీ భావించడం విడ్డూరంగా ఉంది. ఎత్తులు, కుయుక్తులతో త్వరలోనే తాను మళ్లీ అధికారంలోకి వస్తానని కేసీఆర్ భావిస్తున్నారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి తనకు అండగా ఉంటూ వచ్చిన సీమాంధ్ర ఓటర్లలో అత్యధికులను గత ఎన్నికల్లో నోటి దురుసుతనంతో కేసీఆర్ అండ్ కో దూరం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని రాజకీయ పరిస్థితుల గురించి తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు మళ్లీ చర్చనీయాంశం అయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తారని తమకు సమాచారం ఉందని ఆయన చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను ఓడిపోతున్న విషయమే తెలుసుకోలేకపోయిన కేసీఆర్.. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ మళ్లీ అధికారంలోకి వస్తారని చెప్పడాన్ని సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం లేదు. కాకపోతే ఈ వ్యాఖ్యల వల్ల లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ నష్టం జరుగుతుందని భారత రాష్ట్ర సమితి నాయకులు ఆందోళన చెందుతున్నారు.

అంత జరిగినా.. మళ్లీ జగన్‌తో!

గత ఎన్నికల అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని కూడా కేసీఆర్ మళ్లీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో ఎందుకు అంటకాగుతున్నారన్న సందేహం ఈ సందర్భంగా వస్తోంది. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తారని కేసీఆర్ ఆషామాషీగా అనలేదని తెలుస్తోంది. అలా అని ఆంధ్రప్రదేశ్ పరిస్థితులపై కేసీఆర్‌కు సమాచారం ఉందని కూడా భావించలేం. మరి ఇంకెందుకు నోరు జారడం? అన్న ప్రశ్న వస్తోంది. ఇప్పుడు అధికారం కోల్పోయి ఉండవచ్చును గానీ, కేసీఆర్ అమాయకుడేమీ కాదు. తెర వెనుక ఏమి జరుగుతున్నదో ఆయనకు ఒక అంచనా ఉంది. వచ్చే ఎన్నికల వరకు వేచి చూడకుండా మధ్యలోనే తాను మళ్లీ అధికారంలోకి రావాలంటే జగన్మోహన్ రెడ్డి సహకారం అవసరమని ఆయన గుర్తించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చాలంటే జగన్ మద్దతు అవసరమని భావిస్తున్నారు. అందుకే ఆంధ్రప్రదేశ్‌లో జగన్ మళ్లీ అధికారంలోకి రావాలని కేసీఆర్ గట్టిగా కోరుకుంటున్నారు. ఏపీలో జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయితే తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు కూలిపోతుంది అంటారా? కేసీఆర్ లెక్కల ప్రకారం కూలిపోతుంది అంతే! రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక శాఖలు నిర్వహిస్తున్న ఒక మంత్రి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌కు అత్యంత సన్నిహితుడు అని అందరికీ తెలిసిందే. జగన్‌రెడ్డి సహకారంతో ఆ మంత్రి ద్వారా కాంగ్రెస్ పార్టీలో చీలిక తీసుకువచ్చి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పడగొట్టి మళ్లీ తాను అధికారంలోకి రావాలని కేసీఆర్ భావిస్తున్నారు. ఈ స్కెచ్ అమలవుతుందా? అంటే చెప్పలేం. జగన్మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తారో? రారో? ముందుగా తేలాలి. జగన్ ఓడిపోతే కేసీఆర్ కలలు కల్లలవుతాయి. ఒకవేళ జగన్ మళ్లీ అధికారంలోకి వచ్చినా ఆయనకు సన్నిహితుడైన తెలంగాణ మంత్రి కాంగ్రెస్ పార్టీని చీల్చుతారో లేదో తెలియదు. ప్రభుత్వాన్ని పడగొట్టగలిగిన శక్తి ఆయనకు ఉందో లేదో కూడా తెలియదు. అంత బలం ఉందనుకున్నా ఎన్నికల ముందు తనను అవమానించిన కేసీఆర్ పంచన చేరడం వల్ల సదరు మంత్రికి కలిగే అదనపు ప్రయోజనం ఏమిటి? అనే సందేహం ఉండనే ఉంది. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడం కోసం ఆ మంత్రి రిస్కు తీసుకుంటారా? అన్నది కీలక ప్రశ్న. జగన్ మీద అభిమానంతో తన రాజకీయ భవిష్యత్తును ఆయన ప్రమాదంలోకి నెట్టుకుంటారని కూడా భావించలేం. కేసీఆర్ ఆలోచనల గురించి తెలిసిన తర్వాత నేను సేకరించిన సమాచారం ప్రకారం.. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పడగొట్టి కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేయాలన్న ఆలోచన ఆ మంత్రికి లేదు. కాంగ్రెస్ పార్టీలోనే తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని సదరు ప్రముఖుడు భావిస్తున్నారట. అయితే కేసీఆర్ మాత్రం గాలిలో మేడలు కడుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 25 మంది ఎమ్మెల్యేలు తనతో టచ్‌లో ఉన్నారని ఇటీవలి కాలంలో కేసీఆర్ తరచూ చెప్పుకోవడం ఈ స్కెచ్‌లో భాగమే. నిజానికి భారత రాష్ట్ర సమితికి చెందిన ఎమ్మెల్యేలే కాంగ్రెస్‌లో చేరడానికి క్యూ కడుతున్నారు. కొంతమంది లోక్‌సభ ఎన్నికల ఫలితాల వరకు వేచి చూడాలనుకుంటున్నారు. కేసీఆర్, జగన్ కలసి తెర వెనుక చేస్తున్న ఆలోచనల గురించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియక కాదు. తెలుసు కనుకే తన ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కుట్ర జరుగుతోందని ఆయన తాజాగా ఆరోపిస్తున్నారు. నిన్నటి వరకు ప్రభుత్వాన్ని టచ్ చేయగలరా? అని సవాలు విసురుతూ వచ్చిన రేవంత్ రెడ్డి.. ఇటీవల మాత్రం తన ప్రభుత్వాన్ని కూలగొట్టడానికి కుట్ర జరుగుతోందని చెప్పడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ మళ్లీ అధికారంలోకి వస్తారని కేసీఆర్ చెప్పడంలోని మర్మం తెలుసుకోలేనంత అమాయకుడేమీ కాదు రేవంత్ రెడ్డి. తెలంగాణ రాజకీయాలలో ఏమి జరుగుతుందో ప్రస్తుతానికి సస్పెన్స్‌గానే ఉంది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలను బట్టి తెలంగాణ రాజకీయాలలో స్పష్టత ఏర్పడుతుందా? లేదా? అన్నది తేలిపోతుంది. జాతీయ రాజకీయాలలో ప్రస్తుతానికి బలహీనంగా ఉన్న కాంగ్రెస్ పార్టీని మింగేయడానికి కేసీఆర్‌తో పాటు భారతీయ జనతా పార్టీ కూడా సహజంగానే ప్రయత్నిస్తుంది. కేంద్రంలో నరేంద్ర మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే ముందుగా హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వాలను ఖతం చేస్తారు. తర్వాత తెలంగాణలో కూడా ప్రభుత్వాన్ని పడగొడతారని కేసీఆర్ చెబుతున్నారు.



> ప్రతిపక్ష పాత్ర పోషించాల్సి రావడం కేసీఆర్‌కు కష్టంగా ఉన్నట్టుంది. అందుకే ఎలాగైనా, వీలైనంత తొందరగా మళ్లీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు. అయితే తన పతనం కోసం అన్ని వైపుల నుంచి సవాళ్లు కాచుకొని ఉన్న తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహాలు ఎలా ఉండబోతున్నాయో వేచి చూడాలి. లోక్‌సభ ఎన్నికల్లో గెలవడమే ప్రస్తుతానికి ఆయనకు శ్రీరామరక్ష. భారతీయ జనతా పార్టీపై పైచేయి సాధించగలిగితే ఎన్నికల ఫలితాల తర్వాత రేవంత్ రెడ్డి మరింత బలపడతారు. అదే జరిగితే ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వచ్చినా కేసీఆర్‌కు ఉపయోగపడలేరు. కాంగ్రెస్ పార్టీని చీల్చే విషయం అటుంచితే భారత రాష్ట్ర సమితిని ఖాళీ చేయడానికి రేవంత్ రెడ్డి ప్రయత్నించకుండా ఉంటారా? ఆ పరిస్థితి ఏర్పడితే ముఖ్యమంత్రి అవడం అటుంచితే ప్రతిపక్ష నాయకుడి హోదా కూడా కేసీఆర్‌కు పోతుంది. ప్రజాస్వామ్యంలో ప్రజలే అత్యంత శక్తిమంతులు. అధికారంలో ఉన్నప్పుడు కొంత మంది తమకు తిరుగుండదని విర్రవీగుతారు. అలాంటి వారికి ప్రజలే వారి స్థానాన్ని గుర్తుచేస్తుంటారు. కేసీఆర్‌ను కూడా నెత్తిన పెట్టుకున్నదీ, విసిరి కొట్టిందీ ప్రజలే.

అటు కేసీఆర్.. ఇటు బీజేపీ!

కేంద్రంలో మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఏడాది తర్వాత పడగొడతామని తెలంగాణలో బీజేపీ ముఖ్యుడొకరు అంతరంగిక సంభాషణల్లో చెబుతున్నారు.

మొత్తంగా చూస్తే రేవంత్ రెడ్డి పతనం కోసం ఇటు కేసీఆర్, అటు బీజేపీ నేతలు ఎదురుచూస్తున్నారు. తన మిత్రుడైన జగన్మోహన్ రెడ్డి సహకారంతో తానే మళ్లీ అధికారంలోకి రావాలని కేసీఆర్ లెక్కలు వేసుకుంటుండగా, ముందుగా భారత రాష్ట్ర సమితిని మింగేసి ఆ తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని బీజేపీ తలపోస్తోంది. ఈ నేపథ్యంలో మెజారిటీ లోక్‌సభ స్థానాలను గెలుచుకొని తన అధికారాన్ని సుస్థిరం చేసుకోవాల్సిన అవసరం రేవంత్ రెడ్డికి ఏర్పడింది. ఈ కారణంగానే ఆయన సుడిగాలిని తలపించే విధంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. అంతా తానై ఎన్నికల ప్రచార భారాన్ని మోస్తున్నారు. తెలంగాణలో మెజారిటీ లోక్‌సభ స్థానాలను గెలుచుకోలేని పక్షంలో రేవంత్ రెడ్డి ఇబ్బందుల్లో పడతారు. సొంత పార్టీలో ముఖ్యమంత్రి పదవిపై పలువురు కన్నేసి ఉన్నారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ బలం పుంజుకోలేక పోయినా, భారతీయ జనతా పార్టీ బలం తగ్గకపోయినా కాంగ్రెస్ అధిష్ఠానానికి రాష్ట్ర పార్టీపై పట్టు సన్నగిల్లుతుంది. అదే జరిగితే కాంగ్రెస్‌లో కుమ్ములాటలు మొదలవుతాయి. ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు లభించని పక్షంలో ఎదురయ్యే పరిణామాల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా స్పష్టత ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో కనీసం రెండు మూడు స్థానాలను గెలుచుకోగలిగినా భారత రాష్ట్ర సమితి సురక్షితంగా ఉంటుంది. భారతీయ జనతా పార్టీకి మెజారిటీ స్థానాలు లభిస్తే మాత్రం తెలంగాణ రాజకీయాల్లో పెనుమార్పులు వచ్చే అవకాశం ఉంది. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు భారతీయ జనతా పార్టీ వైపు చూసే అవకాశం ఉంది. కేసీఆర్ బదులు బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటే తన వంతు సహాయ సహకారాలు అందించడానికి జగన్‌రెడ్డికి అభ్యంతరం ఉండదు. రాష్ట్రం విడిపోయినా రాజకీయాలు మాత్రం రెండు రాష్ట్రాల మధ్య ముడిపడి ఉన్నాయి. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఉనికిలో లేకపోయినా ఆ పార్టీకి ఓట్లు మాత్రం ఉన్నాయి. 2019 ఎన్నికల్లో చంద్రబాబు ఓడిపోయాక రిటన్ గిఫ్ట్ ఇచ్చానని కేసీఆర్ ఎగతాళి చేశారు. అప్పటి నుంచి తెలుగుదేశం ఓటర్లు కేసీఆర్‌పై గుర్రుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో గత ఏడాది చివరిలో తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బరిలో దిగకుండా దూరంగా ఉండటం వల్ల కాంగ్రెస్ పార్టీకి పరోక్షంగా లాభించింది. ఒకరకంగా ఇది కేసీఆర్‌కు చంద్రబాబు ఇచ్చిన రిటన్ గిఫ్ట్. ఒకే ఒరలో రెండు కత్తులు ఇమడవు అన్నట్టుగా రాజకీయాలే ప్రధాన వ్యాపకంగా ఉండే చంద్రబాబుకు, కేసీఆర్‌కు సహజంగానే పొసగదు. జగన్మోహన్ రెడ్డి ధోరణి వేరు. ఆయనకు తాను అధికారంలో ఉండటం అవసరం. ఆ క్రమంలో రాష్ట్ర ప్రయోజనాలు పట్టవు. అందుకే అటు కేంద్రంతో గానీ, ఇటు తెలంగాణతో గానీ ఆయన పేచీ పెట్టుకోరు. కేసీఆర్ వంటి వారికి కావాల్సింది కూడా ఇదే. తెలంగాణలో తెలుగుదేశం అభిమానులు ప్రస్తుతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మద్దతుగా ఉన్నారు. అందుకే కేసీఆర్‌కు చంద్రబాబుపైన, రేవంత్ రెడ్డిపైన కోపం. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు అధికారంలోకి వస్తే తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరోక్ష మద్దతు లభిస్తుంది. ఇలా జరగడం సహజంగానే కేసీఆర్‌కు నచ్చదు. అందుకే జగన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి రావాలని కోరుకోవడంతో పాటు ఆయన సహకారంతో రేవంత్ ప్రభుత్వాన్ని పడగొట్టి తాను మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కేసీఆర్ తలపోస్తున్నారు. ఇందుకోసం కుట్రలు, కుయుక్తులకు తెర తీస్తున్నారు. తాను అధికారంలో ఉన్నప్పుడు బీజేపీ మినహా అన్ని రాజకీయ పార్టీలనూ చీల్చి చెండాడిన కేసీఆర్ ఇప్పుడు తన పార్టీకి చెందిన ఇద్దరు ముగ్గురు శాసనసభ్యులను కాంగ్రెస్ పార్టీ చేర్చుకోవడంతో పెడబొబ్బలు పెడుతున్నారు. అన్యాయం, అక్రమం అని ఆక్రోశిస్తున్నారు. ప్రతిపక్ష పాత్ర పోషించాల్సి రావడం కేసీఆర్‌కు కష్టంగా ఉన్నట్టుంది. అందుకే ఎలాగైనా, వీలైనంత తొందరగా మళ్లీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు. అయితే తన పతనం కోసం అన్ని వైపుల నుంచి సవాళ్లు కాచుకొని ఉన్న తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహాలు ఎలా ఉండబోతున్నాయో వేచి చూడాలి. లోక్‌సభ ఎన్నికల్లో గెలవడమే ప్రస్తుతానికి ఆయనకు శ్రీరామరక్ష. భారతీయ జనతా పార్టీపై పైచేయి సాధించగలిగితే ఎన్నికల ఫలితాల తర్వాత రేవంత్ రెడ్డి మరింత బలపడతారు. అదే జరిగితే ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వచ్చినా కేసీఆర్‌కు ఉపయోగపడలేరు. కాంగ్రెస్ పార్టీని చీల్చే విషయం అటుంచితే భారత రాష్ట్ర సమితిని ఖాళీ చేయడానికి రేవంత్ రెడ్డి ప్రయత్నించకుండా ఉంటారా? ఆ పరిస్థితి ఏర్పడితే ముఖ్యమంత్రి అవడం అటుంచితే ప్రతిపక్ష నాయకుడి హోదా కూడా కేసీఆర్‌కు పోతుంది. తాడిని తన్నేవాడు ఒకడుంటే వాడి తలను తన్నేవాడు ఉంటాడు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అత్యంత శక్తిమంతులు. అధికారంలో ఉన్నప్పుడు కొంత మంది తమకు తిరుగుండదని విర్రవీగుతారు. అలాంటి వారికి ప్రజలే వారి స్థానాన్ని గుర్తుచేస్తుంటారు. కేసీఆర్‌ను కూడా నెత్తిన పెట్టుకున్నదీ, విసిరి కొట్టిందీ ప్రజలే. తన ప్రస్తుత దుస్థితికి ఆత్మపరిశీలన చేసుకోకుండా ప్రజలు అత్యాశకు పోయారని నిందించడం ద్వారా కేసీఆర్ ఆత్మవంచనకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే అడ్డదారిలో మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు ఇప్పుడు ప్రవచనాలు చెప్పే ప్రయత్నం చేసే బదులు కోల్పోయిన ప్రజా విశ్వాసాన్ని తిరిగి పొందడానికి కేసీఆర్ ప్రయత్నిస్తే ఆయనకే మంచిది. అలా కాకుండా జగన్మోహన్ రెడ్డి వంటి వారిని నమ్ముకొని గాలిలో మేడలు కట్టడం అవివేకం అవుతుంది. మబ్బులు చూసి ముంతలోని నీళ్లు వొలబోసుకున్నట్టుగా జగన్‌రెడ్డిని చూసి కేసీఆర్ ఇప్పటికే కొన్ని వర్గాలను దూరం చేసుకున్నారు. ఇప్పటికైనా దిద్దుబాటు చర్యలు తీసుకోని పక్షంలో తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ అధ్యాయం చరిత్ర పుటలకే పరిమితమవుతుంది.

> ఆంధ్రప్రదేశ్‌లో జగన్ మళ్లీ అధికారంలోకి రావాలని కేసీఆర్ గట్టిగా కోరుకుంటున్నారు. ఏపీలో జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయితే తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు కూలిపోతుంది అంటారా? కేసీఆర్ లెక్కల ప్రకారం కూలిపోతుంది అంతే!

అంతఃపుర రహస్యాలు!

ఇప్పుడు ఇడుపులపాయ అంతఃపుర రహస్యాల గురించి మాట్లాడుకుందాం. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి– పీసీసీ అధ్యక్షురాలు షర్మిల రాజకీయ రణక్షేత్రంలో ఎదురెదురుగా మోహరించడంతో ఇడుపులపాయ అంతఃపుర రహస్యాలు వెలుగులోకి వస్తున్నాయి. అగ్నికి ఆజ్యం పోసినట్టుగా దారుణ హత్యకు గురైన వైఎస్ వివేకానంద రెడ్డి కుమార్తె డాక్టర్ సునీత కూడా షర్మిలకు తోడయ్యారు. దీంతో జగన్మోహన్ రెడ్డి నిజస్వరూపం ప్రజలకు వివరంగా తెలుస్తోంది. నామినేషన్ దాఖలు సందర్భంగా జగన్‌రెడ్డి మాట్లాడుతూ తన రాజకీయ ప్రత్యర్థి చంద్రబాబుతో తన చెల్లెమ్మలు చేతులు కలిపారని, అలాంటి వారు రాజశేఖర రెడ్డి వారసులు ఎలా అవుతారని విమర్శించారు. ఇందుకు షర్మిల, సునీత కూడా దీటుగా స్పందించారు. తన కుమారుడి వివాహానికి ఆహ్వానించడం కోసం చంద్రబాబు వద్దకు పసుపు చీర కట్టుకొని షర్మిల వెళ్లిందని జగన్ నిందించగా, సొంత చెల్లి దుస్తులపై విమర్శలు చేయడానికి సిగ్గు లేదా అని షర్మిల బదులిచ్చారు. పనిలో పనిగా అవినీతి కేసులలో వైఎస్ రాజశేఖర రెడ్డి పేరును సీబీఐ చేర్చడానికి జగనే కారణమని షర్మిల మరో అంతఃపుర రహస్యాన్ని బయటపెట్టారు. అవినాశ్ రెడ్డి చిన్నపిల్లాడు అని జగన్మోహన్ రెడ్డి సంబోధించడాన్ని డాక్టర్ సునీత ప్రశ్నిస్తూ, చిన్న పిల్లాడైతే స్కూలుకు పంపాలి గానీ పార్లమెంటుకు పంపాలనుకోవడం ఏమిటి? అని ప్రశ్నించారు. పనిలో పనిగా తన సోదరుడైన జగన్‌కు ఒక డాక్టర్‌గా ఆమె ఒక సలహా ఇచ్చారు. గులకరాయి తగిలినందుకే రెండు వారాలుగా కంటి పైభాగాన బ్యాండేజ్ వేసుకోవడాన్ని డాక్టర్‌గా ఆమె తప్పుబట్టారు. బ్యాండేజ్ తీసెయ్యకపోతే గాయానికి చీము పడుతుందని, అది తీసేస్తే గాలి తగిలి గాయం త్వరగా మానిపోతుందని డాక్టర్ సునీత సలహా ఇచ్చారు. నిజానికి తనకు తగిలిన చిన్న గాయానికి జగన్‌రెడ్డి రెండు వారాలుగా బ్యాండేజ్ తీయకుండా వేసుకోవడం చూసే వారికి కూడా రోతగా ఉంది. జగన్‌రెడ్డిని గుడ్డిగా సమర్థించే పేటీఎం బ్యాచ్‌కు కూడా బ్యాండేజ్ వ్యవహారాన్ని సమర్థించడం ఇబ్బందిగా మారింది. కోడి కత్తిలా గులకరాయి ఉపయోగపడకపోగా ప్రజలు కూడా జగన్‌ను ఎగతాళి చేస్తున్నారు. చిన్నాన్న వివేకానంద రెడ్డిని గొడ్డళ్లతో నరికి చంపితే గుండెపోటుతో చనిపోయారని ప్రచారం చేయించిన జగన్మోహన్ రెడ్డి.. తనకు చిన్న గాయమైతేనే హత్యాయత్నం చేశారని కేసు ఎలా కట్టించారో చెప్పాలని షర్మిల ప్రశ్నిస్తున్నారు. మొత్తానికి జగన్‌రెడ్డి శనివారం బ్యాండేజ్ లేకుండా దర్శనమిచ్చారు. తనపై హత్యాయత్నం జరిగిందని ప్రచారం చేసుకొని లబ్ధిపొందాలని అనుకున్నారు గానీ.. శనివారంనాడు ఆయనను చూస్తే కుట్ల గురించి దేవుడెరుగు, గాయం తాలూకు ఆనవాళ్లు కూడా కనిపించలేదు. ఇంటి గుట్టు లంకకు చేటు అంటారు. రక్తం పంచుకు పుట్టిన వారి మధ్య మొదలైన పోరుతో ఇడుపులపాయ కోట బీటలు వారుతోంది. ప్రస్తుత రొచ్చు నుంచి తప్పించుకోవడానికి తల్లి విజయలక్ష్మి అమెరికా వెళ్లిపోయి విశ్రాంతి తీసుకుంటున్నారు. పోలింగ్‌కు ఇంకో పదిహేను రోజుల వ్యవధి ఉంది. ఈలోపు ఇంకెన్ని అంతఃపుర రహస్యాలు వెలుగులోకి వస్తాయో వేచి చూడాలి. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ముఖ్యంగా తనను సమర్థించే వాళ్లు వెర్రి వెంగళప్పలని జగన్మోహన్ రెడ్డి బలంగా నమ్ముతున్నారు. నీతి, నిజాయితీల గురించి పెద్ద పెద్ద మాటలు చెబుతున్నారు. డజనుకు పైగా అవినీతి కేసులలో నిందితుడిగా ఉండి కూడా అవినీతికి ఆస్కారం లేని పాలన అందించానని చెప్పుకొనే దుస్సాహసానికి పాల్పడుతున్నారు. అన్నాచెల్లెళ్ల మధ్య సాగుతున్న మాటల యుద్ధంలో ప్రజలు ఎవరి మాటలను నమ్ముతారో తెలియాలంటే జూన్ 4వ తేదీ వరకు వేచి చూడవలసిందే. అడ్డదారిలో అధికారంలోకి రావాలనుకుంటున్న కేసీఆర్ ఆశలపై జగన్‌రెడ్డి అండ్ కో నీళ్లు చల్లుతారా? లేక ఆ ఆశలు చిగురింపజేస్తారా? న్యాయం కోసం పోరాడుతున్న డాక్టర్ సునీతకు ప్రజల నైతిక మద్దతు లభిస్తుందా? లేదా? వంటి ప్రశ్నలకు సమాధానం లభించాలంటే ఓట్ల లెక్కింపు వరకు వేచి ఉండక తప్పదు!

యూట్యూబ్‌లో 'కొత్త పలుకు' కోసం QR Code scan చేయండి

> తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఉనికిలో లేకపోయినా ఆ పార్టీకి ఓట్లు మాత్రం ఉన్నాయి. 2019 ఎన్నికల్లో చంద్రబాబు ఓడిపోయాక రిటన్ గిఫ్ట్ ఇచ్చానని కేసీఆర్ ఎగతాళి చేశారు. అప్పటి నుంచి తెలుగుదేశం ఓటర్లు కేసీఆర్‌పై గుర్రుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో గత ఏడాది చివరిలో తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బరిలో దిగకుండా దూరంగా ఉండటం వల్ల కాంగ్రెస్ పార్టీకి పరోక్షంగా లాభించింది. ఒకరకంగా ఇది కేసీఆర్‌కు చంద్రబాబు ఇచ్చిన రిటన్ గిఫ్ట్. ఒకే ఒరలో రెండు కత్తులు ఇమడవు అన్నట్టుగా రాజకీయాలే ప్రధాన వ్యాపకంగా ఉండే చంద్రబాబుకు, కేసీఆర్‌కు సహజంగానే పొసగదు. జగన్మోహన్ రెడ్డి ధోరణి వేరు. ఆయనకు తాను అధికారంలో ఉండటం అవసరం. ఆ క్రమంలో రాష్ట్ర ప్రయోజనాలు పట్టవు. అందుకే అటు కేంద్రంతో గానీ, ఇటు తెలంగాణతో గానీ ఆయన పేచీ పెట్టుకోరు. కేసీఆర్ వంటి వారికి కావాల్సింది కూడా ఇదే. తెలంగాణలో తెలుగుదేశం అభిమానులు ప్రస్తుతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మద్దతుగా ఉన్నారు. అందుకే కేసీఆర్‌కు చంద్రబాబుపైన, రేవంత్ రెడ్డిపైన కోపం.

మోదీ వ్యాఖ్యలో నిజమున్నది కానీ..!

ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసింది ఏమీ లేదు; రాజకీయ పార్టీలు తమ ప్రణాళికలు, ప్రత్యర్థి పక్షాలపై అవధులు లేని విమర్శలు, ప్రజలకు అరచేతిలో స్వర్గాన్ని చూపుతున్న వాగ్దానాలతో రణోత్సాహాన్ని ప్రదర్శిస్తున్నాయి. వివిధ వర్గాలలోని తమ మద్దతుదారులను నిలుపుకోవడమూ, ఓటు బ్యాంకును విస్తృతపరచుకోవడమే వాటి లక్ష్యంగా ఉన్నది. ఇటువంటి వ్యూహాలు, ఎత్తుగడలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం మినహాయింపు కాదు. రాజస్థాన్‌లో ఒక ఎన్నికల ప్రచారసభలో ఆయన వెలువరించిన ప్రసంగమే అందుకు నిదర్శనం. సంపద పునఃపంపిణీ హామీల విషయమై కాంగ్రెస్ పార్టీపై ఆయన ఆ ఉపన్యాసంలో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

ముస్లింలకు సంపదను కాంగ్రెస్ పునఃపంపిణీ చేస్తుందని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 2006లో ఒక ఉపన్యాసంలో సూచించారని నరేంద్ర మోదీ రాజస్థాన్ ఎన్నికల సభలో వక్కాణించారు. కాంగ్రెస్ పార్టీ 'దేశ సహజ వనరులపై ప్రథమ హక్కును ముస్లింలకే ఇస్తుందని, 'చొరబాటుదారుల'కు, 'అధిక సంతానం ఉన్నవారికి' ఆస్తులను పునఃపంపిణీ చేస్తుందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు.

మోదీ ప్రసంగంలోని ప్రస్తావనల వరుస ముస్లింల నుంచి అక్రమ వలసదారులకు, వీరి నుంచి అధిక సంతానం ఉన్న వారికి అంటూ సాగింది. ఈ ప్రస్తావనల క్రమం పొరపాటున చోటు చేసుకుందా లేక ముందుగా నిశ్చయించుకున్న ప్రకారం జరిగిందా అన్నది నేను కచ్చితంగా చెప్పలేను. అయితే అది నిస్సందేహంగా ఒక వివాదాస్పద ప్రకటన. మోదీ వ్యాఖ్యలు ఒక కీలకమైన రాజకీయ ఎత్తుగడ అని కొంతమంది వాదిస్తున్నారు. హిందూ భావోద్వేగాలను రెచ్చగొట్టేందుకు, ప్రతిపక్షాల, బీజేపీ వైఖరుల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఎత్తి చూపేందుకే మోదీ ఆ వ్యాఖ్యలు చేశారనేది ఆ వాదనల సారాంశం.

మోదీ మద్దతుదారులు తమ నాయకుడు ముస్లింల విషయమై చేసిన ఈ నిర్దిష్ట వ్యాఖ్యలను సమర్థించేందుకు ఎంతదూరమైనా వెళ్లగలరు; ఎటువంటి వాదనలనైనా చేస్తారనడంలో సందేహం లేదు. మన్మోహన్ సింగ్ ప్రకటనలోని ఔచిత్యాన్ని ప్రశ్నిస్తూ మోదీ ప్రసంగంలోని మిగతా అంశాల గురించి ప్రతిపక్షాన్ని ప్రశ్నిస్తున్నారు. ప్రతిపక్షం సైతం తమ మాజీ ప్రధానమంత్రి ప్రకటనల లక్ష్యాన్ని స్పష్టం చేయాలి, మోదీ ప్రసంగంతో తలెత్తిన సమస్యలను ఎత్తి చూపాలి.

రాజకీయ పరిస్థితుల పరంగా చూస్తే సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో పాల్గొనే ఓటర్ల సంఖ్య తక్కువగా ఉండగలదని వ్యక్తమవుతున్న భయాలకు ప్రతిస్పందనే మోదీ వివాదాస్పద ప్రసంగమని చెప్పవచ్చు. హిందువుల ప్రయోజనాల ఏకైక రక్షకుదారు భారతీయ జనతా పార్టీ మాత్రమేనని, ముస్లింలను బుజ్జగించడానికే ప్రతిపక్షం ప్రాధాన్యమిస్తుందనే భావనను స్థిరీకరించేందుకు సుస్థిరపరచడమే లక్ష్యంగా మోదీ ఆ ప్రకటన చేశారు. అభివృద్ధి సాధనలో తన సాఫల్యాల పైనే ప్రధానంగా ఆధారపడేందుకు అధికార పక్షం విముఖతను కూడా ఆ ప్రకటన ఎత్తి చూపుతోంది. అయితే మోదీ వ్యాఖ్యలపై తరచు వాద ప్రతివాదాలకు దిగే ప్రతిపక్షాలు మైనారిటీల పట్ల వివక్ష చూపుతున్న విధానాలు వేటినీ చర్చలోకి తీసుకురాలేకపోతున్నాయి. నిజానికి గుజరాత్‌లోని 70 విభిన్న ముస్లిం కులాలు, వాటిని ఓబీసీ జాబితాలో చేర్చడం మూలంగా ఏ విధంగా లబ్ధి పొందాయో జర్నలిస్ట్ స్మిత ప్రకాష్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో నరేంద్ర మోదీ విపులంగా చర్చించారు.

కర్ణాటకలో యావత్ ముస్లిం మతస్థులను ఓబీసీలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరించడాన్ని విమర్శించడం ద్వారా ప్రధానమంత్రి ఒక సుసంగత అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆ వర్గీకరణ అష్రాఫ్ ముస్లింలను బుజ్జగించడమూ, పస్మాండ ముస్లింల పట్ల వివక్ష చూపడమేనని చెప్పి తీరాలి. తమను ఓబీసీలుగా పరిగణించాలన్న అష్రాఫ్ ముస్లింల వాదన న్యాయసమ్మతమైనది కాదు. ఆ వర్గంలోని పేదలను ఆర్థికంగా వెనుకబడిన వర్గంలో చేర్చడం న్యాయబద్ధమవుతుంది. పస్మాండ ముస్లింలకు కేటాయించిన ఆర్థిక వనరుల నుంచి ఆ అష్రాఫ్ ముస్లింలు లబ్ధి పొందుతున్నారు.

> కర్ణాటకలో యావత్ ముస్లిం మతస్థులను ఓబీసీలుగా కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరించడాన్ని విమర్శించడం ద్వారా ప్రధానమంత్రి ఒక సుసంగత అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆ వర్గీకరణ అష్రాఫ్ ముస్లింలను బుజ్జగించడమూ, పస్మాండ ముస్లింల పట్ల వివక్ష చూపడమేనని చెప్పి తీరాలి. తమను ఓబీసీలుగా పరిగణించాలన్న అష్రాఫ్ ముస్లింల వాదన న్యాయసమ్మతమైనది కాదు. ఆ వర్గంలోని పేదలను ఆర్థికంగా వెనుకబడిన వర్గంలో చేర్చడం న్యాయబద్ధమవుతుంది. పస్మాండ ముస్లింలకు కేటాయించిన ఆర్థిక వనరుల నుంచి ఆ అష్రాఫ్ ముస్లింలు లబ్ధి పొందుతున్నారు. ముస్లింలకు రిజర్వేషన్లను మత ప్రాతిపదికన కాకుండా సామాజిక– ఆర్థిక అంతస్తుల ఆధారంగా కల్పించాలని ఒక పస్మాండ ముస్లింగా నేను కోరుతున్నాను. మత ప్రాతిపదిక రిజర్వేషన్లు రాజ్యాంగ బద్ధం కావు.




ముస్లింలకు రిజర్వేషన్లను మత ప్రాతిపదికన కాకుండా సామాజిక– ఆర్థిక అంతస్తుల ఆధారంగా కల్పించాలని ఒక పస్మాండ ముస్లింగా నేను కోరుతున్నాను. మత ప్రాతిపదిక రిజర్వేషన్లు రాజ్యాంగ బద్ధం కావు.

ఒక పస్మాండ ముస్లింగా నా అస్తిత్వాన్ని గురించిన ఎటువంటి అవమానకరమైన వ్యాఖ్య అయినా సరే నాకు తీవ్ర మనస్తాపం కలిగిస్తుంది. మరీ ముఖ్యంగా భారత ప్రభుత్వాధినేత నుంచి అటువంటి వ్యాఖ్య రావడం ఎంతో బాధాకరమవుతుంది. ఆ వ్యాఖ్య, అక్రమ వలసలు, బుజ్జగింపు రాజకీయాలకు వ్యతిరేకంగా చేసినదైనప్పటికీ అది అంతులేని మనోవేదన కలిగిస్తుంది. అయినప్పటికీ నా భావోద్వేగాలకు అతీతంగా సమస్యను చూసేందుకు, నా నిర్ణయాలకు విధానాలు, క్షేత్ర వాస్తవాలను ఆధారం చేసుకునేందుకు ప్రాధాన్యమిస్తాను. సహ పౌరుల నుంచి గౌరవాదరాలు, సంఘీభావాన్ని కోరుకుంటున్నట్టుగానే బుజ్జగింపు రాజకీయాలను, ఇతర సామాజిక వర్గాల పట్ల వివక్షను నేను తిరస్కరించగలనా అని కూడా ప్రశ్నించుకుంటాను. అధిక సంఖ్యాకుల బాధ్యతలుగా తరచు పరిగణింపబడే సామాజిక న్యాయం, జెండర్ సమానత్వం లౌకిక వాదం గురించి ధైర్యంగా మాట్లాడగలనా అనే విషయమై కూడా తీవ్రంగా ఆలోచించుకుంటాను. 'దేశ సహజ వనరులపై మొదటి హక్కు ముస్లింలదే' తరహా ప్రకటనలను స్పష్టంగా వ్యతిరేకిస్తున్నానా అనే విషయాన్ని నేను విశ్లేషించుకుంటాను. బుజ్జగింపు రాజకీయాల నుంచి దూరం జరిగేందుకు, వాటిని ప్రశ్నించేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నట్టుగా నేను భావిస్తున్నాను. అయితే యావత్ ముస్లిమ్ మతస్థులకు వ్యతిరేకంగా ప్రకటనలు చేయడం ద్వారా ఆ లక్ష్యాన్ని సాధించడాన్ని నేను ఆమోదించ లేను. దాన్ని నేను ఖండిస్తున్నాను.

పస్మాండ ముస్లింలు చాల వరకు బుజ్జగింపు రాజకీయాల నుంచి నానా యాతనలు పడుతున్నారు. వాస్తవానికి మమ్ములను ఒక ఓటు బ్యాంకుగా పరిగణిస్తున్నారు. అష్రాఫ్ ముస్లింలకు అనుకూలంగా వ్యవహరిస్తూ మా హక్కులను తరచు నిర్లక్ష్యం చేస్తున్నారు. బుజ్జగింపు ధోరణులను ప్రశ్నిస్తున్నవారు ఆచరిస్తున్న రాజకీయాలు సైతం అష్రాఫ్ ముస్లింలకే అధిక లబ్ధిని సమకూరుస్తున్నాయి. సంక్షేమం సమస్థాయిలో అందక పోవడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. వీటి విషమ పర్యవసానాలకు పస్మాండలు అల్లాడుతున్నారు.

▪ అమేనా బేగం






ఏళ్లు గడుస్తున్నాయి.. ఎన్నికలు వస్తున్నాయి.. పోతున్నాయి.. బందరు పోర్టు నిర్మాణం కూడా మొదలవుతుంది అనుకునేలోపే దూరమవుతోంది.. ప్రతి ఎన్నికలకు రాజకీయ పార్టీలకు ఇదొక అస్త్రమైతే అవుతోంది కానీ, శాశ్వతం మాత్రం కావట్లేదు. ప్రతిపక్ష నాయకుడి హోదాలో 2015లో మచిలీపట్నంలో పర్యటించిన జగన్ తాము అధికారంలోకి వచ్చాక పటిష్ఠంగా పోర్టు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. పటిష్ఠత మాట పక్కనపెడితే.. ఎన్నికలకు ముందు హడావిడిగా పనులు ప్రారంభించిన జగన్ మేజర్ పోర్టును కాస్త మైనర్‌గా మార్చారు. 16 బెర్తుల నుంచి 4 బెర్తులకు కుదించారు. రాష్ట్ర ఖజానా నుంచి రూపాయి విడుదల చేయకుండా కేంద్ర ప్రభుత్వ సంస్థ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తీసుకున్న రుణంతో మమ.. అనిపిస్తున్నారు. పనులైతే ప్రారంభమయ్యాయి కానీ, పూర్తయ్యే పరిస్థితి లేకపోవడంతో బందరు వాసుల చిరకాల కల ఈసారి కూడా సముద్రంలో కలిసిపోయింది.

- మచిలీపట్నం, ఆంధ్రజ్యోతి

సపోర్టు లేక..

బందరు పోర్టుకు వీడని గ్రహణం

- తూతూమంత్రంగానే సాగుతున్న పనులు
- 11 నెలల్లో చేసిన పనులు 20 శాతమే..
- 16 బెర్తులతో అంచనాలు.. 4 బెర్తులకు కుదింపు
- మేజర్ ప్రాజెక్టు నుంచి మైనర్ ప్రాజెక్టుకు తగ్గింపు
- రాష్ట్ర ప్రభుత్వం నుంచి పైసా వచ్చింది లేదు
- పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రుణమే..
- మళ్లీ రుణం కోసం తెరవెనుక ప్రయత్నాలు
- భారత్ సాల్ట్ ఫ్యాక్టరీ భూములపై కన్ను
- కుదరక.. తీరం వెంబడి స్థలాలు కొట్టేసే కుట్ర



సౌత్‌బ్రేక్ వాటర్ తొలిదశ పనులు (ఇన్‌సెట్‌లో) పోర్టు వద్ద పిల్లర్ల పనులు

16 బెర్తుల నుంచి 4 బెర్తులకు కుదింపు

మచిలీపట్నం పోర్టును 16 బెర్తులతో నిర్మించాలి. కానీ, వైసీపీ ప్రభుత్వం నాలుగు బెర్తులకే పరిమితం చేసింది. మేజరు పోర్టుగా నిర్మించాల్సింది పోయి మైనర్ పోర్టుగా మార్చి పనులు ప్రారంభించింది. రూ.11,994 కోట్ల అంచనాలతో 16 బెర్తులతో నిర్మించాల్సిన పోర్టు పనులను రెండు ఫేజ్‌లుగా విభజించారు. మొదటి ఫేజ్‌లో రూ.3,683 కోట్లతో నాలుగు బెర్తులతో పనులు చేయాలని నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తీసుకున్న రుణంతోనే ఈ పనులు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయలేదు. గత ఏడాది మేలో పనులు ప్రారంభించగా, ఇప్పటివరకు రూ.400 కోట్ల విలువైన పనులే పూర్తయ్యాయి. ఒక్కో బెర్తుకు 300 చొప్పున 1,200 పిల్లర్లను నిర్మించాల్సి ఉంది. ఇప్పటి వరకు 270 పిల్లర్లకు పునాదులు వేశారు. ఓడల రాకపోకల కోసం డ్రెడ్జింగ్ పనులను పెద్దఎత్తున చేయాల్సి ఉంది. ప్రస్తుతం మూడు డ్రెడ్జర్లతో కట్టర్ సెక్షన్ డ్రెడ్జింగ్ (సీఎస్‌డీ) పనులు చేస్తున్నారు. మరో డ్రెడ్జరును పనికోసం సిద్ధం చేస్తున్నారు. వీటిద్వారా పనులు ఎప్పటికి పూర్తిచేస్తారో తెలియని పరిస్థితి ఏర్పడింది. సౌత్‌బ్రేక్ వాటర్ నిర్మాణం 2,070 మీటర్ల మేర జరగాల్సి ఉండగా, ఇప్పటివరకు 2,047 మీటర్ల పనులే జరిగాయి. సౌత్‌బ్రేక్ వాటర్ తొలిదశ పనులు మాత్రమే పూర్తయ్యేదశలో ఉన్నాయి. ఈ రెండు బ్రేక్ వాటర్‌ల తొలివిడత నిర్మాణ పనులు పూర్తయ్యాక ఇక్కడి సముద్ర పరిస్థితులపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి శాశ్వత ప్రాతిపదికన ఈ బ్రేక్ వాటర్‌లు పనిచేసేలా పటిష్టవంతంగా మరో రెండు, మూడు మీటర్ల ఎత్తును పెంచాల్సి ఉంది. ఈ పనులపై ఎప్పటికి అధ్యయనం చేస్తారో, ఎప్పటికి ప్రారంభిస్తారో చూడాలి.

సబ్ కాంట్రాక్టర్లకు బిల్లుల్లేవ్..!

మెఘా సంస్థ పోర్టు పనులను దక్కించుకుంది. పనులు చేసే అనుభవం ఉన్న వివిధ కాంట్రాక్టర్లకు ఈ పనులను సబ్‌కాంట్రాక్టుకు ఇచ్చింది. అయితే, కొన్ని నెలలుగా సబ్ కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేయకపోవడంతో పనులు చేయకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారు. పోర్టు పనులకు సంబంధించిన నిధులను ప్రభుత్వ పక్కదారి పట్టించిందనే ఆరోపణలూ లేకపోలేదు. దీంతో ప్రభుత్వం పోర్టుకు అనుబంధ పరిశ్రమల స్థాపన పేరుతో బ్యాంకుల నుంచి రుణం తీసుకునేందుకు పల్లెతుమ్మలపాలెంలోని భారత్ సాల్ట్ ఫ్యాక్టరీకి లీజుకు ఇచ్చిన 6,500 ఎకరాలను స్వాధీనం చేసుకునేందుకు గత డిసెంబరులో నోటీసులు జారీచేసింది. దీంతో సాల్ట్ కంపెనీపై ఆధారపడి జీవిస్తున్న 2,500 కుటుంబాల వారు ఉద్యమానికి సిద్ధం కావడంతో ప్రభుత్వం వెనకడుగు వేసింది. గిలకలదిండి నుంచి పోర్టు నిర్మాణం జరిగే ప్రాంతం వరకు సముద్రతీరం వెంబడి ఉన్న 2,836 ఎకరాలను ఏపీ మేరీటైమ్ బోర్డుకు అప్పగించేందుకు ప్రభుత్వం రంగంసిద్ధం చేసింది. ఈలోగా ఎన్నికల కోడ్ రావడంతో ఈ ఫైలును పక్కనపెట్టేశారు. ఈ భూములను తనఖాగా పెట్టి వివిధ బ్యాంకుల ద్వారా రుణం తీసుకోవాలని ప్రభుత్వం చూస్తోంది.

టీడీపీ హయాంలో..

2008, ఏప్రిల్ 23న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి బందరు పోర్టు పనులకు శంకుస్థాపన చేశారు. అప్పట్లో మేటాస్ సంస్థకు కాంట్రాక్టు ఇచ్చారు. ఆ సంస్థ వివాదాల్లో చిక్కుకోవడంతో పనులు నిలిచిపోయాయి. టీడీపీ ప్రభుత్వం వచ్చాక పోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు, భూసేకరణ కోసం 2017లో మచిలీపట్నం డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా)ను ఏర్పాటుచేసింది. దీనిద్వారా 750 ఎకరాలకు పైగా పోర్టు నిర్మాణం జరిగే గ్రామాల పరిధిలోని భూములను రైతుల నుంచి కొన్నారు. ఇందుకోసం ఏపీ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి 2018లో రూ.200 కోట్లు రుణంగా తీసుకున్నారు. పోర్టు నిర్మాణం జరిగే ప్రాంతంలో పట్టా భూములను ఎకరం రూ.25 లక్షల చొప్పున చెల్లించి కొన్నారు. మచిలీపట్నం పోర్టుతో పాటు మచిలీపట్నం నగర అభివృద్ధి కోసం సింగపూర్, జపాన్‌కు చెందిన సాంకేతిక సంస్థలతో మాస్టర్ ప్లాన్‌ను తయారు చేయించారు. 2019 మార్చిలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు పోర్టు పనులను ప్రారంభించారు. పనులు నవయుగ సంస్థకు అప్పగించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక నాలుగు నెలల్లోనే ఆ కాంట్రాక్టును రద్దు చేసింది.

వైసీపీ వచ్చాక..

2018లో ప్రతిపక్ష నాయకుడి హోదాలో జగన్ నాలుగు రోజులు మచిలీపట్నం నియోజకవర్గంలో పాదయాత్ర చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోర్టు నిర్మించి ఓడలను తీసుకొస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక నాలుగు నెలల వ్యవధిలోనే ఆ పనులను నవయుగ సంస్థకు పీపీపీ పద్ధతిలో ఇచ్చి పాత కాంట్రాక్టును రద్దు చేసింది. ప్రభుత్వమే పోర్టు పనులను చేస్తుందని చెప్పి కేంద్ర ప్రభుత్వ సంస్థ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రూ.3,683 కోట్ల రుణాన్ని తీసుకుంది. ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ 11 నెలల కిందట పనులు ప్రారంభించారు.

రైతులకు పరిహారం లేదు..!

మచిలీపట్నం-విజయవాడ, కత్తిపూడి-ఒంగోలు జాతీయ రహదారులను మచిలీపట్నంలోని రైలుమార్గానికి అనుసంధానం చేస్తూ పోర్టు నుంచి రోడ్ కం రైలు మార్గం నిర్మించాలని 280 ఎకరాలు రైతుల నుంచి కొన్నారు. కానీ, రైతులకు పరిహారం ఇవ్వలేదు. మంగినపూడి బీచ్ రోడ్డు నుంచి పోతేపల్లి వరకు రోడ్ కం రైలు మార్గాలకు భూములిచ్చిన రైతులకు ఎకరాకు రూ.55 లక్షలు ఇస్తామని అధికారులు చెప్పి అంగీకార పత్రాలు రాయించుకున్నారు. కానీ, రైతులకు నగదు జమ చేయకుండా నిలిపివేశారు. రోడ్ కం రైలు నిర్మాణం కోసం గుప్పెడు మట్టి వేయలేదు.

మేనిఫెస్టో.. ఓ మాయ



వైసీపీ ఎన్నికల మేనిఫెస్టోపై జిల్లాలో భిన్నస్వరాలు

వైసీపీ ఎన్నికల మేనిఫెస్టోపై రెండు జిల్లాల ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికే రాజధాని అమరావతిని అనాథను చేసిన వైసీపీ సర్కార్.. మళ్లీ అధికారంలోకి వస్తే విశాఖ నుంచే పాలన ఉంటుందని చెప్పడంపై రాజధాని వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక రూ.500 పెన్షన్ పెంపును ఐదేళ్లకు రూ.250 చొప్పున పెంచుతామని చెప్పడంపై పింఛన్‌దారులు దుమ్మెత్తిపోస్తున్నారు. ఇది ఎన్నికల మేనిఫెస్టోలా లేదని, ఓటమిని ఒప్పుకొనే అంగీకారం పత్రంలా ఉందని కొందరు అభిప్రాయపడ్డారు.

- నిరాశతో నింపేశారని పలువర్గాల పెదవివిరుపు
- వలంటీర్ల ఊసెత్తకపోవడంపై సర్వత్రా చర్చ
- మెగా డీఎస్సీ, సీపీఎస్‌ను మరిచిన సీఎం జగన్
- రాజధాని వివాదం న్యాయస్థానంలో ఉన్నప్పటికీ..
- అధికారంలోకి వస్తే విశాఖ నుంచి పరిపాలనట..!
- రూ.500 పెన్షన్ పెంపునకు ఐదేళ్లా : పెన్షన్‌దారుల ఆగ్రహం

(విజయవాడ-ఆంధ్రజ్యోతి) : వైసీపీ అధినేత జగన్ శనివారం విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోపై సామాన్యుల నుంచి సొంత పార్టీ కార్యకర్తల వరకు పెదవి విరుస్తున్నారు. రాష్ట్రంలో మరోసారి అధికారం చేపట్టేందుకు అదిరిపోయే హామీలతో మేనిఫెస్టో వస్తుందనుకుంటే అందులోని అంశాలు ఓటమిని ముందే ఒప్పుకొన్నట్టుగా ఉన్నాయని వైసీపీ శ్రేణులే వ్యాఖ్యానిస్తున్నాయి. తనను నమ్ముకున్న వలంటీర్లకు ఎలాంటి హామీ ఇవ్వకపోవడంపై తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తమవుతోంది. మరోవైపు రూ.500 పింఛన్ పెంచడానికి ఐదేళ్ల సమయం ఏమిటో అర్థం కావడం లేదని కొంతమంది వైసీపీ నాయకులే వ్యాఖ్యానించారు. అది కూడా చివరి రెండేళ్లు రూ.250 చొప్పున పెంచడం ఏమిటంటున్నారు. ఇలాంటి మేనిఫెస్టోను గతంలో ఎన్నడూ చూడలేదని వ్యంగ్యంగా పేర్కొంటున్నారు. మూడు రాజధానులపై న్యాయ వివాదాలు ఉన్నా.. తాము అధికారంలోకి రాగానే విశాఖపట్నం నుంచే పాలన సాగిస్తామని జగన్ చెప్పడంపై ఉమ్మడి కృష్ణా, గుంటూరువాసుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది.

జగన్ విశ్వసనీయత ఇదేనా..?

తమ నాయకుడికి ఉండేదే విశ్వసనీయత అంటూ గోబెల్ ప్రచారం చేసుకుంటున్న వైసీపీ శ్రేణులు.. గత ఎన్నికల్లో మద్యపాన నిషేధం చేస్తానని ఎందుకు చేయలేదని ప్రశ్నించే సామాన్యులకు సమాధానం ఇవ్వలేకపోతున్నారు. అలాగే, సీపీఎస్ రద్దు చేస్తామంటూ గద్దెనెక్కి ఆ తర్వాత అందులో సాధ్యాసాధ్యాలు తెలియక ఏదో హామీ ఇచ్చేశామని చెప్పడం ఏమిటని నిలదీస్తున్న ఉద్యోగులకు సమాధానం చెప్పలేకపోతున్నారు. జగనన్న ఇళ్ల పేరుతో కాలనీలు కాదు.. ఊర్లు నిర్మిస్తున్నామని చెప్పి.. అందులోనూ భారీ ఎత్తున అవినీతికి పాల్పడిన విశ్వసనీయత ఏపాటిదో ఈ ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలు చూశారని, జగన్ విశ్వసనీయత అని చెబుతుంటే అదేదో బ్రహ్మపదార్థంలా అనిపిస్తోందని ఓ వైసీపీ నేత వ్యాఖ్యానించారు.

ఈ మేనిఫెస్టోను జనం నమ్మరు



వైసీపీ మేనిఫెస్టో చూస్తేనే ఆ పార్టీ ఓటమిని అంగీకరించి నట్లు తెలిసిపోతోంది. తనను జనం నమ్మరనే విషయాన్ని జగన్ అర్థం చేసుకున్నారు. అందుకే మేనిఫెస్టోలో పాత అంశాలనే తిరగరాసి మమ.. అనిపించారు. హామీలు ఇవ్వడం, వాటిని అమలు చేసి విశ్వసనీయత చాటుకోవడం అనేది జగన్ డీఎన్‌ఏలోనే లేదు. గత మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు మద్యపాన నిషేధం, సీపీఎస్ రద్దు చేయలేదు. ఇదేనా ఆయన విశ్వసనీయత.

- గొట్టిముక్కల రఘురామరాజు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు

అరాచకాలు మరిచిపోతామా..



జగన్ విశ్వసనీయత ఏపాటో ఈ ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలందరికీ తెలిసింది. విధ్వంసం ఒక్కటే ఆయనకు తెలిసిన విద్య. అలాంటి వ్యక్తి ఈ ఐదేళ్లలో చేసిన అరాచకాలు ఎవరైనా మరిచిపోగలరా? అలా మరిచిపోతే వారు మనుషులే కాదు. ప్రశ్నిస్తే దాడి చేస్తారు.. ఓట్ల కోసం శవరాజకీయాలకూ తెగబడతారు.. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌ను బిహార్‌లా మార్చేయడానికి కంకణం కట్టుకున్న రాక్షసుడు జగన్. అలాంటి వ్యక్తి మేనిఫెస్టో అంటూ ఎన్ని హామీలిచ్చినా జనం నమ్మరు. ఆయన చేసిన అరాచకాలు మరిచిపోరు.

- గరిమెళ్ల రాధిక, గృహిణి

రూ.500 పెంచడానికి ఐదేళ్లా?



పింఛన్ పెంపు అంశాన్ని పరిశీలిస్తే చాలు జగన్ మేనిఫెస్టో ఎంత హాస్యాస్పదంగా ఉందో, జనాలను ఆయన ఎంత చిన్నచూపు చూస్తున్నారో అర్థమవుతుంది. ఆయన 2024లో అధికారంలోకి వస్తే రూ.500 పెంచడానికి 2028 వరకు ప్రజలు వేచి చూడాలి. అది కూడా 2028లో రూ.250 2029లో రూ.250 పెంచుతారు. సంపద సృష్టించడం తెలియని వ్యక్తి ఇంత కంటే గొప్ప హామీలు ఇవ్వలేడు. దోచుకోవడానికి ఇచ్చే ప్రాధాన్యత ప్రజల సంక్షేమం కోసమో, అభివృద్ధి కోసమో ఇవ్వరు అనడానికి వైసీపీ మేనిఫెస్టోనే నిదర్శనం.

- మీసాల రాజేశ్వరరావు, పీసీసీ ఉపాధ్యక్షుడు

వలంటీర్లకు న్యాయమేదీ?



వలంటీర్లకు గౌరవ వేతనం రూ.10 వేలు ఇస్తామని టీడీపీ చెబుతోంది. వలంటీర్లను తెచ్చిందే వైసీపీ వారు కదా? వైసీపీని నమ్ముకునే వారు ఇప్పుడు ఆ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తున్నారు. అలాంటి వారికి కూడా న్యాయం చేయలేకపోయారు. అలాంటి మేనిఫెస్టోను సామాన్య ప్రజలమైన మేము ఎందుకు నమ్మాలి.

- తెళ్ల భవానీ, గృహిణి


వెలంపల్లి.. అసలు రూపంలో మళ్లీ..



మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఎట్టకేలకు అసలు రూపంలో కనిపించి హమ్మయ్య అనిపించారు. ఈనెల 13వ తేదీన అజిత్‌సింగ్‌నగర్ వివేకానంద స్కూల్ వద్ద జరిగిన రోడ్ షోలో మొదట సీఎం జగన్‌కు, అక్కడి నుంచి వెలంపల్లికి గులకరాయి తగిలి గాయాలైన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి సీఎం జగన్ బ్యాండేజ్‌తోనే ప్రచారంలో పాల్గొంటుండగా, అధినేతను అనుసరిస్తూ వెలంపల్లి కూడా తన ఎడమ కన్నును పెద్ద ప్లాస్టర్‌తో కవర్ చేస్తూ ప్రచారం నిర్వహించుకున్నారు. గడప గడప తొక్కుతూ గాయాన్ని చూపించకనే చూపించారు. నిజంగానే గాయం నయమైందో లేక మరోసారి అధినేతను అనుసరించారో రెండు రోజుల క్రితమే వెలంపల్లి ఆ పెద్ద ప్లాస్టర్‌ను తీసేశారు. ఇక.. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన అసలు రూపంలో కనిపించారు. ఇదంతా గమనిస్తున్న సోషల్ మీడియా ఊరికే ఉంటుందా.. అంత పెద్ద ప్లాస్టర్ ఉన్న గాయం ఇంత చిటికెలో మాయమైపోయిందే అని పిక్స్‌తో పిచ్చెక్కించే సెటైర్లు వేసింది.

- విజయవాడ, ఆంధ్రజ్యోతి

నానీ.. నాలుక్కరుచుకుని...



ఏదో జరుగుతుందనుకుంటే.. మరేదో జరిగిపోయి.. ఇంకేదో వివరణ ఇచ్చుకున్నట్టుగా తయారైంది గుడివాడ వైసీపీ అభ్యర్థి కొడాలి నాని తీరు. దాపరికానికి పోయి.. తాను సమర్పించిన నామినేషన్ పత్రంలో ప్రభుత్వ వసతినేమీ ఉపయోగించుకోలేదని దర్జాగా చెప్పుకొని.. విషయం బయటపడ్డాక కక్కలేక, మింగలేక వివరణ ఇచ్చుకున్నారు పాపం. గుడివాడలోని పాత మున్సిపల్ కార్యాలయ భవనాన్ని ఐదేళ్లు పూర్తిగా వాడుకుని, ఎన్నికలకు ముందు ఖాళీ చేసిన ఆయన నామినేషన్ పత్రంలో మాత్రం.. తానేం ప్రభుత్వ వసతిని వినియోగించుకోలేదని పేర్కొన్నారు. అసలు విషయాన్ని టీడీపీ నాయకులు బయటపెట్టడం, మీడియా రచ్చ చేయడం, రిటర్నింగ్ అధికారి నోటీసులు జారీచేయడంతో ఏం పాలుపోలేక జుట్టు పీక్కున్నారు. చివరికి.. పాత మున్సిపల్ కార్యాలయ భవనాన్ని తాను వసతి గృహంగా వినియోగించుకోలేదని, కార్యాలయంగా మాత్రమే వాడుకున్నానని, మున్సిపాలిటీకి చెల్లించాల్సిన అద్దెను పూర్తిస్థాయిలో చెల్లించానని నోటీసుకు బదులిచ్చుకున్నారు. ఈ ఎపిసోడ్ అంతా పరిశీలిస్తున్న గుడివాడ వాసులు మాత్రం కార్యాలయ భవనంగా వినియోగించుకున్నా వసతి కిందకే వస్తుంది కదా అని ముక్కున వేలేసుకున్నారు.

- గుడివాడ



17,04,077

జిల్లాలో తుది ఓటర్ల సంఖ్య ఇది

- అత్యధికంగా మైలవరంలో, అత్యల్పంగా జగ్గయ్యపేటలో
- ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లే నిర్ణయాత్మక శక్తి
- డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా తర్వాత కొత్త ఓటర్ల పెరుగుదల

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ఎన్టీఆర్ జిల్లా మొత్తంగా 17,04,077 మంది ఓటర్లు నమోదయ్యారు. ఓటర్ల తుది జాబితా వివరాలను జిల్లా యంత్రాంగం శనివారం విడుదల చేసింది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినా, నామినేషన్ల స్క్రూటినీ వరకు కొత్త ఓటర్ల నమోదుకు రాష్ట్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. 2024, జనవరి 22న విడుదల చేసిన డ్రాఫ్టు ఓటర్ల జాబితా ప్రకారం ఎన్టీఆర్ జిల్లావ్యాప్తంగా 16,74,995 మంది ఓటర్లు నమోదయ్యారు. ఆ తర్వాత ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు ఏప్రిల్ 14న విడుదల చేసిన తుది ఓటర్ల జాబితా కాస్తా ప్రీ ఫైనల్ ఓటర్ల జాబితాగా మారిపోయింది. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా నుంచి ప్రీ ఫైనల్ ఓటర్ల జాబితా ప్రకారం తేడా చూస్తే 22,027 మంది ఓటర్లు పెరిగారు. తాజాగా విడుదల చేసిన తుది ఓటర్ల జాబితా ప్రకారం చూస్తే మరో 7,755 మంది ఓటర్లు పెరిగారు. ఈ లెక్కన మొత్తంగా చూస్తే 29,782 మంది కొత్త ఓటర్లు పెరిగారు. తుది ఓటర్ల జాబితా ప్రకారం ఎన్టీఆర్ జిల్లా ఓటర్ల సంఖ్య 17,04,077 మందికి పెరిగింది. మహిళా ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. జిల్లా మొత్తం ఓటర్లలో మహిళా ఓటర్లు 8,73,427 మంది ఉన్నారు. పురుషులు 8,30,499 మంది ఉన్నారు. పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 42,928 మంది ఎక్కువ. థర్డ్ జెండర్ ఓటర్లుగా 151 మంది ఉన్నారు.

నియోజకవర్గాల వారీగా తుది ఓటర్ల జాబితా

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	థర్డ్‌జెండర్	మొత్తం
తిరువూరు	1,01,994	1,05,190	6	2,07,190
విజయవాడ పశ్చిమ	1,26,634	1,29,296	33	2,55,963
విజయవాడ సెంట్రల్	1,34,829	1,42,845	50	2,77,724
విజయవాడ తూర్పు	1,32,441	1,42,845	23	2,75,309
మైలవరం	1,36,740	1,44,972	20	2,81,732
నందిగామ	99,398	1,06,076	6	2,05,480
జగ్గయ్యపేట	98,463	1,06,888	13	2,05,364
మొత్తం ఓటర్లు	8,30,499	8,73,427	151	17,04,077




చార్జిషీట్ విడుదల చేస్తున్న నెట్టెం, బండ్రెడ్డి రామకృష్ణ తదితరులు

మరో చాన్స్ ఇస్తే వందేళ్ల కష్టాలు

» జగన్ సర్కారుపై ఎన్డీఏ చార్జిషీట్‌లో నెట్టెం, బండ్రెడ్డి వెల్లడి

జగ్గయ్యపేట, ఏప్రిల్ 27 : ఒక్కచాన్స్ అని ఐదేళ్ల అధికారం చేపట్టిన జగన్ హయాంలో రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని, మరో చాన్స్ ఇస్తే వందేళ్ల మరిచిపోలేని పాలన ఇస్తాడని విజయవాడ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం ఎద్దేవా చేశారు. శనివారం ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ ప్రధానకార్యదర్శి అన్నెపాగ శ్రీకాంత్, టీడీపీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో-కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి తదితరులతో కలిసి జగన్ సర్కార్‌పై ఎన్డీఏ చార్జిషీట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నెట్టెం మాట్లాడుతూ, ఐదేళ్లలో జగన్ రూ.13లక్షల కోట్లు అప్పు చేసి ప్రజల నెత్తిన రూ.10లక్షల భారం మోపాడని ఆరోపించారు. అన్న క్యాంటీన్‌లు, పండుగ కానుకలు, చంద్రన్న బీమా, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, విదేశీ విద్య, ఆదరణ లాంటి 100కి పైగా పథకాలను రద్దు చేశాడని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ల సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించాడని ఆరోపించారు. జనసేన నేత బండ్రెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ, రూ.3వేలకోట్లతో ఏర్పాటు చేస్తానన్న ధరల స్థిరీకరణ నిధి పత్తా లేదని, ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి రాష్ట్ర భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టాడని ఆరోపించారు. బీజేపీ నేత ఏపీ శ్రీకాంత్ మాట్లాడుతూ, జగన్ మూడు రాజధానుల పేరుతో ఏపీని రాజధాని లేని రాష్ట్రంగా మార్చాడని దుయ్యబట్టారు. నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్ష్మి, గింజుపల్లి రమేశ్, అన్వర్, వైగోపీచంద్, బీజేపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.


టీడీపీలో చేరిన బీసీ నాయకులతో వెనిగండ్ల రాము

ఎన్నికలకు ముందే గుడివాడ వైసీపీ ఖాళీ : వెనిగండ్ల

» టీడీపీలో చేరిన వైసీపీ బీసీ నాయకులు

గుడివాడ, ఏప్రిల్ 27 : ఎన్నికలకు ముందే గుడివాడలో వైసీపీ ఖాళీ అవుతున్నదని, జూన్ 4 తరువాత గుట్కా నాని శాశ్వతంగా ఇంట్లో కూర్చోవడమేనని టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము అన్నారు. శనివారం నందివాడ మండలానికి చెందిన 30మంది బీసీ నాయకులు టీడీపీ కండువా కప్పుకున్నారు. కానిస్టేబుల్ చిదరబోయిన సీతయ్య వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకుని వెనిగండ్ల సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వెనిగండ్ల మాట్లాడుతూ, తాగు, సాగునీరు అందించలేని ఎమ్మెల్యే గుడివాడలో ఉండటం ఇక్కడి ప్రజల దౌర్భాగ్యమని, కులాల మధ్య చిచ్చు పెడుతూ, ఓట్ల కోసం శవ రాజకీయాలు చేసే నీచ సంస్కృతి వైసీపీ సొంతమన్నారు. బీసీ నాయకులు వీర్ల సతీష్, కందుల కోటేశ్వరరావు, వీర్ల జితేంద్ర, చిదరబోయిన నటరాజ్, బెజ్జవరపు విష్ణుప్రసాద్, జుజ్జవరపు వీరాస్వామి తదితరులు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, దారం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

వార్డు సమస్యలను పరిష్కరిస్తా : వెనిగండ్ల

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వార్డులోని సమస్యలను పరిష్కరిస్తామని వెనిగండ్ల రాము అన్నారు. శనివారం 15వ వార్డులో 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఐదేళ్లలో కనీసం ప్రజల సమస్యలను పట్టించుకోని వ్యక్తి నేడు ఎక్కడా లేని ప్రేమను ఒలకబోస్తున్నాడన్నారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టీడీపీ నేతలు యలవర్తి శ్రీనివాసరావు, పిన్నమనేని బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.


బెల్లంకొండ రాంబాబు వర్గీయులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న కొనకళ్ల నారాయణ

టీడీపీతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి : కొనకళ్ల

అవనిగడ్డ, ఏప్రిల్ 27 : టీడీపీతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు అన్నారు. శనివారం అవనిగడ్డలో తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ నూతన కార్యాలయాన్ని కొనకళ్ల నారాయణరావు ప్రారంభించారు. అనంతరం మండపాకల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బెల్లంకొండ రాంబాబు వర్గీయులు వైసీపీని వీడిని టీడీపీలోకి చేరగా, వారికి పార్టీ కండువాలు కప్పి ఆయన సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని నియోజకవర్గాలను టీడీపీ కైవసం చేసుకోబోతుందని, వైసీపీ అరాచక పాలనతో ప్రజలు విసిగిపోయారని, పొత్తులో భాగంగా అవనిగడ్డ ఎమ్మెల్యే సీటును జనసేన పార్టీకి కేటాయించగా, ఎంపీ అభ్యర్థిగా బాలశౌరిని, ఎమ్మెల్యేగా బుద్దప్రసాద్‌ను గెలిపించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రాంబాబుతోపాటు 25 మంది అనుచరులు తెలుగుదేశం పార్టీలోకి చేరగా, పులిగడ్డ గ్రామం నుంచి సింగోతు రమణ, మిత్ర బృందం, బెజవాడ రామారావు మిత్ర బృందం, వలందపాలెం నుంచి బొడుగు సుబ్బారావు, బెల్లంకొండ కుటుంబరావు మిత్ర బృందం, అవనిగడ్డ ఏడవ వార్డు నుంచి షేక్ గౌస్, షేక్ రహీమ్, యాసిన్, షేక్ మీరా తదితరులు వారి మిత్ర బృందంతో కలసి టీడీపీలో చేరారు. దాదాపు 100 మందికిపైగా వైసీపీ కార్యకర్తలు ఒకేసారి టీడీపీలోకి చేరటం శుభపరిణామమని ఈ సందర్భంగా కొనకళ్ల నారాయణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ బొబ్బా గోవర్ధన్, టీడీపీ నేతలు మెడబలిమి మల్లిఖార్జునరావు, బండే శ్రీనివాసరావు, కొల్లూరి వెంకటేశ్వరరావు, మోర్ల రాంబాబు, మాచవరపు ఆదినారాయణ, నడకుదుటి జనార్ధనరావు, మండవ బాలవర్థిరావు, బండే నాగ వెంకట కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, పైడిపాముల కృష్ణకుమారి, మేడికొండ విజయ్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

అంకెల గారడీలా వైసీపీ మేనిఫెస్టో : రవీంద్ర



మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 27 : సీఎం జగన్ ప్రకటించిన వైసీపీ మేనిఫెస్టో అంకెల గారడీ అని, దీనితో పేద ప్రజలకు ఒరిగేదేమీ లేదని మాజీ మంత్రి, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొల్లురవీంద్ర అన్నారు. బందరు మండలం వాడపాలెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయన్నారు. అమ్మఒడి వంటి పథకాలు లబ్ధిదారులందరికీ చేరలేదన్నారు. వైసీపీ ప్రభుత్వ అనాలోచిత చర్యల వల్ల ప్రాథమిక పాఠశాలల్లోని 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం వల్ల ప్రాథమిక విద్య నిర్వీర్యమైందన్నారు. ప్రతియేటా జాబ్ చార్ట్‌తో నిరుద్యోగులకు ఉద్యోగాలిస్తామని జగన్‌రెడ్డి కల్లబొల్లి కబుర్లు చెప్పారన్నారు. ఐదేళ్లలో మెగా డీఎస్సీ వేయలేకపోయారన్నారు. వ్యవసాయం పూర్తిగా నిర్వీర్యమైందని, రైతులకు ప్రకృతి వైపరీత్యాల నష్ట పరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మద్య నిషేధం చేస్తానని మహిళలతో ఓట్లు వేయించుకున్న జగన్‌రెడ్డి మళ్లీ కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని, ఈ మాయమాటలు ప్రజలు నమ్మరన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, కాగిత వెంకటేశ్వరరావు, తలారి సోమశేఖర్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

సమాచారం, నిఘా కీలకం

» జిల్లాలో సమర్థవంతమైన బృందాలు పనిచేస్తున్నాయి
» స్వేచ్ఛాయుత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు
» 16 విభాగాల నోడల్ అధికారుల సమీక్షా సమావేశంలో ఎన్నికల పరిశీలకులు




నోడల్ అధికారుల సమీక్షా సమావేశంలో ప్రసంగిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు, హాజరైన ఎన్నికల అధికారులు

కృష్ణలంక, ఏప్రిల్ 27 : జిల్లాలో ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు జరిగాయని, ఇక్కడ సమర్థవంతమైన బృందాలు పనిచేస్తున్నాయని, ఎలక్షన్ సీజర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు సమాచారం, నిఘా ఆధారిత ఎన్‌ఫోర్స్‌మెంట్ కీలకమని ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల పరిశీలకులు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అధ్యర్యంలో జరిగిన 16 విభాగాల నోడల్ అధికారుల సమీక్షా సమావేశంలో సాధారణ పరిశీలకులు మంజూరాజ్‌పాల్, నరీందర్ సింగ్ బాలి, పోలీస్ అబ్జర్వర్ ప్రీతీందర్ సింగ్, ఎన్నికల వ్యయ పరిశీలకులు వి.జస్టిన్, సౌరబ్‌శర్మ, మదన్‌కుమార్‌లతో పాటు సీపీ పీహెచ్‌డీ రామకృష్ణ, జేసీ పి.సంపత్‌కుమార్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులు హాజరయ్యారు. తొలుత కలెక్టర్ ఢిల్లీరావు జిల్లా ఎన్నికల ప్రణాళికలోని అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ సాఫీగా సాగిందని, తదుపరి ఈవీఎంల ర్యాండమైజేషన్, కమిషనింగ్ తదితర పనులను ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. 2024 మార్చి16 నుంచి ఏప్రిల్ 27 వరకు చూస్తే రూ.3.33 కోట్ల నగదు, రూ.45.82 లక్షల విలువైన మద్యంతో పాటు మొత్తం రూ.6.79 కోట్ల విలువైన సీజర్లు జరిగినట్టు వివరించారు. ఓటర్ హెల్ప్‌లైన్, ఎన్‌జీఎస్‌పీ, కాల్‌సెంటర్, సీ విజిల్ తదితర మార్గాల ద్వారా 1,993 ఫిర్యాదులు రాగా 1974 ఫిర్యాదుల పరిష్కరించినట్టు వివరించారు. జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. జనరల్ అబ్జర్వర్ మంజూరాజ్ పాల్ మాట్లాడుతూ, జిల్లా ఎన్నికల అధికారి నేతృత్వంలో సమర్థవంతమైన అధికారులు పనిచేస్తున్నారని, ఎన్నికల నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్ల పరిశీలనకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్టు తెలిపారు. మరో జనరల్ అబ్జర్వర్ నరీందర్ సింగ్ బాలి మాట్లాడుతూ, వేసవి నేపథ్యంలో పోలింగ్ స్టేషన్ల వద్ద చేయనున్న ఏర్పాట్లపై పలు సూచనలిచ్చారు. పోలీసు పరిశీలకులు ప్రీతీందర్ సింగ్ మాట్లాడుతూ, సమాచార, నిఘా ఆధారిత ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రాధాన్యాన్ని తెలియజేశారు. ఎలాంటి ప్రలోభాలు లేని వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యల్లో భాగంగా సీజర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను అమలు చేయడం జరుగుతోందని, ప్రతి సమాచారం చాలా విలువైనదని పేర్కొన్నారు. సమావేశంలో డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, డీసీపీలు అదిరాజ్ సింగ్ రాణా, కె.శ్రీనివాసరావు తదితరులతో పాటు విజయవాడ ఆర్డీవో, తూర్పు నియోజకవర్గ ఆర్‌ఓ బీహెచ్.భవానీశంకర్, కేఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఆర్వో ఇ.కిరణ్మయి, తిరువూరు ఆర్డీవో కె.మాధవి, నందిగామ ఆర్డీవో ఎ.రవీంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : కలెక్టర్, సీపీ

కృష్ణలంక : సాధారణ ఎన్నికల సందర్భంగా చెక్‌పోస్టుల వద్ద నిరంతర నిఘా, పర్యవేక్షణ కొనసాగుతుందని, మద్యం, డబ్బు తదితరాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, పోలీసు కమిషనర్ పీహెచ్‌డీ రామక్రిష్ణ హెచ్చరించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్, సీపీ, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్‌తో కలిసి పోలీసు, ఎక్సైజ్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులతో సహా జిల్లాలోని వివిధ చెక్‌పోస్టుల ద్వారా కట్టుదిట్టమైన నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని నిఘా ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత పెంచేలా అదనపు బృందాలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు కమిషనర్ పీహెచ్‌డీ రామక్రిష్ణ మాట్లాడుతూ, మద్యం దుకాణాలు, డిస్టలరీలు, డిపోలు, బాట్లింగ్ యూనిట్లు తదితరాలపై నిఘా వుంటుందని, ఎక్సైజ్ కంట్రోల్ కేంద్రంగా ఇప్పటికే సీసీ టీవీల ఫుటేజీ డేటా విశ్లేషణ జరుగుతోందని, అయితే మరింత సమర్థవంతంగా చర్యలకు పోలీసు కంట్రోల్ రూం కేంద్రంగా ఈ కార్యకలాపాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అక్రమాలు, ఉల్లంఘనలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ రామక్రిష్ణ ప్రసాద్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ శ్రీనాథుడు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జిల్లా అభ్యర్థులు 106 మంది

» గుర్తింపు పొందిన పార్టీల నుంచి 27 నామినేషన్లు ఆమోదం
» గుర్తింపు లేని పార్టీల నుంచి 39 నామినేషన్లు ఆమోదం
» స్వతంత్రులవి 40 నామినేషన్లు ఆమోదం
» అదనపు సెట్లుగా 156 నామినేషన్లు..

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా శనివారం జిల్లా ఎన్నికల యంత్రాంగం విడుదల చేసిన గణాంకాల ప్రకారం 332 నామినేషన్లలో 106 నామినేషన్లు ఆమోదం పొందాయి. మిగిలిన వాటిలో 70 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. ఇంకా 156 నామినేషన్లు అదనపు సెట్లుగా రావటంతో పక్కన పెట్టారు. జిల్లా ఎన్నికల యంత్రాంగం గణాంకాలను విడుదల చేసింది.

గుర్తింపు పొందిన పార్టీల నుంచి..

తెలుగుదేశం (టీడీపీ), వైఎస్ఆర్‌సీపీ (వైసీపీ), బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ), కాంగ్రెస్ పార్టీ (ఐఎన్‌సీ), భారతీయ జనతా పార్టీ(బీజేపీ) సీపీఎం, సీపీఐ అభ్యర్థులు గుర్తింపు పొందిన పార్టీల పరిధిలోకి వస్తారు. వీటిలో ప్రధానమైనవిగా టీడీపీ, వైసీపీలు ఉన్నాయి. ఈ పార్టీలకు సంబంధించి మొత్తం 27 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందాయి. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 4, తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 4, విజయవాడ పశ్చిమలో 3, విజయవాడ సెంట్రల్‌లో 4, విజయవాడ తూర్పులో 4, మైలవరంలో 4, నందిగామలో 4, జగ్గయ్యపేటలో 4 చొప్పున అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందాయి.

గుర్తింపులేని పార్టీల నుంచి..

గుర్తింపు లేని పార్టీలకు సంబంధించి చూస్తే మొత్తం 39 నామినేషన్లు ఆమోదం పొందాయి. నవరంగ్ కాంగ్రెస్, పిరమిడ్ పార్టీ, జాతీయ జనసేన పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ, జై భారత్ నేషనల్ పార్టీ, జనవాహిని పార్టీ, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ, జై మహాభారత్ పార్టీ, రిపబ్లికన్ పార్టీ, తెలుగు రాజాధికార పార్టీ, ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి, సోషలిస్టు యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిస్టు), జైభీమ్ రావ్ భారత్ పార్టీ, నవతరం పార్టీ వంటి అన్‌రిజిస్టర్డ్ పార్టీలకు సంబంధించి ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా 39 నామినేషన్లు ఆమోదం పొందాయి. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో 10, తిరువూరు అసెంబ్లీ పరిధిలో 4, విజయవాడ పశ్చిమలో 10, విజయవాడ సెంట్రల్‌లో 7, విజయవాడ తూర్పులో 8, మైలవరంలో 4, నందిగామలో 5, జగ్గయ్యపేటలో 1 చొప్పున నామినేషన్లు ఆమోదం పొందాయి.

ఆమోదం పొందిన నామినేషన్లు..

క్ర.సం	నియోజకవర్గం	ఆమోదం పొందినవి
1.	విజయవాడ పార్లమెంట్	19
1.	తిరువూరు	13
2.	విజయవాడ పశ్చిమ	17
3.	విజయవాడ సెంట్రల్	22
4.	విజయవాడ తూర్పు	17
5.	మైలవరం	12
6.	నందిగామ	11
7.	జగ్గయ్యపేట	14
	మొత్తం	106

స్వతంత్ర అభ్యర్థుల నుంచి..

స్వతంత్ర అభ్యర్థులకు సంబంధించి 40 నామినేషన్లు ఆమోదం పొందాయి. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 5, తిరువూరు అసెంబ్లీ పరిధిలో 5, విజయవాడ పశ్చిమలో 4, సెంట్రల్‌లో 11, తూర్పులో 5, మైలవరంలో 4, నందిగామలో 2, జగ్గయ్యపేటలో 9 చొప్పున నామినేషన్లు దాఖలయ్యాయి.

● పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రంగంలో ఉన్న అభ్యర్థుల విషయానికి వస్తే.. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 19 మంది నామినేషన్లు ఆమోదం పొందగా, తిరువూరు అసెంబ్లీ పరిధిలో 13, విజయవాడ పశ్చిమలో 17, సెంట్రల్‌లో 22, తూర్పులో 17, మైలవరంలో 12, నందిగామలో 11, జగ్గయ్యపేటలో 14 నామినేషన్లు ఆమోదం పొందాయి.

పోస్టల్ బ్యాలెట్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

» ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఎనిమిది ఫెసిలిటేషన్ సెంటర్లు
» విజయవాడ ఐజీఎంసీలో కామన్ సెంటర్
» మే 4, 5, 6 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలకు ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా మొత్తం ఎనిమిది ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తోంది. తిరువూరు, విజయవాడ పశ్చిమ, సెంట్రల్, తూర్పు, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం ఏడు ఓటరు బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తోంది. కేంద్రాల ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్లుగా నిర్ణయించిన వాటి దగ్గరే ఫెసిలిటేషన్ సెంటర్లు కూడా ఏర్పాటు చేయాలన్న ఆలోచనలు చేస్తున్నారు. తిరువూరు నియోజకవర్గం బాలికల జడ్పీ హైస్కూల్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో గాంధీజీ మునిసిపల్ హైస్కూల్, సెంట్రల్ నియోజకవర్గంలో ఎంబీపీ స్టేడియం, తూర్పులో ఎస్ఎస్ఎం పబ్లిక్ స్కూల్, మైలవరం నియోజకవర్గంలో లకిరెడ్డి బాలిరెడ్డి ఇండోర్ స్టేడియం, నందిగామ నియోజకవర్గంలో కేవీఆర్ ఇంజనీరింగ్ కాలేజీ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గంలో జీవీజే బాలుర జడ్పీ హైస్కూల్‌లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తున్నారు. ఇవి కాకుండా కామన్‌గా విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ (ఐజీఎంసీ) స్టేడియంలో అతి పెద్ద పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఐజీఎంసీలో మొత్తం 7 వేల మంది ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా మొత్తంగా 14 వేల మంది ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

2019 ఎన్నికలలో విజయవాడ కేంద్రీకృతంగా ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయటం వల్ల విపరీతమైన రద్దీ నెలకొంది. తోపులాటలు, వాగ్వివాదాలు జరిగాయి. కిందటి సారి జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈసారి సగంమంది ఉద్యోగులను ఆయా నియోజకవర్గాలలోని ఫెసిలిటేషన్ సెంటర్లకు పంపి.. మిగిలిన వారిని విజయవాడలోని ఐజీఎంసీలోకి అనుమతించాలని భావిస్తున్నారు. దీనివల్ల చాలా వరకు రద్దీని తగ్గించవచ్చని భావిస్తున్నారు. ఇదే సందర్భంలో ఐజీఎంసీలో నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో రద్దీని తగ్గించటానికి కౌంటర్లను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయటంతో పాటు క్యూ పద్ధతిలో వెళ్లేలా బ్యారికేడింగ్ ఏర్పాటు చేయనున్నారు.


సాధారణ ఎన్నికలు-2024కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రామ్మోహన్ మిశ్రాను శనివారం ఓ హోటల్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా, కలెక్టర్ ఢిల్లీరావు, సీపీ పీహెచ్‌డీ రామక్రిష్ణ, జేసీ పి.సంపత్‌కుమార్, ఆర్డీవో భవానీశంకర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. - కృష్ణలంక

ఈవీఎంలపై పూర్తి అవగాహన ఉండాలి

» కృష్ణా కలెక్టర్ బాలాజీ


ఈవీఎంల పనితీరును వివరిస్తున్న కలెక్టర్

మచిలీపట్నం, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికలు సజావుగా నిర్వహించాలంటే ఈవీఎంల పనితీరుపై సెక్టార్ అధికారులు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. జెడ్పీ కన్వెన్షన్‌హాలులో శనివారం సెక్టార్ అధికారులకు ఈవీఎంల కమీషనింగ్ అంశంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్‌రోజున బ్యాలెట్‌యూనిట్, కంట్రోల్‌యూనిట్, వీవీప్యాట్ కంట్రోల్ యూనిట్లను సక్రమంగా కనెక్ట్ చేయాల్సి ఉందన్నారు. ఈ మూడింటిని సక్రమంగా అనుసంధానం చేస్తేనే పోలింగ్ సమయంలో సాంకేతికలోపాలు తలెత్తకుండా పోలింగ్ ముందుకు సాగుతుందన్నారు. శిక్షణ పొందిన అధికారులు ప్రయోగాత్మకంగా వీటిని పరిశీలనచేసి పరిపూర్ణ అవగాహనకు రావాలన్నారు. సెక్టార్ అధికారుల పరిధిలో ఉన్న పోలింగ్ అధికారులకు, సిబ్బందికి ఈవీఎంలు పనిచేసే తీరును అర్థమయ్యే విధంగా వివరించాలన్నారు. జేసీ గీతాంజలి శర్మ, డీఆర్వో కె.చంద్రశేఖరరావు, ఆర్‌వోలు, సెక్టార్ అధికారులు ఈశిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.

బాలుడి వైద్యానికి సహాయం

విజయవాడ, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి) : మెదడులో ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడికి దీవెన ఫౌండేషన్ ఆర్థిక సహాయం చేసింది. కృష్ణాజిల్లా కలిదిండి గ్రామానికి చెందిన ఊసల భోగేశ్వరరావు, నాగమణి దంపతులు రైతు కూలీలు. వారి కుమారుడు దీక్షిత్‌కు మెదడులో ఇన్ఫెక్షన్ సోకి వెన్నుపూస వరకు వ్యాపించింది. విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి పరిస్థితిని తల్లిదండ్రులు దీవెన ఫౌండేషన్ ప్రతినిధులకు వివరించారు. విజయవాడ సిటీ పోలీసులు నిర్వహిస్తున్న ఈ ఫౌండేషన్ ప్రతినిధులు పటమట కానిస్టేబుల్ రమణ, ట్రాఫిక్ కానిస్టేబుల్ నాగేంద్ర, కానిస్టేబుల్ బ్రహం ఆసుపత్రి వద్ద బాలుడి తండ్రికి రూ.10వేలు సహాయం చేశారు.



ఆరోగ్యశ్రీ ప్యాకేజీలతో ప్రయోజనం లేదు

» రోగుల భాగస్వామ్యం, బీమా విధానమే మేలు » 'ఆష' ప్రతినిధులు

విజయవాడ, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకంలో అమలు చేస్తున్న ప్యాకేజీ విధానం వల్ల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు ఎలాంటి లాభం ఉండడం లేదని ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్(ఆష) స్పష్టం చేసింది. ఈ పథకంలో రోగుల భాగస్వామ్యం, బీమా విధానాలను ప్రవేశపెడితే అటు రోగులకు, ఇటు ఆసుపత్రులకు ఉపయోకరంగా ఉంటుందని అభిప్రాయపడింది. ఆష ప్రతినిధులు అవినాష్, విజయ్‌కుమార్, వై.రమేష్‌కుమార్, నాగమల్లేశ్వరరావు, అప్నా ప్రతినిధి శ్రీనివాసరావు విజయవాడలోని ఓ హోటల్‌లో శనివారం చర్చాగోష్ఠి నిర్వహించారు. 2007లో వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు ప్రారంభించిన ఆరోగ్యశ్రీ పథకం విస్తృతమైందన్నారు. నాడు ప్రజల వార్షికాదాయాన్ని రూ.75 వేలుగా నిర్ణయించి ఈ పథకానికి లబ్ధిదారులను నిర్ణయించారన్నారు. ఇప్పుడు ఆ పరిమితి రూ.5 లక్షలకు పెంచడంతో పథకాన్ని ఉపయోగించుకునే వారి సంఖ్య అనూహ్యంగా పెరిగిందన్నారు. ఆసుపత్రులకు ఇచ్చే ప్యాకేజీ ధరలు మాత్రం పెరగడం లేదన్నారు. ప్రభుత్వం తాజాగా ఈ ప్యాకేజీని రూ.25 లక్షలకు పెంచి, సేవల సంఖ్యను పెంచిందని చెప్పారు. ఈ ప్యాకేజీ విధానం ఆపరేషన్ల చేయాల్సిన వ్యాధులకు మాత్రమే ఉపయోగపడుతుందన్నారు. మెడికల్ (డెంగ్యూ, టైఫాయిడ్) వంటి వైద్యానికి ఈ ప్యాకేజీ లాభదాయకం కాదన్నారు. ఈ ప్యాకేజీల విధానం వల్ల వైద్యంలో నాణ్యత తగ్గుతోందని, దాని ప్రభావం రోగులపై పడుతుందని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందిన దేశాల్లో కొంత ప్రభుత్వం భరిస్తే, మిగిలిన మొత్తాన్ని రోగులు భరించేలా (కోపే) విధానం అమలు చేస్తున్నాయన్నారు. ఈ విధానాన్ని అమలు చేయడం వల్ల స్పెషాలిటీ ఆసుపత్రులపై ఎలాంటి ఒత్తిడి ఉండదని స్పష్టం చేశారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీని ప్రారంభించినప్పుడు ఒక బీమా కంపెనీల ద్వారా రోగులకు లబ్ధి చేకూరే ఏర్పాట్లు చేశారన్నారు. ఈ విధానాన్ని అమలు చేసినా మంచి ప్రయోజనాలు ఉంటాయన్నారు. మెడికల్ టూరిజంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని ప్రభుత్వాలు చెబుతున్నా రాష్ట్రంలో టైర్ 1 నగరం ఎక్కడా లేదన్నారు. విజయవాడ, విశాఖపట్నం నగరాలు టైర్ 2 కేటగిరీలో ఉన్నాయన్నారు.


ఘంటసాలలో రాజీనామాలు చేసిన వలంటీర్లు

ఘంటసాల మండలంలో 71 మంది వలంటీర్లు రాజీనామా

ఘంటసాల, ఏప్రిల్ 27 : మండలంలో శనివారం 71 మంది వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారని ఎండీవో శేషమాంబ తెలిపారు. ఘంటసాల 1, 2 సచివాలయాల పరిధిలో 25 మంది, మల్లంపల్లి సచివాలయ పరిధిలో 20మంది, లంకపల్లి సచివాలయ పరిధిలో ఎనిమిది మంది, ఘంటసాలపాలెం సచివాలయ పరిధిలో ఎనిమిది మంది, శ్రీకాకుళం సచివాలయ పరిధిలో ముగ్గురు, తెలుగురావుపాలెం సచివాలయ పరిధిలో ఏడుగురు రాజీనామాలు చేశారని, రాజీనామా పత్రాలను ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులకు అందజేశారని తెలిపారు.

గులకరాయి కేసులో నిందితుడికి ముగిసిన కస్టడీ

విజయవాడ, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి) : సీఎం జగన్‌పై నెల 13వ తేదీన గులకరాయి దాడి కేసులో ప్రధాన నిందితుడు వేముల సతీష్‌కుమార్ పోలీసు కస్టడీ శనివారంతో ముగిసింది. అతడికి పోలీసులు వైద్య పరీక్షలు చేయించి న్యాయాధికారి ఎదుట హాజరుపరిచారు. అనంతరం జుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన తర్వాత కోర్టులో హాజరుపరచగా వచ్చే నెల రెండో తేదీ వరకు రిమాండ్ విధించిన విషయం తెలిసిందే.

ప్రశాంతంగా పాలిసెట్ పరీక్షలు

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 27 : కృష్ణాజిల్లాలో శనివారం పాలిసెట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మచిలీపట్నంలో ఐదు, గుడివాడలో నాలుగు, అవనిగడ్డలో మూడు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మచిలీపట్నంలో 2059 మందికి 1865 మంది హాజరుకాగా 90.57 శాతం నమోదైంది. అవనిగడ్డలో 638 మందికి 579 మంది హాజరుకాగా 90.75 శాతం, గుడివాడలో 2557 మందికి 2190 మంది హాజరుకాగా 85.65 శాతం నమోదైంది. పరీక్షల పరిశీలకులుగా సంజీవరావు, భీమా నాయక్‌లు వ్యవహరించారు. కో-ఆర్డినేటర్‌గా మచిలీపట్నం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డి.శైలజ వ్యవహరించారు.

జానీ మాస్టార్ ప్రచారానికి స్పందన

చల్లపల్లి, ఏప్రిల్ 27 : గాజు గ్లాసుకు ఓటు వేసి పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులు వల్లభనేని బాలశౌరి, మండలి బుద్ధప్రసాద్‌లకు ఘన విజయం చేకూర్చాలని కోరుతూ ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ చేపట్టిన ప్రచారానికి చల్లపల్లిలో విశేష స్పందన లభించింది. శనివారం సాయంత్రం ఆయన చల్లపల్లి నుంచీ మాజేరు వరకూ మండలి వెంకట్రామ్‌తో కలిసి రోడ్ షో నిర్వహించారు. చల్లపల్లిలో జనసేన, టీడీపీ నేతలు జానీ మాస్టార్‌ను ఘనంగా సత్కరించారు. ఏటీఎం సెంటరు వద్ద పెద్ద ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు స్వాగతం పలికి పూల మాలలు, దుశ్శాలువాలతో సన్మానించగా, సెల్ఫీలు దిగేందుకు యువత పోటీపడ్డారు. టీడీపీ ముస్లిం సోదరులు ముస్లిం టోపీని ధరింపచేసి సన్మానించారు. చల్లపల్లి, రామానగరం, లక్ష్మీపురం, పాతమాజేరు, మాజేరు గ్రామాల్లో రోడ్ షో సందడిగా సాగింది. జనసైనికులు బైక్ ర్యాలీ చేపట్టగా, గ్రామాల్లో ఘనంగా స్వాగతం పలికారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	137, 146, 157
చికెన్ విత్ స్కిన్	260
చికెన్ స్కిన్‌లెస్	270

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.50

నీటి కాసులపై అవగాహన



మాట్లాడుతున్న డాక్టర్ శైలజ

పటమట: నీటి కాసులతో శాశ్వతంగా అంధత్వం ప్రాపిస్తుందని, ప్రారంభ దశలోనే నీటి కాసులను గుర్తిస్తే అంధత్వ నివారణ అత్యంత సులువని ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ కె. శైలజ పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్‌హోమ్‌లో డాక్టర్ మారు అధ్యక్షతన శనివారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆమె నీటి కాసులు అంశంపై ప్రసంగించారు. శైలజ మాట్లాడుతూ నీటి కాసులనే గ్లకోమా అంటారని, నీటి కాసులపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమన్నారు. లేజర్ చికిత్స, శస్త్ర చికిత్స చేయించుకోవడం ద్వారా అంధత్వం కలగకుండా నివారించవచ్చునని తెలిపారు. గ్లకోమా ఉన్నవారు డాక్టర్‌తో రెగ్యులర్‌గా పరీక్షలు చేయించుకుంటూ ఉండాలన్నారు. గ్లకోమా ఉన్నప్పటికీ జీవితాంతం చక్కని చూపుతో హాయిగా ఉండవచ్చునన్నారు.



50వ డివిజన్‌లో సుజనాచౌదరి, 46వ డివిజన్‌లో కేశినేని వెంకట్, 54వ డివిజన్‌లో మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్‌తో కలిసి కేశినేని స్నిగ్ధ ఎన్నికల ప్రచారం

పశ్చిమ ప్రజలకు అండగా ఉంటా

కూటమి అభ్యర్థి సుజనాచౌదరి

చిట్టినగర్, ఏప్రిల్ 27: పశ్చిమ ప్రజలకు కొండంత అండగా ఉంటానని, కష్టాలు తీరుస్తానని పశ్చిమ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. శనివారం 50వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, నాయకులతో ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గెలిచిన వెంటనే ప్రతి డివిజన్‌లో కార్యాలయాలు ఏర్పాటు చేసి, అభివృద్ధి పనులు వాటి ప్రోగ్రెస్ ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ పెట్టి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానన్నారు. తనను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏలా ఉంటుందో చేసి చూపిస్తానన్నారు. ప్రజలు ఐదేళ్లలో పడిన కష్టాలు తొలగిపోవాలంటే కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు వంటి సమర్థులు అధికారంలోకి రావాలని అప్పుడే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు కె.నాగుల్‌మీరా, బీజేపీ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సుజనా కుటుంబీకుల ప్రచారం

కేఎల్ రావునగర్ సర్కిల్-1 కార్యాలయం ఎదురుగా ఉన్న పుచ్చలపల్లి లీలా సుందరయ్య నగరపాలక సంస్థ పాఠశాలను అన్ని హంగులతో సుందరంగా తీర్చిదిద్దుతామని సుజనాచౌదరి కుటుంబీకులు అన్నారు. శనివారం కేఎల్ రావునగర్, కుండలమార్కెట్, టేనర్‌పేట తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధి సుజనా చౌదరితోనే సాధ్యమని సుజనా చౌదరిని గెలిపించాలని కోరారు. విజయవాడ ఎంపీ అభ్యర్థి చిన్నిని గెలించాలని ప్రచారం నిర్వహించారు.

కేశినేని వెంకట్ ప్రచారం

కేశినేని వెంకట్ 46, 51 డివిజన్లలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాలఫ్యాక్టరీ సమీపంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కొండప్రాంతంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 51వ డివిజన్‌లో ఆంజనేయవాగు వద్దెర కాలనీ ప్రాంతాల్లో ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్, పశ్చిమ అభ్యర్థి సుజనా చౌదరిలను గెలిపించాలని కోరారు.

వన్‌టౌన్: కేశినేని స్నిగ్ధ, కేశినేని హరిలు శనివారం మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్‌తో కలిసి పశ్చిమలోని 54వ డివిజన్‌లోని గాంధీబొమ్మ సెంటర్ నుంచి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్నిగ్ధ, హరి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని), పశ్చిమ అభ్యర్థి సుజనా చౌదరిలను గెలిపించాలని కోరారు.

● ఎన్‌డీఏ కూటమి ఆధ్వర్యంలోని టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి సామాజిక పింఛన్లు అందుకునే ప్రతి వారి ఇంటికి ఒకటవ తేదీనే రూ.4వేల పింఛన్ అందిస్తామని విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని) సోదరి కేశినేని శ్రీదేవి అన్నారు. 53వ డివిజన్‌లో శనివారం ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పశ్చిమ నుంచి పోటీ చేస్తున్న కూటమి బలపరచిన బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరిని, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని)లను గెలిపించాలని ఆమె కోరారు. టీడీపీ మహిళా నాయకురాళ్లు షేక్ ఆశా, చెన్నుపాటి ఉషారాణి, రామలక్ష్మి, డివిజన్ నాయకులు రావూరి సత్యనారాయణ, టీ.వీ మధుసూదనరావు, అశోక్, సయ్యద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి విజయానికి సహకరించండి

తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

గుణదల, ఏప్రిల్ 27: మే 1వ తేదీనే పింఛన్లు పంపిణీ చేయాలని, పింఛన్ల పంపిణీలో జాప్యం చేసి శవరాజకీయాలు చేసి పేదలతో ఆటలు ఆడుకోవద్దని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హితవు పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ క్రీస్తురాజపురం, అరుల్‌నగర్ తదితర ప్రాంతాల్లో శనివారం ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ప్రతి ఓటరు విజ్ఞతతో ఓట్లు వేసేందుకు ముందుకు రావాలని కోరారు. సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి టీడీపీ కూటమి విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని చెప్పారు. 5వ డివిజన్ ఇన్‌చార్జ్ నందిపాటి దేవానంద్, మాజీ మేయర్ తాడి శకుంతల, ముమ్మనేని ప్రసాద్, దోమకొండ రవి, షేక్ షరీఫ్, కోడూరు సుబ్రహ్మణ్యం, ఆంజనేయులు పాల్గొన్నారు.



క్రీస్తురాజపురం ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

అమ్మిశెట్టి వాసు ప్రచారం

గుణదల: తూర్పు టీడీపీ కూటమి అభ్యర్థి గద్దె రామ్మోహన్ విజయాన్ని కాంక్షిస్తూ జనసేన తూర్పు ఇన్‌చార్జ్ అమ్మిశెట్టి వాసు శనివారం 3వ డివిజన్‌లోని గుణదల రామాలయం వీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఇంటింటికి వెళ్లి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రాగానే చేపట్టబోయే సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్‌లకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

భారతీనగర్: తూర్పు నియోజకవర్గం 4వ డివిజన్ పరిధిలోని సుబ్బారావు కాలనీలో కృష్ణాజిల్లా పరిషత్ మాజీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ, గద్దె రాజేష్, గద్దె క్రాంతి కుమార్‌లు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో జనసేన, బీజేపీ బలపరిచిన తూర్పునియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్‌ను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గద్దె అనురాధ కోరారు. అనంతరం సాయి సందీప్ బ్యాడ్మింటన్ క్రీడాప్రాంగణంలోని క్రీడాకారులతో మాట్లాడి, టీడీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించమని కోరారు. కార్పొరేటర్ దేవినేని అపర్ణ, డివిజన్ అధ్యక్షులు గొల్లపూడి నాగేశ్వరరావు, యలమంచిలి పండు, కొడాలి శ్రీనివాస్, వడ్లపూడి గోపాల కృష్ణ, యలమంచిలి రాజా, పాల్గొన్నారు.

మొగల్రాజపురం: బీజేపీ, జనసేన బలపరిచిన పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్, అసెంబ్లీ అభ్యర్థి గద్దె రామ్మోహన్ విజయాన్ని కాంక్షిస్తూ గద్దె క్రాంతి శనివారం 7వ డివిజన్ రత్నమాంబ వీధి పరిసరాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు సీఎం అవగానే అమలు చేయబోయే సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. పటమట సతీష్ చంద్ర, గుమ్మడి గురుప్రసాద్, పెనుగొండ శ్రీనివాస్, దోమకొండ జ్యోతి పాల్గొన్నారు.

సాయుధ బలగాల కవాతు

వన్‌టౌన్, ఏప్రిల్ 27: రానున్న ఎన్నికల నేపథ్యంలో, సంఘ విద్రోహ శక్తులను నిర్మూలించే దిశగా వన్‌టౌన్, గవర్నరుపేట పోలీస్‌స్టేషన్ల పరిధుల్లో శనివారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. గవర్నరుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో అలంకార్ సెంటర్, ఏలూరు సెంటర్, జిల్లా జైలు ఏరియా, హనుమాన్ పేట, చల్లపల్లి బంగ్లా, అప్సర థియేటర్ తదితర ప్రాంతాల్లో పోలీసులు, ప్రత్యేక కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సౌత్ ఏసీపీ జి. రత్నంరాజు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. గవర్నరుపేట సీఐ డి.వెంకటరమణ, ఎస్సై పి.నారాయణమ్మ, సీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్లు, దీనదయాళ్, జగదీష్ చంద్ర, ఆశిష్ మిశ్రా, గవర్నరుపేట సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● వన్‌టౌన్ సీఐ దుర్గాశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వన్‌టౌన్‌లోని అమ్మహోటల్, ఆర్ఆర్ అప్పారావు వీధి, తారాపేట, కేఆర్ మార్కెట్, కేఆర్ బస్ టెర్మినల్, బీఆర్‌పీ రోడ్డు తదితర ప్రాంతాల్లో పోలీసు కవాతు నిర్వహించారు. కొత్తపేట సీఐ గణేష్, కేంద్రసాయుధ బలగాలు, వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



వన్‌టౌన్ స్టేషన్ పరిధిలో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

దళిత హక్కులను కాలరాసిన జగన్

● టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ

విద్యాధరపురం, ఏప్రిల్ 27: రాజ్యాంగం కల్పించిన దళిత హక్కులను జగన్ కాలరాశాడని టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ విమర్శించారు. గురునానక్ కాలనీలోని ఎన్‌టీఆర్ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కులను, రిజర్వేషన్‌లను కాలరాయాలనుకునే నీచుడు జగన్‌రెడ్డి అంటూ తీవ్రంగా విమర్శించారు. ఎస్సీలకు జగన్ ఏం చేశాడో చెప్పాలని నిలదీశారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై కేసులు పెట్టి వేధిస్తుండడం సర్వసాధారణమైందన్నారు. సైకో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దళితులపైనే ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసులు పెట్టవచ్చునని కొత్త విధానాన్ని తీసుకువచ్చాడని విమర్శించారు. జగన్ చేసే అన్యాయాలు, దాడులు భరించలేక రాష్ట్రంలో దళితులందరూ ఏకమై చంద్రబాబును సీఎం చేసేందుకు ఒక సంకల్పం తీసుకుని ముందుకు వెళ్లాలని చెప్పారు. ఈ ఎన్నికలలో వైసీపీకి డిపాజిట్లు కూడా రావని ఆయన పేర్కొన్నారు. పరిశపోగు రాజేష్, దేవరపల్లి ఆంజనేయులు, ప్రభాకర్, మల్లెల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయండి

● గోకరాజు గంగరాజు

సత్యనారాయణపురం, ఏప్రిల్ 27: హనుమత్‌జయంతి సందర్భంగా జూన్ 1వ తేదీన విశ్వహిందూపరిషత్, మహానగర్ బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీహనుమాన్ శోభాయాత్ర బైక్‌ర్యాలీని విజయవంతం చేయాలని వీహెచ్‌పీ కేంద్రీయ ఉపాధ్యక్షుడు గోకరాజు గంగరాజు అన్నారు. సత్యనారాయణపురం విశ్వహిందూపరిషత్ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఆయన శ్రీ శైవపీఠాధిపతి శివస్వామితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈశోభాయాత్ర జూన్1వ తేదీ సాయంత్రం 4గంటలకు బీఆర్‌టీఎస్‌రోడ్డు రామకోటి నుంచి ప్రారంభమై వన్‌టౌన్ మిల్క్‌ప్రాజెక్టు వరకూ సాగుతుందన్నారు. వీహెచ్‌పీ నాయకులు యక్కలి రాఘవులు, రాఘవరాజు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

40వ డివిజన్‌లో టీడీపీ శ్రేణుల ప్రచారం

విద్యాధరపురం, ఏప్రిల్ 27: భవానీపురంలోని 40వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు పొనుగుపాటి చిన వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో శనివారం ఎన్‌డీఏ కూటమి బలపరచిన పశ్చిమ బీజేపీ అభ్యర్థి సుజనాచౌదరి, పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్‌ల (చిన్ని) గెలుపును కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. గాంధీబొమ్మరోడ్డు, ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డుల్లో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. గంగవరపు సురేష్, మన్నం నారాయణ, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



40 వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ శ్రేణులు

కూటమి విజయంతోనే రాష్ట్ర పురోగతి

30వ డివిజన్ ప్రచారంలో కేశినేని జానకీ లక్ష్మి

సత్యనారాయణపురం, ఏప్రిల్ 27: బీజేపీ, జనసేన, టీడీపీ కూటమి విజయంతోనే రాష్ట్ర పురోగతి ఆధారపడి ఉందని, చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) సతీమణి కేశినేని జానకీ లక్ష్మి అన్నారు. 30వ డివిజన్ రామకృష్ణాపురం, బుద్ధంరాజు వీధి, గొట్టుముక్కలవారి వీధి, కోడూరు రాజు వీధి ప్రాంతాల్లో శనివారం ఆమె ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి టీడీపీ జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక అమలు చేయనున్న సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా జానకీ లక్ష్మి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వార్ వన్‌సైడ్ అని టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. టీఎన్‌టీయూసీ రాష్ట్రఅధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామ రాజు, డివిజన్ అధ్యక్షుడు సూర్యనారాయణ, లక్కంరాజు శ్రీనివాసరాజు, గరిమెళ్ల నాగమణి, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలికి కరపత్రం ఇస్తున్న జానకీ లక్ష్మి

నియోజకవర్గ అభివృద్ధిపై వైసీపీ నేతలు శ్వేతపత్రం విడుదల చేయాలి

పాయకాపురం: సెంట్రల్ నియోజకవర్గం అభివృద్ధిపై వైసీపీ నేతలు శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా అని కేశినేని చిన్ని సోదరుడు కేశినేని హరి సవాల్ చేశారు. 64వ డివిజన్ కండ్రిక కాలనీలో శనివారం టీడీపీ నేతలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ఇంటింటికీ వెళ్లి టీడీపీ అధికారంలోకి రాగానే ప్రవేశపెట్టనున్న వివిధ సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను స్థానికులకు అందజేశారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేశినేని మధు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే బీసీల అభి వృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని పేర్కొన్నారు. పరుచూరి ప్రసాద్, సూరవరపు నాగరాజు, డివిజన్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన నిలిచేది టీడీపీనే: బొండా ఉమా

గుణదల, ఏప్రిల్ 27: పేదల పక్షాన నిలిచేది టీడీపీ అయితే ప్రజలను అష్టకష్టాలకు గురిచేసి పైశాచిక ఆనందం పొందేది వైసీపీ అని సెంట్రల్ మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బొండా ఉమా శనివారం ఒకటవ డివిజన్లోని మురళీనగర్లో పర్యటించి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. నాయకత్వ లక్షణాలు గల నాయకులు చంద్రబాబుతోనే ఏపీ అభివృద్ధి సాధ్యం అన్న విషయాన్ని ఓటర్లు గ్రహించారని అన్నారు. ఓటర్లు భయపడకుండా ముందుకు వచ్చి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్న విషయం తెలిసి వైసీపీలో భయం మొదలయిందన్నారు. డివిజన్ అధ్యక్షుడు కొమ్మినేని సురేష్, పరుచూరి భార్గవ్ సాయి, రాంబాబు, నాయుడు, సత్యం, అయ్యప్ప, మురళి, దేవి, రమాదేవి, దివ్య, కోటేశ్వరి, సత్య, నిరంజన్, ఆలియా, నాయుడు, శివరాం పాల్గొన్నారు.

సత్యనారాయణపురం: గత టీడీపీ హయాంలో తాను అధికారంలో ఉండగా సెంట్రల్‌లో జరిగిన అభివృద్ధే తప్ప వైసీపీ హయాంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. అయోధ్యనగర్, లోటస్‌ల్యాండ్ మార్క్‌లో శనివారం టీడీపీ ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు ఓటు అనే ఆయుధంతో రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించుకుని చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు.



గుణదల మురళీనగర్లో బొండా ఉమా ప్రచారం

ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీ చేయాలి : బొండా ఉమా

అజిత్‌సింగ్‌నగర్, ఏప్రిల్ 27 : మే నెల ఒకటో తేదీ నుంచి పింఛన్ల పంపిణీకి చర్యలు చేపట్టాలని, ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందించేలా చర్యలు తీసుకోవాలని బొండా ఉమా అధికారులను కోరారు. ఎండలను దృష్టిలో ఉంచుకుని సచివాలయ సిబ్బంది, సీవోలు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది ద్వారా పింఛన్లు పంపిణీ చేపట్టాలని కోరారు. మొగల్రాజపురంలోని ఆయన నివాసంలో శనివారం విలేకర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ ఏప్రిల్‌లో 3 నుంచి పింఛన్లు అందించారని,పింఛన్ల కోసం మండుటెండలో వృద్ధులు వెళ్లి 40 మందికి పైగా చనిపోయారని ఇవి ముమ్మాటికి వైసీపీ ప్రభుత్వ హత్యలే అని విమర్శించారు. వృద్ధుల మృతికి సీఎం జగన్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి సకాలంలో పింఛన్లు పంపిణీ చేయాలని కోరారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

FLAT FOR SALE

సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, నందమూరి నగర్, మారుతి కార్ల షోరూం వెనుక, షిర్డిసాయి హైట్స్‌లో ఫుల్లీ ఫర్నీషింగ్ 3BHK ఫ్లాట్స్ Total Plinth 1431 sft, 4th Floor, 2 Flats E/F, W/F, Ready to Occupy, 53 లక్షలు, బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. సెల్: 98492 42413 AJB-181695

3BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. 3rd Floor, 10 E/N Face ప్లింత్ ఏరియా 1512-22లో చ.గ 37-48లు ఫ్లాట్ నెంబర్ 308, 3వ ఫ్లోర్, పిన్నమనేని హైట్స్, 2012 మోడల్, బల్లెం వారి స్ట్రీట్, కొత్తపేట, విజయవాడ, సెల్ నెంబర్: 9032113388. AJG-2348

PLOT FOR SALE

VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న నూజివీడు రోడ్డులో కంచికచర్ల దగ్గర ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్ చ.గ. 1,900/- నుండి 18,500/- సంప్ర : 63028 55524 AJB-9

REAL ESTATE

Ready to occupy 1/2 acre gated converted ekhata 15 fully furnished rooms garden 9Cr, Nandi Hills Road, Bengaluru. Ph: 9677002197 AJB -182075

అతి తక్కువ ధరకు Second Hand Apartments మరియు Open Plots, Remodel Buildings ఇప్పించబడును. (డైరెక్ట్ పార్టీస్ మాత్రమే) సెల్ : 80089 75044 AJB-181700

గుంటూరు RTC బస్టాండ్‌కు 3KM దూరంలో తూర్పున 8 లైన్ల హైవే, 496 చ.గలో A/C రెస్టారెంటు, A/C Hotel Rooms, నిర్మాణము కొరకు 1 ఫ్లోరుకు 3000 Sft, Sft 5000 చొప్పున 100 గు॥ UDS, రిజిస్టర్, అద్దె అగ్రిమెంట్ ద్వారా ముందుగా Invest చేసిన వారికి ప్రతి నెలా 12% అద్దె చెల్లింపు. సంప్ర : 83099 04493 AJB-55

కంతేరు, కొప్పరావూరు, నంబూరు, కాజ, చిన్నకాకాని, గుంటూరు, గోరంట్ల, మంగళగిరి లో, పొలాలు, ప్లాట్లు, అమ్మదలచిన, కొనదలచిన సంప్ర॥ దుర్గా రియల్ ఎస్టేట్, సెల్ : 9966417186. AJG-184913

TO - LET

దుర్గాపురం, సాంబమూర్తిరోడ్డులో సాయిబాబా, కోదండరామాలయం ఎదురుగా 1st ఫ్లోరులో అన్ని సౌకర్యాలతో విశాలమైన సింగిల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ అద్దెకు. సంప్ర. 89858 77471 AJB - 66

TO-LET COMMERCIAL

ఆటోనగర్ మూడవ అడ్డ రోడ్డులో 1000 చ.గ స్థలంలో షెడ్డు, బిల్డింగు, పార్కింగు స్థలం 74 HP కరెంటు, బోరు & రిజిష్టర్డు లీజుకు ఇవ్వబడును. సంప్రదించండి. 94405 08384 AJB-182128

(1) 12000 sft., 1, 2, 3 Floors, M.G. Road, Facing Poranki, for Schools, Colleges & Hospitals (2) Commercial Space 3060 sft. G/F. Behind Metro Ramamandiram St., 94411 55799 AJB -767

కావలెను

ప్రముఖ పేరొందిన క్యాటరింగ్ సంస్థ యందు పనిచేయుటకు ఈ క్రింది తెలిపిన సిబ్బంది కావలెను. టిఫిన్స్ కుక్, సౌత్ ఇండియన్ కుక్, డైనింగ్ హాల్ సూపర్‌వైజర్, ఫుడ్ సర్వర్లు / వెయిటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు / క్యాషియర్లు. సంప్రదించవలసిన సెల్ నెంబర్లు : 80968 99333, 92468 48505 AJB-182302

BUSINESS OFFER

ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థలో 2 లక్షల పెట్టుబడితో Franchise Opportunity ఇవ్వబడును. ఈ నెలాఖరు వరకు మాత్రమే అవకాశం కలదు. వివరములకు సంప్ర. 9866285503 AJB-181694

SPOKEN HINDI

Learn Online/ Offline Spoken Hindi / English & French within 30 Days. 100% Guarantee for all ages. Free Demo. Cont: 98495 42456 AJB-47

WANTED

రాజేంద్ర క్యాపిటల్ ప్రాజెక్ట్, ఇన్నర్ రింగ్‌రోడ్ విజయవాడ ఆఫీస్‌లో వర్క్ చేయుటకు అనుభవం కలిగిన లేడీ టెలికాలర్-1, ఆఫీస్ అసిస్టెంట్-1, డెలివరి బాయ్-1 కావలెను. సంప్ర: 95534 69966 AJB-31

IAC Engineers, మా టెక్నికల్ ఇనిస్టిట్యూట్ నందు పని చేయుటకు PRO'S కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర. సెల్ నెం. 89782 83617 AJB -182086

DANCE CLASSES

సమ్మర్ క్యాంప్ : యంగ్‌స్టార్స్ డాన్స్ ఇనిస్టిట్యూట్ A.C. : పిల్లలకు డాన్స్, అల్ వెస్ట్రన్ డాన్స్, జుంబా, ఏరోబిక్స్, HIP HOP ఏ వయస్సు వారికైనా నేర్పించబడును. సంప్ర. 98850 84443. AJB-44

ఫర్నిచర్స్ అమ్మకం

సిటీ ఫర్నిచర్స్, 6 1/2 బీరువా రూ. 6,500/-కే 6 x 4 మంచం + పరుపుతో రూ. 6,000/- కే, డైనింగ్ టేబుల్ + 4 కుర్చీలు రూ. 7,500/-కే, 4 x 2 ఆఫీస్ టేబుల్ రూ. 3,500/- కే, ఐరన్ రాక్ 6 x 3 రూ. 1500/- కే డ్రస్సింగ్ టేబుల్ స్టూల్ తో రూ. 2,500/-కే న్యూ హోటల్ ఏలూరు స్ట్రీట్ ఎదుర, తాళ్ మ్యూజికల్స్ ప్రక్కన, రామారావువీధి, గాంధీనగర్, VJA-3. ✆ 99661 09136 AJB-181699

ప్లాట్లు కొనబడును

★ హైదరాబాద్, హయత్‌నగర్, అంబర్పేట్, కోహెడ, మెట్టు, మల్కాపూర్, తూప్రాన్‌పేట్ పసుమాముల, విలేజ్‌లో ప్లాట్లు కొనబడును. సంప్ర : 9346307356 AJH-002360

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ॥ 290/-
కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట, పెనమలూరు : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733, గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240



RUNNING VERY SUCCESSFULLY at NAVRANG A/c
GHOSTBUSTERS FROZEN EMPIRE
(IN ENGLISH) DAILY 4 SHOWS 11-45 AM, 3-00 PM 6-45 PM, 9-45PM
Advance Booking Open Online "Book My Show"

నేడే చూడండి అప్సర సినిమా
మార్కెట్ మహాలక్ష్మి
రోజూ 2 ఆటలు : 11-30AM, 6-30PM
లవ్‌గురు
రోజూ 2 ఆటలు : 02-30PM, 9-30PM
www.justickets.in
www.bookmyshow.com

Capital CINEMAS 4K
TRENDSET MALL, BENZ CIRCLE
Book Online Tickets : Paytm TICKETNEW
NOW SHOWING
RATHNAM (U/A) (TEL) 10:15 AM,1:20 PM,2:30 PM 4:30 PM,7:40 PM,9:45 PM,10:45 PM
GODZILLA X KING :THE NEW EMPIRE (U/A) (3D) (TEL) 11:15 AM,3:40 PM,6:05 PM,8:30 PM
GODZILLA X KONG THE NEW EMPIRE (U/A) 3D (E) 4:45 PM
TILLU SQUARE (U/A) (TEL) 11:00 AM,1:30 PM,4:00 PM 7:15 PM,10:30 PM
THE FAMILY STAR (U/A) (TEL) 1:35 PM, 7:10 PM
MANJUMMEL BOYS (TEL) (U) 10:30 AM,4:40 PM,7:30 PM,10:35 PM
GEETHANJALI MALLI VACHINDI (U/A) (TEL) 10:50 AM,1:40 PM,10:55 PM
GHOSTBUSTERS FROZEN EMPIRE(U/A) (ENG) 1:15 PM, 10:20 PM
PAVI CARETAKER (U) (MALAYALAM) 10:40 AM, 10:15 PM
*NOTE: Timings are subject to change without any prior notice.



విజయవాడ : జయరామ్	మచిలీపట్నం : రేవతి
విజయవాడ : స్వర్ణమల్టీప్లెక్స్	గుడివాడ : ABR సినిమాస్
విజయవాడ : జి3రాజ్‌యువరాజ్	ముదినేపల్లి : పూర్ణిమ
విజయవాడ : ఊర్వశి INOX	కైకలూరు : శ్రీవెంకటరమణ
ఎం.జి.రోడ్డు : లైలా INOX	బంటుమిల్లి : వెంకటేశ్వర
లబ్బీపేట : పీవీపి సినిపోలిస్	లక్ష్మీపురం : అంజనసినీమ్యాక్స్
లబ్బీపేట : పివిఆర్ సినిమాస్	మానికొండ : వెంకటేశ్వర
బెంజిసర్కిల్ : క్యాపిటల్‌సినిమాస్	గన్నవరం : శాంతి
పటమట : LEPL INOX	తేలప్రోలు : రామ్‌గోపాల్
అజిత్‌సింగ్‌నగర్ : పవర్‌సినీపోలిస్	హనుమాన్‌జంక్షన్ : కెఎస్‌టాకీస్
వన్‌టౌన్ : సాయిరామ్	నూజివీడు : ద్వారకకాంప్లెక్స్
భవానీపురం : స్వాతి	ఆగిరిపల్లి : అను డీలక్స్
పాయకాపురం : రవీంద్రసినిమాస్	ఇబ్రహీంపట్నం : స్వర్ణసినీమ్యాక్స్
కానూరు : శ్రీవిజయలక్ష్మి	కొండపల్లి : శివకృష్ణ
పోరంకి : బాలాజీసినీవిల్లా	కంచికచర్ల : పివిఆర్‌సినీప్లెక్స్
కంకిపాడు : శ్రీవిజయలక్ష్మి	నందిగామ : విజయ
ఉయ్యూరు : శాంతి	జగ్గయ్యపేట : శ్రీఅలంకార్‌సినిమాస్
కూచిపూడి : సత్యసాయి	మైలవరం : సంఘమిత్ర
చల్లపల్లి : కోమల	తిరువూరు : వెంకటేశ్వర
అవనిగడ్డ : వెంకటేశ్వర	విస్సన్నపేట : వెంకటేశ్వర
పెడన : శ్రీకృష్ణతులసి	గంపలగూడెం : రామమోహన్
గుడ్లవల్లేరు : రామకృష్ణ	

Annapurna Studios (P) Ltd release





అన్నక్యాంటీన్ ఏర్పాటు చేసి అన్నదానం చేస్తున్న దండమూడి చౌదరి (ఫైల్)

మైలవరం దక్కేదెవరికో..?



టీడీపీ అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్



వైసీపీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు

రాష్ట్రంలోనే అతిపెద్ద నియోజకవర్గాల్లో ఒకటైన మైలవరం నియోజకవర్గం మొదట్లో కమ్యునిస్టుల పాలనలో ఉండేది. అనంతరం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మారింది. టీడీపీ ఆవిర్భవించిన తరువాత తొమ్మిదిసార్లు ఎన్నికలు జరిగితే అందులో ఐదుసార్లు టీడీపీ అభ్యర్థులే గెలుపొందారు. చనమోలు వెంకట్రావు, వడ్డే శోభనాద్రీశ్వరరావు, దేవినేని ఉమామహేశ్వరరావు వంటి ఉద్దండులు గెలిచిన నియోజకవర్గం ఇది. వైసీపీ ఆవిర్భావం తర్వాత గత ఎన్నికల్లో ప్రజలు ఫ్యాను పార్టీని గెలిపించారు. ఈ ఎన్నికల సమరంలో పంతానికి పోయిన వైసీపీ పెద్దలు సాదాసీదా జెడ్పీటీసీ సభ్యుడిని ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టి రాజకీయ జూదానికి తెరదీశారు. వైసీపీ నుంచి సర్నాల తిరుపతిరావు, టీడీపీ నుంచి వసంత కృష్ణ ప్రసాద్ పోటీ చేస్తున్నారు. ఆయన గెలిస్తే మంత్రి పదవి ఖాయమంటూ నియోజకవర్గంలో ఓ చర్చ నడుస్తోంది.

- విజయవాడ - ఆంధ్రజ్యోతి/ మైలవరం/జి.కొండూరు.

- 1983 నుంచి 9 సార్లు ఎన్నికలు
- 5 సార్లు టీడీపీదే విజయం
- గెలిస్తే మంత్రి పదవి ఖాయం
- [illegible]
- టీడీపీ నుంచి వడ్డే, ఉమా ఒక్కోసారి
- ఈసారి వసంతకు చాన్స్ దక్కేనా?



మాజీ మంత్రి చనమోలు వెంకట్రావు




వడ్డే శోభనాద్రీశ్వరరావు



దేవినేని ఉమామహేశ్వరరావు

వైసీపీ గ్రూపు రాజకీయాలు

నియోజకవర్గంలో ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం, విజయవాడ రూరల్ మండలం కొంత భాగం (కొత్తూరు, పైడూరుపాడు, రాయనపాడు, తుమ్మలపాలెం, గొల్లపూడి, జక్కంపూడి) ఉన్నాయి. టీడీపీలో దేవినేని ఉమామహేశ్వరరావు తిరుగులేని నేతగా చలామణి అయ్యారు. వసంత కృష్ణ ప్రసాద్ రాకతో ఇద్దరి నడుమ కొంత కాలం దూరం కొనసాగినా ఇప్పుడు ఇద్దరూ ఏకతాటిపై నడుస్తూ టీడీపీ శ్రేణుల్లో జోష్ నింపుతున్నారు. మరోవైపు వైసీపీలో గ్రూపు రాజకీయాలు ఆ పార్టీ శ్రేణులను అయోమయానికి గురి చేస్తున్నాయి. గత ఎన్నికల్లో వైసీపీ తరఫున గెలుపొందిన వసంత కృష్ణ ప్రసాద్ వైసీపీకి గుడ్‌బై చెప్పి ప్రస్తుతం టీడీపీ నుంచి బరిలో ఉన్నారు. వైసీపీ అధినేత జగన్ టికెట్ ఇచ్చి, ఎన్నికల ఖర్చు భరిస్తానని చెప్పినా కాదని వసంత ఫ్యాను పార్టీకి గుడ్ బై చెప్పడంతో వైసీపీ అధినేత అహం దెబ్బతింది. దీంతో సాధారణ జెడ్పీటీసీని నిలబెట్టి వసంతను ఓడించాలన్న లక్ష్యంతో వైసీపీ అధినేత పావులు కదుపుతున్నారు. పేద వ్యక్తికి పెత్తందారుకు నడుమ పోటీ జరుగుతుందంటూ ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి సర్నాలకు అంగబలం, అర్థబలం అన్నీ జగన్ సమకూరుస్తున్నారు. అలాంటప్పుడు ఎవరు పెత్తందారని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఐదేళ్ల ఎమ్మెల్యేగా వసంత ఉన్నా పెత్తనమంతా జోగి రమేశ్ సాగించారన్న ఆరోపణలున్నాయి. జోగి రమేశ్‌ది మైలవరం నియోజకవర్గం. కానీ ఇక్కడ గెలవలేక ఆయన గత ఎన్నికల్లో పెడన నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ప్రతిపక్ష నేతలపై బూతులతో దాడి చేయడం.. ప్రతిపక్ష నేత ఇంటిపై దాడికి తెగబడటం వంటి చర్యలతో అధినేత జగన్ మెప్పు పొంది మంత్రి పదవి దక్కించుకున్నారు. గ్రావెల్ దోపిడీ, ఇసుక, బూడిద దోపిడీకి తెరదీశారు. తమ్ముడిని కొండపల్లి మున్సిపాలిటీ పీఠంపై కూర్చోబెట్టాలన్న ప్రయత్నాలు వసంత కారణంగా సాగలేదు. ఆ అక్కసుతో వసంత వర్గాన్ని ఐదేళ్లూ వేధించారు. ఇవన్నీ తట్టుకోలేక.. నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు తేలేక వసంత వైసీపీకి గుడ్‌బై చెప్పారు. ఆయన నిష్క్రమణతో మైలవరంలో జోగి వర్గానికి తిరుగులేకుండా పోయింది. అయితే సర్నాలకు వైసీపీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడంతో ఇప్పుడు ఈ రెండు వర్గాల నడుమ ఆధిపత్య పోరు నడుస్తోంది. ఇవన్నీ వైసీపీ ఓటమికి దారి తీయనున్నాయి.



మైలవరం ఓటర్ల తీర్పు విలక్షణం

రాష్ట్రంలో ఓటర్లపరంగా అతిపెద్ద నియోజకవర్గాల్లో మైలవరం ఒకటి. ఇక్కడి ఓటర్ల తీర్పు విలక్షణంగా ఉంటుంది. 1955లో ఓటర్ల సంఖ్య 52,031 కాగా ప్రస్తుతం 2,81,732 మంది ఉన్నారు. అటు గ్రామీణం, ఇటు పట్టణ వాతావరణంలో ఉండే ఓటర్ల తీర్పు ఎప్పుడూ విలక్షణంగానే ఉంటుంది. 2009 డీలిమిటేషన్‌లో భాగంగా అప్పటి వరకు మైలవరం నియోజకవర్గంలోని ఎ.కొండూరు మండలాన్ని తిరువూరు నియోజకవర్గంలో కలిపారు. 2009, 2014లో దేవినేని ఉమా వరుసగా మైలవరంలో గెలుపొంది మైలవరాన్ని టీడీపీకి కంచుకోటగా మార్చారు. అంతకు ముందు 1999లో ఉయ్యూరు నుంచి మైలవరం వలస వచ్చిన వడ్డే శోభనాద్రీశ్వరరావు సమర్థతను గుర్తించిన మైలవరం ఓటర్లు ఆయన్ని గెలిపించగా చంద్రబాబు ఆయన్ను మంత్రిని చేశారు. అలాగే 2009లో వచ్చిన దేవినేని ఉమాను 2సార్లు గెలిపించగా ఆయన్ను కూడా చంద్రబాబు మంత్రిని చేశారు. ఇలా వలస నేతలని చూడకుండా నియోజకవర్గానికి ఏం చేస్తాడని ఆలోచించి ఓటు వేసి విలక్షణ తీర్పు ఇస్తూ వస్తున్నారు.

ఇప్పటికే ముగ్గురికి మంత్రి పదవులు

మైలవరం నియోజకవర్గం నుంచి గెలుపొందితే మంత్రి పదవి దక్కడం ఖాయమనే అభిప్రాయం ఇక్కడి ఓటర్లలో బలంగా ఉంది. ఇందుకు ప్రధాన కారణం ప్రధాన పార్టీల తరఫున గెలుపొందిన నేతలు 5 సార్లు మంత్రి పదవులు పొందటమే. జి.కొండూరు మండలం వెలగలేరు గ్రామానికి చెందిన దివంగత నేత చనమోలు వెంకట్రావ్ కాంగ్రెస్ తరుపున 5సార్లు గెలుపొంది 3 సార్లు మంత్రిగా పనిచేశారు. 1999లో వడ్డే శోభనాద్రీశ్వరరావు టీడీపీ తరుపున గెలుపొంది మంత్రిగా 2004 వరకు, 2014లో టీడీపీ తరుపున గెలుపొందిన దేవినేని ఉమా మంత్రిగా 2019 వరకు కొనసాగారు. ఈసారి ఎన్నికల్లో వసంత వెంకట కృష్ణ ప్రసాద్ టీడీపీ తరుపున గెలుపొంది రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వస్తే తప్పకుండా చంద్రబాబు క్యాబినెట్‌లో మంత్రి పదవి దక్కించుకునే అవకాశాలున్నట్టు వసంత సన్నితులంటున్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 14 సార్లు ఎన్నికలు జరగ్గా 6 సార్లు కాంగ్రెస్, 5 సార్లు టీడీపీ, రెండు సార్లు సీపీఐ, ఒకసారి వైసీపీ గెలుపొందింది. ఇప్పుడు టీడీపీ, వైసీపీ తరుపున పోటీ నెలకొంది.

విజయవాడ తూర్పున విజేతలు వీరే :

సం..	విజేత	పార్టీ	సమీప ప్రత్యర్థి	పార్టీ
1955	వెల్లంకి విశ్వేశ్వరరావు	సీపీఐ	పెదర్ల వెంకట సుబ్బయ్య	కాంగ్రెస్
1962	వెల్లంకి విశ్వేశ్వరరావు	సీపీఐ	పెదర్ల వెంకట సుబ్బయ్య	కాంగ్రెస్
1967	చనమోలు వెంకట్రావు	కాంగ్రెస్	వెల్లంకి విశ్వేశ్వరరావు	సీపీఐ
1972	చనమోలు వెంకట్రావు	కాంగ్రెస్	దగ్గుమల్లి మధుసూదనరావు	స్వతంత్ర
1978	చనమోలు వెంకట్రావు	రెడ్డి కాంగ్రెస్	టీఎస్ ఆనందబాయి	జనతా
ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ రెండుగా చీలిపోగా ఇందిరా కాంగ్రెస్ తరపున జాన్ సుదర్శనం, రెడ్డి కాంగ్రెస్ తరపున చనమోలు వెంకట్రావు పోటీ చేశారు.				
1983	నిమ్మగడ్డ సత్యనారాయణ	టీడీపీ	చనమోలు వెంకట్రావు	కాంగ్రెస్
1985	చనమోలు వెంకట్రావు	కాంగ్రెస్	నిమ్మగడ్డ సత్యనారాయణ	టీడీపీ
1989	కోమటి భాస్కరరావు	కాంగ్రెస్	జ్యేష్ఠ రమేశ్ బాబు	టీడీపీ
1994	జ్యేష్ఠ రమేశ్ బాబు	టీడీపీ	చనమోలు వెంకట్రావు	కాంగ్రెస్
1999	వడ్డే శోభనాద్రీశ్వరరావు	టీడీపీ	కోమటి సుధాకరరావు	కాంగ్రెస్
2004	చనమోలు వెంకట్రావు	కాంగ్రెస్	వడ్డే శోభనాద్రీశ్వరరావు	టీడీపీ
2009	దేవినేని ఉమామహేశ్వరరావు	టీడీపీ	అప్పసాని సందీప్	కాంగ్రెస్
2014	దేవినేని ఉమామహేశ్వరరావు	టీడీపీ	జోగి రమేశ్	వైసీపీ
2019	వసంత కృష్ణ ప్రసాద్	వైసీపీ	దేవినేని ఉమామహేశ్వరరావు	టీడీపీ

నియోజకవర్గం ప్రాధాన్యత

మైలవరం నియోజకవర్గం విజయవాడ చెంతనే ఉంటుంది. విజయవాడ - హైదరాబాద్ జాతీయరహదారి పొడవునా విస్తరించి ఉండే ఈ నియోజకవర్గం పారిశ్రామికంగాను.. భౌగోళికంగాను ఉమ్మడి కృష్ణాజిల్లాలో ప్రధానమైన నియోజకవర్గాల్లో ఒకటి. మైలవరంలో ఎన్నారై లకిరెడ్డి హనిమిరెడ్డి నిర్మించిన కోడిగుడ్డు మేడా ప్రత్యేక ఆకర్షణ. లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఇక్కడే ఉంది. ఇబ్రహీంపట్నంలో ఎన్టీపీఎస్ థర్మల్ విద్యుత్ కేంద్రం, కొండపల్లిలో ఏపీ హెచ్ఎంఈఎల్ (అప్మెల్) ఉంది. ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లిలో, జి.కొండూరు మండలం కట్టుబడిపాలెం హెచ్‌పీసీఎల్, ఐవోసీఎల్ చమురు, గ్యాస్ సంస్థలు, టీపీసీఎల్ గ్యాస్ కంపెనీ, ఎన్‌సీఎల్ సిమెంట్ ఫ్యాక్టరీ, లైట్ వెయిట్ బ్రిక్స్ కంపెనీలున్నాయి. జి.కొండూరులో గెయిల్ సంస్థ ఉంది. కొండపల్లిలో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియా (ఐడీఏ) ఉంది. ఇందులో సుమారు 300 వరకు పరిశ్రమలున్నాయి. కొండపల్లి ఖిల్లా ఎప్పటి నుంచో పర్యాటక ప్రాంతంగా విరాజిల్లుతోంది. ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద గోదావరి కృష్ణాలో కలిసే ప్రాంతాన్ని పవిత్ర సంగమంగా నామకరణం చేసి పర్యాటక ప్రదేశంగా టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి చేసింది. మూలపాడు అటవీ ప్రాంతంలో ట్రెక్కింగ్ స్పాట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దేవినేని ఉమా మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెట్టింది. అటు వ్యవసాయం రంగం, ఇటు పారిశ్రామిక రంగంలోనూ నియోజకవర్గంలో ఒక ప్రత్యేక గుర్తింపు కలిగి ఉంది.

మహిళా ఓటర్లే అధికం

నియోజకవర్గంలో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. మొత్తం 2,81,732 మంది ఓటర్లుండగా, వారి లో పురుషులు 1,36,740 మంది. కాగా మహిళలు 1,44,972 మంది. అంటే పురుషుల కంటే 8,232 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు.

కరుడుగట్టిన పసుపు దండు

- టీడీపీ అధికారంలోకి రావాలని రెండేళ్లుగా నల్లచొక్కా ధరించి 'దండమూడి' దీక్ష
- చంద్రబాబు సీఎం కావాలని సతీసమేతంగా మోకాలిపై తిరుమలకు..

విజయవాడ - ఆంధ్రజ్యోతి: ఓ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అధికారాన్ని అడ్డం పెట్టుకుని హంగు ఆర్భాటాలు చేసే నేతలను అనేక మందిని చూశాం. కానీ పార్టీ అధికారం కోల్పోయి క్లిష్టపరిస్థితుల్లో ఉన్నప్పుడు అధికార పార్టీ పెట్టే ఒత్తిళ్లను అధిగమించి, అక్రమ కేసులకు వెరువక పార్టీ కోసం, ప్రజల కోసం, పనిచేసే నేతలు అరుదు. ఆ కోవకు చెందిన వారే మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దండమూడి చౌదరి. పెనమలూరు నియోజకవర్గానికి చెందిన దండమూడి చౌదరి 2009 నుంచి టీడీపీతో కలిసి ప్రయాణిస్తున్నారు. నాడు పార్టీ ప్రతిపక్షంలో ఉంటే విద్యార్థి నేతగా విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం పోరాడారు. 2014లో పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ పదవి ఆశించకుండా పార్టీ కోసం పనిచేశారు. 2019లో పార్టీ ఓటమి తర్వాత మళ్లీ దండమూడి పోరాటం మొదలైంది. విద్యార్థి ఉద్యమాలపై వైసీపీ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ప్రజల కోసం తన వంతు సేవా కార్యక్రమాలు చేస్తూ వచ్చారు. రాష్ట్రంలోనే తెలుగు యువత ఆధ్వర్యంలో తొలి అన్న క్యాంటీన్‌ను ఉయ్యూరులో ఏర్పాటు చేశారు. కరోనా సమయంలో సతీసమేతంగా 11 గ్రామాల్లో నిత్యావసరాలు, కూరగాయలు అందజేశారు. ఆక్సిజన్ సిలిండర్లు పంపిణీ చేశారు. ట్రై సైకిల్స్, బడ్డీ కొట్లు, తోపుడు బండ్లు, టిఫిన్ బండ్లు, పేద విద్యార్థులకు బస్‌పాస్‌లు స్కాలర్‌షిప్పులు అందించారు 2001లో అమరావతినే రాజధానిగా కొనసాగించాలని, 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలని సతీసమేతంగా 16 గంటలపాటు మోకాలిపై నడుస్తూ తిరుమల కొండ ఎక్కారు. 2022 నుంచి నల్ల చొక్కా ధరించి ప్రభుత్వ విధానాలపై నిరసన తెలియజేస్తున్నారు. ఇందుకు బహుమానంగా వైసీపీ ప్రభుత్వం ఆయనపై 16 కేసులు బనాయించింది.



జనసేన పార్టీ స్టార్ క్యాంపెయినర్, సినీ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ చల్లపల్లిలో మండలి బుద్ధప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. చిత్రంలో మండలి వెంకట్రామ్



చొరవ తీసుకో.. ఓట్లు పట్టుకో..!

నామినేషన్లు, స్క్రూటినీ పూర్తయిన తరువాత అభ్యర్థుల ప్రచారంలో జోరు పెరిగింది. ఎక్కడికైనా సరే తగ్గేదే లేదంటూ దూసుకుపోతున్నారు. ముఖ్యంగా మహిళా ఓటర్ల మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. నగరంలో శనివారం పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ, జనసేన బలపరిచిన బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి ఓ వీధిలో దోసెలు వేసే మహిళతో మాట్లాడి అధికారంలోకి వచ్చాక అందే పథకాలను వివరించారు. అలాగే సెంట్రల్‌లో టీడీపీ అభ్యర్థి బొండా ఉమా కూరగాయలమ్మే మహిళను, ఇండియా కూటమి అభ్యర్థి సీహెచ్ బాబూరావు కుట్టు మిషన్ నడిపే మహిళను ఓట్లు అభ్యర్థించారు..

రవాణా రంగంపై కత్తి..!



రవాణా రంగం, వాహనదారులతో ఫుట్‌బాల్ ఆడుకుంటున్న వైసీపీ ప్రభుత్వం

- పెరిగిన గ్రీన్ ట్యాక్స్‌తో విలవిల!
- అపరాధ రుసుములు భారీగా పెంపు
- వాహనదారులనూ వదలని వైసీపీ ప్రభుత్వం

పన్నులు, భారాలతో రవాణా రంగంతో పాటు వాహనదారులూ విలవిల్లాడుతున్నారు. రవాణా రంగానికి రాజధానిగా ఒకప్పుడు ఉమ్మడి కృష్ణా జిల్లాను చెప్పుకునేవారు. ఈ రంగానికి బెజవాడ గుండెకాయ. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ రంగం వెంటిలేటర్‌పై పడుకోగా వాహనదారులు అంతులేని భారాలను చవిచూస్తున్నారు. లారీల యజమానులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వందలాది లారీలు ఫైనాన్స్ షెడ్లకు చేరుకుంటున్నాయి. వైసీపీ ప్రభుత్వం వాహనదారులను కూడా వదలకుండా లైఫ్ ట్యాక్స్ బండ మోపింది. ఫిట్‌నెస్ టెస్టులను ప్రైవేటీకరణ చేయటంతో పాటు వాహనదారుల నెత్తిన అదనుపు ఫీజుల భారాన్ని మోపటానికి ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్స్‌కు టెండర్లు పిలిచింది.

ఆంధ్రజ్యోతి, విజయవాడ: ఉమ్మడి కృష్ణాజిల్లా జిల్లా వ్యాప్తంగా 45వేల లారీలున్నాయి. వీటిలో 25వేల లారీలు జాతీయ పర్మిట్లను కలిగి ఉండగా మిగిలిన 20 వేల లారీలు లోకల్‌గా తిరుగుతున్నాయి. పెద్ద ట్రిప్పర్లు, చిన్న ట్రిపర్లు ఉన్నాయి. జాతీయ పర్మిట్ లారీల్లో గూడ్స్ లారీలు, ఆయిల్ ట్యాంకర్లు, గ్యాస్ ట్యాంకర్లు, ట్రాలీలు ఉంటాయి. ఒక్కో వాహన కేటగిరిని బట్టి 6 చక్రాల నుంచి 10, 12, 14, 18, 22 చక్రాల ఇలా వాహన కేటగిరి శ్రేణి ఉంటుంది.

దేశంలోనే ఎక్కడా లేని గ్రీన్ ట్యాక్స్ భారం

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మన వద్ద గ్రీన్‌ట్యాక్స్‌ను అమలు చేస్తోంది. వాహన శ్రేణి ఆధారంగా కాకుండా వాటికి చెల్లించే త్రైమాసిక పన్ను ఆధారంగా వడ్డన మోపింది. ఏ రాష్ట్రంలోనూ రూ.వెయ్యి దాటని గ్రీన్ ట్యాక్స్‌ను మన వద్ద వేలాది రూపాయలు వసూలు చేస్తోంది. వినియోగ కాలపరిమితిని బట్టి ఈట్యాక్స్‌ను నిర్దేశించారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలోని 45వేల లారీల్లో 18వేల లారీలపై తీవ్ర వడ్డన పడుతోంది. 10-12 ఏళ్ల కాలపరిమితి తీరిన లారీలు 14వేల వరకు ఉన్నాయి. 12ఏళ్ల కాలపరిమితి తీరిన లారీలు 4వేల వరకు ఉన్నాయి. వాహన వినియోగ కాలాన్ని బట్టి గ్రీన్‌ట్యాక్స్‌ను నిర్దేశిస్తుండటంతో పన్నుభారం తీవ్రంగా ఉంటోంది. ఈ గ్రీన్ ట్యాక్స్ అమల్లోకి రాకముందు ఏడాదికి రూ.200 చెల్లించేవారు. ప్రస్తుతం వేలాది రూపాయలను వెచ్చించాల్సి వస్తోంది.

ఒకేసారి... రెండు త్రైమాసిక పన్నుల భారం

ప్రభుత్వం చాపకిందనీరులా అమలు చేస్తున్న గ్రీన్ ట్యాక్స్ వడ్డనతో ఒకేసారి త్రైమాసిక పన్ను, గ్రీన్ ట్యాక్స్ పన్నులను చవిచూస్తున్న యజమానులూ ఉన్నారు. ఏడాదిలో నాలుగు త్రైమాసిక పన్నులు ఆ క్వార్టర్స్ మొదటి నెలాఖరులోపు చెల్లించాలి. సరిగ్గా ఈ గ్రేస్ పీరియడ్‌లో బ్రేక్ (ఫిట్‌నెస్ పరీక్షలు)కు వచ్చే వాహనాలు విధిగా త్రైమాసిక పన్నుతో పాటు, గ్రీన్‌ట్యాక్స్ కూడా చెల్లించాలి. క్వార్టర్లీ ట్యాక్స్‌తో పాటు, గ్రీన్ ట్యాక్స్ రూపంలో అదనంగా మరో క్వార్టర్లీ ట్యాక్స్‌ను చెల్లించాల్సి ఉంటుంది. ఇక బ్రేక్‌కు సరేసరి. ఈ వరుస భారాలతో లారీ యజమానులపై భారం పడుతోంది.

అపరాధ రుసుముల పెంపు.. 200 శాతం వడ్డన

వాహన తనిఖీల చట్టంలో కేంద్రం చేసిన మార్పులు నూతన సంవత్సరం నుంచి అమల్లోకి వచ్చాయి. వాహన తనిఖీల్లో అపరాధ రుసుమును 200 శాతం వసూలు చేసే అధికారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అథారిటీలకు ఉంటుంది. ఇప్పటి వరకు ఓ మోస్తరు జరిమానాలు విధించేవారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి 200 శాతం జరిమానాలు విధిస్తున్నారు. లారీల్లో రవాణా అవుతున్న గూడ్స్ మొత్తం విలువ (సీజీఎస్టీ+ఎస్‌జీఎస్‌టీ), టాక్స్‌లో 200 శాతం విలువ ఏది ఎక్కువయితే దాన్ని పెనాల్టీగా చెల్లించాలి. అదే టాక్స్ లేని వస్తువులయితే వాటి విలువలో 10శాతం (సీజీఎస్‌టీ + ఎస్‌జీఎస్‌టీ), రూ.50 వేలలో ఏది తక్కువయితే ఆ విలువను పెనాల్టీగా చెల్లించాలి. వాహనాన్ని సీజ్ చేసిన 7 రోజుల్లోపు ఎన్‌ఫోర్స్‌మెంట్ అథారిటీ నోటీసు ఇవ్వాలి. 15రోజుల్లో జరిమానా చెల్లించకపోతే ఆ వాహనాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అథారిటీకి అమ్మే హక్కు కల్పించారు. దీంతో అపరాధ రుసుములు సకాలంలో చెల్లించకపోతే వాహనాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది.

లైఫ్ ట్యాక్స్ బాదుడు

లైఫ్ ట్యాక్స్ బాదుడును ఈ ఏడాది నుంచి ప్రారంభించింది. రవాణాయేతర వాహనాలకు 2 నుంచి 4 శాతం మేర అదనపు భారాన్ని మోపింది. గతంలో కార్లకు వాహన ఇన్వాయిస్ ధరపై 12శాతం లైఫ్ ట్యాక్స్ వేసేవారు. రెండో వాహనం ఉంటే 14శాతం. ప్రస్తుతం కార్లపై వాటి ధరలను బట్టి ట్యాక్స్ వసూలు చేస్తోంది. రూ.5లక్షలలోపు 13శాతం, రూ.5-10 లక్షలలోపు అయితే 14శాతం, రూ.10-20 లక్షల మధ్య అయితే 17శాతం, రూ.20లక్షలు దాటితే 18శాతం ట్యాక్స్‌ను వసూలు చేస్తున్నారు. ద్విచక్ర వాహనాలకు గతంలో 9 శాతం ఇన్వాయిస్ ధరపై వసూలు చేసేవారు. తాజాగా రూ.50వేల లోపు వాహనానికయితే 9శాతం, దాటితే 12శాతం అదనంగా వసూలు చేస్తున్నారు.

ఫిట్‌నెస్‌ల విభాగం ప్రైవేటీకరణకు టెండర్లు

వాహనాల ఫిట్‌నెస్ వ్యవహారాల విభాగాన్ని ప్రభుత్వం ప్రైవేటీకరణకు తెరతీసింది. అధికార పార్టీకి వారే టెండర్లు వేశారు. దీంతో వాహనదారుల నెత్తిన మరిన్ని ఫీజుల భారాన్ని మోపేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.



అలనాటి కథ

పిఠాపురం... ఒకప్పుడు దక్షిణ భారత దేశంలో అతి పెద్ద సంస్థానాల్లో ఒకటి. కానీ ఇప్పుడు దాని చరిత్ర గురించి తెలిసిన వారు తక్కువే! వచ్చే నెల జరగనున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ ఊరు నుంచి పవన్ కళ్యాణ్ పోటీకి దిగటంతో దేశం వ్యాప్తంగా మళ్లీ పిఠాపురం పేరు వినబడుతోంది. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల అభివృద్ధికి పిఠాపురం రాజ కుటుంబం ఎంతో కృషి చేసింది. సూర్యారాయాంధ్ర నిఘంటువును రాయించటం... తొలి టైప్ రైటర్‌ను తయారు చేయటంలో పాలు పంచుకోవటం... కాకినాడలో పీఆర్ కాలేజీ, హైస్కూల్‌లను స్థాపించటం... ఇలా చెప్పుకొంటూ పోతే తెలుగు జాతి అభివృద్ధిలో వారికొక ప్రత్యేక అధ్యాయం ఉంటుంది. అలాంటి పిఠాపురం రాజ కుటుంబానికి, మాకు చాలా సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.

మా నాన్న ధన్‌రాజ్‌గిర్‌కు పిఠాపురం యువరాజు రామారావు (మహారాజా సూర్యారావు కుమారుడు) మంచి స్నేహితుడు. ఆయన హైదరాబాద్‌కు తరచూ వస్తూ ఉండేవారు. ఆయనను నేను 'రామ అంకుల్' అని పిలిచేదాన్ని. ఆ తర్వాతి కాలంలో రామ అంకుల్ కుమారుడు సూర్యారావు, కోడలు భారతీదేవి నాకు మంచి మిత్రులయ్యారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో గాంధీజీకి, కాంగ్రెస్ ఉద్యమానికి దక్షిణ భారత దేశంలో సాయం చేసినవారిలో పిఠాపురం రాజ కుటుంబీకులు కూడా ఉన్నారు. దీంతో వీరికి గాంధీజీ, నెహ్రూజీ, జిన్నా, రాజగోపాలచారి వంటి జాతీయోద్యమ నాయకులతో స్నేహసంబంధాలు ఉండేవి. రామ అంకుల్... విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్‌కు కూడా దగ్గరగా ఉండేవారు. శాంతినికేతన్‌కు తరచూ వెళ్లేవారు. అంకుల్ పేరు తలుచుకోగానే... ఆయన జిన్నాకు రాసిన ఉత్తరం, ఆయనతో షికార్ (వేట)కు వెళ్లిన సందర్భాలు, నాకు టెన్నిస్ నేర్పించటానికి ఆయన చేసిన ప్రయత్నాలు... అన్నీ ఒక దాని వెనక మరొకటి గుర్తుకొచ్చాయి.

ఆ రోజుల్లో రామ అంకుల్ 'ఆలిండియా లాన్ టెన్నిస్ అసోషియేషన్' ప్రెసిడెంట్‌గా ఉండేవారు. దాంతో ఆయనకు దేశ వ్యాప్తంగా అనేక మంది క్రీడాకారులతో మంచి పరిచయాలు ఉండేవి. నాన్న కూడా అప్పుడప్పుడూ టెన్నిస్ ఆడేవారు. అందువల్ల జ్ఞాన్‌బాగ్ ప్యాలెస్‌లోనే ఒక టెన్నిస్ కోర్టు ఉండేది. ఒకసారి రామ అంకుల్ పెద్దవాళ్ల రాకెట్‌తో నాకు టెన్నిస్ నేర్పించే ప్రయత్నం చేశారు. రాకెట్ పెద్దది. నా చేతులేమో చిన్నవి. అది చూసి నాన్నకు చాలా కోపం వచ్చింది. స్నేహితుడు కాబట్టి రామ అంకుల్ ముందు ఏమీ అనలేదు కానీ... ఆ తర్వాత మా ఎదురుగా ఆయనను గట్టిగా తిట్టేశారు. మా చిన్నప్పుడు హిందూ, ముస్లింల మధ్య కొన్ని ప్రాంతాల్లో ఉద్రిక్తలు ఉండేవి. ఈ విషయంపై మహ్మద్ అలీ జిన్నాకు రామ అంకుల్ ఒక ఉత్తరం రాశారు. "హిందూ-ముస్లింల మధ్య ప్రశాంతమైన, న్యాయబద్ధమైన ఒప్పందం ఒకటి ఉండాలి. ఇది జరిగితే దేశమంతా ప్రశాంతత ఏర్పడుతుంది" అనేది ఆ ఉత్తరం సారాంశం. ఈ ఉత్తరానికి జిన్నా తనదైన శైలిలో జవాబు కూడా ఇచ్చారు. ఆ తర్వాత ఒకసారి జిన్నా కనిపిస్తే... "హిందూ-ముస్లింల విషయంలో మీకు... గాంధీజీకి మధ్య ఒప్పందం కుదరలేదు. అలాంటప్పుడు మీ ఇద్దరూ కలిసి నవ్వుతూ ఎలా మాట్లాడుకోగలుగుతున్నారు?" అని రామ అంకుల్ అడిగారుట. అప్పుడు జిన్నా.. "నో ఛాయిస్" అని సమాధానం చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయారట. ఈ విషయాలన్నిటినీ నాకు సూర్యారావు చెబుతూ ఉండేవాడు. గాంధీజీ మద్రాసు వచ్చినప్పుడు రామ అంకుల్ ఆయనకు భారీ విరాళం ఇచ్చారు. ఆ సందర్భంలో జరిగిన సభలోనే గాంధీజీ తాను బహిరంగ సభల్లో కేవలం హిందీలోనే మాట్లాడతానని ప్రకటించినట్లు జ్ఞాపకం. రాజాజీతో కూడా రామ అంకుల్‌కు మంచి స్నేహ బంధం ఉండేది. రాజాజీ మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనను అంకుల్ తరచూ కలుస్తూ ఉండేవారు.



21 గన్ సెల్యూట్ పుచ్చుకొంటున్న బరోడా మహారాజు... అరుదైన పెయింటింగ్

గాంధీజీకి పిఠాపురం రాజుల సాయం



సీతాదేవి, బరోడా మహారాజు సాయాజిరావు



ప్రిన్సెస్ కమల, కూచ్‌బిహార్ యువరాజు ఇంద్రజిత్

రాజ కుటుంబాలతో సంబంధాలు...

రామ అంకుల్‌కు ఇద్దరు సోదరీమణులు. ఒక చెల్లెలు ప్రిన్సెస్ సీతాదేవిని బరోడా మహారాజు సాయాజిరావుకు ఇచ్చి వివాహం చేశారు. మా చిన్నప్పుడు అదొక పెద్ద సంచలనం. రెండో చెల్లి ప్రిన్సెస్ కమలను కూచ్‌బిహార్ యువరాజు ఇంద్రజిత్‌కు ఇచ్చి పెళ్లి చేశారు. ఇలా పిఠాపురం రాజవంశీయులు దేశంలోని అనేక ప్రాంతాల్లో ఉన్నారు.



సీతాదేవి

రామ అంకుల్ అనగానే గుర్తుకొచ్చే మరో జ్ఞాపకం షికార్. ఆ రోజుల్లో రాజ కుటుంబాల్లో పిల్లలందరికీ షూటింగ్ నేర్పించేవారు. నాకు చిన్నప్పటి నుంచి జీవాలను చంపటం ఇష్టముండేది కాదు. కానీ నాన్న నన్ను షికార్‌కు తీసుకువెళ్తూ ఉండేవారు. తమ్ముడు మాత్రం "జీపులో నీకు సీటు వేస్ట్" అని ఏడిపించేవారు. ఒకసారి రామ అంకుల్ మా ఇంటికి వచ్చారు. ఆ సమయంలో ఒక రైతును పులి చంపింది అనే సమాచారమొచ్చింది. దాంతో ఆ పులిని వేటాడటానికి నేను, నాన్న, రామ అంకుల్ వెళ్లాం. రాత్రంతా ముగ్గురం ఒక మంచె మీద కూర్చుని ఎదురుచూశాం. కానీ ఆ రోజు పులి రాలేదు. మరుసటి రోజు సాయంత్రం పులి సంచారాన్ని కొందరు గ్రామస్థులు గమనించి నాన్నకు చెప్పారు. నాన్న వెళ్లి ఆ పులిని చంపి, మా టెంట్ వద్దకు తీసుకువచ్చారు. ఇలాంటి ఇంకో సంఘటన బాందీపూర్‌లో జరిగింది. సాధారణంగా రాజకుటుంబాలన్నిటికీ ఊటీలో హాలిడే హోమ్స్ ఉండేవి. కోటగిరిలో పిఠాపురం, కొచ్చిన్ ప్యాలెస్‌లు, నీడర్స్‌లో సాలార్‌జంగ్ అంకుల్‌కు వుడ్‌కాల్ హాల్ ప్యాలెస్‌లు ఉండేవి. మరోసారి ఊటీ లవ్ డేల్‌లోని మా హాలీడే హోమ్‌లో రాజ కుటుంబీకులందరూ కలిశారు. రాత్రి డిన్నర్ అయిన తర్వాత నేను, తమ్ముడు చున్ను, రామ అంకుల్ ఒక జీపులో, అమ్మానాన్న మరో జీపులో బాందీపూర్ అడవికి బయలుదేరాం. ఆ రోజుల్లో బాందీపూర్ ప్రాంతంలో చాలా పులులు ఉండేవి. ఆ అడవిలో ప్రతి చెట్టు, పుట్ట అంకుల్‌కు తెలుసు. దాంతో పులులు మన ముందుకు వచ్చినప్పుడు ఎంత నిశ్శబ్దంగా ఉండాలి? వాటి అడుగు జాడలను ఎలా గుర్తుపట్టాలి? లాంటి విషయాలన్నింటినీ చెబుతుండగా, ఈ లోపు ఒక పులి మా జీపు ముందర నుంచి జంప్ చేసి వెళ్లిపోయింది. చున్ను కాల్చటానికి ప్రయత్నించాడు. అప్పుడు రామ అంకుల్... "అసలు ఫన్ ముందు ఉంది" అని డ్రైవర్‌ను జీపు స్లో చేయమన్నారు. లైట్లు కూడా డిమ్ చేయించారు. దూరంగా ఆ వెన్నెల రాత్రిలో ఏనుగులు, ఎలుగుబంట్లు లాంటి జంతువులు, చిలకల్లాంటి పక్షులు అన్నీ ఒక చోట ఉండటం చూశాం. ఆ దృశ్యాన్ని నేను ఇప్పటికీ మర్చిపోలేదు. అలాగే నాకు పుస్తకాలు ఇష్టమని తెలిసి రామ అంకుల్ అప్పుడప్పుడూ పుస్తకాలు బహూకరించేవారు. శేషేంద్రతో వివాహం జరిగిన తర్వాత కూడా అనేక సందర్భాలలో ఆయన జ్ఞాన్‌బాగ్‌కు వచ్చారు.

గచ్చిబౌలిలో పులులు...

ప్రస్తుతం గచ్చిబౌలి ఉన్న ప్రాంతాన్ని ఒకప్పుడు యల్మల అని పిలిచేవారు. అక్కడ ఒక రైల్వే లైన్ కూడా ఉండేది. చుట్టుపక్కల అంతా అడవి. కొన్నిసార్లు ఆ ప్రాంతంలో ఉన్న గ్రామాలపై పులులు దాడులు చేసి ఆవులను, మేకలను చంపేసేవి. కొన్నిసార్లు మనుషులనూ చంపేవి. ఆ సమయంలో పులల నుంచి రక్షించమని నాన్న దగ్గరకు గ్రామ ప్రజలు వచ్చేవారు. సాయంత్రానికి ఆ ప్రాంతానికి మొత్తం అందరం వెళ్లేవాళ్లం. ఆ పరిమిత సమయంలోనే మా కోసం టెంట్‌లు, వాటిలో ఫోల్డింగ్ బెడ్‌లు, పక్కనే టాయిలెట్స్ ఏర్పాటు చేసేవారు. అందరికీ వంటలు వండేవారు. రాత్రి పార్టీ కోసం సంగీత బృందం, రాత్రి అడవిలోకి వెళ్లటానికి జీపులు, గన్నులు అన్నీ సిద్ధంగా ఉంచేవారు.

• రాజకుమారి ఇందిరాదేవి ధన్‌రాజ్‌గిర్

సండే సెలబ్రిటీ



ఆయన నటిస్తున్న ఒక సినిమా ఇంకా థియేటర్‌లో ఆడుతూనే ఉంటుంది. ఈలోగా ఇంకో సినిమా ప్రమోషన్స్ మొదలవుతాయి. ఆ పని జరుగుతుండగానే మరో రెండో, మూడో సినిమాల ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుంటుంది. హీరోలందరూ సినిమా సినిమాకీ ఎంతో గ్యాప్ తీసుకుని తాపీగా సినిమాలు చేస్తున్న ఈ రోజుల్లో కూడా ఇంత టైట్ గా షెడ్యూల్ ప్లాన్ చేసుకుని వరుసగా సినిమాలు చేసేస్తున్న హీరో... సుహాస్. ప్రస్తుతం ఆయన చేతిలో ఏకంగా ఏడు సినిమాలు ఉన్నాయి. మే 3న విడుదలవుతున్న 'ప్రసన్నవదనం' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న సుహాస్‌తో 'నవ్య' చిట్‌చాట్...

పెళ్లయిన నాలుగేళ్లకు హనీమూన్‌కు వెళ్లాం

• యూట్యూబర్ నుంచి హీరో అయ్యారు. మీ జర్నీ ఎలా అనిపిస్తోంది.

నటుడు కావాలని పరిశ్రమలోకి వచ్చాను. హీరో అవుదామని ఎప్పుడూ అనుకోలేదు. వంద దాకా షార్ట్ ఫిల్మ్స్ చేశాను. అవి చూసి 'మజిలీ', 'డియర్ కామ్రేడ్' చిత్రాల్లో అవకాశాలు వచ్చాయి. అందులోని పాత్రలు క్లిక్ అవడంతో జనం దృష్టిలో పడ్డాను. ఫ్రెండ్స్ అంతా కలసి 'కలర్ ఫొటో' తీద్దాం, అందులో నువ్వే హీరోవన్నారు. నాకు చెప్పలేనంత భయం వేసింది. సినిమాల్లో క్యారెక్టర్ రోల్స్ చేస్తూ బిజీగా ఉన్నాను. ఇప్పుడు హీరోగా నటించడమంటారేమిటి అనుకున్నాను. కానీ అందరూ ఒత్తిడి చేయడంతో కాదనలేకపోయాను. అలా 'కలర్ ఫొటో' నా కెరీర్‌ను మలుపు తిప్పింది.

• షార్ట్ ఫిల్మ్స్ చేసిన సుహాస్‌కి, ఇప్పటి సుహాస్‌కి తేడా ఏమిటి?

ఏమీ లేదండీ. షార్ట్ ఫిల్మ్స్ చేసినప్పటి సర్కిలే ఇప్పటికీ ఉంది. అప్పుడు షార్ట్ ఫిల్మ్స్‌కు డైరెక్ట్ చేసిన వారితోనే ఇప్పుడు సినిమాలు చేస్తున్నాను. 'కలర్ ఫొటో' రైటర్ పద్మభూషణ్, 'అంబాజీపేట..' ఇలా నా చిత్రాలకు దర్శకత్వం వహించిన వారు ఒకప్పుడు నాతో షార్ట్ ఫిల్మ్స్ తీసినవారే. అప్పుడెంత సిన్సియర్‌గా పని చేశామో, ఇప్పుడూ అలానే వర్క్ చేస్తున్నాం. 'ఛాయ్ బిస్కెట్'లో మంచి టాలెంట్ ఉంది. ముందు షార్ట్ ఫిల్మ్స్ చేద్దాం. తర్వాత సినిమాలు తీయాల్సిందే అని అనుకున్నాం. ఆ రోజుల్లో అవి వర్కవుట్ అయ్యాయి. లక్కీగా సినిమాలు కూడా ఆడుతున్నాయి.

• పరిశ్రమలో మీకు గాడ్ ఫాదర్ ఎవరు?

ఎవరూ లేరండి. ఇక్కడ రాణించాలంటే టాలెంట్ ఒక్కటే చాలదు. అదృష్టం కూడా కలసి రావాలి. అది నా వెన్నంటే ఉందని నా నమ్మకం. మరో విషయం ఏమిటంటే 'ఛాయ్ బిస్కెట్' సంస్థలో పని చేస్తున్నప్పుడు షార్ట్ ఫిల్మ్స్‌తో పాటు మూవీ ప్రమోషన్స్ కూడా చేసేవాళ్లం. ఆ రోజుల్లో విడుదలైన చిన్న, పెద్ద చిత్రాలకు ఇలా ప్రమోషన్స్ చేసే సమయంలో హీరోలు, దర్శకులతో పరిచయాలు కలిగాయి. వారికి సన్నిహితుడిని కాగలిగాను. నాగచైతన్య, సాయిధరమ్‌తేజ్, విజయ్ దేవరకొండ.. వీళ్లని అన్నా అని పిలుస్తూ వెంటే తిరిగేవాణ్ణి. నేను ఆర్టిస్టునయ్యాక ఆ పరిచయాలు ఉపయోగపడ్డాయి. నేనంటే ఉన్న అభిమానంతోనే వారంతా నా సినిమాలను ప్రమోట్ చేస్తున్నారు.

• కథల ఎంపికలో ఎవరి సాయం తీసుకొంటారు?

నేను ఎవరి సాయం తీసుకోనండి. నా ఫ్రెండ్ సర్కిల్ చాలా పెద్దది. నాతో షార్ట్ ఫిల్మ్స్ చేసినవాళ్లు దాదాపు పదిహేనుమంది ఉంటారు. నేనొక సినిమా చేస్తున్నాను.. ఇదీ కథ అని వాళ్లకు చెబుతాను తప్ప చేయవచ్చా, లేదా అని సలహాలు అడగను. కథ వినగానే దానికి ఎస్ ఆర్ నో అనేది నేనే చెబుతాను. సినిమా చేయాలా వద్దా అనే నిర్ణయం పూర్తిగా నాదే.

• 'అంబాజీపేట..'లో హీరో మల్లి లాంటి పాత్ర సాధారణంగా ఏ హీరో చేయరు. ఏమిటీ మీ ధైర్యం?

అదే ప్రశ్నను నాకు నేనే ఇప్పటికీ చాలాసార్లు వేసుకున్నాను. ఇంతమంది నిర్మాతలు వచ్చి సినిమాలు చేయండి, అడ్వాన్స్ తీసుకోండి అంటున్నా వాటిని ఒప్పుకోకుండా వాళ్లని రెండేళ్లు ఆపి, రెండుసార్లు గుండు కొట్టించుకుని ఆ సినిమా చేశాను. 'ఏమిటీ.. ఎందుకిలా చేస్తున్నాను' అనే ప్రశ్న నాకూ వచ్చింది కానీ కథకు న్యాయం చేయాలి, ప్రేక్షకులకు కొత్తదనాన్ని అందించాలి. దాని కోసం ఏమైనా చేయాలి అనుకున్నాను. ఆ తపనతోనే ఆ సినిమా చేశాను.



'హిట్ 2' లో విలన్‌గా నటించారు కదా.. మళ్లీ ఆ తరహా పాత్రలు చేస్తారా?

అందులో నటించిన తర్వాత వరుసగా విలన్ పాత్రలే వచ్చాయి. అందుకే గ్యాప్ ఇచ్చాను. ప్రస్తుతం అంగీకరించిన సినిమాలు పూర్తి కావడానికి మూడేళ్లు పట్టవచ్చు. ఆ తర్వాత కచ్చితంగా విలన్ పాత్రలు మళ్లీ చేస్తా.

• ఒక సినిమా అంగీకరించిన తర్వాత ఆ క్యారెక్టర్ కోసం ప్రిపేర్ అవుతుంటారా?

ప్రతి సినిమాకూ ఓ పది రోజుల పాటు వర్క్‌షాప్ చేయడం నాకు అలవాటు. దర్శకుడితో కూర్చుని ఆ క్యారెక్టర్ బిహేవియర్ ఎలా ఉండాలి, ఎలా చేయాలి.. అని చర్చిస్తా. లేదంటే సెట్‌లో నటించడం కష్టం. కనుక వర్క్‌షాప్‌లో డౌట్స్ క్లియర్ చేసుకుని షూటింగ్‌కు వెళ్లిపోతా.

• కెరీర్ బిగినింగ్‌లో బాగా స్ట్రగుల్ అయ్యారా?

ఆర్టిస్ట్ కావాలనే ధ్యేయంతో ఆఫీసుల చుట్టూ తిరిగేవాణ్ణి. ఎన్నో ఆడిషన్స్‌లో పాల్గొన్నా. కానీ అవకాశం రాలేదు. అప్పుడు షార్ట్ ఫిల్మ్స్ చేస్తే బాగుంటుందనే ఆలోచన వచ్చింది. అవే నాకు గుర్తింపు తెచ్చాయి. ప్రారంభంలో రెండు మూడేళ్లు స్టగుల్ తప్పలేదు.

• ఇంత స్ట్రగుల్ టైమ్‌లోనే మీ ప్రేమ, పెళ్లి జరిగాయా?

ప్రేమ విషయం ఓకే కానీ, పెళ్లి జరిగే సమయానికి 'ఛాయ్ బిస్కెట్'లో ఉద్యోగం చేస్తున్నా. నెలనెలా జీతం వస్తుంది కనుక ఆ ధైర్యంతో పెళ్లి చేసుకున్నాను. పెళ్లయిన తర్వాత కూడా స్ట్రగుల్ ఉండేది. సినిమాల్లోకి వచ్చిన తర్వాత పరిస్థితి కొంత బెటర్ అయింది కానీ తక్కువ డబ్బు వచ్చేది. 'కలర్ ఫొటో' తర్వాత లైఫ్‌లో సెటిల్ అయ్యాయని చెప్పాలి. ఆదాయం పెరిగిన తర్వాత, అంటే పెళ్లయిన నాలుగేళ్లకి మా ఆవిడను హనీమూన్‌కు తీసుకెళ్లా. అదికూడా... మాల్దీవులకే వెళ్లాలని మొదటి నుంచి ఫిక్స్ అయ్యా. డబ్బు వచ్చిన తర్వాత మా తొలి విదేశీ యాత్ర అదే.

• సినిమాల విషయంలో మీ శ్రీమతి సలహాలు ఇస్తుంటారా?

లేదండి. ఇంట్లో సినిమాల ప్రసక్తి రాదు. కానీ ఆర్థిక విషయాలు మాత్రం తను డీల్ చేస్తుంటుంది. మాకు ఓ బాబు. ఈ మధ్యే పుట్టాడు. తీరిక దొరికితే చాలు వాడితో గడుపుతుంటా.

• మళ్లీ ఫారిన్ ట్రిప్ ఏమీ వేయడం లేదా?

లేదండి. విదేశాలు వెళ్లాలంటే బాగా డబ్బు కావాలి కదా.

అదేమిటండీ.. మీ పారితోషికం భారీ స్థాయిలో ఉందని పరిశ్రమలో అంటున్నారు..?

ఏదో కొంచెం పెరిగింది తప్ప బయట చెబుతున్నంత స్థాయిలో లేదు. నా సినిమాలకు ఎంత మార్కెట్ ఉందో నాకు తెలుసు కనుక ఆ బడ్జెట్ దాటితే సినిమా చేయనని దర్శకనిర్మాతలకు ముందే చెప్పేస్తున్నా. ఓటీటీలో నా సినిమాను ఇంతకు కొంటున్నారు కనుక ఆ బడ్జెట్‌లోనే చేద్దాం.. థియేటర్లలో వచ్చేది మనకు బోనస్ అని చెబుతున్నా. దానినిబట్టి నా పారితోషికం తీసుకుంటున్నా. 'సుహాస్‌తో సినిమా చేస్తే సేఫ్' అని నా నిర్మాతలు అనుకోవాలి. బడ్జెట్‌ను అనవసరంగా పెంచుకోకుండా, కథకు తగ్గట్టు నిర్ణయిస్తున్నాం. ఓటీటీ ద్వారా వచ్చే మొత్తంతో నిర్మాత సేఫ్ అవ్వాలని, టేబుల్ ప్రాఫిట్ రావాలనే ఆలోచనతోనే వర్క్ చేస్తున్నా.

• మీకు వ్యక్తిగతంగా ఏ తరహా చిత్రాలు ఇష్టం?

డ్రామా జానర్‌లో ఉండే సినిమాలు ఇష్టం. నా ఫేవరెట్ ఫిల్మ్ ఏప్రిల్ ఒకటి విడుదల. అలాంటి డ్రామాలు నాకు చాలా ఇష్టం.

• ప్రస్తుతం చేసిన 'ప్రసన్న వదనం' సినిమా గురించి చెప్పండి

విడుదలకు ఇంకా ఐదు రోజులే ఉంది. సుకుమార్‌గారి దగ్గర అసిస్టెంట్‌గా పనిచేసిన అర్జున్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. సుకుమార్‌గారు సినిమా చూసి పదిహేను నిముషాలు మాట్లాడారు. ఎంతో అభినందించి 'ఇంకో హిట్ నీ ఖాతాలో వేసుకున్నావు సుహాస్' అన్నారు. ఆయన అలా అన్న తర్వాత సినిమా మీద నమ్మకం పెరిగింది.

• వినాయకరావు

నవ్య 'దృశ్యం పేజీ'లో ఆసక్తికర కథనాల కోసం... ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/bhgEHvqలో చదవండి.

'దిక్సూచి' వెబ్ పేజీలో... సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/2bN45Cలో చదవండి.

నవ్య | చిత్రజ్యోతి



సూపర్‌స్టార్ జయంతి నాడు

సుధీర్‌బాబు కథానాయకుడిగా నటిస్తున్న 'హరోం హర' చిత్రం విడుదల తేదీ ఖరారైంది. సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా మే 31న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు యూనిట్ శనివారం తెలిపింది. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో సుధీర్‌బాబు చేతిలో వేలాయుధం ధరించి ఉగ్రంగా కనిపించారు. జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో సుమంత్ జి నాయుడు నిర్మిస్తున్న ఈ చిత్రంలో మాళవిక శర్మ కథానాయిక. సునీల్ కీలకపాత్ర పోషిస్తున్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ: అరవింద్ విశ్వనాథన్

కరెక్షన్ చెప్పలేకపోయాను



సుహాస్ హీరోగా రూపొందిన యూనిక్ సస్పెన్స్ థ్రిల్లర్ 'ప్రసన్న వదనం'. అర్జున్ వైకే దర్శకత్వంలో జేఎస్ మణికంఠ, టీఆర్ ప్రసాద్‌రెడ్డి నిర్మించారు. పాయల్ రాధాకృష్ణ, రాశీసింగ్ కథానాయికలు. మే 3న ఈ చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ముఖ్య అతిథిగా హాజరైన సుకుమార్ మాట్లాడుతూ 'సుహాస్ నటన చాలా సహజంగా ఉంటుంది. పాత్రలో ఇట్టే ఇమిడిపోతాడు. ఈ సినిమా చూశాను. చాలా బావుంది. ఏ కరెక్షన్ చెప్పలేకపోయాను' అన్నారు. సుహాస్ మాట్లాడుతూ 'నా గత చిత్రాలు అన్నీ ప్రేక్షకులను అలరించాయి. ప్రసన్న వదనం కూడా అందరికీ నచ్చుతుంది. అర్జున్ చాలా కష్టపడి ఈ సినిమాను తెరకెక్కించాడు' అని చెప్పారు. దర్శకుడు మాట్లాడుతూ 'సుకుమార్ ఈ సినిమా చూసి, 'శభాష్' అన్నారు. ప్రేక్షకులు కూడా ఎంజాయ్ చేస్తారు' అని తెలిపారు.

పద్దెనిమిదేళ్లు ఎలా గడిచాయో!

నిర్మాత బెక్కం వేణుగోపాల్ పుట్టినరోజు వేడుకని 'రోటీ కపడా రొమాన్స్' యూనిట్ శనివారం నిర్వహించింది. ఆయన ప్రారంభించిన లక్కీ మీడియా సంస్థ 18 ఏళ్లు పూర్తి చేసుకోవడం విశేషం. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ 'ఒక్కో సినిమా తీసుకుంటూ ముందుకు నడుస్తుంటే పద్దెనిమిదేళ్లు ఎలా గడిచాయో తెలియలేదు. నేను తీసిన ప్రతి సినిమానీ నా స్నేహితులే కొన్నారు. ఇప్పుడు వస్తున్న 'రోటీ కపడా రొమాన్స్' చిత్రం కూడా మంచి హిట్ అవుతుంది. ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ ఈ సినిమాను కొనుక్కుంది. వాళ్లే త్వరలో అనౌన్స్ చేస్తారు. చాలా మంచి సినిమా తీశామనే తృప్తి ఉంది' అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.





న్యూ రిలీజ్ డేట్ వచ్చేసింది!

అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్ ఇండియా మూవీ 'కల్కి 2898 ఏ.డీ'. మే 9న విడుదల కావాల్సిన ఈ ప్రాజెక్ట్ పలు కారణాల వల్ల ఆ విడుదల తేదీని మార్చుకుంది. ఈ మూవీ లేటెస్ట్ రిలీజ్ డేట్‌ను శనివారం మేకర్స్ ప్రకటించారు. జూన్ 27న ఈ చిత్రం విడుదల కానుంది. ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్‌కు నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొనే, దిశా పటానీలతో కూడిన భారీ తారాగణం ఇందులో నటిస్తున్నారు. వైజయంతీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అశ్వనీ దత్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మహా భారతంతో మొదలై క్రీస్తు శకం 2898లో పూర్తయ్యేలా, మొత్తం ఆరు వేల ఏళ్ల సంవత్సరాల వ్యవధిలో జరిగే కథగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదలైన మూవీ గ్లింప్స్, అమితాబ్ క్యారెక్టర్ ఇంట్రో గ్లింప్స్ ఈ సినిమాపై అంచనాలను మరింత పెంచేశాయి.

ఈసారి శివాలెత్తిపోద్ది

విష్వక్‌సేన్

'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' చిత్రంలో విష్వక్‌సేన్ కథానాయకుడిగా అలరించేందుకు సిద్ధమవుతున్నారు. కృష్ణ చైతన్య దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. మే 17న విడుదలవుతోంది. శనివారం ఈ చిత్రం టీజర్‌ను యూనిట్ విడుదల చేసింది. విష్వక్ లంకల రత్న అనే శక్తిమంతమైన పాత్రలో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'టీజర్‌లో మీరు చూసింది ఒక్కశాతమే. సినిమా అంచనాలకు మించి ఉంటుంది. హీరోగా మరో మెట్టు ఎక్కుతాను. ఈసారి శివాలెత్తిపోద్ది' అన్నారు. నాగవంశీ మాట్లాడుతూ 'ఇది విష్వక్ చాలా రోజుల తర్వాత నటించిన పక్కా మాస్ సినిమా. ఎన్నికల హడావిడి ముగిశాక ట్రైలర్‌ను విడుదల చేస్తాం. 'టిల్లు స్క్వేర్' స్థాయిలో బ్లాక్ బస్టర్ అవుతుంది' అన్నారు. అందరికీ ఈ సినిమా నచ్చుతుందని కథానాయిక నేహాశెట్టి తెలిపారు. ఈ చిత్రంలో విష్వక్ విశ్వరూపం చూస్తారు అని కృష్ణ చైతన్య చెప్పారు.



అందరికీ కనెక్ట్ అయ్యే కంటెంట్

'అల్లరి' నరేశ్ చాలా కాలం తర్వాత చేసిన కామెడీ ఎంటర్‌టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు' మే 3న విడుదల కానుంది. ఇందులో హీరోయిన్‌గా నటించిన ఫరియా అబ్దుల్లా శనివారం మీడియాతో మాట్లాడుతూ 'ఇందులో నా పాత్ర పేరు సిద్ధి. అన్నీ ప్లాన్ ప్రకారం చేస్తూ, నిబంధనలు పెట్టుకుని అందులో బతకడం ఇష్టం లేని వ్యక్తిత్వం ఆమెది. హీరో నరేశ్ పాత్రకు పూర్తి భిన్నంగా ఉంటుంది. వీరిద్దరి మధ్య సంఘర్షణ ఆసక్తికరంగా ఉంటుంది. పెళ్లి చుట్టూ తిరిగే వినోదభరిత చిత్రం ఇది. ఒకప్పటి పెళ్లికీ, ఇప్పటి పెళ్లిళ్లకు చాలా మార్పులు వచ్చాయి. మాట్రిమోని సైట్స్‌లో ఎలా డీల్ చేస్తారనే అంశంతో పాటు పెళ్లికి సంబంధించిన ఎన్నో విషయాలను ఇందులో ఆసక్తికరంగా చూపించాం. అందరికీ కనెక్ట్ అయ్యే కంటెంట్ కనుక సినిమా విజయంపై నమ్మకం ఉంది' అన్నారు. నరేశ్‌తో పని చేయడం మంచి అనుభవం అనీ, షూటింగ్ జరిగినన్ని రోజులూ సరదాగా గడిచాయని చెప్పారు. దర్శకుడు మల్లి అంకం తనకు బౌండ్ స్క్రిప్ట్ ఇచ్చారనీ, అది తనకు ఎక్సయింటింగ్ గా అనిపించిందనీ అన్నారు. హారర్ థ్రిల్లర్‌లో నటించాలని ఉందనీ, అలాగే యాక్షన్ సినిమాలు చేసే హీరోయిన్లు ఇప్పుడు తక్కువగా ఉన్నారు కనుక ఆ తరహా సినిమాలు చేయాలని ఉందని ఫరియా మనసులోని కోరిక వ్యక్తం చేశారు.



జగన్ వస్తే జనం ఇళ్లూ తాకట్టే!

▸ మళ్లీ వస్తే మనల్ని రోడ్డుకు లాగేస్తారు: పవన్ కల్యాణ్

కాకినాడ, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మరోసారి జగన్ అధికారంలోకి వస్తే ప్రజల సొంత ఇళ్లను కూడా తాకట్టు పెట్టేస్తారని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ హెచ్చరించారు. ప్రమాదకరమైన పాలసీలను తెస్తున్న జగన్ ప్రభుత్వం మళ్లీ వస్తే ప్రజలను రోడ్డుపైకి లాగేస్తారన్నారు. 2019 ఎన్నికలకు ముందు మద్యనిషేధం చేస్తానన్న జగన్.. అధికారంలోకి వచ్చాక సారాయి వ్యాపారిలా మారారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు అన్యాయం చేసిన వైసీపీకి అసలు ఓటు అడిగే హక్కేలేదని మండిపడ్డారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం ఇంద్రపాలెంలో శనివారం 'వారాహి విజయభేరి' సభలో పవన్ ప్రసంగించారు. గంజాయిని ప్రోత్సహిస్తున్న వైసీపీ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కన్నబాబుతో నరకం స్పెల్లింగ్ రాయిస్తానని, వీరిద్దరి అంతు తేల్చడానికే పిఠాపురం నుంచి పోటీచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..


కాకినాడ రూరల్ ఇంద్రపాలెం రోడ్‌షోలో మాట్లాడుతున్న పవన్

అంతా బొక్కేశారు

మద్యం విక్రయాల ద్వారా ఈ ఐదేళ్లలో జగన్ రూ.41వేల కోట్లు దోచుకున్నారు. జగన్ బినామీలకు చెందిన 16 కంపెనీలను అడ్డం పెట్టుకుని 74శాతం మద్యాన్ని విక్రయించారు. ప్రధానంగా ఆదాన్ డిస్టిలరీ, ఎంపీ మిథున్‌రెడ్డికి చెందిన స్పై ఆగ్రో డిస్టిలరీ ద్వారా అమ్మకాలు సాగించారు. రేషన్ బియ్యం విక్రయాల్లో రూ.20 వేల కోట్లు కుంభకోణం చేశారు. వలంటీర్లను సన్మానించడానికి రూ.705 కోట్లు, ప్రభుత్వ కార్యాలయాలకు రంగులు వేయడానికి రూ.1300 కోట్లు, ఆ రంగులు మార్చడానికి రూ.వెయ్యి కోట్లు, రేషన్ బియ్యం వాహనాల కొనుగోలు పేరుతో 830 కోట్లు, చెత్తవాహనాల తరలింపు వాహనాలకు రూ.1500 కోట్లు, బైజూస్ కంటెంట్ ట్యాబ్‌ల కొనుగోలు పేరుతో రూ.212కోట్లు మెక్కేశారు. అధికారం అండతో జగన్ ప్రమాదకరమైన చట్టాలు చేశారు. ల్యాండ్ టైటిల్ చట్టం పేరుతో అందరినీ భయపెడుతున్నారు. రీసర్వే పేరుతోను భూముల వివరాలను కంప్యూటరీకరించి ఇష్టం వచ్చినట్లు ఆడుకుంటున్నారు. 90 రోజుల తర్వాత ఎవరూ అభ్యంతరాలు వ్యక్తం చేయకపోతే ఆ భూములు ఎవరైనా దోచేసుకునేలా చట్టం తెచ్చారు. ఇలా అయితే భవిష్యత్తులో ప్రజల సొంత ఇళ్లు కూడా వైసీపీ తాకట్టు పెట్టేస్తుంది. ప్రజలను రోడ్లపైకి లాగేస్తుంది. ఎంపీ మిథున్‌రెడ్డి దుర్మార్గుడు. రాష్ట్రంలో ఇంకెవరూ బతకకూడదని భావిస్తున్నారు.

కాకినాడ గంజాయి అడ్డా

కాకినాడ సిటీ, రూరల్ నియోజకవర్గాల్లో గంజాయి ఎక్కువైపోయింది. యువత గంజాయికి అలవాటు పడితే ఆరోగ్యాలు పాడైపోతాయి. ఇదేసమయంలో వైసీపీ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కన్నబాబుకు డబ్బులు పెరిగాయి. నేను ఒక్క కులానికి చెందిన నాయకుడిని కాదు. కాపులకు రిజర్వేషన్లను ఇవ్వనని చెప్పిన జగన్ వారికి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కూడా ఇవ్వలేదు. సభలో నాకు అనేకమంది హారతులు ఇస్తున్నారు. ఈ హారతులు జగన్ గద్దె దిగే వరకు కొనసాగాలి. నేను ప్రభాస్, రాంచరణ్, జూనియర్ ఎన్టీఆర్ అంత పెద్దనటుడిని కాకపోవచ్చు. కానీ, ఇంత డబ్బు సంపాదించి రోడ్లపై ఎందుకు తిరుగుతున్నానో ఆలోచించండి. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కన్నబాబు ఒకప్పుడు డొక్కు స్కూటర్‌పై తిరిగేవాడు. ఈ రోజు వెయ్యి కోట్లు సంపాదించాడు. చిరంజీవి భిక్షతో ఎదిగిన కన్నబాబు.. ఆయన్ను జగన్ ఇంటికి పిలిచి అవమానిస్తే స్పందించకుండా జగన్ వెనక నిలబడ్డాడు. సిగ్గుందా కన్నబాబు.. ఏం బతుకు నీది. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డికి పొగరు. గతంలో నన్ను, చంద్రబాబును బూతులతో తిట్టారు. నేనింకా అది మర్చిపోలేదు. వీరిద్దరినీ గద్దె దించే సమయం వచ్చింది.'

> దశాబ్దకాలంగా ప్రజల కోసం నలిగిపోతున్నా. ఈసారి అన్ని కులాలు ఆలోచించాలి. రిజర్వేషన్లు ఇవ్వను అన్న జగన్‌ను గద్దెనెక్కించారు. ఇప్పుడు కూడా మార్పు రాకపోతే ఇంకెప్పుడూ రాదు. ఈ ఎన్నికల్లో జగన్ ఒక్కడే. మేం ముగ్గురం. వైసీపీని మెడపట్టి కిందకు లాగుదాం.
>
> కూటమి ప్రభుత్వం రాగానే గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలతో నరకం స్పెల్లింగ్ రాయిస్తా. మెడపట్టి కొట్టి కింద పెట్టి తొక్కేస్తా. వీరిద్దరి అక్రమాల అంతు తేల్చడానికే నేను పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నా. - పవన్ కల్యాణ్

సామర్లకోట సభలో

'మే 13న జరగబోయే ఎన్నికల్లో మహిళలంతా బయటకు వచ్చి పిడికిలి బిగిస్తే వైసీపీ నేలమట్టం కావడం ఖాయం. జనసేనది జనబలం. కూటమి ప్రభుత్వం రాగానే ఇచ్చిన ప్రతి హామీకి బాధ్యత వహిస్తా. నదుల అనుసంధానం చేసి రైతుల కన్నీరు తుడుస్తాం. ప్రతి వైసీపీ గూండాను మోకాళ్లపై నడిపిస్తా. గత ఎన్నికల్లో మోసకారి జగన్‌ను నమ్మొద్దని చెప్పాను. నా అభిమానులు సైతం జగన్‌కు ఓటేశారు. దీంతో అన్ని వర్గాలను మోసం చేశాడు. ఉద్యోగుల సీపీఎస్‌కు పరిష్కారం కనుగొంటాం. ఏ పథకం ఆపం. పది పెంచే ఇస్తాం. దశాబ్దకాలంగా నేను విజయం చూడలేదు. అందుకే చేతులెత్తి అడుగుతున్నా. కూటమిని గెలిపించండి. వైసీపీని అధఃపాతాళానికి తొక్కండి.'


ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న వరుణ్‌తేజ్

బాబాయికి ఒక్క అవకాశం ఇవ్వండి

▸ కూటమి ప్రచారంలో నటుడు వరుణ్ తేజ్

పిఠాపురం/గొల్లప్రోలు రూరల్, ఏప్రిల్ 27: "జనసేన అధినేత, మా బాబాయి పవన్‌కల్యాణ్‌కు ఒక్క అవకాశం ఇవ్వండి. మీరంతా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి. దేశం మొత్తం పిఠాపురం వైపు చూసేలా అభివృద్ధి చేస్తాం" అని సినీనటుడు, నాగబాబు కుమారుడు వరుణ్‌తేజ్ అన్నారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం తాటిపర్తి, వన్నెపూడి, కొడవలి, చెందుర్తి, దుర్గాడ గ్రామాల్లో వరుణ్‌తేజ్ శనివారం రాత్రి పవన్ కల్యాణ్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. రోడ్‌షోలో పాల్గొన్నారు. చిరంజీవితో సహా తమ కుటుంబం అంతా పవన్ వెనుకే ఉందని చెప్పారు. పిఠాపురాన్ని తమ కుటుంబం సొంత ఊరుగా చేసుకుంటుందని తెలిపారు.

పోలీసులూ.. బానిస బతుకులు వద్దు

రౌడీఇన్‌స్పెక్టర్‌లా బతకండి..!

జగన్‌ను గద్దె దింపుతాం: బాలకృష్ణ

రాపూరు (డక్కిలి), గూడూరు అర్బన్, ఏప్రిల్ 27: "పోలీసులూ... బానిస బతుకులు మానండి. రౌడీ ఇన్‌స్పెక్టర్‌లా ఉండండి. లేదంటే లక్ష్మీనరసింహలా గౌరవంగా బతకండి" అని సినీ నటుడు నందమూరి బాలకృష్ణ హితవు పలికారు. నెల్లూరు జిల్లా రాపూరులో శనివారం నిర్వహించిన స్వరాంధ్ర సాకార యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ... సీఎం జగన్ పోలీసులకు టీఏలు, డీఏలు, సెలవులు లేకుండా బానిసల్లా మార్చారని అన్నారు. రాష్ట్రంలో అంతుబట్టని వ్యాధిలా తయారైన జగన్‌ను ఇంటికి పంపేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి సిద్ధమైందని చెప్పారు. జగన్‌కు పిచ్చి బాగా ముదిరిందని, ప్రజలంతా సంఘటిత శక్తిగా మారి ఆయనను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. వెంకటగిరిలో టీడీపీ తరఫున ఉమ్మడి అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణను, తిరుపతి పార్లమెంట్‌కు బీజేపీ తరఫున ఉమ్మడి అభ్యర్థి వరప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. శనివారం రాత్రి తిరుపతి జిల్లా గూడూరులో జరిగిన ప్రచార సభలోనూ బాలకృష్ణ మాట్లాడుతూ... ఒక్క చాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ పనైపోయిందన్నారు.


గూడూరు సభలో బాలకృష్ణ అభివాదం



జగన్... దమ్ముంటే పాత, కొత్త

మేనిఫెస్టోలను కలిపి రిలీజ్ చేయి: నాదెండ్ల

తెనాలి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): కేవలం ఎన్నికల కోసం, మళ్లీ జనాన్ని మోసం చేసేందుకు జగన్‌రెడ్డి కొత్త మేనిఫెస్టోను విడుదల చేశారు. గత ఎన్నికల సమయంలో విడుదల చేసిన మేనిఫెస్టోను, ఈ ఎన్నికల మేనిఫెస్టోను పక్కపక్కన పెట్టి ఒకే పేజీతో జనం ముందుకు రాగలవా? అలా విడుదల చేసే దమ్ము నీకుందా జగన్‌రెడ్డీ?' అంటూ జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ సవాల్ విసిరారు. గుంటూరు జిల్లా తెనాలిలో శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మనోహర్ వైసీపీ మేనిఫెస్టోపై స్పందించారు. 'గత ఎన్నికలప్పుడు నవరత్నాలన్నీ ఒకే పేజీ మేనిఫెస్టోగా విడుదల చేశానని గొప్పగా చెప్పిన జగన్... ఈ సారి ఏక పత్రాన్ని కాకుండా 3 పేజీల మేనిఫెస్టోను ఎందుకు విడుదల చేశారు? నిజాయతీగా పాలించిన వ్యక్తయితే గతంలో చేసిన హామీలు, ఈ హామీలను పక్కపక్కన పెట్టి సింగిల్ పేజీ రిలీజ్ చేయాలి. జనం ఈ సారి మోసపోరు. కచ్చితంగా ఇంటికి పంపుతారు. మా కూటమి అధికారంలోకి వస్తుంది' అన్నారు.

సేవ పైనా సాధింపులు!

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు ఆయన విరుచుకుపడుతున్నారు. ఆ సంస్థల నుంచి సేవలు పొందిన వారికి అవి ఎంత పారదర్శకమైనవో, తమకు కష్టకాలంలో ఎంతగా అండగా ఉన్నాయో తెలుసు. కానీ ఇప్పటివరకు వాటి పనితీరు, ఆర్థిక మూలాల గురించి అరాతీయని సర్కారు, తీరా ఎన్నికల సమయంలో, అందులోనూ పోలింగ్‌కు కొద్దిరోజుల ముందు వాటిపై కన్నేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సర్దార్ గౌతులచ్చన్న చారిటబుల్ ట్రస్ట్ అనేది జగన్ రాజకీయాల్లోకి రాకముందు నుంచే పనిచేస్తోంది. పేదలు, బడుగువర్గాలకు సేవచేయడమే లక్ష్యంగా కార్యకలాపాలు సాగిస్తోంది. ఇప్పుడు ఆ సంస్థలోకి ప్రభుత్వ అధికారులను పంపించి తనిఖీల పేరిట వేధించడమే అసలు లక్ష్యంగా కనిపిస్తోంది.

కేన్సర్ ట్రస్ట్ పైనా పగ

బసవతారకం కేన్సర్ ట్రస్ట్ జగమెరిగిన సంస్థ. కేన్సర్‌బారిన పడిన తెలుగు ప్రజలే కాదు, దేశంలోని ఇతర ప్రాంతాల వారు కూడా ఈ ట్రస్ట్‌ను ఆశ్రయించి హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కేన్సర్ రోగుల పాలిట ఆ ట్రస్ట్ ఆశాకిరణంగా నిలిచింది. హిందూపురం టీడీపీ అభ్యర్థి బాలకృష్ణ తన తల్లిపేరిట ఏర్పాటు చేసిన సంస్థ అది. ఆ సంస్థలోనూ శూలశోధన చేయాలని సర్కారు ఆదేశాలు ఇచ్చింది. ఆ సంస్థకు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయి? అందులో పనిచేసే వారు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారా? అని ఆరాతీసి చర్యలు తీసుకోవాలని జగన్... అధికారులను ఆదేశించారు. రోగుల సేవలో తరించే ఉద్యోగులు ప్రచారంలో పాల్గొంటారని, బాలకృష్ణ కోసం పనిచేస్తారన్నది జగన్ నమ్మకం అయి ఉండొచ్చు. ఇప్పటివరకు ఎన్నికల్లో ఆ ట్రస్టు సేవలు బాలకృష్ణ వినియోగించుకోలేదు. ఆ అవసరమూ రాలేదు.

ధూళిపాళ్లపై కోపం.. ఆయన ట్రస్ట్‌పై...

డీవీసీ చారిటబుల్ ట్రస్ట్ సేవలు ఎంతగా ఉపయోగపడుతున్నాయో ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లా ప్రజలకు బాగా తెలుసు. టీడీపీ నేత ధూళిపాళ్ల నరేంద్ర తన తండ్రి ధూళిపాళ్ల వీరయ్య చౌదరి స్మారకార్థం పాడిరైతుల సంక్షేమం, విద్య, ఆరోగ్యం కోసం ఈ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు. ట్రస్టు నుంచి సేవలు పొందుతున్న ఏ ఒక్కరిని కదిలించినా ఇదే చెబుతారు. జగన్‌కు మాత్రం ఆ ట్రస్టులో సేవకన్నా ధూళిపాళ్ల నరేంద్ర రాజకీయ ఎదుగుదలే ఎక్కువగా కనిపిస్తున్నట్లుగా ఉంది. అందుకే అక్కడా శూలశోధన చేయాలని అధికారులను పురమాయించారు.

ఎన్టీఆర్ ట్రస్ట్ పైనా గురి

ఎన్టీఆర్ ట్రస్ట్ అనేది టీడీపీ కార్యకర్తలతోపాటు, బడుగు, బలహీనవర్గాలు, అపన్నులకు విద్యవైద్యం అందించే సంస్థ. వైసీపీ దాడుల్లో మరణించిన టీడీపీ కార్యకర్తల పిల్లలకు అక్కడ ఉచితంగా రెసిడెన్షియల్ విద్యనందిస్తున్నారు. విపత్తులు, ప్రమాదాల సమయంలో ట్రస్టు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మీడియా పబ్లిసిటీ కోసం ఫొటోలకు ఫోజులిచ్చి హడావుడి చేసే సంస్థ కాదది. విపత్తు సంభవించినచోట్ల ప్రభుత్వ సంస్థలకన్నా ముందే నిలిచి ప్రజలకు ఆపన్నహస్తం అందిస్తోంది. అలాంటి సంస్థ చంద్రబాబు విజయం కోసం పనిచేస్తోందేమోనని జగన్ ఆందోళన చెందుతున్నట్లుగా కనిపిస్తోంది. కానీ ఎలాంటి ట్రస్ట్‌లు, సేవా సంస్థల అండ లేకుండానే చంద్రబాబు ప్రచారం నిర్వహించుకుంటున్నారు. బాబు వెనక టీడీపీ కార్యకర్తలు పనిచేస్తున్నారు. ఆయన పిలుపు ఇస్తే రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాల నేతలు, కార్యకర్తలు సైతం కుప్పంలో వాలిపోయి ఆయన గెలుపు కోసం కృషిచేస్తారు. నేతలు, వారి కుటుంబాలకు చెందిన ట్రస్టులపై శూలశోధన చేయడం ద్వారా వారిని ఆత్మరక్షణలో పడేయాలన్నది సర్కారు వ్యూహంలా ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

'ట్రస్ట్ అంటే నమ్మకం'

"ట్రస్ట్ అంటే ఒక నమ్మకం. ప్రజలకు నీతిగా సేవచేయాలన్న సంకల్పంతోనే సేవా సంస్థలను ఏర్పాటు చేసుకొన్నారు. వాటి పేరిట అక్రమాలు, అరాచకాలు చేసి ఉంటే జగన్ ఈపాటికే వాటిని బయటపెట్టి నానా రభస చేసేవారు. ఆ ట్రస్ట్‌ల పేరిట నేతలకు అక్రమంగా డబ్బు వస్తుందని అనుమానం ఉంటే ఈ పాటికే ఈడీనీ, ఇతర కేంద్ర సంస్థలను దింపి విచారణల పేరిట హడావుడి చేసేవారు. తమ ట్రస్ట్‌ల ద్వారా పేదలకు మంచి చేశారు, అది వారికి ఎక్కడ ఎన్నికల్లో మైలేజ్‌గా మారుతోందన్న ఆందోళన జగన్‌లో ఉంది. అందుకే అది మెటీరియలైజ్ కాకుండా ఉండేందుకు , తనిఖీలు, విచారణల పేరిట ఆ సేవా సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీసి, నేతలను ఆత్మ రక్షణలో పడేయాలన్నదే జగన్ వ్యూహంలా ఉంది" అని ఓ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అభిప్రాయపడ్డారు.


ట్రస్ట్‌పేరు	ఎవరిది
సర్దార్ గౌతు లచ్చన్న చారిటబుల్ ట్రస్ట్	పలాస టీడీపీ అభ్యర్థి గౌతు శిరీష
మహాలక్ష్మీ యూత్‌క్లబ్	ఎచ్చెర్ల బీజేపీ అభ్యర్థి ఈశ్వరరావు
మానస ట్రస్ట్	విజయనగరం టీడీపీ అభ్యర్థి అదితి
గంటానారాయణమ్మ ట్రస్ట్	భీమిలీ టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు
కామన్‌మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ చారిటీ	పిఠాపురం జన సేన అభ్యర్థి పవన్‌కల్యాణ్
శివశక్తిపీఠం	రాజానగరం జనసేన అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ
ఆదిరెడ్డి భవాని చారిటబుల్ ట్రస్ట్	రాజమండ్రి అర్బన్ టీడీపీ అభ్యర్థి ఆదిరెడ్డి వాసు
గోరంట్ల శాంతారామ్ మెమోరియల్ ట్రస్ట్	రాజమండ్రి రూరల్ టీడీపీ అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్యచౌదరి
స్రవంతి చారిటబుల్ ట్రస్ట్	నిడదవోలు జనసేన అభ్యర్థి కందుల దుర్గేశ్
పితాని వెంకన్న ట్రస్ట్	ఆచంట టీడీపీ అభ్యర్థి పితాని సత్యనారాయణ
నిమ్మల ధర్మారావు ఫౌండేషన్	పాలకొల్లు టీడీపీ అభ్యర్థి నిమ్మల రామానాయుడు
శివ స్వచ్ఛంద సేవాసంస్థ	ఉండి ఇండిపెండెంట్ అభ్యర్థి శివరామరాజు
బొలిశెట్టి హెల్పింగ్ హ్యాండ్	తాడేపల్లి గూడెం జనసేన అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్
శ్రీ లక్ష్మీనారాయణ ఫౌండేషన్	ఉంగుటూరు జనసేనఅభ్యర్థి ధర్మరాజు
మిషన్ హోప్ ట్రస్ట్	చింతలపూడి టీడీపీ అభ్యర్థి రోషన్ కుమార్
కొల్లు ఫౌండేషన్	మచిలీపట్నం టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర
సుజనా ఫౌండేషన్	విజయవాడ వెస్ట్ బీజెపి అభ్యర్థి సుజనాచౌదరి
గద్దె ఫౌండేషన్	విజయవాడ ఈస్ట్ టీడీపీ అభ్యర్థి గద్దె రామ్మోహన్
డీవీసీ చారిటబుల్ ట్రస్ట్	పొన్నూరు టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర
వేగేశ్న ఫౌండషన్	బాపట్ల టీడీపీ అభ్యర్థి నరేంద్రవర్మ
కన్నా రంగయ్య ట్రస్ట్	సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ
దామచర్ల జనార్ధన్‌రావు ట్రస్ట్	ఒంగోలు టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్
శివశక్తిలీల ఫౌండేషన్	వినుకొండ టీడీపీ అభ్యర్థి జీవీ ఆంజనేయులు
కావ్య చారిటబుల్ ట్రస్ట్	కావలి టీడీపీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి
వీపీఆర్ ఫౌండేషన్	నెల్లూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి
నారాయణ ట్రస్ట్	నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి నారాయణ
కాకర్ల చారిటబుల్ ట్రస్ట్	ఉదయగిరి టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్
పార్థా చారిటబుల్ సొసైటీ	ఆదోని బీజెపీ అభ్యర్థి పార్థసారధి
అరుణ భారతి	బనగానపల్లి టీడీపీ అభ్యర్థి బీసీ జనార్ధన్‌రెడ్డి
స్పర్శ ట్రస్ట్	తాడిపత్రి టీడీపీ అభ్యర్థి జేసీ అస్మిత్‌రెడ్డి
బండారు నారాయణస్వామి ట్రస్ట్	శింగనమల టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ
పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్	రాప్తాడు టీడీపీ అభ్యర్థి పరిటాల సునీత
నందమూరి బసవతారకం కౌన్సర్ ఫౌండేషన్	హిందూపురం టీడీపీ అభ్యర్థి బాలకృష్ణ
ఎస్ఆర్ఆర్ ట్రస్ట్	పెనుకొండ టీడీపీ అభ్యర్థి సవిత
పల్లె ఉమా ఫౌండేషన్	పుట్టపర్తి టీడీపీ అభ్యర్థి సింధూరారెడ్డి
కందికుంట నారాయణమ్మ ట్రస్ట్	కదిరి టీడీపీ అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్
దేవగుడి శంకర్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్	జమ్మలమడుగు బీజెపీ అభ్యర్థి ఆదినారాయణరెడ్డి
మండిపల్లి నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్	రాయచోటి టీడీపీ అభ్యర్థి రామ్‌ప్రసాద్‌రెడ్డి
జీజేఎమ్ ట్రస్ట్	చిత్తూరు టీడీపీ అభ్యర్థి గురజాల జగన్మోహన్
జేఎంసీ ట్రస్ట్	తిరుపతి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు
ఎన్టీఆర్ ట్రస్ట్	కుప్పం టీడీపీ అభ్యర్థి చంద్రబాబు
వెనిగండ్ల ఫౌండేషన్	గుడివాడ టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము
మామిడి అప్పారావు చారిటబుల్ ట్రస్ట్	పాతపట్నం టీడీపీ అభ్యర్థి మామిడి గోవిందరావు





రాష్ట్రం కోసమే మళ్లీ ఎన్డీయేలోకి!

ప్రజల భవిష్యత్ కాపాడేందుకే: చంద్రబాబు



- జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ తిరోగమన దిశలో పయనిస్తోంది. అభివృద్ధిని, భవిష్యత్‌ను నాశనం చేశాడు. దాన్ని కాపాడుకునే బాధ్యత నాపై ఉంది. 2024 ఎన్నికల్లో టీడీపీ గెలుపు రాష్ట్రానికి అవసరం.
- ఎన్డీయేనే అధికారంలోకి వస్తుంది. దానికే నా మద్దతు. ఇండియా కూటమి రాదు.

\- చంద్రబాబు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల కోసమే తిరిగి ఎన్డీయేలో చేరామని టీడీపీ అధినేత చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాష్ట్ర ప్రజలను, వారి భవిష్యత్‌ను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక హోదా అంశంపైనే గతంలో బీజేపీతో విభేదించానని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్‌సభ ఎన్నికల్లోనూ టీడీపీ కూటమి గెలవడం గ్యారెంటీ అని ధీమా వ్యక్తం చేశారు. 'ఇండియా టుడే'కు చెందిన ప్రఖ్యాత జర్నలిస్టు రాజ్‌దీప్ సర్దేశాయ్‌కు ఆయన శనివారం ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ప్రత్యేక హోదాపై మాత్రమే బీజేపీతో విభేదాలు వచ్చాయని.. అంతకు విఎంచి తమ మధ్య ఎలాంటి సమస్యలూ లేవని చెప్పారు. ఆర్థిక సంస్కరణలు, అభివృద్ధి, సంపద సృష్టి, భారతీయులకు ప్రోత్సాహం తదితర అంశాల్లో ప్రధాని మోదీ, తాను ఒకవైపే ఉన్నామని తెలిపారు. రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను కాపాడుకునేందుకే తిరిగి చేరువయ్యామన్నారు. మోదీ సారథ్యంలో భారత్ ప్రగతిపథంలో పయనిస్తోందని కితాబిచ్చారు. 'సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆంధ్ర భవిష్యత్‌ను, అభివృద్ధిని నాశనం చేశాడు. దానిని పరిరక్షించాల్సిన బాధ్యత నాది. రాష్ట్రం అప్పుల వలలో చిక్కుకుంది. ఏ ప్రభుత్వమూ ఇన్ని అప్పులు తీసుకురాలేదు. ఈ సీఎం ప్రభుత్వ ఆస్తులన్నీ అమ్మేశాడు. తెలంగాణ సహా మిగతా ప్రపంచంలోని ఆంధ్రులు అభివృద్ధి చెందుతుంటే.. ఏపీలో మాత్రం కనిపించడం లేదు' అని దుయ్యబట్టారు.

మా లక్ష్యం జగన్ కాదు.. 'జగన్, మీరు ఒకరిపై మరొకరు వ్యక్తిగత పగ సాధిస్తున్నారా.. అధికారంలోకి వచ్చాక జగన్ పాలనలో జరిగిన అవినీతిపై విచారణ జరిపి ఆయన్ను జైలుకు పంపిస్తారా..' అని రాజ్‌దీప్ ప్రశ్నించారు. చంద్రబాబు సమాధానమిస్తూ.. 'టీడీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర పరిస్థితులను చక్కదిద్దడమే ప్రథమ కర్తవ్యం. అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తా. మా లక్ష్యం జగన్ కాదు. ఆంధ్ర ప్రజలు గెలవాలి.. రాష్ట్రాన్ని తిరిగి సగర్వంగా నిలబెట్టడమే నా ఆశయం. నాతో పాటు సాధారణ ప్రజలపైనా జగన్ అన్యాయంగా కేసులు పెట్టి జైలులో వేశారు. ఆయన పాలనను ప్రశ్నించిన ప్రతి ఒక్కరినీ ఇబ్బందులకు గురిచేశారు. రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. జగన్ పాలనంతా అవినీతిమయం' అని తెలిపారు. ప్రత్యేక హోదాపై మోదీకి, బీజేపీకి వ్యతిరేకంగా తీవ్ర వ్యాఖ్యలు చేసి, ఇప్పుడు అదే పార్టీతో కలిసి పోటీ చేయడాన్ని ప్రజలు అవకాశవాద రాజకీయాలని భావిస్తారు కదా అని ప్రశ్నకు బదులిస్తూ.. తమ హయాంలో ప్రత్యేక హోదా తప్ప అన్నీ నెరవేర్చామని చంద్రబాబు చెప్పారు. జగన్‌ను ఓడించడానికే ఎన్డీయేతో జట్టుకట్టారా అని అడుగగా.. ఆయన అంత పెద్ద నాయకుడేమీ కాదని తెలిపారు. ప్రత్యేక హోదా తెస్తానని చెప్పి, తీసుకురాకపోగా రాష్ట్రాన్ని అభివృద్ధిలో అధోగతి పాల్జేశాడని దుయ్యబట్టారు. రాష్ట్రం నెత్తిన రూ.14 లక్షల కోట్ల భారం వేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌ను రాక్షస పాలన నుంచి కాపాడేందుకే బీజేపీ, జనసేనతో కూటమిగా ఏర్పడినట్లు తెలిపారు. అభివృద్ధి ప్రాతిపదికనే గతంలో కాంగ్రెస్‌తో కలిసి పనిచేశామని, రాహుల్ గాంధీకి ఎప్పుడూ మద్దతు తెలుపలేదన్నారు. తనకు మోదీతో వ్యక్తిగత వైరం లేదన్నారు. తన పాలనలో ముస్లింలు సురక్షితంగా ఉన్నారని.. ఎప్పుడూ ఎటువంటి గొడవలూ తలెత్తలేదని గుర్తుచేశారు. 'కేంద్రంలో ఎన్డీయేతో అధికారం పంచుకుంటారా.. బీజేపీకి సీట్లు తక్కువస్తే మద్దతిస్తారా' అని అడుగగా.. రాష్ట్ర అభివృద్ధే తన ఎజెండా అని చంద్రబాబు అన్నారు. కాలానుగుణంగా యువతకు తగిన నైపుణ్యాలను అందిస్తే ఆర్థికంగా అభివృద్ధి చెందుతామని.. జగన్ మాత్రం అప్పులు చేసి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఆక్షేపించారు. రాష్ట్ర విభజనపై స్పందిస్తూ.. కొన్ని వేళల్లో సెంటిమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. హైదరాబాద్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని.. అయినప్పటికీ టీడీపీకి ఓట్లు పడలేదని తెలిపారు. లోకేశ్ రాజకీయంగా సక్సెస్ అవుతారా అని అడుగగా.. ప్రజాస్వామ్యంలో సక్సెస్‌కు ప్రణాళికలు ఏవీ ఉండవని చెప్పారు.

మోదీ నాయకత్వం భేష్.. ప్రధాని మోదీ సారథ్యంలో దేశీయంగా, అంతర్జాతీయంగా భారత్ ముందుకు దూసుకెళ్తోందని చంద్రబాబు అన్నారు. 'దేశంలో స్వాభావిక శక్తి ఉంది. ఇండియాకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులకు మోదీ సముచిత నాయకత్వాన్ని ఇవ్వగలిగారు. ప్రపంచమంతటా నాయకత్వ సంక్షోభం ఉంటే.. మోదీ సుదృఢ నాయకత్వాన్ని ఇస్తున్నారు' అని కితాబిచ్చారు. 2047లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యే నాటికి దేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతుందని వ్యాఖ్యానించారు.

పెన్షన్ ఫైట్!

ఇంటి వద్దే అవ్వాతాతలకు పింఛను

- కుదరదు.. సిబ్బంది లేరంటే ఊరుకోబోం
- సీఎస్ వద్ద ఎన్డీయే నేతల మెరుపు నిరసన
- సీఎంవో ఉండే మొదటి బ్లాక్‌లో ఆందోళన
- మెట్లపై బైఠాయించిన కూటమి నేతలు
- పేదల ప్రాణాలతో చెలగాటం ఆపాలని నినాదాలు
- ఒక్కప్రాణం పోయినా జవహర్‌దే బాధ్యత
- తీవ్ర స్వరంతో హెచ్చరించిన విపక్షాలు



గవర్నర్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు

అమరావతి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): సామాజిక పింఛన్ల పంపిణీ విషయంలో సర్కారు నిర్లక్ష్య వైఖరిపై విపక్ష ఎన్డీయే కూటమి నేతలు ప్రత్యక్ష ఆందోళనకు దిగారు. మేఒకటో తేదీన ఇంటి వద్దే పెన్షన్లు ఇచ్చే ఏర్పాటుచేయాలంటూ సీఎస్ జవహర్‌రెడ్డి చాంబరు బయట మెరుపు ధర్నా చేశారు. ఏప్రిల్ నెలలో పింఛన్ల పంపిణీని అస్తవ్యస్తంగా తయారుచేసి.. 30మంది వృద్ధుల మరణానికి ప్రభుత్వం కారణమైంది. ఈసారి అలా జరిగితే ఊరుకొనేది లేదంటూ ఎన్డీయే కూటమి నేతలు శనివారం అనూహ్యరీతిలో సీఎం, సీఎస్ కార్యాలయాలు ఉండే మొదటి బ్లాకు వద్దకు ఎద్దఎత్తున చేరుకుని అక్కడే బైఠాయించారు. అంతకుముందు.. సీఎస్‌ను ఆయన చాంబరులో కలిసి మాట్లాడారు. ఈసీ ఆదేశాల ప్రకారం నడుచుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ, సచివాలయ ఉద్యోగులతోపాటు ఉపాధ్యాయులు, అంగన్వాడీలు, మహిళా శిశు సంక్షేమశాఖ ఉద్యోగులు, ఇతర ఉద్యోగులను పింఛన్ పంపిణీకి వినియోగించాలని సూచించారు. సీఎస్ నుంచి స్పష్టమైన హామీ రాకపోవడంతో మెరుపు ధర్నాకు దిగారు. అనంతరం కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమా మహేశ్వరరావు, శివశంకర్, సూర్యనారాయణరాజు, లంకా దినకర్ మీడియాతో మాట్లాడారు.

సీఎస్ స్పందన సరిగాలేదు: వర్ల రామయ్య, ఉమా

"రాష్ట్రంలో ఎన్నికల కోడ్ వచ్చినా రాక్షస పాలనే కొనసాగుతోంది. గత నెల మీ పొరపాటు, దురుద్దేశం వల్ల దుర్మార్గపు ఆలోచనల వల్ల 33 మంది వృద్ధులు ప్రాణాలు కోల్పోయారని సీఎస్‌ను కలిసి స్పష్టం చేశాం. సీఎస్ స్పందన సరిగా లేకపోవడంతో ఆయన ఆఫీస్ వద్ద ధర్నా చేశాం" అని వర్లరామయ్య తెలిపారు. మార్చి చివరి వారంలో వైసీపీ నాయకులు, మంత్రులకు, ఎమ్మెల్యేల తాలూకా కాంట్రాక్టర్ల బిల్లులు 13 వేల కోట్లు చెల్లించారని, దానివల్ల ఏప్రిల్ 1న పింఛన్లు ఇవ్వడానికి సర్కారు దగ్గర డబ్బులు లేవని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. "ఈ విషయాలను సీఎస్ దృష్టికి తీసుకెళ్లాం. కానీ, ఆలోచిస్తాం....చూస్తాం... అని ఊరుకున్నారు. పెన్షన్ పంపిణీలో దురదుష్టకర సంఘటన జరిగితే... అవినీతి కేసుల్లో సీఎం సహ నిందితుడిగా ఉన్న సెర్ప్ సీఈవో మురళీధర్‌రెడ్డే బాధ్యత వహించాల్సి ఉంటుంది" అని హెచ్చరించారు.

టీచర్లతో పంపిణీ చేయించవచ్చుగా? : శివశంకర్

"పెన్షన్ల పంపిణీ బాధ్యతను సీఎం, సీఎస్ విస్మరించడం విచారకరం. మా దగ్గర సిబ్బంది లేరని సీఎస్ ఎలా చెబుతారు? ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇప్పుడు వేసవి సెలవులేకదా? వారి సేవలను వినియోగించుకోవచ్చు కదా?" అని జనసేన నేత శివశంకర్ పేర్కొన్నారు.

ఒక్క పింఛనుదారు చనిపోయినా సీఎస్‌దే బాధ్యత? : సూర్యనారాయణరాజు, దినకర్

సామాజిక పింఛన్ల పంపిణీకి సిబ్బంది లేరనే సాకుతో ఓట్ల కోసం ప్రభుత్వం శవ రాజకీయాలు చేస్తోందని బీజేపీ ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణరాజు ఆవేదన వ్యక్తం చేశారు. "అనేక రంగాల్లో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. సచివాలయ సిబ్బంది లక్ష 35 వేల మంది, 35 వేల మంది రెవెన్యూ, 1.85 లక్షలమంది ఉపాధ్యాయులు, లక్షమంది అంగన్వాడీలు... ఇలా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. 20 మందికి ఒకరి చొప్పున కేటాయిస్తే పెన్షన్ పంపిణీని ఇంటి వద్దనే నిర్వహించవచ్చు. కానీ, ఇందుకు సర్కారు సిద్ధపడడం లేదు" అని ఆయన వివరించారు. ఒక్క పింఛనుదారు చనిపోయినా దానికి బాధ్యత జవహర్‌రెడ్డిదే అవుతుందని సూర్యనారాయణరాజు స్పష్టం చేశారు. పింఛనుదారుల మరణాలను ప్రభుత్వ హత్యలుగానే పరిగణించాలని లంకా దినకర్ డిమాండ్ చేశారు. "సీఎస్ వ్యవహారశైలి చూస్తుంటే గత నెలలో జరిగినదాన్నే పునరావృతం చేసే ఆలోచనలో ఉన్నట్టు కనిపించిందన్నారు. కాగా, ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పిల్లి మాణిక్యాలరావు, మన్నవ సుబ్బారావు, బుచ్చిరాంప్రసాద్ వంశీ, జనసేన శ్రీనివాసరావు తదితరలు పాల్గొన్నారు.

పెన్షనర్లకు ఇబ్బంది కలగకూడదు: ఈసీ

అమరావతి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సామాజిక పెన్షన్ల పంపిణీని, ఇతర నగదు బదిలీ పథకాలను వలంటీర్లతో కాకుండా ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పంపిణీ చేయించాలని కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) మరోసారి ప్రభుత్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిని ఆదేశించింది. పింఛనుదారులకు ఇబ్బంది లేకుండా చేయాలని స్పష్టం చేసింది. ఈ అంశంపై మార్చి 30నే తాము లేఖ రాసిన విషయం గుర్తు చేసింది. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో వలంటీర్లు పాల్గొనకుండా కట్టడి చేయాలని తేల్చిచెప్పింది. పెన్షన్ల పంపిణీ, ఇతర నగదు బదిలీ పథకాల అమలు ఏర్పాట్లు సరిగా లేవని పలు ఫిర్యాదులొచ్చాయని తెలిపింది. ఈ నేపథ్యంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేస్తూ తగు చర్యలు తీసుకోవాలని సీఎస్‌కు శుక్రవారం ఇచ్చిన ఆదేశాల్లో స్పష్టం చేసింది.

ఎన్నికలకు ముందే జగన్ అస్త్రసన్యాసం!: లోకేశ్



మంగళగిరి, ఏప్రిల్ 27: వైసీపీ అధినేత జగన్ ప్రకటించిన మేనిఫెస్టోను చూస్తుంటే.. అది మేనిఫెస్టో కన్నా, ఆయన రాజీనామా లేఖలా అనిపిస్తోందని టీడీపీ నేత నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. గుంటూరు జిల్లా మంగళగిరి నియోజకవర్గంలోని పెదవడ్లపూడి గ్రామంలో శనివారం నిర్వహించిన రచ్చబండలో ఆయన ప్రసంగించారు. తమ నాయకుడు చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే సామాజిక పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామని ముందే ప్రకటించారన్నారు. ఇప్పుడేమో జగనొచ్చి వచ్చే ఐదేళ్లలో రూ.500 పెంచగలనంటూ వైసీపీ మేనిఫెస్టోలో ప్రకటించిన తీరు చూస్తుంటే ఆయన దివాలాకోరుతనం తెలిసిపోతోందని ఎద్దేవా చేశారు. గతంలో రూ.200 పెన్షన్‌ను రూ.2000కు పెంచింది చంద్రబాబేనన్న సంగతి మరువరాదన్నారు.

పింఛన్ల పంపిణీలో ఎంత మంది చనిపోయారు?

- కూటమి నేతల వద్ద గవర్నర్ ఆరా
- సీఎం చేతిలో సీఎస్ కీలుబొమ్మలా మారారు
- జగన్ రాజకీయ ప్రయోజనాల కోసం కుట్ర
- దాన్ని అడ్డుకోండి.. ఇళ్ల వద్దే పింఛను పంపిణీకి ఆదేశించండి
- గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు విన్నవించిన కూటమి నేతలు

అమరావతి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): ఈ నెల మొదటి వారంలో పింఛన్ల పంపిణీ సమయంలో ఎంత మంది వృద్ధులు చనిపోయారంటూ గవర్నర్ ఆరా తీశారు. గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నేతలు శనివారం రాజ్‌భవన్‌లో కలిశారు. మే ఒకటో తేదీన పింఛన్లను లబ్దిదారుల ఇళ్ల వద్ద పంపిణీ చేయాలని వారు ఆయనను కోరారు. ఏప్రిల్‌లో గ్రామ, వార్డు సచివాలయాల వద్ద పింఛన్లను పంపిణీ చేయడం వల్ల ఎండ వేడిమికి తట్టుకోలేక అనేక మంది చనిపోయారని కూటమి నేతలు చెప్పారు. ఎంత మంది చనిపోయారని గవర్నర్ వారిని ప్రశ్నించారు. 31 మంది చనిపోయారని పార్టీల నేతలు చెప్పారు. అంతకు ముందు వలంటీర్ల ద్వారా ఇళ్లకు వెళ్లి పంపిణీ చేసేవారని వివరించారు. 'వలంటీర్లను తీసివేయాలని మీరే కోరారని నేను పత్రికల్లో చదివానే! అప్పుడు ఈ పరిణామాలను ఊహించలేదా?' అని గవర్నర్ ప్రశ్నించారు. 'మేం వలంటీర్ వ్యవస్థకు వ్యతిరేకం కాదు. కొంత మంది వలంటీర్లు వైసీపీకి అనుకూలంగా పనిచేయడాన్నే మేం వ్యతిరేకించాం. ఆ వ్యవస్థను సంస్కరించి వారిని రాజకీయాలకు అతీతంగా పనిచేయించాలని మేం అనుకొన్నాం. వారి వేతనాలు కూడా ఇప్పుడు ఉన్న రూ.5,000 నుంచి రూ.10 వేలకు పెంచుతామని మేం ప్రకటించాం' అని వర్ల చెప్పారు. మీరు చెప్పిన విషయాలు సబబుగానే ఉన్నాయంటూ గవర్నర్ వ్యాఖ్యానించారు. ఈ నెలలో జరిగిన పరిణామాలు పునరావృతం కాకుండా ఉండాలంటే పింఛన్లు ఇళ్ల వద్దే పంపిణీ జరగాలని, ఆ దిశగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని గవర్నర్ ఆదేశించాలని కూటమి నేతలు విజ్ఞప్తి చేశారు. 'సీఎస్ జవహర్‌రెడ్డి, సీఎం జగన్ చేతిలో కీలుబొమ్మ మాదిరిగా మారారు. ఆయన రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారు. అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు, ప్రభుత్వ టీచర్లు, సచివాలయాల సిబ్బంది వంటి వారిని కలిపితే నాలుగు లక్షల మంది ఉన్నారు. 60 లక్షల మంది పింఛనుదారుల ఇళ్ల వద్దకు వీళ్లు వెళ్లి ఇవ్వడం పెద్ద సమస్య కాదు. కావాలని సీఎస్ అడ్డుపడుతున్నారు. పింఛనుదారులను కావాలని వేసవి ఎండల్లో రోడ్ల మీద తిప్పి వేధించి దానికి ప్రతిపక్ష పార్టీలు కారణమని ప్రచారం చేయాలన్నది వారి ఉద్దేశం. జగన్ తన రాజకీయ ప్రయోజనాల కోసం ఈ దుర్మార్గ కుట్రలకు పాల్పడుతున్నారు. దీనిని మీరు అడ్డుకోవాలి' అని ఈ పార్టీల నేతలు కోరారు. ప్రభుత్వాన్ని దీనిపై నివేదిక కోరతానని గవర్నర్ హామీ ఇచ్చారు.

జగన్ కనుసన్నల్లో పనిచేస్తున్న సీఎస్

- గవర్నరుకు ఫిర్యాదుచేసిన కూటమి నేతలు

విజయవాడ, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): "సీఎస్ జవహర్‌రెడ్డి.. సీఎం జగన్ కనుసన్నల్లో పనిచేస్తున్నారు. పింఛన్ల పంపిణీలో ఆయన బాధ్యతగా స్పందించడంలేదు" అని కూటమి నేతలు ఆరోపించారు. వచ్చేనెల ఒకటో తేదీన పంపిణీ చేయాల్సిన పింఛన్లను లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి ఇచ్చేలా ప్రభుత్వానికి సూచించాలంటూ విజయవాడ రాజ్‌భవన్‌లో గవర్నరు అబ్దుల్ నజీర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం రాజ్‌భవన్ బయట టీడీపీ నేతలు వర్ల రామయ్య, దేవినేని ఉమా, బీజేపీ నేత లంకా దినకర్, జనసేన నేత శివశంకర్ మీడియాతో మాట్లాడారు. 'పింఛన్ పంపిణీపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని గవర్నరు హామీ ఇచ్చారు" అని వారు తెలిపారు.

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు

వరుడు కావలెను



★ కుల ఆస్తి పట్టింపు లేదు / కమ్మ /విడో/ 42y/5'6" / MD / జనరల్ / మెడికల్ / పిల్లలు లేరు / మంచి ఆస్తి గల అందమైన వధువుకు జాబ్ లేదా బిజినెస్ వరుడు కావలెను. వాట్సాప్ : 8367535053 AJH-002365

★ అర్జెంట్/ 21y & 23y & 25y & 26y &28y & 30y &32y & 34y &35y & 36y &38y & 39y &40y & 42y &43y & 45y &46y & 48y &50y & 52y &53y & 55y & 57y & 59y/ఉ. సుఖీభవ సుదీ "మా సేవా" (Since 1996):PH/WA:9291503949 AJH-002303

★ విడో / 55y / పెన్షన్ / సొంత ఇల్లు / పిల్లలు పిల్లలు లేరు ★ 60y / సొంత ఇల్లు / నో కిడ్స్ సంప్ర: 8523840236 AJH-14309

★ కమ్మ / 25y /5'7"/MD PEDIATRICS Final Year వధువుకి మెడిసిన్‌లో PG చేసిన /చేయుచున్న వరుడు కావలెను. నో బ్రోకర్స్. డైరెక్ట్. ఫోన్ : 9398872225 AJH-14309

★ కుల పట్టింపు లేదు / రెడ్డి / 26y /5'4"/B.Tech/ పెద్ద స్థిరాస్తి కలిగిన తండ్రి లేని ఏకైక వధువుకు మిడిల్ క్లాస్ వరుడు కావలెను. మీ ఫోటోలు వాట్సాప్‌లో సెండ్ చెయ్యండి. ఫోన్ : 9885463158 AJH-14309

★ బ్రాహ్మణ /28y /5'3"/Inter / Pvt. జాబ్ / అందమైన వధువుకు తగిన జాబ్ / బిజినెస్ / పురోహితం వరుడు కావలెను. ఫోన్ : 9701743336 AJH-14309

★ రజక /B.Tech / C. Govt. పోస్టల్/ Dept. ఆఫీసర్ / మంచి జీతం / 5'4" ఎత్తు / 27 సం.ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్ : 8897389698 AJH-14309

★ కాపు /Divorcee / 31y/5'5"/MBBS, MD గైనకాలజిస్ట్ అందమైన వధువుకు సాఫ్ట్‌వేర్ / డాక్టర్, India / Abroad తగిన వరుడు కావలెను. ఫోన్ : 9346344474 AJH-14308

★ కాపు /28y/5'5"/Fair/BDS, MBA, IIM / Asst. మేనేజర్, Hyd./ Good Salary / మంచి ఆస్తి గల వధువుకు వెల్ సెటిల్డ్ సాఫ్ట్‌వేర్ / డాక్టర్ వరుడు కావలెను. ఫోన్ : 7036964474 AJH-14308

★ కుల పట్టింపులేదు /50y/Widow /Andhra /MBBS డాక్టర్ మంచి జీతం / ఒక పాప settled in కెనడా / వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 7075948409 AJH-002200

★ కుల పట్టింపులేదు /40-60y/Widow /Andhra / పిల్లలు లేరు / Govt. Job / Good Salary / సొంత ఇల్లు / పొలాలు / అందమైన వధువులకు వరులు కావలెను. ఫోన్ : 9989350417 AJH-002200

★ రెడ్డి : 1st మ్యారేజ్, రెండవపెళ్ళి, వయస్సు 25 To 45 సంII రాలు, సొంత ఇల్లు, వ్యవసాయం, అలాగే పిల్లలు ఉన్నా పర్వాలేదు. బిజినెస్ (లేదా) జాబ్ ఉన్నవారు కావలెను. (No Cast Bar) సెల్ : 80192 71918 AJL_180491

★ కుల పట్టింపులేదు /Widow /Andhra /60y/Govt. Rtd. / Employee / Family Pensioner / 1 Girl Settled / Own House / Lands / అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 8374476725 AJH-002199

★ కుల ఆస్తి ప్రసక్తి లేదు /Widow /42y/ West Godavari / Govt. Employee / Good Salary/ Own House / Agriculture Lands పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 7286976721 AJH-002199

★ పద్మశాలి, బలిజ : (Age 25 To 36 సంII రాలు), (10 To డిగ్రీ), సొంత ఇల్లు, ఫాదర్ ఫార్మడ్‌గా ఉన్న అమ్మాయిలకు వరులు కావలెను. సెల్ : 80192 71918 AJL_180491

★ రెడ్డి /2nd మ్యారేజ్ : కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/ Age : 29, Qly : డిగ్రీ / సొంత వ్యాపారం కలిగిన అందమయిన వధువుకి వరుడు కావలెను. 1st (or) 2nd (Ph : 9515673252 AJH-002199

★ కుల ప్రసక్తి లేదు /age:30 QLY:Degree, Business కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. ఫోన్ : 9121300377 AJH-002200

★ బ్రాహ్మణ/27y/5"4"/1st మ్యారేజ్ Qua:10th Class, Own Business 2nd మ్యారేజ్ Also OK, పౌరోహితం Also OK. వరుడు కావలెను. ఫోన్ : 8978808244 AJH-002200

★ కాపునాయుడు, కమ్మనాయుడు, తెలగనాయుడు: మొదటి సంబంధం, వయస్సు (25 To 35 వయస్సు) సొంత ఇల్లు, 10 To డిగ్రీ చదివిన అమ్మాయిలకు వరులు కావలెను. సెల్ : 80192 71918 AJL_180491

★ కుల పట్టింపు లేదు / విడో / 60 Y / Rtd. Employee / ఓన్ బిజినెస్ / రెంట్స్ / ల్యాండ్స్ / మంచి ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. సంప్ర. 63037 45093 AJB-63

★ విశ్వబ్రాహ్మన్స్ (ఆచారులు) : వయస్సు 25 సంవత్సరాలు, 1st మ్యారేజ్ , సొంత ఇల్లు, ఫాదర్ కార్పెంటర్ మంచి ఆస్థి ఉన్న అమ్మాయికి వరుడు కావలెను.సెల్ : 80192 71918 AJL_180491

★ కుల పట్టింపు లేని విడో, 58 Yrs చామన ఛాయ, Govt. ఉద్యోగి సొంత ఇల్లు గల పిల్లలు లేని వధువుకి వరుడు కావలెను. సెల్ : 7989041603. AJT- 6325

వధువు కావలెను



★ యాదవ / 31y/5'8" / MTech(NIT) / గెజిటెడ్ Govt. AEE / ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ / మంచి జీతం / వరునకు వధువు కావలెను. నో బ్రోకర్స్. డైరెక్ట్ కాంటాక్ట్ - 9059354476 AJH-002365

★ ఎస్సీ మాల / 28y/6'1" / MSc-IT/ PVT JOB (HYD) స్థిరాస్తులు కలిగిన అందమైన వరునకు వధువు కావలెను. కులం, ఆస్తి పట్టింపు లేదు. ఫోన్ : 8500577779 AJH-002365

★ దేవాంగ /50y/5'7" / డైవర్సీ / Govt Bank Executive / నో డిమ్రాండ్స్ అందమైన వరుడికి వధువు కావలెను. పద్మశాలి / BC/OC/ ఒకే (నో బ్రోకర్స్) వాట్సాప్ : 6381837796 AJH-002365

★ మున్నూరుకాపు /31y/5'1" /Bhmd/ మంచి జీతం / హైదరాబాద్‌లో జాబ్ /ఇల్లు ఆస్తి కలిగిన వరునికి జాబు ఉండి కుల కట్నం ప్రసక్తి లేని వధువుకావలెను. డైరెక్ట్ : 9440122661 AJH-002303

★ 55 yrs (HIV), కాపు,సొంత ఇల్లు ఉన్నతమైన వ్యక్తి వెల్‌సెటిల్డ్ గల వరుడికి 2వ పెళ్లి, విడో అయిన వధువు కావలెను. ఫోన్ : 9032098529 AJH-14309

★ కుల పట్టింపు లేదు, 49సం 2వ మ్యారే. ప్రైవేటు జాబ్, మంచి జీతం కలిగిన వరుడికి 40 సం. పైబడిన విడో & డైవర్సీ గల వధువు కావలెను. (మధ్య తరగతి వారికి ప్రాధాన్యత. డైరెక్ట్ సంప్ర: 9492373784 AJH-14309

★ OC/ 2వ పెళ్ళి / పిల్లలు లేరు / 37 / 5'9"/M.TECH, NIT/ ఇంజనీర్ / మంచి జీతం / దోహ ఖతర్‌లో ఉన్న HYD వరుడికి Any OC/BC వధువు కావలెను. ఫోన్ : 9676812525 AJH-14309

★ CNB/ 2వ పెళ్ళి / GOVT.JOB / 38 / 5'10"/BE, IIT/C.GOVT. JOB పెద్ద మొత్తంలో జీతం / కోట్ల స్థిరాస్తి కలిగిన వరునికి సాంప్రదాయ కుటుంబపు అందమైన వధువు కావలెను. పిల్లలున్నా ఒకే. ఫోన్ : 8919263118 AJH-14308

★ యాదవ / B.TECH ఎలక్ట్రానిక్స్/ ASST. మేనేజర్ / AXIS BANK / మంచి జీతం / 5'9" ఎత్తు / 29 సం.ల వరుడికి తగిన వధువు కావలెను. ఫోన్ : 9963757612 AJH-14308

★ SC మాదిగ / B.TECH / GOVT. ASST. మేనేజర్ / SBI / Good Salary/ 5'8" ఎత్తు / 28 సం. ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. ఫోన్ : 7032058965 AJH-14308

★ కమ్మ / B.Tech, EEE/ Govt. Asst. ఇంజినీర్ / ట్రాన్స్‌కో / మంచి జీతం / 5'8" ఎత్తు / 28 సం.ల అందమైన వరునికి తగిన వధువు కావలెను. ఫోన్ : 9618579861 AJH-14308

★ కాపు / 38Y/Divorcee/5'9"/BHEL లో జాబ్ / మంచి జీతం / వెల్ సెటిల్డ్ వరుడికి Any 10th/ ఇంటర్ 1st మ్యారేజ్ వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు. ఫోన్ : 9346344474 AJH-14308

★ కుటుంబ కలహాల వల్ల ఒంటరిగా ఉంటున్న దూదేకుల 30y / 5'6"/ డిగ్రీ / ఓన్ హౌస్ / బిజినెస్ వరునికి వధువు కావలెను. కుల, కట్న ప్రసక్తి లేదు / డైవర్సీ also OK Direct : 6301238816 AJH-002199

★ Kapu / Divorcee/ Sr. Vice President /(MNC) Excellent Financial Status/ 47 Yrs/ 5'10" H, MSc Ph.D./ Good Looking/ Well Settled Family. 7013851300 AJH-97211

కళ్యాణ వేదిక

Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల swe/Govt/Doctors/MNC/Matches/Late & 2nd Matches కై సంప్ర: Ph: 9704656103 / 9533608887 (whatsapp) AJH-002303

★ రజక వివాహ వేదిక: (Estd-1994) డాక్టర్స్, ఇంజనీర్స్, Govt. jobs ABROAD / సంబంధాలకై సంప్ర: కోట్ల శ్రీనివాస్. Ph: 8106303155 / 9391265304 AJH-002303

★ అత్యధిక కాపు, మున్నూరుకాపు, బలిజ, ఆఫ్‌లైన్ / ఆన్‌లైన్ సర్వీస్ & హైప్రొఫైల్స్, ఎలీట్లస్, 2nd మ్యారేజెస్ వ్యక్తిగత శ్రద్ధతో చూడబడును. Ph: 9346344474, www.sripriyadarshinimatrimony.com AJH-14308

ధాత్రి జగద్ధాత్రి మ్యారేజి బ్యూరో
(అన్ని కులముల వారికి)

Head Office : Vijayawada, Contact : 96422 15777
B.O : HYD : 96429 57888

వధువు కావలెను

కాపు : 30, 5.9, MD GM 100Cr ★ 30, 5.6, DM Cardiology 30Cr ★ 28, 5.7, DM Nephrology CMC 40Cr ★ 96422 15777

రెడ్డి : 31, 5.11, DM Cardiology 130Cr ★ 31, 6, DM Nephrology 40Cr ★ 34, 6, MCH Neuro Surgeon 140Cr ★ 96429 57888

పద్మశాలి : 33, 5.7, IIT KGP MBA IAM CAL, 70LPA 30Cr ★ 34, 5.5, IIT, Guhanwathi 60LPA 20Cr ★ 31, 5.6, IIT Chennai 54LPA 20Cr ★ 96422 15777

పద్మనాయక వెలమ : 33, 5.7, MG GM 36LPA 25Cr ★ 30, 5.8, MCH Surgical Oncology 50LPA 30Cr ★ 31, 5.11, MCH Neuro Surgeon 10Cr ★ 96429 57888

యాదవ : 32, 5.8, MS GS 36LPA 20Cr ★ 30, 5.9, MD GM 40LPA 10Cr ★ 31, 5.9, MD GM 40LPA 20Cr ★ 96422 15777

కమ్మ : 31, 6, DM Cardiology 50Cr ★ 30, 5.9, MCH Ureagalogy 100Cr ★ 30, 6, DM Neunatology 50Cr ★ 96429 57888

కాపు : 32, 6.1, IIT KGP MS Harward 300K 30Cr ★ 31, 5.10, MS, 130K, 15Cr ★ 29, 5.7, MS 200K 5Cr ★ 96422 15777

పద్మనాయక వెలమ : 39, 5.9, B.Tech MBA 24LPA 10Cr ★ 32, 5.8, B.Tech MBA 16LPA 15Cr ★ 31, 5.11, B.Tech MBA 40LPA 10Cr ★ 96429 57888

రెడ్డి MS : 32, 5.11, MS Harward 290K 40Cr ★ 29, 5.10, MS Stamford 26K 20Cr ★ 30, 6, MS 185K 20Cr ★ 96422 15777

కొండ దొర : 29, 5.11, IIT KGP 70LPA 20Cr ★ 29, 5.8, IIT Chennai, 40LPA 10Cr ★ 30, 5.10, IIT Guhanwathi 56LPA 15Cr ★ 96429 57888

కమ్మ Divorce : 32, 5.11, IRS, 36LPA, 10Cr ★ 34, 5.8, IFS 30LPA 20Cr ★ 34, 5.10, IIT Mumbai 50LPA 15Cr ★ 96422 15777

వరుడు కావలెను

కాపు : 29, 5.3, MS OBG 150Cr ★ 29, 5.6, MD Radiology 50Cr ★ 29, 5.4, Optamalogy 20LPA 10Cr ★ 96422 15777

కాపు : 31, 5.2, MD GM 36LPA 10Cr ★ 27, 5.7, MS OBG 25Cr ★ 28, 5.2, MD Radiology 30Cr ★ 96429 57888

పద్మశాలి : 28, 5.2, DNB General Medicine 15Cr ★ 29, 5.6, MS OBG 30Cr ★ 31, 5.7, MD Pathology 10Cr ★ 96422 15777

కాపు : 29, 5.4, MD Dermotology 30Cr ★ 32, 5.7, MD GM 10Cr ★ 28, 5.6, MS OBG 15Cr ★ 29, 5.3, MS OBG 20Cr ★ 96429 57888

కె.వెలమ : 33, 5.6, MD Radiology 10Cr ★ 29, 5.3, MS GS 15Cr ★ 30, 5.4, MD Pulmonology 20Cr ★ 96422 15777

రెడ్డి : 33, 5.7, MS Stamford 28K 50Cr ★ 32, 5.7, MS Harward 200K, 30Cr ★ 31, 5.5, MS, 180K, 10Cr ★ 96429 57888

పద్మశాలి : 28, 5.6, B.Tech MBA 36LPA 25Cr ★ 25, 5.5, B.Tech, 12LPA 10Cr ★ 24, 5.7, B.Tech 10LPA 15Cr ★ 96422 15777

గౌడాస్ : 32, 5.4, B.Com, MBA, 10LPA 5Cr ★ 32, 5.6, M.Tech, 36LPA 10Cr ★ 29, 5.5, M.Arch, 30LPA, 10Cr ★ 96429 57888

గౌడాస్ : 29, 5.6, IIT KGP Own Industry Business Hyd ★ 31, 5.10, B.Tech, MBA, 100Cr ★ 96422 15777

కాపు : 27, 5.6, B.Tech, MBA, 25LPA 10Cr ★ 25, 5.3, 16LPA, 15Cr ★ 28, 5.3, B.Tech MBA 16LPA 10Cr ★ 96429 57888

కాపు : 29, 5.3, M.Tech, MBA, 40LPA 20Cr ★ 27, 5.6, M.Tech 25LPA 15Cr ★ 28, 5.5, M.Tech, 20LPA 10Cr ★ 96422 15777

కాపు Divorce : 29, 5.7, DM Nephrology CMC 30Cr ★ 32, 5.6, MD Radiology 36LPA 100Cr ★ 33, 5.3, MD GM, 36LPA, 100Cr ★ 96429 57888

★ యూనివర్సల్ మాట్రిమోని అన్ని కులముల వారికి ఇండియా మరియు అబ్రాడ్ 1st & 2nd వివాహ సంబంధముల కొరకు సంప్రదించండి. సెల్ : 888 60 18 188 AJB-182085

★ పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ : తెనాలి (గుంటూరు జిల్లా) వారి 18వ వివాహ పరిచయవేదిక కార్యక్రమము 28-04-2024, ఆదివారము ఉదయం 9 గంటల నుండి. ఫోన్ : 99639 24665 / 98498 51322 AJT - 6224

శారద వివాహ వేదిక
Mail: saradamatrimony1@gmail.com, website: www.saradaram.com
EXCLUSIVE CHOWDARY COMMUNITY
Hyderabad. Phone: 9849413031

కమ్మ ప్రత్యేకం

వధువు కావలెను

★ కమ్మ ప్రత్యేకం : 30 M.Tech 40L PA / 28 B.Tech 30L PA / 29 B.Tech 21L PA / 32 B.Tech 15L PA / 35 B.Tech 32L PA వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : USA 26 B.Tech, MS / 28 B.Tech MS / 30 B.Tech MS / 32 B.Tech MS /34 B.Tech MS / 36 B.Tech MS / 38 B.Tech MS / 40 B.Tech MS /42 B.Tech MS వరులకు వధువులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : USA Divorcee Citizen 46 B.Tech MS / 43 MDS Doctor / 40 B.Tech MS Green Card / 35 B.Tech MS / 34 B.Tech MS / 32 B.Tech MS / 29 B.Tech MS వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : USA డాక్టర్స్ Residency Doctors 30 / USA Doctor 33 / USA Doctor 32 / USA Residency Doctor 36 వరులకు వధువులు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం :USA Citizens 100 Cr. 32 B.Tech MS / 400 K B.Tech MS 33 / 200 K B.Tech MS (Double) 37 వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : Well settled Business India 200 Cr. 25 B.Tech MS / 160 Cr. 29 B.Tech MS / 50Cr B.Tech 26 / 30 Cr. B.Tech MS 30 / 20 Cr B.Tech వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 1 to 500 Cr. ఆస్తి 25 to 49 వయస్సు, ఇంజనీర్స్ / డాక్టర్స్ / CA / India / USA / ఆస్ట్రేలియా / జర్మనీ / ఐర్లాండ్ / Job, బిజినెస్ వరులకు 1, 2, లేటు Matchలకై సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : India well settled / Divorcee 46 Doctor / 42/ Doctor / 38 B.Tech Business / 35 B.Tech Job / 32 Business well settled వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 30 B.Tech IIT Madras 6.2 height 90L PA / 27 B.Tech IIT Kharakpur 40L PA వరులకు వధువు కావలెను సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : India, Doctors, 33 Ortho pg / 29 General Surgery / 29 General Medicin / 29 Pediatrics / 28 Palmanolozy / 27 General Medicin/ 28 General Surgeon వరులకు వధువు కావలెను. సంప్ర: శారద 9849413031

వరుడు కావలెను

★ కమ్మ ప్రత్యేకం : 50 Cr. BBA (CA) 23 / 70 cr BArch 29 / 30 cr BTech 28 / 20 Cr BTech 30 / 20 cr BBA 30 / 10 cr BTech 35 వధువులకు వరుడు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 30 Cr. USA citizens 30 Doctor / 40 cr Bs 27 ఇంజనీర్ / 30 B.Tech MS వధువులకు వరుడు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 24 B.Tech 30L PA / 25 B.Tech 14L PA / 31 B.Tech MS 32L PA / 29 B.Tech 15L PA / 35 B.Tech 12L PA వధువులకు వరుడు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 25 Cr. B.Tech MS 27 / 15 Cr B.Tech MS 30 / 30 Cr B.Tech MS 26 / 10 Cr B.Tech MS 28 / వధువులకు వరుడు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : USA డాక్టర్స్: 10 Cr. Nephrology Doctor Citizen / 32 Cardiolozy Doctor / 25 Cr. MBBS వధువులకు వరుడు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 1 to 500 Cr. ఆస్తి 23 to 45 వయస్సు, ఇంజనీర్స్ / డాక్టర్స్ / CA / India / USA / ఆస్ట్రేలియా / జర్మనీ / ఐర్లాండ్ / Job, బిజినెస్ వధువులకు 1, 2, లేటు Matchలకై సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : USA Divorce 15 Cr. B.Tech MS 30 / 10 Cr. B.Tech MS 32 / 35 B.Tech MS / 37 B.Tech MS / 20 Cr. B.Tech MS 34 / 37 B.Tech MS / 39 B.Tech MS / 42 B.Tech MS వధువులకు వరుడు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : 30 cr. MBBS Gunic 27 / 28 MBBS General Medicine 25 cr / 5 cr MBBS ఎనస్థీషియా 31/ 28 MBBS Ortho MS వధువులకు వరుడు కావలెను. సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : Canada 26 B.Tech MSc / 30 B.Tech MS / B.Tech MS Irlend 27 / Australia వధువులకు వరుడు కావలెను సంప్ర: శారద 9849413031

★ కమ్మ ప్రత్యేకం : USA 25 B.Tech MS / 26 BTech MS / 28 B.Tech MS/ 30 B.Tech MS / 32 B.tech MS / 34 B.Tech MS / 36 B.Tech MS / 38 B.Tech MS / 43 MDS USA వధువులకు తగిన వరుడు కావలెను. సంప్ర: శారద 9849413031

గమనిక

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. మీరు జరిపే లావాదేవీలకు ఆంధ్రజ్యోతి పత్రిక బాధ్యత వహించదు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

తలంబ్రాలు ప్రకటనల కొరకు ఈ క్రింది నంబర్లను సంప్రదించగలరు.
9985921380, 9703618806, 9985921386

జన కేతనం

మీ ఓటు భవిష్యత్తు

అభివృద్ధి.. సంక్షేమం.. సమ న్యాయం..

కౌంట్ డౌన్ 15 రోజులు

ఆంధ్రజ్యోతి
ఆదివారం ◇ 28-4-2024



అల్లదిగో.. విశాఖ!



నాలుకా.. తాటిమట్టా..?

- '2022 ఉగాదికి విశాఖ నుంచి సీఎం జగన్ పరిపాలన ప్రారంభిస్తారు. మీడియా వారు రాసుకోండి' అంటూ అప్పట్లో మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సవాల్ చేసి మరీ చెప్పారు. ఆ తర్వాత వైసీపీ పెద్దలు మే, జూలై, సెప్టెంబరు అన్నారు. ఈ గడువులన్నీ ముగిశాయి. కానీ అంతా.. తూచ్! అన్నట్టు.. ఆ ఏడాది ఉగాది పోయి మరో రెండు ఉగాది పండగలు కూడా వచ్చాయి.
- 2023లోనూ ఇదిగో విశాఖ నుంచి.. అంటూ వైసీపీ పెద్దలు నానా హంగామా చేశారు. దసరా, ఆ తర్వాత క్రిస్మస్.. అంటూ డెడ్‌లైన్లు ప్రకటించారు. కానీ జగన్ విశాఖకు కాపురానికి వెళ్లిందీ లేదు.. అక్కడి నుంచి పాలన ప్రారంభించిందీ లేదు.
- మంత్రులు, వైసీపీ పెద్దలు చాలదన్నట్టు.. 'విశాఖ'పై సీఎం జగన్ కూడా స్వయంగా ప్రకటన చేశారు. త్వరలోనే విశాఖ నుంచి పరిపాలన ప్రారంభిస్తానని 2023 మార్చిలో విశాఖ పెట్టుబడుల సదస్సులోనూ, దేశ రాజధాని ఢిల్లీలోనూ చెప్పారు. తాడేపల్లి ప్యాలెస్‌లో తనను కలసిన తెలుగు సినిమా అగ్రహీరోలకూ ఇదే మాట చెప్పారు. అంతేగాక.. 'మీరూ విశాఖకు రండి.. స్థలాలు ఇస్తాను' అంటూ ఆశపెట్టారు. సీన్ కట్ చేస్తే.. జగన్ మాట కూడా ఉత్తుత్తే!

ఇదీ అసలు నిజం

'చంద్రబాబు హయాంలో ప్రారంభించిన అమరావతి రాజధాని నిర్మాణాన్ని అటకెక్కించడం.. మూడు రాజధానులంటూ ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందడం.. విశాఖలోని వనరులను దోచుకోవడం'.. ఇదీ జగన్ అండ్ కో ప్రకటనల వెనుక ఉన్న అసలు ఉద్దేశం. రాజకీయ క్రీడలో చివరకు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసేశారు.

- విశాఖ నుంచి త్వరలో జగన్ పాలనంటూ మూడేళ్లుగా మంత్రులు, నేతల ప్రకటనలు
- 2022 ఉగాదికే వస్తారని గుడివాడ వెల్లడి.. తర్వాత మే, జూలై, సెప్టెంబరుకు వాయిదా
- 2023లో దసరా, క్రిస్మస్ అంటూ హడావుడి.. విశాఖ సదస్సులోనూ జగన్ ప్రకటన
- అగ్రహీరోలతో భేటీలోనూ ఇదే మాట.. విశాఖలో కార్యాలయాల కేటాయింపు
- రుషికొండపై రూ.450 కోట్లతో ప్యాలెస్.. గృహప్రవేశం చేసి.. తాడేపల్లిలో మకాం

పరిపాలనా రాజధానిపై జగన్నాటకం

ఉత్తరాంధ్ర ప్రజల చెవిలో వైసీపీ పూలు



'అమరావతి'ని నాశనం చేసి మూడుముక్కలాట

'మాట తప్పం.. మడమ తిప్పం'.. అంటూ జగన్ తరచూ చెబుతుంటారు. ఆయన్ను కీర్తిస్తూ వందిమాగధులు కూడా ఇదే డబ్బా కొడుతుంటారు. రాష్ట్ర రాజధాని విషయంలో ముఖ్యమంత్రి జగన్ సహా ఆయన పార్టీ నేతలు చేసిన ప్రకటనలు, చేసిన విన్యాసాలు పరిశీలిస్తే పైకి చెప్పేది ఒకటి.. చేసేది మరొకటి. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతే ఉండాలని, అమరావతే కొనసాగుతుందని గత ఎన్నికల ముందు జగన్ స్వయంగా హామీ ఇచ్చారు. అయితే ఎన్నికల్లో గెలిచాక చంద్రబాబు హయాంలో శ్రీకారం చుట్టిన అమరావతి రాజధానిపై అక్కసుతో మూడు రాజధానుల ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. అమరావతిని నాశనం చేయడానికి కర్నూలును న్యాయ రాజధానిగా, విశాఖను పరిపాలనా రాజధానిగా ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. రాజకీయ లబ్ధి పొందేందుకు అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసమేనంటూ నాటకమాడారు. చివరికి మూడు ప్రాంతాల ప్రజలనూ మోసం చేశారు.


రుషికొండపై సీఎం కోసం నిర్మించిన క్యాంపు కార్యాలయం

ఉత్తరాంధ్రులకు మోసం

విశాఖపట్నంలో పరిపాలనా రాజధాని ఏర్పాటు చేస్తామని, ఉత్తరాంధ్రను ఉద్ధరిస్తామని ప్రకటనలు గుప్పించిన ముఖ్యమంత్రి జగన్ అక్కడి ప్రజలను మోసం చేశారు. మూడేళ్లుగా 'ఇదిగో వస్తున్నా.. అదిగో వస్తున్నా' అంటూ పలుమార్లు గడువు మార్చారు. చివరకు ఏమీ తేల్చకుండానే మళ్లీ ఎన్నికలకు సిద్ధమయ్యారు. విశాఖ పరిపాలనా రాజధానిపై ముఖ్యమంత్రి జగన్ సహా మంత్రులు, వైసీపీ పెద్దలు ఎన్నోసార్లు ప్రకటనలు చేశారు. 2022లో సంక్రాంతి పండగ ముగిసిన మరుసటిరోజే విశాఖ మారియట్ హోటల్‌లో జరిగిన ఐటీ సదస్సులో ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ.. ఉగాదికి సీఎం విశాఖపట్నం నుంచి పరిపాలన ప్రారంభిస్తారని ప్రకటించారు. అలా మొదలైన డెడ్‌లైన్లు మారుతూ వచ్చాయి. మే, జూలై, సెప్టెంబరు అంటూ వాయిదా వేశారు. 2023లోనూ దసరా, ఆ తరువాత క్రిస్మస్ అంటూ అనేక తేదీలు ప్రకటించారు. గత ఏడాది మార్చిలో విశాఖలో పెట్టుబడుల సదస్సు నిర్వహించారు. దానికి పారిశ్రామికవేత్తలను ఆహ్వానించడానికి ఢిల్లీలో సీఎం జగన్ రోడ్‌షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తాను త్వరలోనే విశాఖ నుంచి పరిపాలన ప్రారంభిస్తానని వెల్లడించారు. పెట్టుబడుల సదస్సులోనూ అదే చెప్పారు. సినీ పరిశ్రమ సమస్యలపై మాట్లాడడానికి హైదరాబాద్ నుంచి వచ్చిన అగ్రశ్రేణి హీరోలు తాడేపల్లిలో జగన్‌తో భేటీ అయ్యారు. 'త్వరలో నేను విశాఖ వెళ్లిపోతున్నాను. మీరు కూడా వస్తే జూబ్లీహిల్స్ వంటి ప్రాంతంలో ఇళ్ల స్థలాలు, స్టూడియోల నిర్మాణానికి స్థలాలు ఇస్తా' అని జగన్ ఆశ పెట్టారు.

ఆర్థిక వనరులపైనే కన్ను

ఆర్థిక, ప్రకృతి వనరులు పుష్కలంగా ఉన్న సాగరతీర నగరం విశాఖపట్నంపై జగన్మోహన్‌రెడ్డి ఎప్పుడో కన్నేశారు. ఇక్కడ పాగా వేయాలని కలగన్నారు. 2014 ఎన్నికల్లోనే తల్లి విజయలక్ష్మిని విశాఖపట్నం నుంచి ఎంపీగా పోటీ చేయించారు. ఆమెను విశాఖ ప్రజలు ఓడించారు. ఆ తరువాత 2019 ఎన్నికల్లో వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా 151 అసెంబ్లీ స్థానాలు దక్కించుకున్నా.. విశాఖ నగరంలోని నాలుగు స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులే గెలిచారు. అంటే.. విశాఖ ప్రజలకు వైసీపీ అన్నా, ఆ పార్టీ నాయకులన్నా ఎటువంటి అభిప్రాయం ఉందో అర్థమవుతుంది. అమరావతిని భ్రష్టు పట్టించాలని నిర్ణయించుకున్నాక జగన్... విశాఖలో పరిపాలనా రాజధాని అంటూ కొత్త పాట ప్రారంభించారు. 2021 మార్చిలో స్థానిక సంస్థల ఎన్నికలు ముగియగానే దీనిపై దృష్టి పెట్టారు. విశాఖలో పరిపాలనా రాజధాని ప్రారంభిస్తే ఏర్పాటు చేసే కార్యాలయాలకు అవసరమైన భవనాలు గుర్తించాలంటూ పురపాలక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మి అధ్యక్షతన త్రిసభ్య కమిటీని వేశారు. వాస్తవానికి అంతకు ముందే విశాఖ పరిసరాల్లో ఎక్కడెక్కడ ఏ కార్యాలయం ఏర్పాటు చేయాలనే దానిపై ఒక నిర్ణయానికి వచ్చేశారు. 'మమ' అనిపించడానికి కమిటీని విశాఖపట్నం పంపించారు.

450 కోట్లతో జగన్ కోసం..

రుషికొండపై ఉన్న ఏపీటీడీసీ హరిత రిసార్ట్స్‌ను కూలగొట్టి 5 స్టార్ హోటల్, కన్వెన్షన్ సెంటర్, పర్యాటకులకు మెరుగైన వసతి పేరుతో సీఎం క్యాంపు కార్యాలయాన్ని నిర్మించుకున్నారు. దానికి రూ.450 కోట్లు వెచ్చించారు. అక్కడ జరిగిన అనేక నిబంధనల ఉల్లంఘనలపై కోర్టులో కేసులు వేసినా.. పర్యాటకుల వసతి గృహాలనే చెప్పుకొచ్చారు. త్రిసభ్య కమిటీ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి.. ఆ భవనాల్లోనే సీఎం క్యాంపు కార్యాలయం పెడితే బాగుంటుందని సిఫారసు చేశారు. దాంతో లైన్ క్లియర్ అయింది. సీఎం క్యాంపు కార్యాలయం కోసం రుషికొండలో ప్రత్యేకంగా భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటు చేశారు. కంటెయినర్ సబ్ స్టేషన్ పెట్టారు. సీఎం అక్కడికి రాకపోకలు సాగించడానికి మధురవాడ నుంచి శ్రీరామ్ ప్రాపర్టీస్ మీదుగా రుషికొండ వరకు 3.1 కి.మీ. రహదారిని వీఎంఆర్‌డీఏ నుంచి రూ.20 కోట్లతో అభివృద్ధి చేశారు. రుషికొండ బీచ్‌లో హెలిప్యాడ్ ఏర్పాటుచేశారు. శారదాపీఠం స్వామితో గృహప్రవేశం చేయించారు. ఇన్ని ఏర్పాట్లు చేసినా జగన్ విశాఖలో మకాం వేయలేదు.


జాతీయ రహదారి నుంచి రుషికొండ బీచ్‌కు విస్తరించిన రహదారి

విశాఖకు కొత్త వర్సిటీలేవీ?

విశాఖపట్నం కేంద్రంగా కొత్త యూనివర్సిటీల ఏర్పాటు విషయంలోనూ జగన్ సర్కారు మాట నిలబెట్టుకోలేదు. విశాఖ కేంద్రంగా ఐటీ ఎమర్జింగ్ టెక్నాలజీస్ అందించే రీసెర్చ్ యూనివర్సిటీ పెడతామని నాలుగేళ్లుగా చెబుతున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. అదొక్కటే కాకుండా ఆక్వా కల్చర్‌కు ఒక యూనివర్సిటీ, స్పోర్ట్స్‌కు మరో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని హామీలు గుప్పించారు. కానీ వాటిలో ఒక్కదానికి కూడా ఇప్పటి వరకు కనీసం ప్రణాళిక కూడా రూపొందించలేదు. ఇక కేంద్ర ప్రభుత్వం విభజన హామీల్లో భాగంగా గిరిజన విశ్వ విద్యాలయాన్ని ఉత్తరాంధ్రకు కేటాయించింది. కానీ జగన్ ప్రభుత్వం ఎటువంటి విధానాలూ అనుసరించడం లేదు. ప్రకటనలు చేసి చేతులు దులుపుకొంది.

కార్యాలయాలకు భవనాలు

త్రిసభ్య కమిటీ మొత్తం 35 శాఖల్లో 16 శాఖలకు విశాఖలో పలు భవనాలను కేటాయించింది. వాటిని ఆయా శాఖలు ఉపయోగించుకోవాలని సూచించింది. భీమిలిలోని డైట్ భవనాన్ని విద్యా శాఖకు, ఏయూలో పలు నూతన భవనాలను ఉన్నత విద్య కార్యాలయాల కోసం, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపాన ఏలేరు గెస్ట్‌హౌస్‌ను ఇరిగేషన్‌కు, మద్రిపాలెంలో ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్‌ను అదే శాఖకు, విమ్స్‌లో పలు భవనాలను వైద్య శాఖకు, రుషికొండ ఐటీ పార్కులోని మిలీనియం టవర్‌లో ఐటీ శాఖతో పాటు రెవెన్యూ అధికారులకు, పిఠాపురం కాలనీలోని వీఎంఆర్‌డీఏ భవనాన్ని టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ కార్యాలయానికి కేటాయించారు. అప్పుఘర్ వద్ద పర్యాటక శాఖకు చెందిన హరిత రిసార్ట్స్‌లో 27 గదులను అధికారుల వసతికి కేటాయించారు. బీచ్‌రోడ్డులోని అటవీ శాఖ గెస్ట్‌హౌస్, జీవీఎంసీ గెస్ట్‌హౌస్, కైలాసగిరి కిందన పంచాయతీరాజ్ అతిథిగృహం కేటాయించారు. జిల్లా పరిషత్ జంక్షన్‌లో కొత్తగా నిర్మించిన విల్లాలను ఉన్నతాధికారులకు ఇవ్వాలని నిర్ణయించారు.

భవనాలన్నీ ఖాళీ

మూడు రాజధానుల అంశం న్యాయస్థానానికి చేరింది. ఆ కేసు తేలేంత వరకు విశాఖలో పరిపాలన రాజధాని ఏర్పాటు చేసే అవకాశం లేదు. ఈ విషయం స్పష్టంగా తెలిసినా సరే విశాఖ ప్రజలను నమ్మించి మోసం చేయాలని చూశారు. చివరికి గడువులన్నీ ముగిశాక మరో మాట మార్చారు. కోర్టులో కేసు ఓడిపోయినా, కొనసాగినా.. ఉత్తరాంధ్ర అభివృద్ధి పనుల సమీక్ష కోసం విశాఖలో సీఎం క్యాంపు కార్యాలయం పెడతామని, ఆ పేరుతో సీఎం ఇక్కడే ఉండి పరిపాలన చేస్తారని వైసీపీ విశాఖ జిల్లా సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు వెల్లడించారు. అయితే ఏ కార్యాలయమూ ప్రారంభించలేదు. రూ.450 కోట్లతో రుషికొండపై నిర్మించిన భవనం అలాగే ఉంది. రుషికొండలోనే రూ.145 కోట్లతో నిర్మించిన మిలీనియం టవర్ ఖాళీగానే ఉంది. పిఠాపురం కాలనీలో రూ.8 కోట్లతో నిర్మించిన వీఎంఆర్‌డీఏ భవనం ఖాళీగా ఉంది.


విశాఖలో నాలుగేళ్ల నుంచి ఖాళీగా ఉన్న మిలీనియం టవర్స్

-విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి

గుసగుసలు



నేనూ మీ వాడినే...
గెలిపిస్తే టీడీపీలో చేరిపోతా!

నియోజకవర్గంలో తాను... రాష్ట్రంలో తన పార్టీ గెలుస్తుందనే నమ్మకం సన్నగిల్లుతుండటంతో వైసీపీ అభ్యర్థులు రకరకాల మాయలు చేస్తున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక జనరల్ నియోజకవర్గ వైసీపీ సిటింగ్ ఎమ్మెల్యే, ప్రస్తుత అభ్యర్థి నేరుగా టీడీపీ నేతలు, మద్దతుదారుల ఇళ్లకు వెళ్లి కలుస్తున్నారు. "నేను కూడా టీడీపీ అభిమానినే. కాకపోతే ఆ పార్టీ టికెట్ రాకపోవడంతో వైసీపీ నుంచి ఎమ్మెల్యే అయ్యాను. ఈ ఎన్నికల్లో టీడీపీదే గెలుపు. మీరు నన్ను గెలిపిస్తే ఎన్నికల తర్వాత టీడీపీలో చేరిపోతా. నన్ను నమ్మండి" అని వెరైటీ విజ్ఞప్తులు చేస్తున్నారు. 'మిమ్మల్ని గెలిపించడం, ఆ తర్వాత మీరు టీడీపీలో చేరడం ఎందుకు? నేరుగా మా అభ్యర్థినే గెలిపించుకుంటాం" అని టీడీపీ నేతలు చెబుతుండగా... "అబ్బే.. మీ అభ్యర్థి మిమ్మల్ని లెక్క చేయడు. నేనైతే మీకు విధేయుడిగా ఉంటాను. మిమ్మల్ని గౌరవంగా చూసుకొంటాను" అని వైసీపీ ఎమ్మెల్యే వారిని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

నేనూ మీ పెరట్లో మొక్కనే
టీడీపీ నేతలతో వైసీపీ ఎమ్మెల్యే




ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకే చెందిన మరో నియోజకవర్గంలోనూ ఇదే తరహా తంతు నడుస్తోంది. ఒక వైసీపీ ఎమ్మెల్యేను నియోజకవర్గం మార్చి మరోచోట నిలిపారు. మారిన చోట టీడీపీ అభ్యర్థిపై ఆ పార్టీలో అంతర్గతంగా కొంత అసమ్మతి ఉంది. దానిని వాడుకోవడానికి వైసీపీ అభ్యర్థి తిప్పలు పడుతున్నారు. ఆ ఎమ్మెల్యే గతంలో టీడీపీలోనూ పని చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ... "నేను మీ పార్టీలో... మీ పెరట్లో పెరిగిన మొక్కనే. మా కుటుంబమంతా టీడీపీ ద్వారానే రాజకీయాల్లోకి వచ్చింది. నన్ను వేరుగా చూడవద్దు. పార్టీ ఏదైనా నేను మిమ్మల్ని ఇబ్బంది పెట్టను. నన్ను ఆదరించండి" అని అసమ్మతి టీడీపీ నేతల వద్దకు వెళ్లి విజ్ఞప్తి చేస్తున్నారు. వారి ప్రతిస్పందన ఎలాగున్నా... 'మీ పెరట్లో పెరిగిన మొక్కను' అన్న డైలాగ్ మాత్రం నవ్వులు పూయిస్తోంది.

ది లీడర్

రాజమండ్రి తొలి మున్సిపల్ ఛైర్మన్.. తొలి మంత్రి... ఆయనకు

జనమే ఇల్లు కట్టించారు!

ఏబీ నాగేశ్వరరావు జీవనం ఆదర్శం


ఏబీ నాగేశ్వరరావు

కొందరు ప్రజాసేవ కోసమే జీవిస్తారు. ఉన్నత పదవులు లభించినా.. స్వార్థం కోసం ఉపయోగించుకోరు. అటువంటి అరుదైన, ఆదర్శప్రాయులైన నేతల్లో డాక్టర్ అంబడిపూడి బాలనాగేశ్వరరావు (ఏబీ నాగేశ్వరరావు) ఒకరు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో 1901లో జన్మించిన ఆయన.. 1921లో తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి వచ్చేశారు. విశాఖలో ఎల్ఎంపీ మెడికల్ విద్య చదివి. పేదలకు వైద్య సేవలందిస్తూనే స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములయ్యారు. జైలుకు కూడా వెళ్లారు. 1947లో రాజమండ్రి మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో కౌన్సిలర్‌గా గెలిచి.. 1955 వరకు 9 ఏళ్లపాటు మున్సిపల్ ఛైర్మన్‌గా పనిచేశారు. 1955లో ప్రజా పార్టీ తరఫున రాజమండ్రి నుంచి అసెంబ్లీకి పోటీ చేసి గెలిచారు. మున్సిపల్, ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ మంత్రి పదవి కూడా చేపట్టారు. రాజమండ్రి నుంచి మంత్రి అయిన మొదటి నేత ఆయనే. టంగుటూరి ప్రకాశం పంతులుతో సన్నిహితంగా ఉండేవారు. నిస్వార్థ నాయకుడిగా పేరొందారు. ఆర్యాపురంలో అద్దె ఇంట్లో ఉండేవారు. 1980లో రాజమండ్రి సీతంపేటలో ఆయనకున్న 180 గజాల స్థలంలో ప్రజలు చందాలు వేసుకుని ఇల్లు నిర్మించారు. ఆయనకు మొత్తం 9మంది సంతానం. ఐదుగురు కుమారులు, నలుగురు కూతుర్లు. నాగేశ్వరరావు 1982లో మృతిచెందారు. ప్రస్తుతం ఉన్న చిన్నకొడుకు కృష్ణశర్మకు ఉద్యోగం లేదు. ట్యూషన్లు చెబుతూ జీవితం గడుపుతున్నారు. ఆయన ఒంటరి. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం తనకు తొర్రేడులో టిడ్కో ఇల్లు మంజూరు చేసిందని కృష్ణశర్మ తెలిపారు.

- రాజమహేంద్రవరం, ఆంధ్రజ్యోతి

ఉద్యోగులు.. ఉసూరు

వైసీపీ మేనిఫెస్టో రాష్ట్రంలోని 16లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఉసూరుమనిపించింది. గత ఐదేళ్లలో ఉద్యోగులకు చెల్లించాల్సి రూ.20వేల కోట్ల పైగా ఉన్న బకాయిల ఊసే లేదు. పీఆర్సీ సంగతీ అంతే. ఉద్యోగులకు మధ్యంతర భృతి ఇస్తామన్న మాట కూడా లేదు. సీపీఎస్ రద్దుచేసి ఓపీఎస్ పునరుద్ధరిస్తామంటూ గత మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని జగన్ విస్మరించారు. 2024 మేనిఫెస్టోలో సీపీఎస్ రద్దు, ఓపీఎస్ ఊసేలేదు. తన ఐదేళ్ల పాలనలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు కట్ చేసి ఇప్పుడు మళ్లీ అధికారంలోకి తెస్తే వాటిని పునరుద్ధరిస్తామంటూ హామీ ఇచ్చేశారు. గత మేనిఫెస్టోలో అన్ని ప్రభుత్వశాఖల్లో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను వారి అర్హత, సర్వీసును పరిగణనలోకి తీసుకుని వీలైనంత ఎక్కువ మందిని రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో 30 వేలమంది వరకు కాంట్రాక్టు ఉద్యోగులు ఉండగా, 4 వేలమంది వరకు రెగ్యులరైజ్ చేసి 10వేల మందికి మేలు చేసినట్లు గొప్పలు చెప్పుకొంటున్నారు. అంగన్వాడీలకు తెలంగాణ కన్నా వెయ్యి అదనంగా వేతనాలు పెంచుతామంటూ గత మేనిఫెస్టోలో ఇచ్చిన హామీకి తూట్లు పొడిచారు. వారికి సంక్షేమ పథకాలు రద్దు చేశారు. ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని, ఇళ్లు కట్టించి ఇస్తామని గత మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ అమలు కాలేదు. అయితే.. వచ్చే ఐదేళ్లలో ఇల్లు లేని ఉద్యోగులకు సొంత జిల్లాలోనే స్థలాలు ఇస్తామని, 60% ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని 2024 మేనిఫెస్టోలో చేర్చారు.



విశాఖపై ఉత్తుత్తి ప్రేమ

వైసీపీ రెండోసారి అధికారంలోకి వస్తే విశాఖ కేంద్రంగా పాలన చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో జగన్ ప్రకటించారు. గత మేనిఫెస్టోలో రాజధాని అంశం పెట్టలేదు. జగన్ సీఎం అయిన 6నెలల తర్వాత విశాఖ పరిపాలన రాజధానంటూ అసెంబ్లీలో ప్రకటించారు. అప్పటి నుంచి దసరాకి వెళ్తామని, దీపావళికి వెళ్తామని, వైజాగ్‌లో కాపురం ఉంటామని చెప్పడమే తప్ప ఆచరణలో సాధ్యపడలేదు. అయితే ఈ ఐదేళ్లలో జగన్ అనుచరవర్గం విశాఖను అడ్డంగా దోచుకున్నారు. ఎక్కడ భూమి కనిపిస్తే అక్కడ గద్దల్లా వాలిపోయి కబ్జాలకు పాల్పడ్డారు. రుషికొండపై ఉన్న భవనాలు కూల్చేసి సీఎం నివాసం కోసం రూ.500 కోట్ల ప్రజాధనంతో ప్యాలెస్ నిర్మించారు. ఏపీని రాజధాని లేని రాష్ట్రంగా మార్చారని జగన్‌పై సొంత చెల్లి షర్మిలతో సహా ప్రతిపక్ష నేతలు నిప్పులు చెరుగుతున్నారు. కేంద్రం కూడా అమరావతే రాజధాని అన్న విషయాన్ని పలుమార్లు స్పష్టం చేసింది. దీంతో కనీసం ఉత్తరాంధ్రలోనైనా ఓట్లకు గేలం వేయడం కోసం మేనిఫెస్టోలో రాజధాని అంశాన్ని జగన్ ప్రస్తావించారు.

పారిశ్రామికం.. తిరోగమనం



రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలుగా ఇస్తున్న రాయితీలకు తోడు ఏపీఐడీసీని పునరుద్ధరించి తద్వారా నిరుద్యోగ యువతకు సబ్సిడీ అందించి కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడతామని 2019 ఎన్నికల మేనిఫెస్టోలో జగన్ హామీ ఇచ్చారు. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే రాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో తిరోగమనం మొదలైంది. జగన్ కక్షపూరిత వైఖరి, కమీషన్లు, వాటాల కోసం అధికార పార్టీ నాయకుల వేధింపులతో ఉన్న పరిశ్రమలు పారిపోవడమే తప్ప.. ఈ ఐదేళ్లలో కొత్తగా చెప్పుకోదగిన పరిశ్రమ ఒక్కటీ రాలేదు. వైసీపీ పాలనలో చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమ(ఎంఎస్ఎంఈ)ల పరిస్థితి దారుణంగా తయారైంది. ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహకాలు అందకపోవడంతో పరిశ్రమలు నడపలేక... బ్యాంకులకు అప్పుల వాయిదాలు కట్టలేక ఎంఎస్ఎంఈల నిర్వాహకులు నలిగిపోతున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కొన్ని వేల పరిశ్రమలు మూతపడ్డాయి. ఇంకా వందల సంఖ్యలో యూనిట్లు మూతపడే పరిస్థితి నెలకొనడంతో జగన్ సర్కారు 2021లో రూ.1,110 కోట్లతో రీస్టార్ట్ ప్యాకేజీని ప్రకటించింది. తొలివిడతగా రూ.440 కోట్లు విడుదల చేసింది. ఏటా ఆగస్టులో ప్రోత్సాహకాలు అందజేస్తామని సంక్షేమ కేలెండరులో ప్రకటించడమే తప్ప తర్వాత ఆ ఊసే ఎత్తలేదు. ఈ మూడేళ్లలో ఎంఎస్ఎంఈలకు చెల్లించాల్సిన ప్రోత్సాహకాల బకాయిలు రూ.4వేల కోట్లకుపైగా పేరుకుపోయాయి. '2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం ఇచ్చాం. ఐదేళ్లలో రూ.85,543 కోట్ల పెట్టుబడులు.. 28.89లక్షల ఉద్యోగాలు వచ్చాయి. ఎంఎస్ఎంఈలకు రూ.2,087కోట్ల ప్రోత్సాహాలు అందించాం' అంటూ 2024 మేనిఫెస్టోలో పచ్చి అబద్ధాలు చెప్పడాన్ని పారిశ్రామికవేత్తలు జీర్ణించుకోలేకపోతున్నారు.

చేయూత, ఆసరాలో మాయ



వైఎస్ఆర్ చేయూత పథకంపై జగన్ మాయాజాలం చేశారు. ప్రతి ఏటా రూ.18,750 చొప్పున నాలుగు విడతల్లో రూ.75వేలు ఇచ్చామని తెలిపారు. మళ్లీ గెలిస్తే వచ్చే ఐదేళ్లలో కూడా నాలుగు విడతల్లో రూ.18,750 చొప్పున మరో రూ.75వేలు అందిస్తామని పేర్కొన్నారు. మొత్తంగా 8 విడతల్లో రూ.1.50 లక్షల లబ్ధి అని 2024 ఎన్నికల మేనిఫెస్టోలో జగన్ ప్రకటించారు. ఇప్పటి వరకూ ఇచ్చింది, ఇకపై ఇవ్వబోయేది అంతా కలిపి మొత్తం పదేళ్ల కాలానికి పెద్ద మొత్తంలో చూపించి అంకెల గారడీ చేశారు. ఇక 'ఆసరా'లోనూ మేనిఫెస్టోలో మహిళలకు టోకరా వేశారు. 2019 ఎన్నికల రోజు వరకు అక్క చెల్లెమ్మలకు ఉన్న పొదుపు సంఘాల రుణాల మొత్తం రూ.25,571కోట్లు ఇచ్చిన మాట ప్రకారం నాలుగు దఫాల్లో ఇప్పటికే చెల్లించామని తాజా మేనిఫెస్టోలో పేర్కొన్నారు. అలాంటి లబ్ధిని వచ్చే ఐదేళ్లలో మహిళలకు కల్పిస్తామని మాత్రం చెప్పలేదు. అయితే ఆసరా, జీరో వడ్డీ రుణాలు అంటూ ఆర్భాటం చేశారు. గతంలో చేసినవి మాత్రం చెప్పి గెలిస్తే వచ్చే ఐదేళ్లలో ఏవి ఎస్తామన్న అంశాన్ని గాలికొదిలేశారు. డ్వాక్రా రుణాలకు గత చంద్రబాబు ప్రభుత్వంలో రూ.5 లక్షల వరకు జీరో వడ్డీ అమలు చేసేవారు. జగన్ వచ్చిన తర్వాత ఆ పరిమితి రూ.3 లక్షలకు కుదించారు. దాని పరిమితిని పెంచుతారేమోనని ఆశించిన మహిళలకు నిరాశ ఎదురైంది. వచ్చే ఐదేళ్లు దీన్ని ఇలాగే కొనసాగిస్తామని తేల్చేశారు. కాగా, మహిళలకు మంత్రి పదవులు ఇచ్చామని, వార్డ్ మెంబర్ నుంచి మేయర్ల వరకు చట్టం చేసి మరీ అన్నింటా 50 శాతం పదవులు అక్కచెల్లెమ్మలకేనని మేనిఫెస్టోలో గతంలో చేసినవి చెప్పుకున్నారు. ఇప్పుడు కొత్తగా మహిళలకు రాజకీయంగా ఏం చేస్తారన్న విషయంపై స్పష్టంగా హామీలు ఇవ్వలేదు. ఈబీసీ నేస్తం విషయంలో కూడా మేనిఫెస్టోలో కొత్తగా ఏమీ ప్రకటించలేదు. గతంలో ఇచ్చిన వాటిని మళ్లీ చెప్పుకోవడమే తప్ప ఈబీసీ మహిళలకు కొత్త హామీలు ఇవ్వలేదు. ఈబీసీ నేస్తం కొందరికి రెండేళ్లు మాత్రమే లభిస్తే, మరికొందరికి ఒక ఏడాది మాత్రమే అందాయి. నాలుగు విడతలు లబ్ధి పొందిన లబ్ధిదారులు చాలా తక్కువ మందే ఉన్నారు.



ఈ హామీలు ఏమయ్యాయి?

● ప్రత్యేక హోదా ఏదీ?

రాష్ట్రానికి ప్రత్యేక హోదాతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమంటూ 2019 ఎన్నికల ముందు ప్రతిపక్ష నేత హోదాలో జగన్ ఊరూ వాడా చెప్పారు. కేంద్రం మెడలు వంచి మరీ ప్రత్యేక హోదా తెస్తానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఆ హామీని గాలికొదిలేశారు. తాజాగా 2024 వైసీపీ మేనిఫెస్టోలో హోదా కోసం కృషి కొనసాగిస్తారట.

● కడప స్టీల్, రైల్వే జోన్ హుష్‌కాకి!

ముఖ్యమంత్రి జగన్ సొంత జిల్లా వాసుల చిరకాల వాంఛ అయిన కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం అంశాన్ని జగన్ పూర్తిగా పక్కనపెట్టారు. గత ఎన్నికల ముందు, అధికారంలోకి వచ్చాక కూడా కడప స్టీల్ ప్లాంట్ నిర్మించడం ఖాయమని ప్రజలను మభ్య పెట్టారు. తాజా మేనిఫెస్టోలో ఆ ప్రస్తావనే లేదు. అలాగే విశాఖ రైల్వే జోన్ అంశాన్ని కూడా విస్మరించారు.

● జాబ్ కేలండర్ మాటే లేదు

ఏటా జనవరి 1న జాబ్ కేలండర్ విడుదల చేస్తామని గతంలో హామీ ఇచ్చిన జగన్... ఒక్కసారి కూడా చెప్పిన మాట ప్రకారం విడుదల చేయలేదు. ఒకే ఒక్కసారి జూన్‌లో జాబ్ కేలండర్ విడుదల చేసినా అందులో 60 శాతానికి పైగా ఉద్యోగాలు భర్తీ చేయలేదు. ఈసారి మేనిఫెస్టోలో జాబ్ కేలండర్ అనే మాటనే చేర్చలేదు.

● ఓట్లు అడగనన్నారే..!

'కాపురాల్లో మద్యం చిచ్చు పెడుతోంది. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు దశల్లో మద్యాన్ని నిషేధిస్తాం. ఫైవ్ స్టార్ హోటళ్లకు మాత్రమే పరిమితం చేస్తాం'.. 2019 మేనిఫెస్టోలో వైసీపీ ఇచ్చిన హామీ ఇది. 'సంపూర్ణ మద్యపాన నిషేధం చేసిన తర్వాతే 2024 ఎన్నికల్లో ఓట్లు అడుగుతా' అని అధికారంలోకి వచ్చిన కొత్తలో సీఎం జగన్ ప్రకటించారు. కానీ ఆయన ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో రూ.1.24 లక్షల కోట్ల విలువైన మద్యాన్ని అమ్మించారు. సంక్షేమ పథకాల ద్వారా ఇచ్చిన నగదులో దాదాపు సగం మద్యం ఆదాయం ద్వారానే వచ్చింది. ప్రభుత్వ మద్యం దుకాణాలు పెట్టించి మరీ 'జే' బ్రాండ్లను అమ్మించారు. కమీషన్ల రూపంలో మద్యం కంపెనీల నుంచి వేల కోట్లు అనధికారికంగా దోచుకున్నారు. తాజా మేనిఫెస్టోలో మద్యం అన్న మాటే లేదు.

భగవద్గీత, బైబిల్, ఖురాన్ సాక్షిగా..

అంతా తూచ్!

అడ్డగోలు అబద్ధాలు, కోతలతో వైసీపీ మేనిఫెస్టో.. గత ఎన్నికల్లో చెప్పిన కీలక అంశాలు మాయం

అమరావతి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): అడ్డగోలు అబద్ధాలు, లేనిపోని గొప్పలు, అసత్యాలతో వైసీపీ ఎన్నికల మేనిఫెస్టోను తయారు చేశారు. ప్రజలను మరోసారి మభ్యపెట్టడమే లక్ష్యంగా రూపకల్పన చేశారు. ఐదేళ్ల క్రితం వైసీపీ మేనిఫెస్టోలో ఎన్నో హామీలు ఇచ్చి, ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్.. ముఖ్యమంత్రి అయ్యాక పలు కీలక హామీలను విస్మరించారు. అయినా 2019 ఎన్నికల మేనిఫెస్టోలో 99శాతం హామీలు నెరవేర్చామంటూ 2024 మేనిఫెస్టోలో పేర్కొన్నారు. శనివారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జగన్ వైసీపీ మేనిఫెస్టోను విడుదల చేశారు. అమరావతి రాజధానిని నాశనం చేసిన జగన్.. మళ్లీ మూడు రాజధానుల రాగాన్ని అందుకున్నారు. విశాఖ నుంచే పాలనంటూ ప్రకటించారు. కర్నూలును న్యాయ రాజధానిని చేస్తామని, అమరావతిని శాసన రాజధానిగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. జాబ్ కేలండర్‌పై మాట తప్పిన జగన్ ఈసారి ఏకంగా యూపీఎస్సీ తరహాలో ఏటా గ్రూప్ వన్, గ్రూప్ టూ ప్రకటిస్తానని మోసకారి హామీ ఇచ్చారు. సంపూర్ణ మద్యనిషేధం, కడపలో స్టీల్ ప్లాంట్ ముచ్చటే లేదు. పింఛన్లను రూ.3,500కు పెంచుతామని ప్రకటించారు. 2028 జనవరిలో 250, 2029 జనవరిలో మరో రూ.250 అంటూ ప్రకటించారు. అమ్మ ఒడి రూ.17000 ఇస్తామని, ఇందులో రూ.15,000 తల్లుల ఖాతాలో జమ అవుతాయని, 2వేలు పాఠశాల అభివృద్ధికి వెచ్చిస్తామని వెల్లడించారు. మహిళలకు 3లక్షల దాకా వడ్డీలేని రుణాలిస్తామన్నారు. ఆటోలు, ట్యాక్సీల కొనుగోళ్లపై వడ్డీ రాయితీ రూ.50,000 దాకా ఉంటుందని వెల్లడించారు. లారీ, టిప్పర్ డ్రైవర్లకూ వాహనమిత్ర కింద రూ.50,000, ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు 10లక్షల దాకా బీమా అమలు చేయనున్నట్టు ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలకు ఉచిత కరెంటు పథకాన్ని జగన్ ప్రకటించారు. తాను ఇచ్చిన ఎన్నికల హామీల విలువ ఏటా రూ.29,100 కోట్లు మాత్రమేనని.. టీడీపీ కూటమి తరఫున ఇచ్చిన ఎన్నికల హామీల విలువ రూ.లక్షన్నర కోట్లు ఉందని జగన్ వెల్లడించారు. కూటమి ఇచ్చిన హామీలలో 19.33 శాతం మాత్రమే తాను ఇచ్చానని జగన్ చెప్పకనే చెప్పారు. వైసీపీ మేనిఫెస్టో చూసి ఆ పార్టీ తరఫున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు పెదవివిరిచారు. ఏ విధంగా చూసినా కూటమి హామీల వల్లే ప్రజలకు ఎక్కువగా లబ్ధి కలుగుతుందని అభిప్రాయపడుతున్నారు.



పోలవరం ఇంకెన్నాళ్లు?

చంద్రబాబు ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణపు పనులను పరుగులు పెట్టించగా, జగన్ సర్కారు వచ్చాక నాశనం చేసింది. పలుమార్లు డెడ్‌లైన్లు మార్చడం మినహా ప్రాజెక్టును కట్టలేకపోయింది. రాజ్యసభకు ఇచ్చిన సమాచారం ప్రకారం 2019 నాటికి ప్రాజెక్టు ప్రగతి 67.09 శాతం ఉంది. తాజాగా పోలవరం ప్రాజెక్టు అథారిటీ డ్యాష్‌బోర్డు సమాచారం ప్రకారం అది 71.02 శాతంగా ఉంది. అంటే 58 నెలల్లో వైసీపీ ప్రభుత్వం 5శాతం ప్రగతినే సాధించింది. 56,495 నిర్వాసిత కుటుంబాలకుగానూ 12,797 కుటుంబాలకు మాత్రమే పునరావాసాన్ని కల్పించారు. తాజా మేనిఫెస్టోలో ఐదేళ్లలో పోలవరం పూర్తిచేస్తామని పేర్కొంది. జగన్ ఐదేళ్లలో పాలనలో జరిగిన పురోగతిని పరిశీలిస్తే ఈ హామీ కూడా మోసమేనని తెలుస్తుంది.

● పేదల ఇళ్లపై కాకి లెక్కలు

'ఇళ్లులేని పేదలందరికీ ఐదేళ్లలో 25లక్షల పక్కా ఇళ్లు కట్టిస్తాం. ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలిస్తాం' అని 2019 ఎన్నికల మేనిఫెస్టోలో వైసీపీ హామీ ఇచ్చింది. కానీ ఈ ఐదేళ్లలో జగన్ సర్కారు కట్టిన ఇళ్లు 5లక్షలు మాత్రమే. అంటే ఇంకా 20 లక్షల మంది నిరుపేదల సొంతింటి కల నెరవేర్చలేకపోయింది. వచ్చే ఎన్నికల్లో మరోసారి లబ్ధిదారులను మోసం చేసేందుకు జగన్ సిద్ధపడ్డారు. "గత ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టుగా పేదలందరికీ పక్కా ఇళ్లు కట్టిస్తున్నాం. 22.5 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టి, ఇప్పటికి 9.2 లక్షలకు పైగా పూర్తిచేశాం" అని మేనిఫెస్టోలో అబద్ధాలు వల్లె వేశారు. ఏకంగా 32.5 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని వచ్చే ఐదేళ్లలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.



● మత్స్యకార భరోసాలో మాయలు

మత్స్యకార భరోసాను 2019లో ప్రారంభించినప్పుడు ఏటా లక్షా 35వేల మందికి అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అయితే 2020లో 1,09,231మందికి, 2021లో 1,19,875 మందికి, 2022లో 1,08,755మందికి, 2023లో 1,23,519 మందికి లబ్ధి చేకూర్చినట్లు గతంలో చెప్పారు. కానీ 2024 ఎన్నికల మేనిఫెస్టోలో మాత్రం ఏకంగా 2.43లక్షల మందికి లబ్ధి చేకూర్చినట్లు పేర్కొన్నారు. 2024 మేనిఫెస్టోలో ప్రస్తుతం ఏటా ఇస్తున్న రూ.10వేలు మరో ఐదేళ్ల పాటు ఇస్తామని జగన్ ప్రకటించారు. వేటకు వినియోగించే బోట్లకు ఇచ్చే సబ్సిడీ డీజిల్‌ను దళారులు పక్కదారి పట్టించారు. కేంద్రం వాటాతో చేపట్టిన 4పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్‌ల్యాండ్ సెంటర్లను తామే నిర్మిస్తున్నట్లు గొప్పలుచెప్పుకున్నారు.

● కౌలు రైతుల చట్టం తెచ్చిందెవరు?

దేశంలోనే తొలిసారిగా కౌలు రైతులను గుర్తించేందుకు చట్టబద్ధమైన ప్రక్రియ తీసుకొచ్చామని వైసీపీ తన మేనిఫెస్టోలో గొప్పగా చెప్పుకుంది. కౌలు రైతుల చట్టం 2011లో ఉమ్మడి రాష్ట్రంలోనే అమల్లోకి వచ్చింది. అప్పుడు ఆ చట్టం పేరు ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ లైసెన్స్ కల్టివేటర్స్ యాక్ట్-2011. రాష్ట్ర విభజన తర్వాత చంద్రబాబు పాలనలో ఈ చట్టం పేరు మార్చి ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల చట్టం-2017ను తీసుకొచ్చారు. జగన్ అధికారంలోకి వచ్చాక దానికి చట్టసవరణ చేశారు. అంతేతప్ప, ఆయనే దేశంలో తొలిసారిగా కౌలు రైతుల చట్టం తీసుకురాలేదు.

● నేతన్న నేస్తంతో సరి

చేనేత కార్మికులందరికీ పెన్షన్ ఇస్తానంటూ గత ఎన్నికల ముందు ఓట్ల కోసం హామీ ఇచ్చిన జగన్.. అమల్లోకి వచ్చే సమయానికి లబ్ధిదారులను ఆరు దశల్లో వడపోశారు. రకరకాల కొర్రీలు పెట్టి నేతన్న నేస్తం ఒక్కటే అమలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 3.50లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే 81వేల మంది మాత్రమే అర్హులుగా తేల్చారు. గతేడాది ఆ సంఖ్యను భారీగా తగ్గించిన వైసీపీ సర్కారు 69వేల మందికి మాత్రమే లబ్ధి చేకూర్చింది. పట్టుచీరల తయారీ కార్మికులకు టీడీపీ ప్రభుత్వం ఇస్తున్న రూ.2వేలు కొనసాగిస్తానంటూ మాటిచ్చిన జగన్ అధికారంలోకి రాగానే తూచ్ అనేశారు. చేనేత మహిళలకు 45ఏళ్లకే పెన్షన్ అంటూ అందులోనూ కోత విధించారు. వడ్డీ లేని రుణం విషయంలోనూ మడమ తిప్పేశారు.

● వాహనమిత్ర కొందరికే!

వాహన డ్రైవర్లను అన్ని విధాలా ఆదుకుంటానని ప్రతిపక్షంలో ఉండగా ఆటో డ్రైవర్లకు జగన్ మాటిచ్చారు. ముఖ్యమంత్రి అయ్యాక వాహనమిత్ర పథకాన్ని ప్రవేశపెట్టారు. లారీ, ట్రక్కు, ట్రాక్టర్ డ్రైవర్లను మినహాయించి ఆటో, క్యాబ్, మాక్సీ డ్రైవర్లకే వరకే అని నిబంధనపెట్టారు. మొత్తం 7లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం 2.36లక్షల మందికి మొదటి ఏడాది ఇచ్చారు. నాలుగేళ్లపాటు ఆ సంఖ్యను అటూఇటూ చేసి పథకాన్ని అమలు చేశారు. రాష్ట్రంలో విధిస్తున్న జరిమానాలు, ఆయిల్ రేట్లు దేశంలో ఎక్కడా లేవని లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

● రోడ్ల గతి అధోగతే!



వైసీపీ ఎన్నికల మేనిఫెస్టోలో రహదారులు, మౌలిక వనరుల రంగానికి చోటే దక్కలేదు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం రహదారుల అభివృద్ధి, విస్తరణ, కొత్త ప్రాజెక్టుల గురించి కనీసం మాట వరసకు చెప్పుకునేంతగా ఏమీ చేయలేదు. గత టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన రూ.6,500 కోట్ల ఎన్‌డీబీ ప్రాజెక్టును కూడా చేపట్టలేక చతికిలపడింది. అందుకే మేనిఫెస్టోలో మౌలిక వనరుల రంగం కిందకు వచ్చే రోడ్ల గురించి మాటైనా లేదు. మళ్లీ గెలిస్తే రహదారుల అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపడతారో భవిష్యత్తు ప్రణాళిక గురించి చెప్పనేలేదు. అంటే, ఒకవేళ జగన్ సర్కారు వస్తే రోడ్లు మరింత అధోగతి పాలుకావాల్సిందే.

కోతల అమ్మఒడి



అమ్మఒడి పథకం కింద పిల్లలను బడికి పంపే ప్రతి తల్లికి ఏడాదికి రూ.15వేలు ఇస్తామని 2019 మేనిఫెస్టోలో వైసీపీ పేర్కొంది. మొదటి ఏడాది రూ.15వేలు ఇచ్చింది. మరుగుదొడ్ల నిర్వహణ కోసం రూ.వెయ్యి తిరిగివ్వాలంటూ జగన్ కోరారు. రెండో ఏడాది రూ.వెయ్యి కోత పెట్టి రూ.14వేలే ఇచ్చింది. ఆ తర్వాత ఏడాది పాఠశాలల నిర్వహణ కోసమంటూ మరో వెయ్యి కోత పెట్టి రూ.13 వేలే జమ చేసింది. చివరి సంవత్సరం అమ్మఒడి విడుదలే చేయలేదు. ఏటా రూ.15వేలు చొప్పున ఐదేళ్లు ఇస్తామని చెప్పిన జగన్.. నాలుగు విడతల్లో మాత్రమే, అందులోనూ కోతలతో అమ్మఒడి అమలు చేశారు. చివరి ఏడాది రకరకాల సాకులతో 1.34 లక్షల మందిని అనర్హులుగా తేల్చారు. మళ్లీ గెలిస్తే ఏడాదికి రూ.17 వేలు చొప్పున ఐదేళ్లలో రూ.85వేలు ఇస్తామని 2024 మేనిఫెస్టోలో పేర్కొన్నారు. రూ.13 వేలు ఇస్తూ, రూ.15వేలకు లెక్కలు గట్టి మొత్తం ఇచ్చినట్లు ప్రకటించారు. కాగా 2019 ఎన్నికల మేనిఫెస్టో కంటే ముందు ఎంత మంది పిల్లలుంటే అంతమందికి రూ.15వేలు చొప్పున ఇస్తామని జగన్ సతీమణి భారతి ప్రచారం చేశారు. ఆ ప్రకటనపై ఎందుకు మాట తప్పారో కూడా సమాధానమివ్వలేదు.

హవ్వా.. ఇదెక్కడి లెక్క?



వైసీపీ మేనిఫెస్టో నిరుద్యోగుల కళ్లు బైర్లు కమ్మించింది. నిరుద్యోగులకు షాక్ ఇచ్చేలా డీఎస్సీ ద్వారా 21,108 పోస్టులను భర్తీ చేసేసినట్లు మేనిఫెస్టోలో అధికార పార్టీ నిస్సిగ్గుగా ప్రకటించింది. వైసీపీ పాలనలో ఈ ఏడాది ఫిబ్రవరిలో మొదటిసారి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారు. కోడ్ రావడంతో అది మధ్యలోనే ఆగిపోయింది. మరి మేనిఫెస్టోలో చెప్పినట్టు 21వేల పోస్టులు ఎక్కడినుంచి వచ్చాయనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. మెగా డీఎస్సీ ద్వారా 23 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తానని జగన్ గతంలో హామీ ఇచ్చారు. తీరా అధికారంలోకి వచ్చాక ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో చివర్లో హడావుడిగా 6100 పోస్టులతో మినీ డీఎస్సీ ప్రకటించారు. అదీ ఆగిపోయింది. 2018లో టీడీపీ ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌కు సంబంధించిన 7729 పోస్టులు భర్తీ చేశారు. అలాగే పలు వివాదాలతో అర్హులుగా మిగిలిపోయిన 1998 డీఎస్సీలో 4534 మందిని, 2008 డీఎస్సీలో 1910 మందిని మినిమం టైమ్ స్కేలుపై కాంట్రాక్టు టీచర్లుగా తీసుకుంది. వీరిలో చాలా మంది ఉద్యోగాల్లో చేరలేదు. చేరినవారిలో నెల రోజులకే రిటైర్డ్ అయినవారు అనేక మంది ఉన్నారు. అయితే మొత్తం 21వేల మంది టీచర్లను భర్తీచేసినట్లు కాకి లెక్కలు వేసింది.

యూపీఎస్సీ తరహాలోనట!

అధికారంలోకి వస్తే ఖాళీగా ఉన్న 2.3 లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తానని గత ఎన్నికల ముందు చెప్పిన జగన్.. ఉద్యోగాల భర్తీ విషయంలో మాట తప్పారు. ఐదేళ్లలో 5వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొన్నారు. ఒక్క గ్రూప్-2 ఉద్యోగం ఇవ్వని ఏకైక ప్రభుత్వంగా ఘనత సాధించారు. ఇకపై యూపీఎస్సీ తరహాలో ఉద్యోగాలు భర్తీ చేస్తానంటూ జగన్ కొత్త పల్లవి అందుకున్నారు. 'క్రమం తప్పకుండా గ్రూప్-1, గ్రూప్-2, పోటీ పరీక్షల నోటిఫికేషన్లు ఇచ్చి, యూపీఎస్సీ తరహాలో నిర్దిష్ట సమయంలో పరీక్షలు నిర్వహణ' అని తాజా మేనిఫెస్టోలో పేర్కొన్నారు. 2019లోనూ ఇలాంటి హామీనే ఇచ్చిన జగన్ అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీని గాలికొదిలేశారు. నాలుగున్నరేళ్లపాటు మౌనం వహించి చివర్లో 897 పోస్టులతో గ్రూప్-2 నోటిఫికేషన్ ఇచ్చారు. 111 పోస్టులతో ఒకేఒక్క గ్రూప్-1 నోటిఫికేషన్‌ను పూర్తిచేశారు. మొత్తంగా ఐదేళ్లలో ఏపీపీఎస్సీ ద్వారా 5వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారు.

వ్యవ'సాయం'లోనూ కోత



గత ఎన్నికల ముందు రైతుభరోసా కింద ఐదేళ్లలో రూ.50 వేలు ఇస్తామన్న జగన్.. 2019-24 మధ్య ఏటా ఒక్కో రైతు కుటుంబానికి రూ.7,500 చొప్పున ఐదేళ్లలో ఇచ్చింది రూ.37,500 మాత్రమే. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ యోజన కింద కేంద్రం ఏటా ఇస్తున్న రూ.6వేలు కూడా తన ఖాతాలో కలుపుకొని ఏటా రూ.13,500 చొప్పున ఇచ్చినట్లు చెప్పుకొంటున్నారు. తాజా మేనిఫెస్టోలో ప్రతి రైతు కుటుంబానికి ఏటా రూ.16వేల చొప్పున లబ్ధి చేకూర్చుతామని ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఖరీఫ్ మొదట్లో రూ.8వేలు, పంట కోత సమయంలో రూ.4వేలు, సంక్రాంతికి రూ.4వేలు ఇస్తామని చెప్పారు. అంటే గతంలో మాదిరిగానే కేంద్రం ఇచ్చే పీఎం కిసాన్ సొమ్మును కలుపుకొంటారన్నది సుస్పష్టం. అంటే రాష్ట్రప్రభుత్వం చెల్లించేది రూ.10వేలు మాత్రమే. అధికారంలోకి వస్తే.. ఏటా ఒక్కో రైతు కుటుంబానికి రూ.20వేలు చొప్పున ఐదేళ్లపాటు ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు.

కాపు సంక్షేమం.. అంకెల గారడీ



కాపు సంక్షేమానికి ఏడాదికి రూ.2వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.10వేల కోట్లు ఖర్చు చేస్తామని 2019 మేనిఫెస్టోలో వైసీపీ పేర్కొంది. కానీ ఆ మేరకు కాపు కార్పొరేషన్‌కు నిధులు విడుదల చేయలేదు. దానిని కప్పిపుచ్చుకొనేందుకు కాపు నేస్తం పథకాన్ని ప్రారంభించింది. 45-60ఏళ్ల వయసున్న పేద కాపు మహిళలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు చొప్పు న ఐదేళ్లలో రూ.75వేలు ఇస్తామని జగన్ పదేపదే చెప్పారు. తీరా ఐదేళ్లలో నాలుగుసార్లు రూ.60వేలే ఇచ్చారు. 3.3 లక్షల మంది కాపు మహిళలకు ఏడాదికి రూ.500కోట్ల మేర రూ.2వేల కోట్లు ఇచ్చారు. ఇవి కాకుండా మరొక్క రూపాయి కూడా కాపు సంక్షేమానికి వినియోగించలేదు. మళ్లీ గెలిస్తే రాబోయే ఐదేళ్లలో 4 విడతల్లో రూ.60వేలు ఇస్తామని, మొత్తం రూ.1.20లక్షలు అవుతుందని 2024 ఎన్నికల మేనిఫెస్టోలో వైసీపీ పేర్కొంది. అంకెల గారడీ చేసి మొత్తం పదేళ్ల కాలానికి ఇచ్చింది, ఇవ్వబోయేది కలిపి చూపించింది. ఉన్న ఒక్క పథకంలోనే మహిళలను మోసం చేసిన జగన్... లేని సంక్షేమం ఉన్నట్టుగా కాకి లెక్కలు వేశారు. ఐదేళ్లలో రూ.10వేల కోట్లు ఖర్చు చేస్తామని హామీ ఇచ్చామని, కానీ చెప్పిన దానికంటే ఎక్కువగా రూ.34 వేల కోట్లు ఖర్చు చేశామని మేనిఫెస్టోలో తెలిపారు. ప్రజలందరికీ ఇచ్చే అమ్మఒడి, రైతు భరోసా, చేదోడు, ఆరోగ్యశ్రీ, పెన్షన్లు, ఇతరత్రా మొత్తం పథకాల్లో ఉన్న కాపు లబ్ధిదారులను వెలికితీసి వారికి ఇచ్చిన మొత్తాన్ని కాపు సంక్షేమం కింద జమ కట్టేశారు.

దళితులకు మొండిచెయ్యి

దళితులకు సంబంధించి పలు పథకాలను జగన్ సర్కారు రద్దు చేయడంతో వారంతా ఆగ్రహంగా ఉన్నారు. తాజా మేనిఫెస్టోలో అయినా వాటిని పునరుద్ధరిస్తామన్న హామీ ఇవ్వకపోవడంతో మండిపడుతున్నారు. మొత్తం జనాభాలో కనీసం 50శాతం దళితులు ఉండి, వారి జనాభా 500కు పైన ఉన్న ఆవాసాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించారు. తాము కోరని హామీలను మేనిఫెస్టోలో పెట్టి జగన్ కావాలని తమను అవమానిస్తున్నారని దళిత నేతలు వాపోతున్నారు. క్రైస్తవులకు, ముస్లింలకు ప్రార్థనా స్థలాల నిర్వహణకు ప్రత్యేక నిధి మాత్రం ప్రకటించారు. 2019 మేనిఫెస్టోలో చెప్పినట్టుగా కార్పొరేషన్లు ఏర్పాటుచేసి, నిధులు వెచ్చించాం, ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశాం, ఆర్యవైశ్య సత్రాలు నడిపే హక్కు వారికే ఇచ్చామని మేనిఫెస్టోలో గొప్పగా చెప్పుకున్నారు. ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసిన జగన్ దానికి ఒక్క పైసా కూడా కేటాయించలేదు.

పెన్షన్లపై పేలవ హామీలు



సామాజిక పింఛన్ల లబ్ధిదారులను జగన్ సర్కారు ముప్పుతిప్పలు పెట్టింది. గత చంద్రబాబు ప్రభుత్వం 19లక్షల కొత్త పెన్షన్లు మంజూరుచేస్తే, 2019-2024 మధ్యకాలంలో జగన్ 12 లక్షల పెన్షన్లు మాత్రమే మంజూరు చేశారు. బాబు హయాంలో రూ.200 నుంచి పెన్షన్ రూ.2వేలకు పెరిగింది. జగన్ సర్కారు రూ.2వేల నుంచి ఐదేళ్లల్లో నాలుగు విడతల్లో తడవకు రూ.250 చొప్పున రూ.3వేలకు పెంచింది. పైగా లబ్ధిదారులు చంద్రబాబు హయాంలో 2నెలలు తీసుకోకపోయినా మూడో నెలలో మొత్తం కలిపి ఇచ్చేవారు. అప్పట్లో ఎక్కడున్నా పెన్షన్ పొందే అవకాశం ఉండేది. జగన్ ఈ వెసులుబాట్లు లేకుండా చేశారు. పింఛన్ల మొత్తాన్ని బీసీలకు రూ.4వేలకు పెంచుతామని చంద్రబాబు ప్రకటించారు. ఈ హామీని ఇతర వర్గాలకూ విస్తరిస్తారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో వైసీపీ మేనిఫెస్టోలో పెన్షన్ రూ.5వేలు చేస్తారని లబ్ధిదారులు ఆత్రుతగా ఎదురుచూశారు. అయితే పెన్షన్ మొత్తాన్ని 2029 నాటికి రూ.3,500 చేస్తామని చెప్పడంతో వారంతా ఉసూరుమన్నారు.

Dr. Juneja's డా. ఆర్థో® Ayurvedic Oil, Capsules, Spray & Ointment
24x7 Helpline : 7876977777 • www.drorthooil.com
మోకాళ్ళ నొప్పి, మెడ నొప్పి, మణికట్టు నొప్పి, వెన్ను నొప్పి
కీళ్లనొప్పులకు సాటిలేని ఔషధం
Clinically Tested* *For efficacy and safety
8 ప్రయోజనకర తైలముల మిశ్రమముతో చేయబడినది, ఇది కీళ్ల నొప్పులను తగ్గించుటలో తోడ్పడుతుంది. నొప్పి గల ప్రదేశంలో రోజుకు 1-2 సార్లు 8-10 ఎంఎల్ డా.ఆర్థో ఆయిల్‌తో మృదువుగా మర్దన చేయండి.
ఆయుర్వేద కూర్పుతో దీర్ఘకాలిక ఫలితాలను అందిస్తుంది, తాత్కాలిక ఉపశమనం కాదు.

డాక్టర్ సునీత 'వైద్యం'.. జగన్ గాయం 'మాయం'

▸▸ 2 వారాల 'గులకరాయి' దెబ్బ పూర్తిగా పోయిందే?!



మేనిఫెస్టో ప్రకటన సమయంలో బ్యాండేజీ లేకుండా జగన్

అమరావతి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): అసలు రాయి తగిలిందా లేక దండ గీసుకుందా అనేది తెలియదు. స్వల్ప గీరుడుకు స్పాట్‌లో ఇద్దరు డాక్టర్లు, ఆస్పత్రిలో అరడజను మంది వైద్యులు చికిత్స చేశారు. అదే మనమైతే సెప్టిక్ కాకుండా అయింట్‌మెంట్ రాసుకుని వెళ్లిపోతాం. ఆయన జగన్.. పైగా ఎన్నికలు.. రెండు వారాల పాటు బ్యాండేజీతో సానుభూతి వర్షం కోసం ఎదురుచూశారు. కానీ, రివర్స్ అవుతుందని తీసేశారు. అదేం మాయో, రెండు వారాలు 'బాధ' పెట్టిన దెబ్బ పూర్తిగా మాయమైపోయింది. నిన్నటివరకు పెద్ద బ్యాండేజీతో తిరిగిన జగన్, శనివారం వైసీపీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన సందర్భంగా చిన్న గాయం కూడా లేని మోముతో కనిపించడం ఒకింత ఆశ్చర్యపరిచింది. ఈ నెల 13న విజయవాడకు జగన్ బస్సు యాత్ర చేరుకున్న సమయంలో 'గులకరాయి' ఘటన జరిగింది. అప్పుడు కొన్ని రోజులు నుదిటికి చిన్న బ్యాండేజీతో ఆయన యాత్రలో పాల్గొన్నారు. ఆ తర్వాత నుంచి ఆ బ్యాండేజీ సైజు పెరుగుతూపోయింది. ఈ క్రమంలో కొన్ని రోజుల క్రితం ఆయన సోదరి, వివేకా కుమార్తె డాక్టరు సునీత మీడియా వేదికగా జగన్‌కు ఒక సూచన చేశారు. బ్యాండేజీ ఎక్కువకాలం వాడితే సెప్టిక్ అవుతుందని .. ఒక డాక్టరుగా ఈ మాట చెబుతున్నానన్నారు. ఆమె సూచన జగన్‌పై బాగానే ప్రభావం చూపినట్టు కనిపిస్తోంది. ఆమె 'వైద్యం' తమ అధినేతపై బాగానే పనిచేసినట్టు ఉందని జగన్ పార్టీ వర్గాలే గుసగుసలాడుకుంటున్నాయి. అయితే.. సునీత సూచనపై నోరుజారిన మంత్రి బొత్స సత్యనారాయణ మాత్రం ఆటలో అరటిపండుగా మారారు. వైద్యుల సలహా మేరకే జగన్ ప్లాస్టర్ పెట్టుకున్నారనీ, సునీత టెలి మెడిసిన్ సలహాలు అవసరం లేదని బొత్స అన్నారు. కానీ, శనివారం ఎలాంటి గాయం జగన్ నుదిటిపై కనిపించలేదు. చానల్‌లో ఆయనను చూసినవారికి... జగన్ ముఖంలో ఏదో మిస్సయిందన్న భావన కలిగింది. అదేమిటో తెలుసుకునేందుకు, ఒక నిమిషం పట్టింది. ఆపై... 'అరే పోయిందే..' అని ఆశ్చర్యపోవడం వారి వంతు అయింది.

B.Com+CMA(ICWA)/CA
CMA/CA (INTER / FINAL)
MPC IIT JEE, MEC, CEC (CA/CMA FOUNDATION)
MODERN ACADEMY
• B.Com (Fin, Tax, Comp) • BBA. with HOSTEL FACILITY
VIJAYAWADA. Ph: 0866-2480592 Cell: 94401 90494

జనం ఓటేయరని.. జగన్‌కు తెలిసిపోయింది!



ఆత్మకూరులో నిర్వహించిన ప్రజాగళం సభలో మాట్లాడుతున్న బాబు

▸▸ ఎన్నికలకు ముందే అస్త్రసన్యాసం చేశాడు: చంద్రబాబు

▸▸ మేనిఫెస్టోతో చేతులెత్తేశాడు

▸▸ ఈసారి ఓటేస్తే మీ ఆస్తులు దక్కవ్

▸▸ ప్రజాగళంలో టీడీపీ అధినేత

నెల్లూరు, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): ప్రజలు తనకు ఓటు వేయరనే విషయం సీఎం జగన్‌కు తెలిసిపోయిందని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. అందుకే ఎన్నికలు అయిపోయాక రాజీనామా చేయాల్సి ఉండగా.. ఇప్పుడే అస్త్ర సన్యాసం చేశాడని ఎద్దేవాచేశారు. ఏమీ చేయలేనని ఇవాళ జగన్ తన ఎన్నికల మేనిఫెస్టోలో చేతులెత్తేశాడన్నారు. బీద ఏడ్పులు ఏడ్చాడని ధ్వజమెత్తారు. రైతులకు ఏం చేస్తాడో చెప్పలేకపోయాడన్నారు. సాగునీటి ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తి చేస్తాడో ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ప్రజాగళంలో భాగంగా శనివారం సాయంత్రం నెల్లూరు లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరు, బుచ్చిరెడ్డిపాళెంలలో జరిగిన భారీ బహిరంగ సభల్లో ఆయన ప్రసంగించారు. మేనిఫెస్టోలో చేతులెత్తేసిన జగన్.. చంద్రబాబు ఎలా చేస్తాడనం ప్రశ్నించడం విడ్డూరం గా ఉందన్నారు. 'నా సమర్థతపై నమ్మకం ఉందా లే దా.. నేను చేసి చూపించానా లేదా' అని సభికులను అడుగగా.. చేసి చూపించగలరని వారు నినదించారు. 'జగన్ పోలవరం ప్రాజెక్టును గోదావరిలో కలిపేశాడు, సీపీఎస్ రద్దు హామీని గాలికి వదిలేశాడు. నిత్యావసర సరుకుల ధరలు పెంచేశాడు.. పెట్రోలు, డీజిల్ ధరలు పెంచేశాడు. మద్యం ధరలు పెంచేశాడు, చెత్తకు కూ డా పన్నేశాడు. రాష్ట్రాన్ని మాఫియా రాజ్యంగా మార్చేశాడు. ఎవరైనా అడ్డం వస్తే అడ్డంగా నరికేసేంతగా రాక్షస పాలన సాగించాడు' అని విరుచుకుపడ్డారు. మరిన్ని వివరాలు ఆయన మాటల్లోనే...

> 75 సంవత్సరాల చరిత్రలో తెలుగు జాతికి తీరని ద్రోహం చేసిన వ్యక్తి జగన్. రూ.14 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రంలో ఒక్కొక్కరి నెత్తిన 8 లక్షల అప్పుల భారం పెట్టాడు.
>
> జగన్‌కు ఒక్క చాన్స్ ఇచ్చిన పాపానికి రాష్ట్రం సర్వనాశనమైంది. మేనిఫెస్టో భగవద్గీత అన్నాడు. ఖురాన్ అన్నాడు. బైబిల్ అన్నాడు. అందులో చెప్పినవన్నీ చేశానంటున్నాడు. అసత్యాలు చెప్పి ఏమార్చాలని చూస్తున్నాడు. - చంద్రబాబు

నవ్వినా, ఏడ్చినా కొడతాడు

నార్త్ కొరియాలో కిమ్ అనే నాయకుడున్నాడు. ఆయన ఎవరైనా నవ్వితే కొడతాడు. ఏడ్చినా కొడతాడు. ఈ జగన్ మనస్తత్వం కూడా అంతే. ఏదో రకంగా ప్రజలను ఏడిపిస్తూనే ఉంటాడు. అందుకోసం అరాచకాలు చేస్తాడు. బాధ్యతగల ఓ సీనియర్ రాజకీయ నాయకుడిగా హెచ్చరిస్తున్నా. నా బాధ నా గురించి కాదు. రాష్ట్రం గురించి, రాష్ట్ర ప్రజల గురించి.. మేం అధికారంలోకి వస్తే అభివృద్ధి. జగన్‌కు మళ్లీ చాన్సిస్తే అరాచకం. బాదుడు లేని రాష్ట్రం కావాలంటే తెలుగుదేశం రావాలి. ఎన్డీయేని గెలిపించండి. జగన్ జాబ్ కేలండర్ అన్నాడు. ఈ ఐదేళ్ల కాలంలో యువతకు ఉద్యోగాలు వచ్చాయా, పరిశ్రమలు వచ్చాయా..? సంపూర్ణ మద్యపాన నిషేధం చేసిన తర్వాతే ఓటు అడుగుతానన్నాడు. చేశాడా? జే బ్రాండ్ మద్యంతో ఆరోగ్యాన్ని కుళ్లబొడిచి ఆడపడుచుల మంగళసూత్రాలను తెంచేసిన దుర్మార్గుడు. ఇలాంటి వారికి ఓటు వేస్తారా?

ఆత్మహత్యలు తప్ప మార్గం ఉండదు..: ఒంటిమిట్టలో ఒక రైతు. ఆయనకు 4 ఎకరాల పొలం ఉంది. ఆ పొలాన్ని ఆన్‌లైన్ రికార్డుల్లో వేరేవారి పేర్లమీదకు మార్చేశారు. దాన్ని సరిచేయండంటూ ఆయన అందరి చుట్టూ తిరిగాడు. లాభం లేక చివరకు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ వార్త విని భార్య, కుటుంబ సభ్యులు కూడా రైలు కింద పడే ప్రయత్నం చేశారు. ఈసారి జగన్ అధికారంలోకి వస్తే మీ ఆస్తులు మీ చేతుల్లో ఉం డవ్.. రికార్డులన్నీ పోతాయి. ఆన్‌లైన్‌లో ఉంటాయి. ఆ కీ జగన్ దగ్గర ఉంటుంది. ఆత్మహత్యలు తప్ప మరో మార్గం ఉండదు. నాకు ఆడబిడ్డలు లేరు. కానీ రాష్ట్ర మహిళలందరినీ నా ఆడబిడ్డలుగా చూసుకుంటున్నా. అందుకే ఎన్నికల మేనిఫెస్టో లో వారికే అధిక ప్రాధాన్యమిచ్చా. మేనిఫెస్టోలో కూడా మహాలక్ష్మి పథకం కింద పలు కార్యక్రమాలు అమలు చేస్తాం. ప్రతి మహిళనూ లక్షాధికారిని చేస్తా. హైదరాబాద్ హైటెక్ సిటీ నిర్మించే సమయంలో అక్కడ ఎకరా ధర 10 లక్షలు. ఇప్పుడు రూ.100 కోట్లు. రాజధాని అమరావతి పూర్తయి ఉంటే అక్కడున్న ఎకరం ధర రూ.30 కోట్లయ్యేది. ప్రభుత్వ ఆధీనంలోని 10 వేల ఎకరాలు అమ్మితే రూ.3 లక్షల కోట్లు వచ్చేవి. అప్పులు చేసే పనే లేకుండా రాష్ట్రం అభివృద్ధి అయ్యేది. 14 ఏళ్ల పాటు సీఎంగా ఎంత కష్టపడ్డానో, ఈ ఐదేళ్లు అంతకన్నా ఎక్కువగా కష్టపడతా. 2014లో మూడు నెలల్లో గాడిలో పెట్టాను. ఏ రాష్ట్రం ఇవ్వనంత ఫిట్‌మెంట్ ఇచ్చాను. దేశంలో అందరికన్నా ఎక్కువ పీఆర్‌సీ ఇచ్చాను. రిటైర్మెంట్ వయసు 60 ఏళ్లకు పెంచాను. మిమ్మల్ని అన్ని విధాల గౌరవంగా చూసే ముఖ్యమంత్రి కావాలో.. గొడ్డలి పట్టుకుని తిరిగే ముఖ్యమంత్రి కావాలో ఉద్యోగ వర్గాలు ఆలోచించుకోవాలి నేను సీఎంగా 8 డీఎస్సీలు ఇచ్చా. మళ్లీ అధికారంలోకి వస్తే తొలి సంతకం మెగా డీఎస్సీపైనే పెడతా. గ్రూప్ సర్వీసులన్నీ టీనీ భర్తీ చేస్తా. పెన్షనర్లకు ప్రతి నెలా ఇంటి వద్దే పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటా.

సీఎస్‌దే బాధ్యత

ఇకనైనా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రజా సేవకుడిగా పనిచేయాలి. రేపు ఒకటో తేదీన పింఛన్లు అందక ఒక వృద్ధుడు చనిపోయినా అందుకు ఆయనే బాధ్యత వహించాల్సి ఉంటుంది.

శ్రీ MEDHA Igniting Intelligence. Delivering Excellence. CA • CMA • INTER • DEGREE 19 Years of Excellence
ALL INDIA 1st RANK
ఏప్రిల్ 2024 లో ప్రకటించిన CMA ఫౌండేషన్ ర్యాంకులలో ఆలిండియా 1st ర్యాంక్ సాధించిన ధీరజ్ ను అభినందిస్తున్న శ్రీమేధ డైరెక్టర్లు అన్నా నందకిషోర్, శ్రీలక్ష్మి గార్లు
శ్రీ MEDHA GUNTUR 0863-2255891 9248746001/02 VIJAYAWADA 0866-2494581 9248920266

అక్కడేం పని ధనుంజయ్?

▸▸ వైసీపీ మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో ఐఏఎస్

అమరావతి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): ఐఏఎస్ అధికారి ధనుంజయ్‌రెడ్డి...వైసీపీ నాయకుని అవతారమెత్తారు. సీఎంవోలో కార్యదర్శిగా పనిచేస్తున్న ఆయన అధికార పార్టీ రాజకీయ కార్యక్రమంలో పాల్గొన్నారు. జగన్ తన పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసిన కార్యక్రమానికి ఆయన హాజరు కావడం బ్యూరోక్రటిక్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. శనివారం వైసీపీ అధ్యక్షుని హోదాలో జగన్ 'వైసీపీ మేనిఫెస్టో-2024'ను విడుదల చేశారు. ఈ సమయంలో ధనుంజయ్‌ను ఉద్దేశించి.. "గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99.5 శాతం నెరవేర్చామా ధనుంజయన్నా" అని ఆరా తీశారు. దానికి ఆయన అవునంటూ సమాధానం ఇచ్చారు. వాస్తవానికి వైసీపీ మేనిఫెస్టో విడుదల కార్యక్రమం పూర్తిగా రాజకీయపరమైన కార్యక్రమం. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు మినహా.. ప్రభుత్వ యంత్రాంగం పాల్గొనరాదు. అలాంటి చోట ధనుంజయ్‌కి ఏం పని అంటూ బ్యూరోక్రటిక్ వర్గాలు విస్తుపోతున్నాయి. ఇటీవల కాలంలో వైసీపీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో సైతం ధనుంజయ్ క్రియాశీలకంగా వ్యవహరించారని చెబుతున్నారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులతో సర్వే ఫలితాలపై ఆయన సమీక్షించారని వైసీపీ నేతలు బాహాటంగానే చెబుతున్నారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని ధనుంజయరెడ్డితో మాట్లాడాలని జగన్ చెప్పడంతో, ఆయన మనస్తాపానికి గురయినట్టు అప్పట్లో వార్తలు వచ్చాయి.

ఎన్నికల పర్యవేక్షణకు ఏపీ ఎలక్షన్ వాచ్: నిమ్మగడ్డ

అమరావతి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): సిటిజన్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో సీనియర్ విశ్రాంత ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో ఏపీలో జరుగుతున్న ఎన్నికలను పర్యవేక్షించడానికి ఏపీ ఎలక్షన్ వాచ్ ఏర్పాటైనట్లు ఆ సంస్థ కార్యదర్శి, ఎలక్షన్ వాచ్ కన్వీనర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ తెలిపారు. ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యులు ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు ఉంటే ఈ కమిటీకి పంపాలని కోరారు.

3 రాజధానుల పేరుతో జనం చేతిలో చిప్ప




అరకులో నిర్వహించిన సభలో సీపీఎం జెండాను చూపిస్తున్న పీసీసీ చీఫ్ షర్మిల

(మొదటి పేజీ తరువాయి)

ఏకంగా రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారు. చంద్రబాబు అమరావతిని రాజధానిగా చేస్తానని భ్రమరావతి చేస్తే, జగన్ మూడు రాజధానులు అంటూ రాష్ట్ర ప్రజల చేతిలో చిప్పపెట్టి రాజధానే లేకుండా చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 23 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తానని ఐదేళ్లు కాలయాపన చేశాడు. 2 నెలల ముందు 6,000 పోస్టులతో దగా డీఎస్సీ ఇచ్చాడు. రాష్ట్రంలో 2.25 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే వాటిని భర్తీ చేయకుండా జగన్మోహన్‌రెడ్డి ఈ ఐదేళ్లు ఏమి చేస్తున్నారు..? కరెంట్ బిల్లులు, ఆర్టీసీ చార్జీలు పెరిగిపోతూనే ఉన్నాయి' అని మండిపడ్డారు. ప్రత్యేక హోదా మన బిడ్డలకు, రాష్ట్రానికి ఊపిరిలాంటిదని ఈ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి బీజేపీ వెన్నుపోటు పొడుస్తూనే ఉందన్నారు. ప్రత్యేక హోదా ఇవ్వక పోగా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయలేదన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంటును ప్రైవేటీకరిస్తున్నా బీజేపీ బెదిరిస్తున్నా ఆ పార్టీకే జగన్, చంద్రబాబు తొత్తులుగా మారారని విమర్శించారు. 'గడిచిన పదేళ్లలో రాష్ట్రానికి రాజధాని కూడా కట్టుకోలేకపోయాం. రాష్ట్రంలో రైతులను రాజశేఖర్‌రెడ్డి కన్నబిడ్డలుగా చూసుకొని రుణమాఫీ అమలుచేస్తే... ఇప్పుడు రైతుల జీవితాలు అధ్వానంగా మారాయి. ఏటా సంక్రాంతికి వచ్చినప్పుడల్లా జాబ్ కేలెండర్ ప్రకటిస్తామన్నారు. ఐదేళ్లలో ఒక్కసారైనా జాబ్ కేలెండరైనా విడుదల చేశారా? ఐదేళ్లు నిద్రపోయిన జగన్ ఇప్పుడు ఎన్నికల ముందు సిద్ధం అంటూ బయటకు వచ్చాడు. దేనికి సిద్ధం... మళ్లీ రూ.8 లక్షల కోట్లు అప్పు చేయడానికా? సంపూర్ణ మద్య నిషేధం అమలు చేసిన తరువాతే ఓట్లడుగుతానని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వమే కల్తీ మద్యాన్ని అమ్ముతోంది. గత పదేళ్లుగా గిరిజనుల సంక్షేమాన్ని, వారి అభివృద్ధిని పట్టించుకోని వైసీపీ, టీడీపీలకు ఓటు ఎందుకు వెయ్యాలో ఆలోచించాలి. జగన్ అధికారంలోకి వచ్చాక గిరిజన ప్రాంత అభివృద్ధికి ఏం చేశారు? ఏడు హైడ్రో పవర్ ప్రాజెక్టులను అదానీకి కట్టబెట్టారు. ఐదేళ్లలో ఒక్క ఇల్లు నిర్మించని పాపం పోలేదు. ఇచ్చిన హామీలు నెరవేర్చని ఎంపీలు, ఎమ్మెల్యేలు అవసరమా? అరకులోయకు మంజూరైన గిరిజన విశ్వవిద్యాలయం, వైద్య కళాశాలను ఎందుకు ఏర్పాటు చెయ్యలేదు? రూ.600 కోట్లతో అరకులోయను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చిన జగన్ ఈ ఐదేళ్లలో కనీసం రూపాయి కూడా ఖర్చు చేయలేదు. మంత్రి, జబర్దస్త్ రోజా ఒక్కరోజైనా ఎందుకు రాలేకపోయారో, పర్యాటకంగా ఎందుకు అభివృద్ధి చెయ్యలేకపోయారో సమాధానం చెప్పాలి. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని ఇస్తే వైఎస్ సంక్షేమ పథకాలను ఆయన బిడ్డగా ఇంటింటికీ అందిస్తా. ఇండియా కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకుని మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలి' అన్నారు.

ABN ఆదివారం స్పెషల్స్
WEEKEND EXCLUSIVES 6.30 AM & 4.30 PM
ABN 360 7.30 AM & 7.30 PM
WEEKEND COMMENT BY RK 8.30 AM
TECH TODAY 10.30 AM
CARS & BIKES 11.30 AM
Indian KITCHEN 12.30 PM
వ్యవసాయం 6.30 PM
మూవీ మజా 10.30 PM

పెయిడ్ న్యూస్‌పై వైసీపీ అభ్యర్థికి నోటీసు



కర్నూలు(న్యూసిటీ), ఏప్రిల్ 27: కర్నూలు అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి ఏఎండీ ఇంతియాజ్‌కు రిటర్నింగ్ అధికారి ఎ.భార్గవతేజ నోటీసు జారీ చేశారు. టీజీ కుటుంబంపై ఇటీవల సాక్షి పత్రికలో వచ్చిన కథనం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కు విరుద్ధంగా ఉన్నట్లు ఆ నోటీసులో పేర్కొన్నారు. ప్రెస్ కౌన్సిల్ గైడ్ లైన్స్ ప్రకారం పత్రికలో వచ్చిన కథనం, ఫొటోలు కేవలం ఓ పార్టీకి, అభ్యర్థికి మేలు చేసేవిధంగా ఉన్నట్లు నోటీసులో పేర్కొన్నారు. ఈ కథనాన్ని పెయిడ్ న్యూస్‌గా పరిగణించి, ఎన్నికల ఖర్చులో ఎందుకు చూపకూడదో వివరణ ఇవ్వాలని ఇంతియాజ్‌కు ఇచ్చిన నోటీసులో కోరారు.

ఎవరు గెలిచినా మీదే గెలుపు
లక్షల బహుమతులు అందుకోండి..
2024 విజేత ఎవరు? గెస్ చేయండి, గెలవండి!
రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు ?
ఈ ప్రశ్నకు ఎవరూ సరైన సమాధానం చెప్పలేకపోతున్నారు.
తలపండిన రాజకీయ పండితులే తలలు పట్టుకుంటున్నారు. ప్రజల నాడిని పసిగట్టలేకపోతున్నారు.
కానీ ప్రజల నాడి ప్రజలకు కాక మరెవరికి తెలుస్తుంది ?
అందుకే 'ఆంధ్రజ్యోతి' ఓ వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి/కూటమికి ఎన్ని సీట్లు వస్తాయనే అంచనాలను ప్రజల నుంచే ఆహ్వానించాలని నిర్ణయించింది. ఈ అంచనాలను వాస్తవ ఫలితాలతో పోల్చి చూసి.. వాస్తవానికి దగ్గరగా అంచనా వేసిన పాఠకులకు 59 మందికి రూ.5,25,000/-లు బహుమతుల్ని అందజేయనుంది.
రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో ఈ పోటీ జరుగుతుంది. రాష్ట్రంలో ఏ పార్టీ/కూటమికి ఎన్ని సీట్లు వస్తాయో వాస్తవానికి అతి దగ్గరగా అంచనా వేసిన వారికి రూ.1,00,000 బంపర్ బహుమతిని అందజేస్తాం. రెండో స్థానంలో నిలిచిన వారికి రూ.50,000 బహుమతి ఉంటుంది. ఆ తర్వాతి స్థానంలో నిలిచిన అయిదుగురికి ఒక్కొక్కరికీ రూ.10,000 బహుమతిని అందిస్తాం.
ఇది కాకుండా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎవరు విజయం సాధిస్తారనే అంశంపై ఉమ్మడి జిల్లాల వారీగా బహుమతులు ఉంటాయి. మీ జిల్లాలోని ఒక్కో అసెంబ్లీ స్థానంలో ఎవరు గెలుస్తారనేది మీరు ఊహించి రాయాలి. ఎక్కువ అసెంబ్లీ స్థానాలపై ఎవరు సరైన అంచనా వేస్తే వారే విజేతలవుతారు. ప్రతి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన విజేతకు రూ.10,000/-లు, రెండవ స్థానంలో నిలిచిన ముగ్గురు విజేతలకు ఒక్కొక్కరికి రూ.5,000/- లు చొప్పున బహుమతి అందజేస్తాం.
రాష్ట్రస్థాయి అంచనాలకు సంబంధించిన కూపన్‌ను 'ఆంధ్రజ్యోతి' ప్రధాన సంచికలో, జిల్లా స్థాయి అంచనాలకు సంబంధించిన కూపన్‌ను సంబంధిత జిల్లా ఎడిషన్‌లో ప్రచురిస్తాం. ప్రతి వారంలో రెండుసార్లు ఏదో ఒక రోజున ఈ కూపన్లు ప్రచురితమవుతాయి.
ఆ వారంలో ప్రచురించిన రెండు కూపన్లు రాష్ట్రస్థాయి కూపను విజయవాడ కార్యాలయానికి, జిల్లా స్థాయి కూపను ఆ జిల్లాలోని యూనిట్ కార్యాలయానికి పంపవలెను. వాస్తవానికి అతి దగ్గరగా ఉన్న కూపన్లు డ్రా తీసి విజేతలకు పైన తెలియజేసిన విధంగా బహుమతి ఇవ్వబడును.
ఒక్కొక్కరూ ఎన్ని కూపన్లయినా పంపవచ్చు. మారుతున్న పరిస్థితుల్ని బట్టి తమ అంచనాలను మార్చుకోవచ్చు. వాటిలో వాస్తవానికి అతి దగ్గరగా ఉన్న కూపన్‌ను బహుమతి కోసం పరిశీలనలోకి తీసుకుంటాం.
మరి ఇంకెందుకు ఆలస్యం? మీ ఆలోచనలకు పదును పెట్టండి. కలం, కాగితం అందుకోండి.. అంచనాలతో సిద్ధం కండి. కూపన్ కోసం ఎదురు చూడండి.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107, Editor : K. Srinivas, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.

టీడీపీ ప్రచార రథానికి నిప్పు

- కాలిబూడిదైన వాహనం.. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు
- వైసీపీ వారి పనే అంటూ రోడ్డుపై టీడీపీ శ్రేణుల ఆందోళన


దగ్ధమవుతున్న టీడీపీ ప్రచార రథం

వాల్మీకిపురం, ఏప్రిల్ 27: అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం వాల్మీకిపురం మండలంలో టీడీపీ ప్రచార రథాన్ని గుర్తు తెలియని దుండగులు పెట్రోలు పోసి నిప్పు పెట్టారు. వాహనం పూర్తిగా దహనమవడంతో పాటు డ్రైవర్ తీవ్రంగా గాయపడారు. వివరాలివీ.. అన్నమయ్య జిల్లా పీలేరు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి కిశోర్‌కుమార్ రెడ్డి తరఫున ఆయన సతీమణి నల్లారి తనూజా రెడ్డి తొలి రోజు శుక్రవారం ఈ రథంపై ప్రచారం చేపట్టగా, ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఈ వాహనం మదనపల్లెకు చెందిన బాబాచారి అలియాస్ రాజు అనే వ్యక్తి బావమరిదిది. బాబాచారే దీనికి డ్రైవర్. ఈక్రమంలో శనివారం మళ్లీ ప్రచారానికి సిద్ధమవుతుండగా, ఉదయం 8.15 గంటల సమయంలో విఠలం గ్రామ సమీపంలో హైవేపై గుర్తు తెలియని ఇద్దరు దుండగులు ముఖానికి మాస్కులు వేసుకు వచ్చి రథాన్ని ఆపారు. క్షణాల్లో క్యాబిన్‌లోనూ, రథం పైనా పెట్రోలు పోసి నిప్పు పెట్టి పారిపోయారు. దీంతో బాబాచారి శరీరం కాలడంతోపాటు వాహనంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. వెంటనే స్థానికులు బాబాచారిని వాల్మీకిపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రచార రథంతో పాటు బాబాచారి ఫోను పూర్తిగా కాలిపోయింది. విషయం తెలిసిన తనూజా రెడ్డి టీడీపీ శ్రేణులతో సంఘటన స్థలానికి చేరుకుని అక్కడే హైవేపై బైఠాయించారు. దీంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. నిందితులను ఎంతటివారైనా పట్టుకుని శిక్షిస్తామని సీఐ పులి శేఖర్ పదే పదే నచ్చ చెప్పడంతో ఆందోళన విరమించారు. ఘటనపై మాజీ సీఎం, రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి స్పందించారు. ఓటమి భయంతో వైసీపీ పిరికిపంద చర్యలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో డ్రైవర్ బాబాచారిని పరామర్శించారు. ఘటనపై ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని కిరణ్‌కుమార్ రెడ్డి చెప్పారు.

టీడీపీ ప్రచార వాహనంపై రాయి దాడి

భట్టిప్రోలు, ఏప్రిల్ 27: బాపట్ల జిల్లా వెల్లటూరు నుంచి భట్టిప్రోలు గ్రామానికి వస్తున్న తెలుగుదేశం ప్రచారం వాహనం స్థానిక రైల్వేగేటు వద్దకు రాగానే.. వైసీపీకి చెందిన మోజేష్, ప్రవీణ్ అనే యువకులు రాయితో దాడి చేసి ముందు అద్దం పగులకొట్టారు. అదేంటని అడిగితే.. 'మాది వైసీపీ.. మీ వాహనం ఊళ్ళోకి రాకూడద'ంటూ అడ్డం వచ్చిన వ్యక్తులను కూడా దుర్భాషలాడుతూ చంపుతామని బెదిరించారు. ఘటపై స్థానిక స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు డ్రైవర్ సురేష్‌బాబు తెలిపాడు.

మహిళ జుత్తు పట్టి.. ఈడ్చి కొట్టి..

- రాప్తాడు ఎమ్మెల్యే సోదరుడి రౌడీయిజం
- రామగిరి మండలంలో దళితులపై దాడి
- టీడీపీలో చేరిన ఎంపీటీసీ కిడ్నాప్
- ఎమ్మెల్యే తోపుదుర్తి సమక్షంలో మళ్లీ వైసీపీ కండువా
- బాధితులను పరామర్శించిన పరిటాల సునీత


గాయపడిన బాధితులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

రామగిరి, ఏప్రిల్ 27: ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినా వైసీపీ నాయకుల దౌర్జన్యకాండ ఆగడం లేదు. అనంతపురం జిల్లా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి దళితులపై దండయాత్ర చేశారు. టీడీపీలో చేరిన ఎంపీటీసీని బలవంతంగా ఎత్తుకెళ్లి ఎమ్మెల్యేతో మళ్లీ వైసీపీ కండువా వేయించి, వదిలిపెట్టారు. ఈ క్రమంలో అడ్డొచ్చిన పలువురిపై దాడికి పాల్పడ్డారు. రామగిరి మండలం పీఆర్ కొట్టాల గ్రామానికి చెందిన మాదాపురం ఎంపీటీసీ సంపత్ ఇటీవల వైసీపీని వీడి టీడీపీలో చేరారు. దళిత ఎంపీటీసీ పార్టీ మారడంతో పీఆర్ కొట్టాలలో అధికంగా ఉన్న దళితుల ఓట్లన్నీ టీడీపీకి వెళతాయని వైసీపీ అభ్యర్థి, సిటింగ్ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి గుబులు పట్టుకుంది. దీనికి అడ్డుకట్ట వేసేందుకు ఎమ్మెల్యే సోదరుడు రాజారెడ్డి, అతని అనుచరుడు నసనకోట ముత్యాలు తదితరులు 15 వాహనాల్లో పీఆర్ కొట్టాలలోని ఎంపీటీసీ సంపత్ ఇంటికి శనివారం వెళ్లారు. సంపత్, అతని తల్లిదండ్రులపై దాడి చేశారు. దీన్ని అడ్డుకున్న గ్రామంలోని దళితులు లక్ష్మక్కను వైసీపీ నాయకులు జుట్టుపట్టి ఈడ్చుకుంటూ కొట్టారు. పోతన్నపై కట్టెతో దాడి చేశారు. సంపత్‌ను వాహనంలో ఎక్కించుకుని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి వద్దకు తీసుకెళ్లి వైసీపీ కండువా వేయించారు. అనంతరం సంపత్‌ను రామగిరి సీఐ శివాంజనేయులు అక్కడి నుంచి తీసుకొచ్చి తిరిగి రాజారెడ్డి వాహనంలో ఎక్కించారు. వైసీపీలోనే కొనసాగుతున్నట్లు సంపత్‌తో బలవంతంగా చెప్పించి.. వీడియోను సోషల్ మీడియాలో పెట్టించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, టీడీపీ రాప్తాడు అభ్యర్థి పరిటాల సునీత పీఆర్ కొట్టాలకు వెళ్లి బాధితులతో మాట్లాడారు. దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. 'మీరు ఏ పార్టీలో అయినా ఉండండి. గొడవలకు వెళ్లొద్దు' అని గ్రామస్థులకు సూచించారు. వైసీపీ నాయకుల దౌర్జన్యకాండపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని టీడీపీ నాయకులు తెలిపారు.

తిరుపతిలో జనసేన ప్రచారంపై అక్కసు

- అడ్డుకుని దాడికి తెగబడిన వైసీపీ శ్రేణులు

తిరుపతి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో వైసీపీ శ్రేణుల కారణంగా ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయి. జనసేన అభ్యర్థి ప్రచారం చేపట్టే ప్రాంతాల్లో ముందుగా వైసీపీ కార్యకర్తలు వాలిపోయి కవ్వింపు చర్యలకు దిగుతున్నారు. నాలుగు రోజుల క్రితం 27వ డివిజన్లోని జబ్బార్ లేఅవుట్‌లో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ప్రచారానికి వెళుతుంటే వైసీపీ కార్యకర్తలు కూడా ప్రచారం పేరిట రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. తాజాగా శనివారం గిరిపురంలో జనసేన అభ్యర్థి ప్రచారం చేసుకుంటూ వెళుతుంటే దారివ్వకుండా వైసీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య పిడిగుద్దులు, తోపులాటలతో ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ నేత మబ్బు దేవనారాయణ రెడ్డి తన అనుచరులతో అక్కడికి చేరుకోవడంతో ఇరువర్గాలు బాహాబాహీకి దిగాయి. పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు వచ్చి ఇరువర్గాలను చెదరగొట్టారు.


ఎన్డీఏ కూటమి పార్టీల కార్యకర్తలపై వైసీపీ శ్రేణుల ముష్టిఘాతాలు

విద్యుత్ డిమాండ్ @ 252.221 ఎంయూ

- బహిరంగ మార్కెట్లో 36.237 ఎంయూ కొనుగోలు

అమరావతి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ 250 మిలియన్ యూనిట్లకు తగ్గడం లేదు. శుక్రవారం ఏకంగా 252.221 మిలియన్ యూనిట్ల డిమాండ్ నమోదయింది. ఇది గత ఏడాది ఏప్రిల్ 27వ తేదీన నమోదయిన 227.958 మిలియన్ యూనిట డిమాండ్ కంటే 25 మిలియన్ యూనిట్లు ఎక్కువ. బహిరంగ మార్కెట్లో విద్యుత్తు కొనుగోలుకు అవకాశం ఉండటంతో డిమాండ్‌ను రాష్ట్ర విద్యుత్తు పంపిణీ సంస్థ (డిస్కమ్)లు అందుకోగలుగుతున్నాయి. శుక్రవారం నాటి డిమాండ్‌ను తట్టుకునేందుకు బహిరంగ మార్కెట్లో రూ.25.277 కోట్లతో 32..763 ఎంయూ కొనుగోలు చేసింది. అదేవిధంగా మరో 4.8 ఎంయూ స్వాపింగ్ జరిగింది. థర్మల్ విద్యుదుత్పత్తి సంస్థల్లో సగటున రెండు రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయి. మరో నాలుగు రోజులపాటు ఉష్ణోగ్రతలు తీవ్ర స్థాయిలో నమోదవుతుందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో డిస్కమ్‌లు అందుకు సన్నద్ధంగా ఉన్నాయి.



నివాళి

ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి పూర్వ డైరెక్టర్ కీర్తిశేషులు వేమూరి కనకదుర్గ తృతీయ వర్ధంతి సందర్భంగా ఆంధ్రజ్యోతి విజయవాడ యూనిట్ కార్యాలయంలో శనివారం నివాళి కార్యక్రమం జరిగింది. బ్రాంచి మేనేజర్ వేమూరి మురళి, వివిధ విభాగాల ఇన్‌చార్జులు, సిబ్బంది పాల్గొన్నారు.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ

ప్రొద్దుటూరు వైసీపీలో... కుమ్ములాటలు

- రెండు సామాజిక వర్గాల మధ్య ఆధిపత్యపోరు
- వైసీపీని వీడి టీడీపీలోకి వెళ్లేందుకు రంగం సిద్ధం

ప్రొద్దుటూరు (కంకిపాడు), ఏప్రిల్ 27 : ప్రొద్దుటూరు వైసీపీలో ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరింది. పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఒకే సామాజికవర్గం ఇక్కడ ఆధిపత్యం చెలాయిస్తూ వస్తోంది. పార్టీ తమది అంటూ రెడ్లు ఆధిపత్యం చెలాయించేందుకు విశ్వప్రయత్నం చేస్తుంటే.. నియోజవకర్గం తమది అంటూ గౌడలు ఆదిపత్యం కోసం పాకులాడుతున్నారు. మరో పక్క ఎస్సీ, ఎస్టీలను మాత్రం ఈ రెండు వర్గాలు ఓటు బ్యాంక్‌గానే చూస్తున్నాయి. గ్రామంలో ఆధిపత్యం ఇవ్వని పక్షంలో పార్టీ మారే ఆలోచనలో గౌడలు ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.

పెనమలూరు నియోజకవర్గం, కంకిపాడు మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో 2700 ఓట్లు ఉంటాయి. రెడ్లు 600 ఓట్లు, ఎస్సీ, ఎస్టీలు 800 ఓట్లు, బీసీలు (గౌండ్లు, ఇతర బీసీలు) 1200 ఓట్లు, ఇతర ఓసీలు అటూ ఇటుగా 200 ఓట్లు ఉంటాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ప్రొద్దుటూరులో రెడ్లే ఆదిపత్యం చెలాయిస్తూ వస్తున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు పెనమలూరు నియోజకవర్గ సమన్వయ కర్తగా మంత్రి జోగి రమేష్‌ను వైసీపీ అధిష్ఠానం నియమించింది. అప్పటి నుంచి ప్రొద్దుటూరు వైసీపీలో కుమ్ములాట ప్రారంభమైంది. ప్రస్తుతం ఉన్న నాగిరెడ్డిని తీసేసి అదే సామాజికవర్గానికి చెందిన రవి రెడ్డి, గిరి రెడ్డి, రాజగోపాల రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్ష పదవి కోసం పాకులాడుతున్నారు. అయితే గౌడ వర్గం కూడా పట్టుపడుతోంది. వాస్తవంగా రెడ్లు తెలుగుదేశం పార్టీకి కొమ్ముకాస్తుండగా జోగి రమేష్ రాకతో వారంతా వైసీపీలోకి వెళ్లారు. ఇప్పుడు ఓ నాయకుడు ముందుకొచ్చాడు. ప్రొద్దుటూరు వైసీపీలో తమకు ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామ పార్టీ అధ్యక్ష పదవిని గౌడ సామాజికవర్గానికి కేటాయించాలని జోగి వద్ద కుండబద్దలు కొట్టారు. పార్టీ పదవి తమకు కేటాయించని పక్షంలో బీసీలు మూకుమ్మడిగా వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

గత ఎన్నికల్లో వైసీపీకి 600 ఓట్ల ఆధిక్యం

గత ఎన్నికల్లో ప్రొద్దుటూరు గ్రామంలో వైసీపీకి సుమారు 600 ఓట్లు ఆధిక్యం లభించింది. వైసీపీలో కుమ్ములాటతో ఈసారి తెలుగుదేశం పార్టీకి అదే 600 ఆధిక్యం వచ్చే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అసంతృప్తులను జోగి బుజ్జగించగలుగుతారా... అదే అసంతృప్తులను తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బోడె ప్రసాద్ తనవైపు లాక్కో గలుగుతాడా అన్నది వేచి చూడాల్సి ఉంది.

కూటమి అధికారంలోకొచ్చాక ఆలయాల్లో అక్రమాలపై విచారణ

విద్యాధరపురం, ఏప్రిల్ 27 : రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విజయవాడ కనకదుర్గ ఆలయం, తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) అక్రమాలపై విచారణ జరిపిస్తామని విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. శనివారం భవానీపురంలోని ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాలులో జరిగిన బ్రాహ్మణ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. బ్రాహ్మణ ఐక్యవేదిక కన్వీనర్ కప్పగంతుల శివశర్మ ఆధ్వర్యంలో 9 అంశాలతో కూడిన వినతిపత్రాన్ని చిన్నికి సమర్పించారు. అనంతరం ఆయన స్పందిస్తూ జగన్ పాలనలో ఆలయాలపై జరిగిన దాడులను ఏ వైసీపీ నాయకుడు ఖండించలేదన్నారు. ఈ నియోజకవర్గం నుంచి కేంద్రమంత్రిగా పనిచేసిన సుజనా చౌదరి ఎమ్మెల్యేగా పోటీ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కూటమి బలపరిచిన బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి మాట్లాడుతూ బ్రాహ్మణ సంక్షేమానికి తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. బ్రాహ్మణుల ఉన్నతికి వారి ఆర్థిక పరిస్థితి మెరుగుకు తాను నిరంతరం పాటు పడతానని పేర్కొన్నారు. బ్రాహ్మణ సాధికారిక సమితి టీడీపీ అధికార ప్రతినిధి ఈమని సూర్యనారాయణ మాట్లాడారు. లంక ఆనందశర్మ, అంబటిపూడి ప్రసాద్, లంక శివానంద శర్మ, మొక్కపాటి శ్రీనివాసరావు, చెరువు రామకోటయ్య, పల్లి అవధాని, శ్రీశ్రీ శర్మ, పొన్నపల్లి గణపతి శాస్త్రి, యనమండ్ర మల్లయ్యశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.


భవానీపురంలోని ఆర్యవైశ్య చిరువ్యాపారుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కేశినేని శివనాథ్, సుజనా చౌదరి

రాణిగారితోట : 17వ డివిజన్ తారకరామనగర్‌లో కూటమి ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్‌తో కలిసి, తూర్పు నియోజకవర్గ అభ్యర్థి గద్దె రామ్మోహన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌కు చెందిన పల్లాసాగర్ ఆధ్వర్యంలో 200 మంది వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. వీరందరికి కేశినేని శివనాథ్, గద్దె రామ్మోహన్‌లు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు, బొప్పన భవకుమార్ తదితరులు ఉన్నారు.

వ్యాపారవర్గాలను ఆదుకోవడంలో జగన్ విఫలం

భవానీపురం : వ్యాపారవర్గాలను ఆదుకోవడంలో సీఎం జగన్ తీవ్ర వైఫల్యం చెందాడని, ఎన్డీయే ప్రభుత్వంలో వ్యాపారస్తులకు పెద్దపీట వేస్తామని విజయవాడ పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) భరోసా ఇచ్చారు. భవానీపురం ఐరన్‌యార్డులో కేశినేని శివనాథ్ షాపుల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విజయవాడ ఐరన్‌అండ్ హార్డ్‌వేర్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. యార్డులో పనిచేస్తున్న ముఠా కార్మికులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

వైసీపీ ప్రభుత్వంలో మోసపోయిన ఆర్యవైశ్యులు

విద్యాధరపురం : వైసీపీ ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలతోపాటు ఆర్యవైశ్యులు కూడా మోసపోయారని విజయవాడ పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి కేశినేని చిన్ని పేర్కొన్నారు. శనివారం రాత్రి భవానీపురంలోని ఓ హోటల్‌లో ఆర్యవైశ్య చిరువ్యాపారుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేశినేని చిన్ని, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి సుజనా చౌదరి హాజరయ్యారు.

గన్నవరంలో వైసీపీని ఖాళీ చేయటమే లక్ష్యం

కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వైసీపీ శ్రేణులు

గన్నవరం, ఏప్రిల్ 27 : గన్నవరం నియోజకవర్గంలో వైసీపీని ఖాళీ చేయటమే తన లక్ష్యమని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మండలంలోని దావాజీగూడెం కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో పలువురు వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ వైసీపీలో ఎన్నో అవమానాలు పడ్డానని ఉమ్మడి కృష్ణాజిల్లాలో జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో భోజనం పెడితే ఆయన సున్నం రాశారని పేర్కొన్నారు. టీడీపీలో చేరిన తరువాత భావోద్వేగాలకు గురవుతున్నానని తెలిపారు. ఏ ప్రాంతానికి వెళ్లినా అన్న మీ సీటు గెలవాలి అని చెబుతున్నారని తెలిపారు.


వైసీపీ శ్రేణులను టీడీపీలోకి ఆహ్వానిస్తున్న యార్లగడ్డ వెంకట్రావు

- **పార్టీలో చేరినవారు వీరే..**

వైసీపీ సీనియర్ నేత డాక్టర్ దుట్టా రామచంద్రరావు సమీప బంధువు, ముఖ్య అనుచరుడు అయిన చిన్నాల లక్ష్మీనారాయణ, న్యాయవాది అమర్తల సోముశేఖర్‌తో పాటు మరికొందరు వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు.

మహిళ దారుణ హత్య

పెనమలూరు, ఏప్రిల్ 27 : అనుమానమే పెను భూతమై ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. ఈ దుర్ఘటన తాడిగడప విద్యానగర్ కాలనీలో శుక్రవారం జరిగింది. పెనమలూరు సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాలు యనమలకుదురుకు చెందిన షేక్ షకీలా (40), రావులపాలెం మండలం దేవరపల్లికి చెందిన శీలం శ్రీనివాసరావులకు ఇద్దరికీ రెండవ వివాహం. తొమ్మిదేళ్ల కిందట ఫేస్‌బుక్‌లో ఒకరికొకరు పరిచయమయిన వీరు వివాహం చేసుకొని యనమలకుదురులో నివాసముంటున్నారు. శ్రీనివాసరావు ఎలక్ట్రీషియన్ కాగా, షకీలా ఆర్ఎంపీగా పని చేస్తోంది. చెడు వ్యసనాలకు బానిసయిన శ్రీనివాసరావు షకీలాను తరచూ అనుమానిస్తూ శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేస్తుండడంతో గత కొద్ది రోజులుగా కుమార్తెకు ఫోన్‌లో చెప్పి బాధపడుతుండేది. ఈ క్రమంలో నివాసాన్ని తాడిగడప విద్యానగర్ కాలనీకి నెల రోజుల క్రితం మార్చారు. ఈనెల 26న శ్రీనివాసరావు డ్యూటీ నుంచి వచ్చేసరికి షకీలా ఫోన్‌లో వేరెవరితో మాట్లాడడం చూసి ప్రశ్నించాడు. ఆమె సరిగా సమాధానం చెప్పకపోవడంతో అనుమానించి మృతురాలు చున్నీతో మెడను బిగించి హత్య చేశాడు. మృతి చెందిందని నిర్ధారించుకొని అక్కడి నుంచి పారిపోయాడు. మృతురాలు కుమార్తె షాహీనా విషయం తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దర్యాప్తు చేసిన పోలీసులు శ్రీనివాసరావును అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.


షేక్ షకీలా (ఫైల్)

దుర్గగుడిలో గణపతికి ప్రత్యేక అర్చనలు

వన్‌టౌన్, ఏప్రిల్ 27 : దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంలో శనివారం సంకటహర చతుర్థి సందర్భంగా ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. స్వామివారికి సహస్రనామార్చన నిర్వహించారు. గరికతో పాటు ఏకవింశతి పూజ చేశారు. ఇదే సందర్భంలో సర్వసంకటాలు హరించాలని సంకల్పం చెబుతూ గణపతి హోమాన్ని నిర్వహించారు. అంతకముందు స్వామివారి విగ్రహానికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో కేఎస్ రామారావు దంపతులు పాల్గొన్నారు. గణపతి హోమం వల్ల చాలా శుభాలు కలుగుతాయనే నమ్మకంతో ప్రతి నెలా సంకటహర చతుర్థి నాడు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

- **అన్నవితరణకు విరాళం**

దుర్గగుడిలో జరుగుతున్న అన్నవితరణకు కృష్ణాజిల్లా నూజివీడులోని ఎస్‌వీపీఎస్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి దంపతులు శనివారం ఆలయానికి విచ్చేసి రూ.1,00,116 విరాళాన్ని ఏఈవో రమేష్ ద్వారా అందజేశారు. అమ్మవారి దర్శనానంతరం ఆశీర్వచనం, శేషవస్త్రం, ప్రసాదం తదితరాలను దాతకు అందజేశారు.

హ్యాట్రిక్ కొట్టిన వెన్నం జ్యోతి సురేఖ

- వరల్డ్‌కప్‌లో వ్యక్తిగత, మిక్స్‌డ్, టీమ్ ఈవెంట్లలో స్వర్ణాలు

విజయవాడ స్పోర్ట్స్, ఏప్రిల్ 27 : ఏషియన్ గేమ్స్ ఛాంపియన్, ప్రపంచ నెంబర్-3 ఏపీ యువ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ షాంఘైలో జరుగుతున్న వరల్డ్‌కప్ స్టేజ్-1 ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో హ్యాట్రిక్ స్వర్ణాలతో శనివారం మెరిసింది. ఉమెన్ కాంపౌండ్ టీమ్ ఈవెంట్‌లో జ్యోతి, అదితి స్వామి, ప్రణీత్‌కౌర్ జోడి అత్యంత ప్రతిభ కనపర్చి ఇటలీపై 236-225 పాయింట్లతో నెగ్గి స్వర్ణం సాధించారు. వ్యక్తిగత ఈవెంట్‌లో మెక్సికో ఆర్చర్ బెకర్రాపై ట్రై బ్రేకర్‌లో స్వర్ణం వశం చేసుకుంది. మిక్స్‌డ్ ఈవెంట్‌లో జ్యోతి సురేఖ, వర్మతో జతకట్టి ఎస్తోనియా జంటపై 158-157 పాయింట్లతో అనుహ్య విజయంతో స్వర్ణం వశం చేసుకుంది.


సత్తాచాటిన విజయవాడ ఆర్చర్ జ్యోతి సురేఖ

దుర్గమ్మ గోపురం స్వర్ణతాపడానికి విరాళం

వన్‌టౌన్, ఏప్రిల్ 27 : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో దుర్గమ్మవారు కొలువైన ఆలయ గోపురంలోని సగభాగానికి స్వర్ణతాపడం చేసేందుకు దేవస్థానం విరాళాలు సేకరిస్తోంది. ఇందుకోసం తాజాగా ప్రారంభించిన డోనర్‌సెల్‌కు దాతలు విరాళాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం విజయవాడకు చెందిన సత్యసాయిబాబారెడ్డి, హనుమంతు రాజేశ్వరరావు రూ.1,01,116 చొప్పున ఈఈ కోటేశ్వరరావు ద్వారా చెక్కురూపంలో విరాళం అందించారు. ఇదే సమయంలో బండి కళావతి, ఆంజనేయులు సంయుక్తంగా రూ.1,00,116 విరాళం అందించారు. అమ్మవారి దర్శనం అనంతం దాతలకు అమ్మవారి ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రం, ఆశీస్సులు అందించారు.

- **ధర్మపథం వేదికపై...**



ఆలయంలోని ధర్మపథం వేదికపై శనివారం చెన్నైకు చెందిన మైత్రి సెంటర్ ఆఫ్ ఆర్ట్స్ నృత్యకారులు గణేశ కౌతుకం, గురు సమర్పణం, కావడి చిందు, శివశక్తి ఐక్యం, నాగిని, శివోహం, పశుపతీశ్వరం, దుర్గ తిల్లానా వంటి ప్రదర్శనలు ఇచ్చారు. మంగళ సమర్పణ నృత్యం చేశారు. అతిథి అరుణ్, దీప్సిక అరుణ్, ఆర్.స్వాతి, ఆర్.శ్వేత, బి.నివాసిని, ఆర్.శ్రీదేవి, గాయత్రి, ఆనంద్ నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.

సుజనాకు ఎంఆర్‌పీఎస్ మద్దతు

విద్యాధరపురం, ఏప్రిల్ 27 : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కూటమి బలపరచిన బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరికి తమ సంపూర్ణ మద్దతు అందజేస్తున్నట్టు ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరపోగు వెంకటేశ్వరరావు తెలిపారు. భవానీపురంలోని బీజేపీ ఎన్నికల కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అణగారిన వర్గాలు దళితుల అభివృద్ధి కోసం మాట్లాడుతున్న సుజనా చౌదరికి తాము మద్దతు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు పాల్వాయి దాసు, సుబ్బారావు, నాగేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సుజనాకు మద్దతుగా మాల మహాసభ తీర్మానం

విద్యాధరపురం : పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కూటమి బలపరచిన బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరికి మద్దతు ఇచ్చేందుకు మాల మహాసభ తీర్మానం చేసిందని ఏపీ మాలమహాసభ అధ్యక్షుడు మల్లెల వెంకట్రావ్ అన్నారు. శనివారం భవానీపురంలోని బీజేపీ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలకతీతంగా మాలలందరూ సుజనా చౌదరికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. అన్ని కులాలకు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసిన జగన్ మాలల విషయంలో మాత్రం నిర్లక్ష్యం చేశారని పేర్కొన్నారు. మాలలందరూ సుజనా చౌదరిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

ముస్లిం రిజర్వేషన్‌కు చంద్రబాబు మద్దతు : ఫతావుల్లా

విద్యాధరపురం , ఏప్రిల్ 27 : ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్‌కు చంద్రబాబు మద్దతు ఉందని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫతావుల్లా అన్నారు. శనివారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్లింల విషయంలో వైసీపీ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని బీజేపీ పేరు చెప్పి మత ఘర్షణలు రెచ్చగొట్టి ఈ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని సోషల్ మీడియాలో అబద్ధపు ప్రచారాలను వ్యాప్తి చేస్తున్నారని విమర్శించారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో జగన్‌రెడ్డి ఏనాడైన ముస్లింల రిజర్వేషన్ గురించి మాట్లాడారా అని ప్రశ్నించారు. విజయవాడ పార్లమెంట్ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్ (చిన్ని)కి 2 లక్షలకుపైగా మెజారిటీ వస్తుందని చెప్పారు. నాయకులు షేక్ కరీముల్లా, రజావుల్లా, అబ్దుల్ కరీమ్, తమీమ్ అన్సార్, అబ్దుల్ ఖరీమ్, నూరుద్దీన్, జాహీర్ తదితరులు పాల్గొన్నారు.

ఐదో రౌండ్‌కు అంతర్జాతీయ చెస్ టోర్నీ


చెస్ టోర్నీలో తలపడుతున్న క్రీడాకారులు

విజయవాడ స్పోర్ట్స్, ఏప్రిల్ 27 : కానూరు సమీపంలోని షామ్‌రాక్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో స్పార్క్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో రూ.5 లక్షల ప్రైజ్‌మనీతో నిర్వహిస్తున్న తొలి అంతర్జాతీయ చెస్ టోర్నీ మూడోరోజు శనివారం నాటికి ఐదు రౌండ్లు పోటీలు పూర్తి అయ్యాయి. పది రౌండ్ల పోరులో ఇప్పటికే ముగిసిన ఐదు రౌండ్ల పోరులో ఐదుకు ఐదు పాయింట్లతో ఎస్. విహాన్ కార్తికేయ (తెలంగాణ), ఎండి. ఇమ్రాన్(విజయవాడ) ముందంజలో కొనసాగుతున్నారు. తర్వాత స్థానాల్లో 4.5 పాయింట్లతో జ్ఞానసాయి సంతోష్ (కాకినాడ) శ్రీ సాహుల్ షౌనత్ (తెలంగాణ), శివాంశిక (తెలంగాణ), పి.హరీష్ సాయిరామ్(అమెరికా), డి.ధృవేష్ (గుంటూరు), ఎ.హేమల్ వర్షన్ (నెల్లూరు), శ్రీ చరణ్ (తెలంగాణ), కంది సంతోష్ సాయి కార్తీక్ (తెలంగాణ) నిలిచారు. ఈ నెలాఖరు వరకు జరిగే ఈ ఐదు దేశాల అంతర్జాతీయ చెస్ టోర్నీకి పకడ్బందీ ఏర్పాట్లును చేసినట్లు అకాడమీ డైరెక్టర్ తాళ్ల నరేష్ తెలిపారు.

నగరంలో నేషనల్ సిల్క్ ఎక్స్‌పో



అజిత్‌సింగ్‌నగర్, ఏప్రిల్ 27 : నగరంలోని శ్రీ శేష సాయికల్యాణ మండపంలో నేషనల్ సిల్క్ ఎక్స్‌పో వారు సిల్క్ వస్త్రాల ప్రదర్శన శనివారం ప్రారంభించారు. ఈనెల 27 నుంచి మే 1వ తేదీ వరకు వస్త్ర ప్రదర్శన జరగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 100 మందికిపైగా డిజైనర్లు, చేనేత పనివారు రూపొందించిన అత్యంత అద్భుతమైన వస్త్రాలు, ఆకర్షణీయమైన ఫ్యాషన్ జ్యూయలరీ ఉత్పత్తులను ఈ ఎక్స్‌పోలో అందిచనున్నట్టు సంస్థ ప్రతినిధి తెలిపారు. ఉదయం 11 నుంచి రాత్రి 8.30 గంటల వరకు ఎక్స్‌పో నిర్వహించనున్నట్టు అన్ని రకాల డెబిట్, క్రెడిట్ కార్డుల చెల్లింపులు స్వీకరిస్తారని ఈ అవకాశాన్ని నగర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

పాలిసెట్ పరీక్షకు 87.91 శాతం హాజరు

భారతీనగర్, ఏప్రిల్ 27 : పాలిటెక్నిక్ కోర్సులో ప్రవేశానికి శనివారం నిర్వహించిన పాలిసెట్-2024 ప్రవేశ పరీక్ష ఎన్టీఆర్ జిల్లాలో సజావుగా జరిగింది. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం పరీక్ష కేంద్రాల్లో 6,870 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. తిరువూరులోని 4 సెంటర్లలో 1196 మంది, నందిగామలోని 5 సెంటర్లలో 1281 మంది, విజయవాడలోని 11 సెంటర్లలో 4393 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష జరిగింది. ఎన్టీఆర్ జిల్లాలో 87.91 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.విజయసారథి తెలిపారు. వివిధ పరీక్షా కేంద్రాలను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.విజయసారథి, స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ ఎస్.సురేష్ పర్యవేక్షించారు.

టీడీపీ ప్రచార రథానికి నిప్పు

- కాలిబూడిదైన వాహనం.. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు
- వైసీపీ వారి పనే అంటూ రోడ్డుపై టీడీపీ శ్రేణుల ఆందోళన


దగ్ధమవుతున్న టీడీపీ ప్రచార రథం

వాల్మీకిపురం, ఏప్రిల్ 27: అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం వాల్మీకిపురం మండలంలో టీడీపీ ప్రచార రథాన్ని గుర్తు తెలియని దుండగులు పెట్రోలు పోసి నిప్పు పెట్టారు. వాహనం పూర్తిగా దహనమవడంతో పాటు డ్రైవర్ తీవ్రంగా గాయపడారు. వివరాలివీ.. అన్నమయ్య జిల్లా పీలేరు అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి కిశోర్‌కుమార్ రెడ్డి తరఫున ఆయన సతీమణి నల్లారి తనూజా రెడ్డి తొలి రోజు శుక్రవారం ఈ రథంపై ప్రచారం చేపట్టగా, ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఈ వాహనం మదనపల్లెకు చెందిన బాబాచారి అలియాస్ రాజు అనే వ్యక్తి బావమరిదిది. బాబాచారే దీనికి డ్రైవర్. ఈక్రమంలో శనివారం మళ్లీ ప్రచారానికి సిద్ధమవుతుండగా, ఉదయం 8.15 గంటల సమయంలో విఠలం గ్రామ సమీపంలో హైవేపై గుర్తు తెలియని ఇద్దరు దుండగులు ముఖానికి మాస్కులు వేసుకు వచ్చి రథాన్ని ఆపారు. క్షణాల్లో క్యాబిన్‌లోనూ, రథం పైనా పెట్రోలు పోసి నిప్పు పెట్టి పారిపోయారు. దీంతో బాబాచారి శరీరం కాలడంతోపాటు వాహనంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. వెంటనే స్థానికులు బాబాచారిని వాల్మీకిపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రచార రథంతో పాటు బాబాచారి ఫోను పూర్తిగా కాలిపోయింది. విషయం తెలిసిన తనూజా రెడ్డి టీడీపీ శ్రేణులతో సంఘటన స్థలానికి చేరుకుని అక్కడే హైవేపై బైఠాయించారు. దీంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. నిందితులను ఎంతటివారైనా పట్టుకుని శిక్షిస్తామని సీఐ పులి శేఖర్ పదే పదే నచ్చ చెప్పడంతో ఆందోళన విరమించారు. ఘటనపై మాజీ సీఎం, రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి స్పందించారు. ఓటమి భయంతో వైసీపీ పిరికిపంద చర్యలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో డ్రైవర్ బాబాచారిని పరామర్శించారు. ఘటనపై ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని కిరణ్‌కుమార్ రెడ్డి చెప్పారు.

టీడీపీ ప్రచార వాహనంపై రాయి దాడి

భట్టిప్రోలు, ఏప్రిల్ 27: బాపట్ల జిల్లా వెల్లటూరు నుంచి భట్టిప్రోలు గ్రామానికి వస్తున్న తెలుగుదేశం ప్రచారం వాహనం స్థానిక రైల్వేగేటు వద్దకు రాగానే.. వైసీపీకి చెందిన మోజేష్, ప్రవీణ్ అనే యువకులు రాయితో దాడి చేసి ముందు అద్దం పగులకొట్టారు. అదేంటని అడిగితే.. 'మాది వైసీపీ.. మీ వాహనం ఊళ్ళోకి రాకూడద'ంటూ అడ్డం వచ్చిన వ్యక్తులను కూడా దుర్భాషలాడుతూ చంపుతామని బెదిరించారు. ఘటపై స్థానిక స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు డ్రైవర్ సురేష్‌బాబు తెలిపాడు.

మహిళ జుత్తు పట్టి.. ఈడ్చి కొట్టి..

- రాప్తాడు ఎమ్మెల్యే సోదరుడి రౌడీయిజం
- రామగిరి మండలంలో దళితులపై దాడి
- టీడీపీలో చేరిన ఎంపీటీసీ కిడ్నాప్
- ఎమ్మెల్యే తోపుదుర్తి సమక్షంలో మళ్లీ వైసీపీ కండువా
- బాధితులను పరామర్శించిన పరిటాల సునీత


గాయపడిన బాధితులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

రామగిరి, ఏప్రిల్ 27: ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినా వైసీపీ నాయకుల దౌర్జన్యకాండ ఆగడం లేదు. అనంతపురం జిల్లా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి దళితులపై దండయాత్ర చేశారు. టీడీపీలో చేరిన ఎంపీటీసీని బలవంతంగా ఎత్తుకెళ్లి ఎమ్మెల్యేతో మళ్లీ వైసీపీ కండువా వేయించి, వదిలిపెట్టారు. ఈ క్రమంలో అడ్డొచ్చిన పలువురిపై దాడికి పాల్పడ్డారు. రామగిరి మండలం పీఆర్ కొట్టాల గ్రామానికి చెందిన మాదాపురం ఎంపీటీసీ సంపత్ ఇటీవల వైసీపీని వీడి టీడీపీలో చేరారు. దళిత ఎంపీటీసీ పార్టీ మారడంతో పీఆర్ కొట్టాలలో అధికంగా ఉన్న దళితుల ఓట్లన్నీ టీడీపీకి వెళతాయని వైసీపీ అభ్యర్థి, సిటింగ్ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి గుబులు పట్టుకుంది. దీనికి అడ్డుకట్ట వేసేందుకు ఎమ్మెల్యే సోదరుడు రాజారెడ్డి, అతని అనుచరుడు నసనకోట ముత్యాలు తదితరులు 15 వాహనాల్లో పీఆర్ కొట్టాలలోని ఎంపీటీసీ సంపత్ ఇంటికి శనివారం వెళ్లారు. సంపత్, అతని తల్లిదండ్రులపై దాడి చేశారు. దీన్ని అడ్డుకున్న గ్రామంలోని దళితులు లక్ష్మక్కను వైసీపీ నాయకులు జుట్టుపట్టి ఈడ్చుకుంటూ కొట్టారు. పోతన్నపై కట్టెతో దాడి చేశారు. సంపత్‌ను వాహనంలో ఎక్కించుకుని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి వద్దకు తీసుకెళ్లి వైసీపీ కండువా వేయించారు. అనంతరం సంపత్‌ను రామగిరి సీఐ శివాంజనేయులు అక్కడి నుంచి తీసుకొచ్చి తిరిగి రాజారెడ్డి వాహనంలో ఎక్కించారు. వైసీపీలోనే కొనసాగుతున్నట్లు సంపత్‌తో బలవంతంగా చెప్పించి.. వీడియోను సోషల్ మీడియాలో పెట్టించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, టీడీపీ రాప్తాడు అభ్యర్థి పరిటాల సునీత పీఆర్ కొట్టాలకు వెళ్లి బాధితులతో మాట్లాడారు. దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. 'మీరు ఏ పార్టీలో అయినా ఉండండి. గొడవలకు వెళ్లొద్దు' అని గ్రామస్థులకు సూచించారు. వైసీపీ నాయకుల దౌర్జన్యకాండపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని టీడీపీ నాయకులు తెలిపారు.

తిరుపతిలో జనసేన ప్రచారంపై అక్కసు

- అడ్డుకుని దాడికి తెగబడిన వైసీపీ శ్రేణులు

తిరుపతి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో వైసీపీ శ్రేణుల కారణంగా ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయి. జనసేన అభ్యర్థి ప్రచారం చేపట్టే ప్రాంతాల్లో ముందుగా వైసీపీ కార్యకర్తలు వాలిపోయి కవ్వింపు చర్యలకు దిగుతున్నారు. నాలుగు రోజుల క్రితం 27వ డివిజన్లోని జబ్బార్ లేఅవుట్‌లో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ప్రచారానికి వెళుతుంటే వైసీపీ కార్యకర్తలు కూడా ప్రచారం పేరిట రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. తాజాగా శనివారం గిరిపురంలో జనసేన అభ్యర్థి ప్రచారం చేసుకుంటూ వెళుతుంటే దారివ్వకుండా వైసీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య పిడిగుద్దులు, తోపులాటలతో ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ నేత మబ్బు దేవనారాయణ రెడ్డి తన అనుచరులతో అక్కడికి చేరుకోవడంతో ఇరువర్గాలు బాహాబాహీకి దిగాయి. పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు వచ్చి ఇరువర్గాలను చెదరగొట్టారు.


ఎన్డీఏ కూటమి పార్టీల కార్యకర్తలపై వైసీపీ శ్రేణుల ముష్టిఘాతాలు

విద్యుత్ డిమాండ్ @ 252.221 ఎంయూ

- బహిరంగ మార్కెట్లో 36.237 ఎంయూ కొనుగోలు

అమరావతి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ 250 మిలియన్ యూనిట్లకు తగ్గడం లేదు. శుక్రవారం ఏకంగా 252.221 మిలియన్ యూనిట్ల డిమాండ్ నమోదయింది. ఇది గత ఏడాది ఏప్రిల్ 27వ తేదీన నమోదయిన 227.958 మిలియన్ యూనిట డిమాండ్ కంటే 25 మిలియన్ యూనిట్లు ఎక్కువ. బహిరంగ మార్కెట్లో విద్యుత్తు కొనుగోలుకు అవకాశం ఉండటంతో డిమాండ్‌ను రాష్ట్ర విద్యుత్తు పంపిణీ సంస్థ (డిస్కమ్)లు అందుకోగలుగుతున్నాయి. శుక్రవారం నాటి డిమాండ్‌ను తట్టుకునేందుకు బహిరంగ మార్కెట్లో రూ.25.277 కోట్లతో 32..763 ఎంయూ కొనుగోలు చేసింది. అదేవిధంగా మరో 4.8 ఎంయూ స్వాపింగ్ జరిగింది. థర్మల్ విద్యుదుత్పత్తి సంస్థల్లో సగటున రెండు రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయి. మరో నాలుగు రోజులపాటు ఉష్ణోగ్రతలు తీవ్ర స్థాయిలో నమోదవుతుందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో డిస్కమ్‌లు అందుకు సన్నద్ధంగా ఉన్నాయి.



నివాళి

ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి పూర్వ డైరెక్టర్ కీర్తిశేషులు వేమూరి కనకదుర్గ తృతీయ వర్ధంతి సందర్భంగా ఆంధ్రజ్యోతి విజయవాడ యూనిట్ కార్యాలయంలో శనివారం నివాళి కార్యక్రమం జరిగింది. బ్రాంచి మేనేజర్ వేమూరి మురళి, వివిధ విభాగాల ఇన్‌చార్జులు, సిబ్బంది పాల్గొన్నారు.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ

ప్రొద్దుటూరు వైసీపీలో... కుమ్ములాటలు

- రెండు సామాజిక వర్గాల మధ్య ఆధిపత్యపోరు
- వైసీపీని వీడి టీడీపీలోకి వెళ్లేందుకు రంగం సిద్ధం

ప్రొద్దుటూరు (కంకిపాడు), ఏప్రిల్ 27 : ప్రొద్దుటూరు వైసీపీలో ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరింది. పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఒకే సామాజికవర్గం ఇక్కడ ఆధిపత్యం చెలాయిస్తూ వస్తోంది. పార్టీ తమది అంటూ రెడ్లు ఆధిపత్యం చెలాయించేందుకు విశ్వప్రయత్నం చేస్తుంటే.. నియోజవకర్గం తమది అంటూ గౌడలు ఆధిపత్యం కోసం పాకులాడుతున్నారు. మరో పక్క ఎస్సీ, ఎస్టీలను మాత్రం ఈ రెండు వర్గాలు ఓటు బ్యాంక్‌గానే చూస్తున్నాయి. గ్రామంలో ఆధిపత్యం ఇవ్వని పక్షంలో పార్టీ మారే ఆలోచనలో గౌడలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

పెనమలూరు నియోజకవర్గం, కంకిపాడు మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో 2700 ఓట్లు ఉంటాయి. రెడ్లు 600 ఓట్లు, ఎస్సీ, ఎస్టీలు 800 ఓట్లు, బీసీలు (గౌండ్లు, ఇతర బీసీలు) 1200 ఓట్లు, ఇతర ఓసీలు అటూ ఇటూగా 200 ఓట్లు ఉంటాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ప్రొద్దుటూరులో రెడ్లే ఆధిపత్యం చెలాయిస్తూ వస్తున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు పెనమలూరు నియోజకవర్గ సమన్వయ కర్తగా మంత్రి జోగి రమేష్‌ను వైసీపీ అధిష్టానం నియమించింది. అప్పటి నుంచి ప్రొద్దుటూరు వైసీపీలో కుమ్ములాట ప్రారంభమైంది. ప్రస్తుతం ఉన్న నాగిరెడ్డిని తీసేసి అదే సామాజికవర్గానికి చెందిన రవి రెడ్డి, గిరి రెడ్డి, రాజగోపాల రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్ష పదవి కోసం పాకులాడుతున్నారు. అయితే గౌడ వర్గం కూడా పట్టుపడుతోంది. వాస్తవంగా రెడ్లు తెలుగుదేశం పార్టీకి కొమ్ముకాస్తుండగా జోగి రమేష్ రాకతో వారంతా వైసీపీలోకి వెళ్లారు. ఇప్పుడు ఓ నాయకుడు ముందుకొచ్చాడు. ప్రొద్దుటూరు వైసీపీలో తమకు ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామ పార్టీ అధ్యక్ష పదవిని గౌడ సామాజికవర్గానికి కేటాయించాలని జోగి వద్ద కుండబద్ధలు కొట్టారు. పార్టీ పదవి తమకు కేటాయించని పక్షంలో బీసీలు మూకుమ్మడిగా వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

గత ఎన్నికల్లో వైసీపీకి 600 ఓట్ల ఆధిక్యం

గత ఎన్నికల్లో ప్రొద్దుటూరు గ్రామంలో వైసీపీకి సుమారు 600 ఓట్లు ఆధిక్యం లభించింది. వైసీపీలో కుమ్ములాటతో ఈసారి తెలుగుదేశం పార్టీకి అదే 600 ఆధిక్యం వచ్చే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అసంతృప్తులను జోగి బుజ్జగించగలుగుతారా... అదే అసంతృప్తులను తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బోడె ప్రసాద్ తనవైపు లాక్కో గలుగుతాడా అన్నది వేచి చూడాల్సి ఉంది.

కూటమి అధికారంలోకొచ్చాక ఆలయాల్లో అక్రమాలపై విచారణ

విద్యాధరపురం, ఏప్రిల్ 27 : రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విజయవాడ కనకదుర్గ ఆలయం, తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) అక్రమాలపై విచారణ జరిపిస్తామని విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. శనివారం భవానీపురంలోని ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాలులో జరిగిన బ్రాహ్మణ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. బ్రాహ్మణ ఐక్యవేదిక కన్వీనర్ కప్పగంతుల శివశర్మ ఆధ్వర్యంలో 9 అంశాలతో కూడిన వినతిపత్రాన్ని చిన్నికి సమర్పించారు. అనంతరం ఆయన స్పందిస్తూ జగన్ పాలనలో ఆలయాలపై జరిగిన దాడులను ఏ వైసీపీ నాయకుడు ఖండించలేదన్నారు. ఈ నియోజకవర్గం నుంచి కేంద్రమంత్రిగా పనిచేసిన సుజనా చౌదరి ఎమ్మెల్యేగా పోటీ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కూటమి బలపరిచిన బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి మాట్లాడుతూ బ్రాహ్మణ సంక్షేమానికి తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. బ్రాహ్మణుల ఉన్నతికి వారి ఆర్థిక పరిస్థితి మెరుగుకు తాను నిరంతరం పాటు పడతానని పేర్కొన్నారు. బ్రాహ్మణ సాధికారిక సమితి టీడీపీ అధికార ప్రతినిధి ఈమని సూర్యనారాయణ మాట్లాడారు. లంక ఆనందశర్మ, అంబటిపూడి ప్రసాద్, లంక శివానంద శర్మ, మొక్కపాటి శ్రీనివాసరావు, చెరువు రామకోటయ్య, పల్లి అవధాని, శ్రీశ్రీ శర్మ, పొన్నపల్లి గణపతి శాస్త్రి, యనమండ్ర మల్లయ్యశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.


భవానీపురంలోని ఆర్యవైశ్య చిరువ్యాపారుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కేశినేని శివనాథ్, సుజనా చౌదరి

రాణిగారితోట : 17వ డివిజన్ తారకరామనగర్‌లో కూటమి ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్‌తో కలిసి, తూర్పు నియోజకవర్గ అభ్యర్థి గద్దె రామ్మోహన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌కు చెందిన పల్లాసాగర్ ఆధ్వర్యంలో 200 మంది వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. వీరందరికి కేశినేని శివనాథ్, గద్దె రామ్మోహన్‌లు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు, బొప్పన భవకుమార్ తదితరులు ఉన్నారు.

వ్యాపారవర్గాలను ఆదుకోవడంలో జగన్ విఫలం

భవానీపురం : వ్యాపారవర్గాలను ఆదుకోవడంలో సీఎం జగన్ తీవ్ర వైఫల్యం చెందాడని, ఎన్డీయే ప్రభుత్వంలో వ్యాపారస్తులకు పెద్దపీట వేస్తామని విజయవాడ పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) భరోసా ఇచ్చారు. భవానీపురం ఐరన్‌యార్డులో కేశినేని శివనాథ్ షాపుల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విజయవాడ ఐరన్‌అండ్ హార్డ్‌వేర్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. యార్డులో పనిచేస్తున్న ముఠా కార్మికులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

వైసీపీ ప్రభుత్వంలో మోసపోయిన ఆర్యవైశ్యులు

విద్యాధరపురం : వైసీపీ ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలతోపాటు ఆర్యవైశ్యులు కూడా మోసపోయారని విజయవాడ పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి కేశినేని చిన్ని పేర్కొన్నారు. శనివారం రాత్రి భవానీపురంలోని ఓ హోటల్‌లో ఆర్యవైశ్య చిరువ్యాపారుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేశినేని చిన్ని, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి సుజనా చౌదరి హాజరయ్యారు.

గన్నవరంలో వైసీపీని ఖాళీ చేయటమే లక్ష్యం

కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వైసీపీ శ్రేణులు

గన్నవరం, ఏప్రిల్ 27 : గన్నవరం నియోజకవర్గంలో వైసీపీని ఖాళీ చేయటమే తన లక్ష్యమని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మండలంలోని దావాజీగూడెం కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో పలువురు వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ వైసీపీలో ఎన్నో అవమానాలు పడ్డానని ఉమ్మడి కృష్ణాజిల్లాలో జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో భోజనం పెడితే ఆయన సున్నం రాశారని పేర్కొన్నారు. టీడీపీలో చేరిన తరువాత భావోద్వేగాలకు గురవుతున్నానని తెలిపారు. ఏ ప్రాంతానికి వెళ్లినా అన్న మీ సీటు గెలవాలి అని చెబుతున్నారని తెలిపారు.


వైసీపీ శ్రేణులను టీడీపీలోకి ఆహ్వానిస్తున్న యార్లగడ్డ వెంకట్రావు

- పార్టీలో చేరినవారు వీరే..

వైసీపీ సీనియర్ నేత డాక్టర్ దుట్టా రామచంద్రరావు సమీప బంధువు, ముఖ్య అనుచరుడు అయిన చిన్నాల లక్ష్మీనారాయణ, న్యాయవాది అమార్తల సోముశేఖర్‌తో పాటు మరికొందరు వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు.

మహిళ దారుణ హత్య


షేక్ షకీలా (ఫైల్)

పెనమలూరు, ఏప్రిల్ 27 : అనుమానమే పెనుభూతమై ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. ఈ దుర్ఘటన తాడిగడప విద్యానగర్ కాలనీలో శుక్రవారం జరిగింది. పెనమలూరు సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాలు యనమలకుదురుకు చెందిన షేక్ షకీలా (40), రావులపాలెం మండలం దేవరపల్లికి చెందిన శీలం శ్రీనివాసరావులకు ఇద్దరికీ రెండవ వివాహం. తొమ్మిదేళ్ల కిందట ఫేస్‌బుక్‌లో ఒకరికొకరు పరిచయమయిన వీరు వివాహం చేసుకొని యనమలకుదురులో నివాసముంటున్నారు. శ్రీనివాసరావు ఎలక్ట్రీషియన్ కాగా, షకీలా ఆర్‌ఎంపీగా పని చేస్తోంది. చెడు వ్యసనాలకు బానిసయిన శ్రీనివాసరావు షకీలాను తరచూ అనుమానిస్తూ శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేస్తుండడంతో గత కొద్ది రోజులుగా కుమార్తెకు ఫోన్‌లో చెప్పి బాధపడుతుండేది. ఈ క్రమంలో నివాసాన్ని తాడిగడప విద్యానగర్ కాలనీకి నెల రోజుల క్రితం మార్చారు. ఈనెల 26న శ్రీనివాసరావు డ్యూటీ నుంచి వచ్చేసరికి షకీలా ఫోన్‌లో వేరెవరితో మాట్లాడడం చూసి ప్రశ్నించాడు. ఆమె సరిగా సమాధానం చెప్పకపోవడంతో అనుమానించి మృతురాలు చున్నీతో మెడను బిగించి హత్య చేశాడు. మృతి చెందిందని నిర్ధారించుకొని అక్కడి నుంచి పారిపోయాడు. మృతురాలు కుమార్తె షాహీనా విషయం తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దర్యాప్తు చేసిన పోలీసులు శ్రీనివాసరావును అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

దుర్గగుడిలో గణపతికి ప్రత్యేక అర్చనలు

వన్‌టౌన్, ఏప్రిల్ 27 : దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంలో శనివారం సంకటహర చతుర్థి సందర్భంగా ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. స్వామివారికి సహస్రనామార్చన నిర్వహించారు. గరికతో పాటు ఏకవింశతి పూజ చేశారు. ఇదే సందర్భంలో సర్వసంకటాలు హరించాలని సంకల్పం చెబుతూ గణపతి హోమాన్ని నిర్వహించారు. అంతకముందు స్వామివారి విగ్రహానికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో కేఎస్ రామారావు దంపతులు పాల్గొన్నారు. గణపతి హోమం వల్ల చాలా శుభాలు కలుగుతాయనే నమ్మకంతో ప్రతి నెలా సంకటహర చతుర్థి నాడు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

- అన్నవితరణకు విరాళం

దుర్గగుడిలో జరుగుతున్న అన్నవితరణకు కృష్ణాజిల్లా నూజివీడులోని ఎస్‌వీపీఎన్ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి దంపతులు శనివారం ఆలయానికి విచ్చేసి రూ.1,00,116 విరాళాన్ని ఏఈవో రమేష్ ద్వారా అందజేశారు. అమ్మవారి దర్శనానంతరం ఆశీర్వచనం, శేషవస్త్రం, ప్రసాదం తదితరాలను దాతకు అందజేశారు.

హ్యాట్రిక్ కొట్టిన వెన్నం జ్యోతి సురేఖ

- వరల్డ్‌కప్‌లో వ్యక్తిగత, మిక్స్‌డ్, టీమ్ ఈవెంట్లలో స్వర్ణాలు



సత్తాచాటిన విజయవాడ ఆర్చర్ జ్యోతి సురేఖ

విజయవాడ స్పోర్ట్స్, ఏప్రిల్ 27 : ఏషియన్ గేమ్స్ ఛాంపియన్, ప్రపంచ నెంబర్-3 ఏపీ యువ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ షాంఘైలో జరుగుతున్న వరల్డ్‌కప్ స్టేజ్-1 ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో హ్యాట్రిక్ స్వర్ణాలతో శనివారం మెరిసింది. ఉమెన్ కాంపౌండ్ టీమ్ ఈవెంట్‌లో జ్యోతి, అదితి స్వామి, ప్రణీత్‌కౌర్ జోడి అత్యంత ప్రతిభ కనపర్చి ఇటలీపై 236-225 పాయింట్లతో నెగ్గి స్వర్ణం సాధించారు. వ్యక్తిగత ఈవెంట్‌లో మెక్సికో ఆర్చర్ బెకర్రాపై టై బ్రేకర్‌లో స్వర్ణం వశం చేసుకుంది. మిక్స్‌డ్ ఈవెంట్‌లో జ్యోతి సురేఖ, వర్మతో జతకట్టి ఎస్తోనియా జంటపై 158-157 పాయింట్లతో అనూహ్య విజయంతో స్వర్ణం వశం చేసుకుంది.

దుర్గమ్మ గోపురం స్వర్ణతాపడానికి విరాళం

వన్‌టౌన్, ఏప్రిల్ 27 : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో దుర్గమ్మవారు కొలువైన ఆలయ గోపురంలోని సగభాగానికి స్వర్ణతాపడం చేసేందుకు దేవస్థానం విరాళాలు సేకరిస్తోంది. ఇందుకోసం తాజాగా ప్రారంభించిన డోనర్‌సెల్‌కు దాతలు విరాళాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం విజయవాడకు చెందిన సత్యసాయిబాబారెడ్డి, హనుమంతు రాజేశ్వరరావు రూ.1,01,116 చొప్పున ఈఈ కోటేశ్వరరావు ద్వారా చెక్కురూపంలో విరాళం అందించారు. ఇదే సమయంలో బండి కళావతి, ఆంజనేయులు సంయుక్తంగా రూ.1,00,116 విరాళం అందించారు. అమ్మవారి దర్శనం అనంతం దాతలకు అమ్మవారి ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రం, ఆశీస్సులు అందించారు.

- ధర్మపథం వేదికపై...



ఆలయంలోని ధర్మపథం వేదికపై శనివారం చెన్నైకు చెందిన మైత్రి సెంటర్ ఆఫ్ ఆర్ట్స్ నృత్యకారులు గణేశ కౌతుకం, గురు సమర్పణం, కావడి చిందు, శివశక్తి ఐక్యం, నాగిని, శివోహం, పశుపతీశ్వరం, దుర్గ తిల్లానా వంటి ప్రదర్శనలు ఇచ్చారు. మంగళ సమర్పణ నృత్యం చేశారు. అతిథి అరుణ్, దీప్సిక అరుణ్, ఆర్.స్వాతి, ఆర్.శ్వేత, బి.నివాసిని, ఆర్.శ్రీదేవి, గాయత్రి, ఆనంద్ నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.

సుజనాకు ఎంఆర్‌పీఎస్ మద్దతు

విద్యాధరపురం, ఏప్రిల్ 27 : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కూటమి బలపరచిన బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరికి తమ సంపూర్ణ మద్దతు అందజేస్తున్నట్లు ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరపోగు వెంకటేశ్వరరావు తెలిపారు. భవానీపురంలోని బీజేపీ ఎన్నికల కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అణగారిన వర్గాలు దళితుల అభివృద్ధి కోసం మాట్లాడుతున్న సుజనా చౌదరికి తాము మద్దతు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు పాల్వాయి దాసు, సుబ్బారావు, నాగేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సుజనాకు మద్దతుగా మాల మహాసభ తీర్మానం

విద్యాధరపురం : పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కూటమి బలపరచిన బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరికి మద్దతు ఇచ్చేందుకు మాల మహాసభ తీర్మానం చేసిందని ఏపీ మాలమహాసభ అధ్యక్షుడు మల్లెల వెంకట్రావ్ అన్నారు. శనివారం భవానీపురంలోని బీజేపీ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలకతీతంగా మాలలందరూ సుజనా చౌదరికి మద్దతు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. అన్ని కులాలకు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసిన జగన్ మాలల విషయంలో మాత్రం నిర్లక్ష్యం చేశారని పేర్కొన్నారు. మాలలందరూ సుజనా చౌదరిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

ముస్లిం రిజర్వేషన్‌కు చంద్రబాబు మద్దతు : ఫతావుల్లా

విద్యాధరపురం , ఏప్రిల్ 27 : ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్‌కు చంద్రబాబు మద్దతు ఉందని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫతావుల్లా అన్నారు. శనివారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్లింల విషయంలో వైసీపీ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని బీజేపీ పేరు చెప్పి మత ఘర్షణలు రెచ్చగొట్టి ఈ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని సోషల్ మీడియాలో అబద్ధపు ప్రచారాలను వ్యాప్తి చేస్తున్నారని విమర్శించారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో జగన్‌రెడ్డి ఏనాడైన ముస్లింల రిజర్వేషన్ గురించి మాట్లాడారా అని ప్రశ్నించారు. విజయవాడ పార్లమెంట్ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేశినేని శివనాథ్ (చిన్ని)కి 2 లక్షలకుపైగా మెజారిటీ వస్తుందని చెప్పారు. నాయకులు షేక్ కరీముల్లా, రజావుల్లా, అబ్దుల్ కరీమ్, తమీమ్ అన్సార్, అబ్దుల్ ఖరీఫ్, నూరుద్దీన్, జాహీర్ తదితరులు పాల్గొన్నారు.

ఐదో రౌండ్‌కు అంతర్జాతీయ చెస్ టోర్నీ


చెస్ టోర్నీలో తలపడుతున్న క్రీడాకారులు

విజయవాడ స్పోర్ట్స్, ఏప్రిల్ 27 : కానూరు సమీపంలోని షామ్‌రాక్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో స్కార్క్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో రూ.5 లక్షల ప్రైజ్‌మనీతో నిర్వహిస్తున్న తొలి అంతర్జాతీయ చెస్ టోర్నీ మూడోరోజు శనివారం నాటికి ఐదు రౌండ్లు పోటీలు పూర్తి అయ్యాయి. పది రౌండ్ల పోరులో ఇప్పటికే ముగిసిన ఐదు రౌండ్ల పోరులో ఐదుకు ఐదు పాయింట్లతో ఎన్, విహాన్ కార్తికేయ (తెలంగాణ), ఎండి. ఇమ్రాన్(విజయవాడ) ముందంజలో కొనసాగుతున్నారు. తర్వాత స్థానాల్లో 4.5 పాయింట్లతో జ్ఞానసాయి సంతోష్ (కాకినాడ) శ్రీ సాహిల్ షౌనత్ (తెలంగాణ), శివాంశిక (తెలంగాణ), పి.హరీష్ సాయిరామ్(అమెరికా), డి.ధ్రువేష్ (గుంటూరు), ఎ.హేమల్ వర్షన్ (నెల్లూరు), శ్రీ చరణ్ (తెలంగాణ), కంది సంతోష్ సాయి కార్తీక్ (తెలంగాణ) నిలిచారు. ఈ నెలాఖరు వరకు జరిగే ఈ ఐదు దేశాల అంతర్జాతీయ చెస్ టోర్నీకి పకడ్బందీ ఏర్పాట్లును చేసినట్లు అకాడమీ డైరెక్టర్ తాళ్ల నరేష్ తెలిపారు.

నగరంలో నేషనల్ సిల్క్ ఎక్స్‌పో



అజిత్‌సింగ్‌నగర్, ఏప్రిల్ 27 : నగరంలోని శ్రీ శేష సాయికల్యాణ మండపంలో నేషనల్ సిల్క్ ఎక్స్‌పో వారు సిల్క్ వస్త్రాల ప్రదర్శన శనివారం ప్రారంభించారు. ఈనెల 27 నుంచి మే 1వ తేదీ వరకు వస్త్ర ప్రదర్శన జరగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 100 మందికిపైగా డిజైనర్లు, చేనేత పనివారు రూపొందించిన అత్యంత అద్భుతమైన వస్త్రాలు, ఆకర్షణీయమైన ఫ్యాషన్ జ్యూయలరీ ఉత్పత్తులను ఈ ఎక్స్‌పోలో అందిచనున్నట్లు సంస్థ ప్రతినిధి తెలిపారు. ఉదయం 11 నుంచి రాత్రి 8.30 గంటల వరకు ఎక్స్‌పో నిర్వహించనున్నట్లు అన్ని రకాల డెబిట్, క్రెడిట్ కార్డుల చెల్లింపులు స్వీకరిస్తారని ఈ అవకాశాన్ని నగర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

పాలిసెట్ పరీక్షకు 87.91 శాతం హాజరు

భారతీనగర్, ఏప్రిల్ 27 : పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశానికి శనివారం నిర్వహించిన పాలిసెట్-2024 ప్రవేశ పరీక్ష ఎన్టీఆర్ జిల్లాలో సజావుగా జరిగింది. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం పరీక్ష కేంద్రాల్లో 6,870 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. తిరువూరులోని 4 సెంటర్లలో 1196 మంది, నందిగామలోని 5 సెంటర్లలో 1281 మంది, విజయవాడలోని 11 సెంటర్లలో 4393 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష జరిగింది. ఎన్టీఆర్ జిల్లాలో 87.91 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.విజయసారథి తెలిపారు. వివిధ పరీక్షా కేంద్రాలను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.విజయసారథి, స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ ఎస్.సురేష్ పర్యవేక్షించారు.



అనుకున్నదొకటి... అయినది ఒకటి అన్నట్లైంది వేసవి రిలీజ్‌ల విషయంలో టాలీవుడ్ పరిస్థితి. ఈసారి వేసవికి కుమ్మేద్దాం, బాక్సాఫీసును దున్నేద్దాం అనుకున్నాయి చిత్రబృందాలు. కానీ బాక్సాఫీసు బరిలోకి దిగేందుకు కర్చీఫ్ వేసినా తీరా వెనక్కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.



వేసవి వద్దు వాయిదా ముద్దు

తాటి ముంజలు, మామిడిపండ్ల మధురిమతో పాటు పోటాపోటీగా విడుదలయ్యే సినిమాలతో వేసవి ప్రేక్షకులకు చక్కని వినోదం పంచుతుంది. అయితే ఈ ఏడాది వేసవి సీజన్ మాత్రం బాక్సాఫీసు దగ్గర నిస్సారమైంది. మండే ఎండలు, సార్వత్రిక ఎన్నికలు, ఐపీఎల్ వినోదం, సినిమా సిద్ధమవకపోవడం... వెరసి టాలీవుడ్ అంతా వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఫలితంగా సినిమాలు బరిలోకి దిగినట్టే దిగి వెనుకంజ వేయాల్సివస్తోంది. ఎప్పటిలానే ఈ ఏడాది కూడా వేసవిలో బరి లక్ష్యంగా పలువురు అగ్రహీరోలు తమ చిత్రాలతో సిద్ధమయ్యారు. కానీ రకరకాల కారణాలతో వెనక్కు తగ్గాల్సి వచ్చింది. అయితే ఇది ఒక్క తెలుగు సినిమాలకు మాత్రమే పరిమితమవలేదు. ఇతర పరిశ్రమల్లోనూ పలు సినిమాలు వాయిదా బాట పట్టాయి.

మే నుంచి జూన్‌కు కల్కి

కొన్ని సినిమాలు షూటింగ్ పెండింగ్ ఉండడం వల్ల విడుదల తేదీలు వెనక్కు జరపాల్సి వచ్చింది. ఈ సమస్యతోనే 'కల్కి 2898 ఏడీ' ముందు ప్రకటించిన తేదీన కాకుండా కొత్త తేదీకి మారాల్సి వచ్చిందనేది టాక్. భారీ అంచనాలతో వస్తున్న ఈ సినిమాను వేసవి బరిలో దింపాలనే ఆలోచనతోనే నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ ముందుగానే తేదీని ప్రకటించింది. మే 9న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. విడుదలకు ఇంకొన్ని రోజులు ఉండనగా మే నుంచి జూన్ చివరకు రిలీజ్ డేట్ మారింది. అంటే దాదాపు రెండు నెలలు వెనక్కు వెళ్లినట్లే.





▸▸ కొరటాల శివ దర్శకత్వంలో జూనియర్ ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' చిత్రం కూడా ఏప్రిల్ నెలలోనే రావాల్సి ఉంది. ఈ నెల 5నే తొలి భాగాన్ని విడుదల చేస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. అయితే వీఎఫ్ఎక్స్ పనులు ఆలస్యం అవ్వడం, షూట్ మధ్యలో విలన్ పాత్రధారి సైఫ్ అలీఖాన్ గాయపడడంతో ఆ తేదీకి రిలీజ్ చేయడం సాధ్యపడలేదు. దాంతో వేసవికి అనుకున్నది కాస్తా ఆరు నెలలు వాయిదాపడి దసరా సందర్భంగా అక్టోబర్ 10న 'దేవర' చిత్రం వస్తోంది. ఏప్రిల్ 5న 'దేవర' రాకపోవడంతో విజయ్ దేవరకొండ అదే తేదీన 'ఫ్యామిలీస్టార్' చిత్రంతో థియేటర్ల దగ్గర సందడి చేసిన విషయం తెలిసిందే.

▸▸ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ హీరోగా నటిస్తున్న 'డబుల్ ఇస్మార్ట్'ను కూడా మార్చి 8న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనుకున్నారు. కానీ చిత్రీకరణ పూర్తవకపోవడంతో ఆ తేదీకి తీసుకురాలేకపోయారు. జూన్‌లో ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇక చిన్న, మీడియం రేంజ్ సినిమాల గురించి చెప్పేదేముంటుంది. అవి



కూడా వాయిదా బాట పట్టాయి. పెద్ద సినిమాలు లేకపోతే థియేటర్లలో చిన్న సినిమాలు సందడి చేయాలి. కానీ ఇన్ని ప్రతికూలతల మధ్యన విడుదలైనా ప్రేక్షకాదరణ కష్టమని భావించి చిన్న సినిమాల నిర్మాతలు వెనుకంజవేశారు.

మిడ్‌రేంజ్‌దీ అదే బాట

కొంచెం గ్యాప్ తర్వాత నవదీప్ హీరోగా వస్తున్న చిత్రం 'లవ్ మౌళి'. ఈ నెల 19న ఈ సినిమా విడుదలవ్వాల్సి ఉండగా వాయిదా పడింది. ఆశిష్, వైష్ణవి చైతన్య జంటగా నటించిన హారర్ మూవీ 'లవ్ మీ'. ఈ నెల 25న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఐపీఎల్, ఎన్నికల వేడి నేపథ్యంలో ఒక నెల ఆలస్యంగా మే 25న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే 'పలాస' ఫేం రక్షిత్ అట్లూరి కథానాయకుడిగా నటించిన 'శశివదనే' చిత్రం కూడా ఈ నెల 5న రావాల్సింది. తర్వాత 19కు మారి, ఆపై వాయిదా పడింది. నారా రోహిత్ కమ్‌బ్యాక్ మూవీ 'ప్రతినిధి 2'. ఈ నెల 25న విడుదలవాల్సి ఉండగా వాయిదా వేస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. అలాగే 26న విడుదలవ్వాల్సిన చిన్న చిత్రం 'సీతా కల్యాణ వైభోగమే' కూడా వాయిదా పడింది.

డబ్బింగ్ సినిమాలూ వాయిదా

స్ట్రెయిట్ చిత్రాలకు ధీటుగా పలు పరభాషా చిత్రాలు కూడా ఈ వేసవి బరిలో నిలిచాయి. కొన్ని డబ్బింగ్ చిత్రాల కోసం తెలుగు ప్రేక్షకులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆ జాబితాలో ముందు వరుసలో ఉన్నది విక్రమ్ 'తంగలాన్' చిత్రం. ప్రచార చిత్రాల్లో గిరిజన నాయకుడి పాత్రలో విక్రమ్ నటన ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. పా. రంజిత్ దర్శకుడు. తొలుత ఈ సినిమాను జనవరి 26న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత ఏప్రిల్ 12న కొత్త డేట్‌ను ఖాయం చేశారు. కానీ ఆ తేదీకీ సినిమా రాలేదు. వాయిదాకు గల కారణాలపై చిత్రబృందం ఎక్కడా స్పందించలేదు. ఇప్పటివరకూ కొత్త తేదీని కూడా ప్రకటించిందీ లేదు.

▸▸ సూర్య నటించిన భారీ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ 'కంగువ'ను కూడా వేసవి బరిలో దింపాలనుకున్నారు. కానీ నిర్మాణానంతర కార్యక్రమాలకు అనుకున్నదానికన్నా చాలా ఎక్కువ సమయం పట్టడంతో ఏకంగా ఈ ఏడాది చివరకు మారింది. శివ దర్శకత్వంలో కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలున్నాయి.



▸▸ తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మరో భారీ చిత్రం 'ఇండియన్ 2'. శంకర్ దర్శకత్వంలో కమల్‌హాసన్ కథానాయకుడిగా వచ్చిన 'ఇండియన్'కు ఇది సీక్వెల్. గతేడాది దసరా, దీపావళికే ఈ సినిమాను రిలీజ్ చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేసింది. అనేక ఆటంకాలతో చిత్రీకరణ పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. దీంతో ఈ ఏడాది వేసవికి రిలీజ్ చేస్తామని నిర్మాణ సంస్థ లైకా తెలిపింది. కానీ విజువల్ ఎఫెక్ట్స్ పూర్తవకపోవడంతో చివరకు జూన్‌లో విడుదల చేస్తామని ప్రకటించారు కానీ తేదీ మాత్రం ఖరారు చేయలేదు. ఈ సినిమా ప్రభావం రామ్‌చరణ్ 'గేమ్ చేంజర్' షూటింగ్ పైన పడింది. ఈ చిత్రానికి కూడా శంకర్ దర్శకుడు కావడం, ఆయన రెండు పడవల ప్రయాణం వల్ల చిత్రీకరణ అనుకున్న విధంగా సాగలేదు. దాంతో 'గేమ్ ఛేంజర్' వేసవికి రాలేకపోయాడు. ఈ సినిమా సెప్టెంబర్, అక్టోబర్‌లో ప్రేక్షకుల ముందుకు రావొచ్చని డాక్టరేట్ అందుకున్న సందర్భంలో రామ్ చరణ్ చెప్పారు. తమన్నా, రాశీ ఖన్నా నటించిన 'అరణ్మణై 4' చిత్రం తెలుగులో 'బాక్' పేరుతో విడుదలవుతోంది. ఈ చిత్రం కూడా వారం ఆలస్యంగా మే 3న థియేటర్లలోకి వస్తోంది. ఈ తేదీన రావాల్సిన సత్యదేవ్ 'కృష్ణమ్మ' చిత్రం వారం వెనక్కి జరిగి మే 10న విడుదల అవుతోంది.

శ్రుతి హాసన్, శంతను బ్రేకప్?





సెలబ్రిటీల ప్రొఫెషనల్ లైఫ్ కంటే వ్యక్తిగత జీవితాల్లోని విషయాలే ఎక్కువగా జనాకర్షణ పొందుతుంటాయి. ఈ కోవలో తాజాగా కమల్ హాసన్ కూతురు, ప్రముఖ నటి శ్రుతి హాసన్ కూడా చేరారు. శ్రుతి కొన్నాళ్లుగా చిత్రకారుడు శంతను హజారికాతో లవ్‌లో ఉందని, నాలుగేళ్లుగా ఇద్దరు కలసి సహజీవనం కూడా చేస్తున్నారనే గాసిప్స్ సినీ వర్గాల్లో చాలా కాలం నుంచి చక్కర్లు కొడుతున్నాయి. వీటికి ఊతమిస్తూ ఇద్దరూ కలసి బయట తిరగడం వారి రిలేషన్‌పై వస్తున్న ఊహాగానాలకు మరింత బలాన్ని పెంచాయి. కానీ సడన్‌గా వీరు విడిపోయారంటూ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. వీరిద్దరూ విడిపోయారని, ఇన్‌స్టాగ్రామ్‌లో కూడా ఒకరినొకరు అన్‌ఫాలో చేశారని టాక్. వీటిని నిజం చేసేలా శ్రుతి హాసన్, శంతనుతో ఇన్‌స్టాగ్రామ్‌లో ఉన్న ఫొటోలను డిలీట్ చేశారు. ఈ బ్రేకప్ విషయంపై క్లారిటీ కోసం మీడియా శంతనుని ప్రశ్నించగా "నాకు ఆ విషయంపై స్పందించడం ఇష్టం లేదు" అని అన్నారు. శ్రుతి హాసన్ కూడా ఈ విషయంపై మాట్లాడ్డానికి ఇష్టపడలేదు. వీరు నెల క్రితమే విడిపోయారని, ప్రస్తుతం ఒంటరిగా ఉంటున్నారని తెలుస్తోంది. కాగా, ఈ ఏడాది ఆరంభంలో హజారికాను శ్రుతి భర్తగా ఇన్‌స్టాగ్రామర్ ఒర్రీ ఓ సందర్భంలో పేర్కొన్నారు. ఈ విషయంపై ఇన్‌స్టాగ్రామ్‌లో స్పందించిన శ్రుతి "నేను హజారికాను పెళ్లి చేసుకున్నానని వస్తున్న విషయాల్లో నిజం లేదు. నా జీవితంలో జరిగే ముఖ్యమైన విషయాల్ని చెప్పాలనుకుంటే కచ్చితంగా నేనే స్వయంగా అందరికీ చెప్తాను. నా గురించి ఏమీ తెలియకుండా ప్రచారం చేసే వారు ఆ ప్రయత్నాల్ని ఆపండి" అని పోస్ట్ చేశారు.

అవి చాలా దారుణమైన రోజులు

సినిమా సినిమాకు ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంటూ నటించిన కొన్ని సినిమాలకే బాలీవుడ్‌లో టాప్ యాక్టర్స్‌లో ఒకరిగా పేరు తెచ్చుకున్నారు మాజీ విశ్వ సుందరి ప్రియాంక చోప్రా. బాలీవుడ్‌లో మంచి అవకాశాలతో కొనసాగే సమయంలోనే ఆమె 2017లో 'బేవాచ్' సినిమాతో హాలీవుడ్‌లోనూ అడుగుపెట్టారు. తాజాగా, ఓ పాడ్‌కాస్ట్‌లో హాలీవుడ్‌లోకి ఎంటర్ అయిన తొలినాళ్లలో తనకెదురైన అనుభవాలను ప్రియాంక పంచుకున్నారు.

"హాలీవుడ్‌లో నేను ఎంటర్ అయ్యే సమయానికి ఇండియాలో నేను మోస్ట్ బిజియెస్ట్ యాక్టర్‌ను. కెరీర్ పీక్ టైమ్‌లో నేను బాలీవుడ్‌ను వదిలి హాలీవుడ్‌లో అడుగు పెట్టా. హాలీవుడ్‌లో నా నటనా ప్రస్థానం ఎర్ర తివాచీ పరిచినంత ఆహ్లాదకరంగా ఏమీ సాగలేదు. అక్కడ ఎంటర్ అయిన కొన్ని రోజులు ఏమీ తోచేది కాదు. ఒంటరితనం చుట్టుముట్టేది. ఇండస్ట్రీ కొత్త కావడం, పరిచయస్తులు కూడా ఎవరూ లేకపోవడం మూలాన ఆ రోజులు చాలా దారుణంగా ఉండేవి. నా బాధలు, ఆందోళనలు ఎవరితోనూ షేర్ చేసుకునే అవకాశం ఉండేది కాదు. ఈ పరిస్థితులు నన్ను ఓ రకంగా కుంగదీశాయి. నా జీవితంలోనే అత్యంత చీకటి రోజులను నేను ఆ సమయంలోనే గడిపాను. నన్ను హాలీవుడ్ ప్రముఖులు స్టార్‌గా చూసే వారు కాదు. నాకు ప్రమోషన్స్ కూడా ఉండేవి కావు. దీని క్కారణం హాలీవుడ్ ఇండస్ట్రీ నన్ను మళ్లీ నన్ను జీరో నుంచి మొదలు పెట్టాలని బలవంతం చేయడమే. నేను ఈ సవాల్‌కు వెనుకాడలేదు. నా ధైర్యాన్నంతా కూడదీసుకుని ఆ కష్ట కాలాలను ఎదుర్కొన్నాను. నాకు ఏదైనా సమస్యను వెంటనే పరిష్కరించుకోవడం అలవాటు. ఇదే అక్కడ అప్లయ్ చేశా. ఆ రోజులు నాకెన్నో కొత్త జీవిత పాఠాలను నేర్పాయి" అని చెప్పారు. ప్రస్తుతం ప్రియాంక హాలీవుడ్‌లో వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్టైన్‌మెంట్ స్టార్ జాన్ సీనాతో కలిసి 'హెడ్స్ ఆఫ్ స్టేట్' అనే యాక్షన్ కామెడీ చిత్రంలో నటిస్తున్నారు. అలాగే డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో త్వరలోనే విడుదల కానున్న 'టైగర్' అనే డాక్యుమెంటరీలో ఓ ఆడపులి పాత్రకు తన గొంతును అందించారు.




'సిటాడెల్' ఇండియన్ వర్షన్ 'హనీ బన్నీ'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమవుతున్నారు సమంత. నటిగా వరుస సినిమాలతో అభిమానుల్ని అలరించిన సమంత..ఈ మధ్య సరికొత్త పనిలో నిమగ్నమయ్యారు. అదే పాడ్‌కాస్టింగ్. యూట్యూబ్‌లో నిర్వహిస్తున్న ఈ పాడ్‌కాస్ట్‌లో ఆమె తాజాగా అభిమానులు, ఆరోగ్యం గురించి మాట్లాడారు. "నటిగా నాకు ఇంత మంది అభిమానులు సొంతం అవుతారని కలలో కూడా ఊహించలేదు. సిని



అది నా అదృష్టం

మాల పరంగా, నా ఆరోగ్యం విషయంలో వారి ఆదరాభిమానాల్ని చూస్తుంటే చాలా ఆనందం కలుగుతుంది. నిజానికి నేను వారిని చూసి చాలా విషయాలు నేర్చుకున్నాను. అలాగే ఎన్నో విషయాల్లో నా అభిప్రాయాలనూ మార్చుకున్నాను. అభిమానుల వల్ల నాకు చాలా విషయాలపై స్పష్టమైన అవగాహన వచ్చింది. ఆ అనుభవాలతోనే నేను ఈ పాడ్‌కాస్టింగ్ మొదలుపెట్టాను. నా మాటలు కొద్దిమందికి ఉపయోగపడినా సంతోషమే. నా సినీ ప్రయాణం మొదలై ఇన్నేళ్లయినా ఇప్పటికీ నా మాటని గౌరవించే అభిమానులు దొరకడం నేను చేసుకున్న అదృష్టం. జీవితంలో మెంటల్ హెల్త్‌కు, శారీరక ఆరోగ్యానికి బ్యాలెన్స్ ఉండాలి. లేకుంటే ఫిట్‌గా ఉండలేం" అని చెప్పారు.

రజనీకాంత్ ఛాన్స్‌ని దక్కించుకున్న చిరంజీవి



అంతవరకు హీరో కృష్ణ చిత్రాల్లో అతిథి పాత్రలు పోషించిన వర్ధమాన నటుడు చిరంజీవి ఆయనతో సమాంతర పాత్రను పోషించిన చిత్రం 'తోడుదొంగలు.' హీరో కృష్ణ అగ్ర కథానాయకుడిగా వెలుగుతున్న రోజులవి. అప్పటివరకు చిన్న హీరోలతో లో బడ్జెట్ సినిమాలు నిర్మించిన నిర్మాత మహేంద్ర కృష్ణ హీరోగా ఓ భారీ సినిమా తీయాలని నిర్ణయించుకున్నారు. కథ కోసం అన్వేషిస్తున్న సమయంలో హిందీ హీరో దేవానంద్‌తో ఆయన సోదరుడు విజయ్ ఆనంద్ రూపొందించిన 'తేరే మేరే సప్నే' చిత్రం నిర్మాతల దృష్టిని ఆకర్షించింది. ఆ సినిమాలో హేమమాలిని, ముంతాజ్ కథానాయికలు. హీరో కృష్ణకు కూడా ఆ సినిమా బాగా నచ్చింది. తెలుగులో కూడా హేమమాలినినే హీరోయిన్‌గా తీసుకుందామని అనుకొన్నారు. ఆమెతో మాట్లాడారు కూడా. అయితే అది క్లాస్ మూవీ. కృష్ణ లాంటి మాస్ హీరోతో అటువంటి సినిమా తీయడానికి నిర్మాత మహేంద్ర భయపడి వెనుకంజ వేశారు.


ఆ తర్వాత నిర్మాత మహేంద్ర, దర్శకుడు కె.వాసు, రచయిత జంధ్యాల కూర్చుని 'తోడుదొంగలు' కథ తయారు చేశారు. అందులో ఇద్దరు హీరోలు ఉండడంతో కృష్ణ, రజనీకాంత్ కాంబినేషన్ బాగుంటుందని ఆయన డేట్స్ కోసం ప్రయత్నించారు. అయితే ఆ సమయంలో రజనీకాంత్ బిజీగా ఉండి డేట్స్ ఎడ్జెస్ట్ చేయలేక పోయారు. అప్పుడు వారి దృష్టి చిరంజీవి మీద పడింది. అంతకుముందు మహేంద్ర నిర్మించిన 'ఆరని మంటలు' చిత్రంలో హీరోగా నటించిన చిరంజీవి ఈ ఆఫర్ విని ఎగిరి గంతేశారు. ఎందుకంటే ఆ సినిమాలో ఇద్దరు హీరోలకూ సమాన ప్రాధాన్యం ఉంది. ఎదుగుతున్న దశలో ఇటువంటి చాన్సు రావడం అదృష్టమే కదా.


ఈ షూటింగ్ తొలి రోజున హీరో కృష్ణ వేసుకున్న డ్రెస్ కంటే చిరంజీవి డ్రెస్ బాగుంది. అది చూసి కృష్ణ ఏమంటారో అని నిర్మాత మహేంద్ర కొంత కంగారు పడ్డారు. . అయితే కృష్ణ బోళా మనిషి కదా. అసలు పట్టించుకోలేదు. మరో హీరో అయితే పెద్ద గొడవ జరిగేదేమో?. ఈ చిత్రంలో కృష్ణ చిరంజీవి అన్నదమ్ములుగా నటించారు. వారి తండ్రిగా సత్యనారాయణ నటించారు ఈ చిత్ర నిర్మాణంలో జరిగిన ఓ సంఘటన గురించి చెప్పాలి. అదేమిటంటే.. ఇందులో కృష్ణ చిరంజీవి మీద ఒక పాట తీశారు. పాటలో భాగంగా మోటార్ బైక్ మీద చిరంజీవి రకరకాల విన్యాసాలు చేస్తారు. 'మీరు కూడా చేస్తారా' అని దర్శకుడు వాసు అడిగితే 'ఇలాంటివి మనం చాలా చేశాం. చిరంజీవి పైకి రావాల్సిన కుర్రాడు. అతన్ని చేయనివ్వండి' అన్నారు కృష్ణ. ఆయన సహృదయతకు ఇది ఒక నిదర్శనం.

ఈ వారమే విడుదల

ఈ ఆదివారం నుంచి వచ్చే శనివారంలోగా విడుదలవుతున్న సినిమాలు, వెబ్‌సిరీస్‌ల వివరాలు

ఓటీటీ వేదిక	సినిమా/సిరీస్	విడుదల తేదీ
నెట్‌ఫ్లిక్స్		
డియర్	తమిళ చిత్రం	ఏప్రిల్ 28
బాయిలింగ్ పాయింట్ 1	వెబ్‌సిరీస్	ఏప్రిల్ 29
హీరామండి	హిందీ సిరీస్	మే 01
సైతాన్	హిందీ చిత్రం	మే 03
ది ఎ టిపికల్ ఫ్యామిలీ	కొరియన్ సిరీస్	మే 04
అమెజాన్ ప్రైమ్		
ది ఐడియా ఆఫ్ యూ	హాలీవుడ్ మూవీ	మే 2
డిస్నీ ప్లస్ హాట్‌స్టార్		
ది వైల్	వెబ్‌సిరీస్	ఏప్రిల్ 30
జియో సినిమా		
హాక్స్ 3	వెబ్‌సిరీస్	మే 03
వోంకా	హాలీవుడ్ మూవీ	మే 03
ది టాటూయిస్ట్ ఆఫ్ ఆష్‌విజ్	వెబ్‌సిరీస్	మే 03
ఆపిల్ టీవీ ప్లస్		
అకాపుల్కో	వెబ్‌సిరీస్	మే 01







ఆంధ్రజ్యోతి
దిక్సూచి
విజయవాడ ● ఆదివారం 28 ఏప్రిల్ 2024
diksuchi@andhrajyothy.com



అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలో
పీహెచ్‌డీ

హైదరాబాద్‌లోని డా.బీ.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (బీఆర్ఏఓయూ)- పీహెచ్‌డీ (2023-2024) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. నిర్దేశిత జాతీయ పరీక్ష/సంస్థ నిర్వహించే ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూల ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు. ప్రోగ్రామ్ వ్యవధి మూడేళ్లు. గరిష్ఠంగా ఆరేళ్లలో పూర్తి చేయాల్సి ఉంటుంది.



విభాగాలు-సీట్లు
- ఇంగ్లీష్ 5, కామర్స్ 6, ఎడ్యుకేషన్ 7, కెమిస్ట్రీ 1, మేథమెటిక్స్ 2, ఎకనామిక్స్ 1, హిస్టరీ 2, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ 2 సీట్లు ఉన్నాయి.
- నిర్దేశిత జాతీయ పరీక్ష ద్వారా 60 శాతం సీట్లు, సంస్థ నిర్వహించే ఎంట్రెన్స్ టెస్ట్ ద్వారా 40 శాతం సీట్లు భర్తీ చేస్తారు.

అర్హత: విభాగానికి సంబంధించిన సబ్జెక్టులతో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. కనీసం 55 శాతం మార్కులు తప్పనిసరి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు చాలు. జేఆర్ఎఫ్/యూజీసీ నెట్/సీఎస్ఐఆర్ నెట్/స్లెట్/సెట్/ఎంఫిల్ అర్హత ఉన్నవారు ఎంట్రెన్స్ రాయనవసరం లేదు. వీరికి ఇంటర్వ్యూ ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు.

ఎంట్రెన్స్ టెస్ట్: ఇది కంప్యూటర్ బేస్డ్ టెస్ట్. దీనిని ఆంగ్ల మాధ్యమంలో నిర్వహిస్తారు. ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. మొదటిది జనరల్ పేపర్ ఆన్ టీచింగ్ అండ్ రీసెర్చ్ ఆప్టిట్యూడ్. ఇందులో 50 ప్రశ్నలు ఇస్తారు. రెండో పేపర్ అభ్యర్థి ఎంచుకొన్న విభాగానికి సంబంధించి ఉంటుంది. ఇందులో 100 ప్రశ్నలు ఇస్తారు. యూజీసీ నెట్/సీఎస్ఐఆర్ నెట్ సిలబస్‌ను అనుసరించి ప్రశ్నలు అడుగుతారు. ప్రశ్నకు రెండు మార్కులు చొప్పున మొత్తం మార్కులు 300. పరీక్ష సమయం మూడు గంటలు. ఎంట్రెన్స్ టెస్ట్‌లో అర్హత పొందాలంటే కనీసం 50 శాతం మార్కులు రావాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 45 శాతం మార్కులు చాలు. అభ్యర్థులు ఇంటర్వ్యూ సమయంలో రీసెర్చ్ ప్రపోజల్ సబ్మిట్ చేయాలి. ఇంటర్వ్యూకి 30 మార్కులు నిర్దేశించారు. పరీక్ష సిలబస్ కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.

ముఖ్య సమాచారం
- **దరఖాస్తు ఫీజు:** జనరల్ అభ్యర్థులకు రూ.1500; దివ్యాంగులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.1000
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** మే 3
- **హాల్‌టికెట్స్ డౌన్‌లోడింగ్:** మే 20 నుంచి
- **పరీక్ష కేంద్రం:** హైదరాబాద్
- **ఎంట్రెన్స్ టెస్ట్ తేదీ:** మే 25
- **వెబ్‌సైట్:** www.braouonline.in

సంస్కృత విశ్వవిద్యాలయంలో
ప్రాక్ శాస్త్రి ప్రోగ్రామ్

తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం - ప్రాక్ శాస్త్రి ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇది ప్రీ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్. దీని వ్యవధి రెండేళ్లు. గరిష్ఠంగా నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉంటుంది. ఇందులో సంస్కృత భాషకు సంబంధించిన ప్రాథమిక అంశాలు బోధిస్తారు. అభ్యర్థుల ప్రతిభను అనుసరించి నిబంధనల మేరకు స్కాలర్‌షిప్ సౌకర్యం కల్పిస్తారు. మహిళలకు, పురుషులకు విడివిడిగా హాస్టల్స్ ఉన్నాయి.

సీట్ల వివరాలు: మొత్తం 132 సీట్లు ఉన్నాయి. జనరల్ అభ్యర్థులకు 61, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 12, ఓబీసీ అభ్యర్థులకు 32, ఎస్సీ అభ్యర్థులకు 18, ఎస్టీ అభ్యర్థులకు 9 సీట్లు ప్రత్యేకించారు.


ప్రోగ్రామ్ వివరాలు:
- మొదటి ఏడాది ఫస్ట్ లాంగ్వేజ్ కింద ఇంగ్లీష్, సెకండ్ లాంగ్వేజ్ కింద సంస్కృతం/తెలుగు/హిందీ పేపర్లు; మూడు సంస్కృతం పేపర్లు; మేథమెటిక్స్ 1ఎ, 1బి/యోగా అండ్ మెడిటేషన్/హిస్టరీ; కంప్యూటర్స్ పేపర్లు ఉంటాయి.
- రెండో ఏడాది ఇంగ్లీష్, సంస్కృతం/తెలుగు/హిందీ, సాహిత్యం/వ్యాకరణం/జ్యోతిషం/న్యాయం/అద్వైత వేదాంతం/విశిష్టాద్వైత వేదాంతం/ద్వైత వేదాంతం, రెండు సంస్కృతం పేపర్లు, మేథమెటిక్స్ 2ఎ అండ్ 2బీ/యోగా అండ్ మెడిటేషన్/హిస్టరీ, కంప్యూటర్స్ పేపర్లు ఉంటాయి.
- సంప్రదాయ కోర్సులను సంస్కృతంలో, మోడ్రన్ సబ్జెక్టులను ఇంగ్లీష్‌లో, లాంగ్వేజ్ సబ్జెక్టులను ఆ భాషల్లో బోధిస్తారు. కనీసం 75 శాతం అటెండెన్స్ తప్పనిసరి.

అర్హత: ఎస్ఎస్‌సీ/సీబీఎస్ఈ నుంచి పదోతరగతి ఉత్తీర్ణులు; న్యూఢిల్లీలోని రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్ నుంచి పూర్వ మాధ్యమ పూర్తిచేసినవారు; వారణాసిలోని సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయం ఎంట్రెన్స్ ఎగ్జామ్(ఏపీ/తెలంగాణ) ఉత్తీర్ణులు; మహర్షి సాందీపని రాష్ట్రీయ వేద విద్యా ప్రతిష్ఠాన్ నుంచి వేద భూషణ్ సర్టిఫికెట్ పొందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతిలో సంస్కృతం ఒక సబ్జెక్ట్‌గా చదివినవారికి; ఎన్ఎస్‌యూ నుంచి సంస్కృతంలో సర్టిఫికెట్ ప్రోగ్రామ్ పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. అభ్యర్థుల వయసు 2024 ఆగస్టు 15 నాటికి 15 ఏళ్లు మించకూడదు.

- **దరఖాస్తు ఫీజు:** రూ.300
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జూన్ 10
- **వెబ్‌సైట్:** nsktu.ac.in

గాంధీగ్రామ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్‌లో
అకడమిక్ ప్రోగ్రామ్‌లు

దిండిగల్‌లోని గాంధీగ్రామ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్ (జీఆర్ఐ)- అందిస్తున్న పలు అకడమిక్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి నోటిఫికేషన్ వెలువడింది. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, డిప్లొమా, పీజీ డిప్లొమా, డీ ఒకేషనల్, బీ ఒకేషనల్ ప్రోగ్రామ్‌లు అందుబాటులో ఉన్నాయి. ప్రవేశాలు పొందిన అభ్యర్థులకు సంస్థ నిబంధనల ప్రకారం స్కాలర్‌షిప్‌లు ఇస్తారు. వసతి సౌకర్యం ఉంది.



గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లు
- **కోర్సులు:** బీకాం, బీబీఏ, బీఏ ఎకనామిక్స్, బీఎస్సీ(మేథమెటిక్స్/ఫిజిక్స్/ కెమిస్ట్రీ/హోం సైన్స్/టెక్స్‌టైల్ అండ్ ఫ్యాషన్ డిజైన్/జియాలజీ/కంప్యూటర్ సైన్స్/మైక్రోబయాలజీ)
- ఒక్కో ప్రోగ్రామ్ వ్యవధి మూడేళ్లు. ప్రతి ప్రోగ్రామ్‌లో ఆరు సెమిస్టర్లు ఉంటాయి.
- **అర్హత:** కోర్సును అనుసరించి సంబంధిత సబ్జెక్టులతో ఇంటర్/పన్నెండోతరగతి/ తత్సమాన కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. నిర్దేశిత సబ్జెక్టుల వివరాల కోసం వెబ్ సైట్ చూడవచ్చు.

ప్రొఫెషనల్ ప్రోగ్రామ్‌లు
ఎనిమిది సెమిస్టర్ల వ్యవధి గల బీటెక్(సివిల్ ఇంజనీరింగ్), ఆరు సెమిస్టర్ల బీటెక్ సివిల్(లేటరల్ ఎంట్రీ), నాలుగు సెమిస్టర్ల ఎంటెక్(రెన్యూవబుల్ ఎనర్జీ), ఎంసీఏ, ఎంబీఏ, బీఈడీ, ఎంఈడీ; ఎనిమిది సెమిస్టర్ల వ్యవధిగల బీఎస్సీ అగ్రికల్చర్(ఆనర్స్), బీఎస్సీ-బీఈడీ ప్రోగ్రామ్‌లు ఉన్నాయి.

అర్హత: బీటెక్(సివిల్)లో ప్రవేశానికి కనీసం 45 శాతం మార్కులతో ఇంటర్(ఎంపీసీ); ఎంటెక్(రెన్యూవబుల్ ఎనర్జీ)లో ప్రవేశానికి బీఈ/ బీటెక్/ఏఎంఐఈ లేదా(డిప్లొమా/పోస్ట్ డిప్లొమా)(రెన్యూవబుల్ ఎనర్జీ) ఉత్తీర్ణతతోపాటు పీజీ సైన్స్ పూర్తిచేసి ఉండాలి. బీఎస్సీ అగ్రికల్చర్‌కు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, మేథమెటిక్స్/బయోటెక్నాలజీ/మైక్రోబయాలజీ/బయోకెమిస్ట్రీ/కంప్యూటర్ సైన్స్/హోం సైన్స్ సబ్జెక్టులతో ఇంటర్/పన్నెండోతరగతి/తత్సమాన కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. ఎంసీఏలో ప్రవేశానికి మేథమెటిక్స్ ఒక సబ్జెక్ట్‌గా ఇంటర్, డిగ్రీ; ఎంబీఏలో ప్రవేశానికి డిగ్రీ(ఆర్ట్స్/హ్యూమానిటీస్/సైన్స్/అగ్రికల్చర్/ఇంజనీరింగ్); బీఎస్సీ-బీఈడీకి ఎంపీసీ గ్రూప్‌తో ఇంటర్/పన్నెండోతరగతి; బీఈడీకి(డిగ్రీ/పీజీ)(మేథమెటిక్స్/ ఫిజిక్స్/ కెమిస్ట్రీ/బయాలజీ/తమిళం/ఇంగ్లీష్); ఎంఈడీలో ప్రవేశానికి బీఈడీ/ బీఏ బీఈడీ/బీఎస్సీ బీఈడీ/బీఈఎల్ఈడీ/డీఈఎల్ఈడీ ఉత్తీర్ణులై ఉండాలి.

పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లు
ఎంఏ స్పెషలైజేషన్‌లు: తమిళం అండ్ ఇండియన్ లిటరేచర్, హిందీ, ఇంగ్లీష్ అండ్ కమ్యూనికేటివ్ స్టడీస్, రూరల్ డెవలప్‌మెంట్ స్టడీస్, గాంధియన్ స్టడీస్ అండ్ పీస్ సైన్స్, ఎకనామిక్స్
ఎంకాం స్పెషలైజేషన్: కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్
ఎమ్మెస్సీ స్పెషలైజేషన్‌లు: మేథమెటిక్స్ ఫిజిక్స్ కెమిస్ట్రీ, ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్, హోం సైన్స్ అండ్ కమ్యూనికేషన్, టెక్స్‌టైల్స్ అండ్ ఫ్యాషన్ డిజైన్, బోటనీ, జువాలజీ, మైక్రోబయాలజీ, అప్లయిడ్ జియాలజీ అండ్ జియోమాటిక్స్, జియోఇన్ఫర్మాటిక్స్
- ఒక్కో ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. ప్రతి ప్రోగ్రామ్‌లో నాలుగు సెమిస్టర్లు ఉంటాయి.

అర్హత: సంబంధిత సబ్జెక్టులతో బీఏ/బీ లిటరేచర్/బీఎస్సీ/బీఈ/బీటెక్ ఉత్తీర్ణులు అప్లయ్ చేసుకోవచ్చు.

పీజీ డిప్లొమాలు
ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది. రెండు సెమిస్టర్లు ఉంటాయి.
స్పెషలైజేషన్‌లు: స్పేషియల్ టెక్నాలజీస్, అప్లయిడ్ జెరోంటాలజీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కోర్సు, ఎపిగ్రఫీ, యోగ, సస్టయినబుల్ సోషల్ డెవలప్‌మెంట్
అర్హత: స్పేషియల్ టెక్నాలజీకి సైన్సెస్/ఇంజనీరింగ్/టెక్నాలజీ విభాగాల్లో డిగ్రీ ఉత్తీర్ణులు అప్లయ్ చేసుకోవచ్చు. ఎపిగ్రఫీకి మాత్రం ఎంఏ(తమిళం/హిస్టరీ/సంస్కృతం/ఇండియన్ కల్చర్) పూర్తిచేసిన వారు అర్హులు. పీజీ డిప్లొమా ఇన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ కోర్సులో ప్రవేశానికి విడిగా నోటిఫికేషన్ విడుదల చేస్తారు. మిగిలిన ప్రోగ్రామ్‌లకు ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లు
కోర్సులు: ఎంఏ డెవలప్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్, ఎంఏ సోషియాలజీ
- ఒక్కో ప్రోగ్రామ్ వ్యవధి అయిదేళ్లు. ప్రతి ప్రోగ్రామ్‌లో పది సెమిస్టర్లు ఉంటాయి.

అర్హత: ఏదేని గ్రూప్‌తో ఇంటర్/పన్నెండోతరగతి/ తత్సమాన కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.

స్కిల్ బేస్డ్ ప్రోగ్రామ్‌లు
ఆరు సెమిస్టర్ల వ్యవధిగల బీ ఒకేషనల్(ఫామ్ ఎక్విప్‌మెంట్స్ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్/ఫుట్‌వేర్ అండ్ యాక్సరీస్ డిజైన్/రెన్యూవబుల్ ఎనర్జీ/మల్టీ మీడియా ప్రొడక్షన్ టెక్నాలజీ/ఫుడ్ ప్రాసెసింగ్/ఫుడ్ టెస్టింగ్ అండ్ క్వాలిటీ ఎవల్యూషన్/డెయిరీ ప్రొడక్షన్ అండ్ టెక్నాలజీ/ఆర్గానిక్ అగ్రికల్చర్ అండ్ ఎంట్రప్రైజెస్ డెవలప్‌మెంట్); రెండు సెమిస్టర్ల వ్యవధి గల డీ ఒకేషనల్(రిజిస్ట్రేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్/సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్), డిప్లొమా(టూ వీలర్ మెకానిజం అండ్ మెయింటెనెన్స్), సర్టిఫికెట్ ఇన్ టూ వీలర్ టెక్నీషియన్, డిప్లొమా ఇన్ యోగా; నాలుగు సెమిస్టర్ల వ్యవధిగల డిప్లొమా (టెక్స్‌టైల్ టెక్నాలజీ/అగ్రికల్చర్) ప్రోగ్రామ్‌లు ఉన్నాయి.

అర్హత: సంబంధిత గ్రూప్ సబ్జెక్టులతో ఇంటర్/తత్సమాన కోర్సు ఉత్తీర్ణులు అప్లయ్ చేసుకోవచ్చు.

సర్టిఫికెట్ కోర్సులు
ఎపిగ్రఫీ, ఫోక్ ఆర్ట్స్, న్యూస్ రీడింగ్ అండ్ యాంకరింగ్, ట్రాన్స్‌లేషన్, ఫంక్షనల్ మలయాళం, స్పోకెన్ ఇంగ్లీష్, ఫ్రెంచ్, శాటిలైట్ ఇమేజ్ ప్రాసెసింగ్, క్యాన్సర్ రీహాబిలిటేషన్, జీరియాట్రిక్ కేర్, హోం హెల్త్ ఎయిడ్, జనరల్ డ్యూటీ అసిస్టెంట్, బయోఫర్టిలైజర్ ప్రొడక్షన్ టెక్నాలజీ, మొబైల్ అప్లికేషన్స్, ఎనర్జీ/ఆడిటింగ్, డిజాస్టర్ మిటిగేషన్ అండ్ మేనేజ్‌మెంట్, డిజిటల్ ఫొటోగ్రఫీ కోర్సులు ఉన్నాయి. వీటికి సంబంధించిన అర్హత వివరాలను త్వరలో ప్రకటిస్తారు.

ఎంపిక
- డిగ్రీ, ఇంటిగ్రేటెడ్, బీఎస్సీ-బీఈడీ, బీటెక్, ఎంటెక్, పీజీ ప్రోగ్రామ్‌లలో సీయూఈటీ 2024 ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు.
- డిప్లొమా, డీ ఒకేషనల్, బీ ఒకేషనల్ ప్రోగ్రామ్‌లలో ఇంటర్ స్థాయి మార్కులు, కౌన్సెలింగ్ ఆధారంగా అడ్మిషన్స్ ఇస్తారు.
- పీజీ డిప్లొమా ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి సంస్థ నిర్వహించే ఎంట్రెన్స్ టెస్ట్ రాయాలి.

ముఖ్య సమాచారం
- **వయసు:** 2024 జూలై 1 నాటికి డిగ్రీ, డిప్లొమా ప్రోగ్రామ్‌లకు 21 ఏళ్లు; పీజీ డిప్లొమా ఇన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ కోర్సుకు 25 ఏళ్లు; స్కిల్ బేస్డ్ బీఓసీ, డీఓసీ, డిప్లొమా ప్రోగ్రామ్‌లకు 35 ఏళ్లు మించకూడదు. మిగిలిన ప్రోగ్రామ్‌లకు వయోపరిమితి నిబంధనలు లేవు.
- **దరఖాస్తు ఫీజు:** రూ.600
- **దరఖాస్తుకు చివరి తేదీ:** మే 31
- **వెబ్‌సైట్:** www.ruraluniv.ac.in

తెలంగాణలో 150 సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) పోస్టులు

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ పరిధిలోని జూనియర్ విభాగంలో సివిల్ జడ్జీల భర్తీకి హైదరాబాద్‌లోని తెలంగాణ హైకోర్టు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా 2024 సంవత్సరానికి డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన 31 ఖాళీలు; బదిలీల ద్వారా 15 ఖాళీలు; 2024, 2025 సంవత్సరాలకు సంబంధించి డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన(ఫ్యూచర్/యాంటిసిపేటెడ్) 90 ఖాళీలు, బదిలీల(ఫ్యూచర్/యాంటిసిపేటెడ్) ద్వారా 14 ఖాళీలు భర్తీ చేస్తారు.

పోస్టుల వివరాలు
1. సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్)- డైరెక్ట్ రిక్రూట్‌మెంట్(2024 సంవత్సరానికి): **31 పోస్టులు**
2. సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్)- బదిలీ ద్వారా భర్తీ(2024 సంవత్సరానికి): **15 పోస్టులు**
3. సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్)- బదిలీ ద్వారా భర్తీ(ఫ్యూచర్/యాంటిసిపేటెడ్)(2024, 2025 సంవత్సరాలకు): **90 పోస్టులు**
4. సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్)- బదిలీ ద్వారా భర్తీ(ఫ్యూచర్/యాంటిసిపేటెడ్)(2024, 2025 సంవత్సరాలకు): **14 పోస్టులు**

అర్హత: గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో బ్యాచిలర్స్ డిగ్రీ. మూడేళ్ల పాటు అడ్వకేట్ లేదా ప్లీడర్‌గా ప్రాక్టీస్ చేసి ఉండాలి. తెలంగాణ జ్యుడిషియల్ నియమ నిబంధనల ప్రకారం నిర్దేశించిన అర్హతలు కలిగి ఉండాలి.

వయోపరిమితి: అభ్యర్థులు కనిష్ఠంగా 23 ఏళ్ల నుంచి గరిష్ఠంగా 35 ఏళ్లు కలిగి ఉండాలి. ఆయా కేటగిరీ వర్గాల వారికి వయోసడలింపులు వర్తిస్తాయి.

జీతభత్యాలు: నెలకు జీతం రూ.77,840 నుంచి రూ.1,36,520 వరకు అందుకోవచ్చు.

ఎంపిక ప్రక్రియ: స్క్రీనింగ్ టెస్ట్ (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్), రాత పరీక్ష, వైవా-వాయిస్ టెస్ట్ తదితరాల ఆధారంగా ఎంపిక చేస్తారు.

దరఖాస్తు రుసుము: రూ.1000. ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.500

స్క్రీనింగ్ టెస్ట్ పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం

దరఖాస్తుకు చివరి తేదీ: మే 17

స్క్రీనింగ్ టెస్ట్ హాల్‌టికెట్ డౌన్‌లోడ్: జూన్ 8

స్క్రీనింగ్ పరీక్ష తేదీ(కంప్యూటర్ ఆధారిత పరీక్ష): 2024 జూన్ 16

వెబ్‌సైట్: https://tshc.gov.in/

జాబ్ కార్నర్

హెచ్‌యూఆర్‌ఎల్‌లో మేనేజర్లు, ఇంజనీర్లు

న్యూఢిల్లీలోని హిందూస్థాన్ అండ్ రసాయన్ లిమిటెడ్.. ఒప్పంద/రెగ్యులర్ ప్రాతిపదికన కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: **80**

పోస్టుల వివరాలు
1. మేనేజర్: **17 పోస్టులు**
2. ఇంజనీర్: **34 పోస్టులు**
3. ఆఫీసర్: **14 పోస్టులు**
4. మేనేజర్: **2 పోస్టులు**
5. చీఫ్ మేనేజర్: **2 పోస్టులు**
6. అసిస్టెంట్ మేనేజర్(కాంట్రాక్ట్): **7 పోస్టులు**
7. ఆఫీసర్(కాంట్రాక్ట్): **3 పోస్టులు**



విభాగాలు: కాంట్రాక్ట్స్ అండ్ మెటీరియల్స్, కెమికల్, మార్కెటింగ్, ఇన్‌స్ట్రుమెంటేషన్, సేఫ్టీ, ఫైనాన్స్, కార్పొరేట్ కమ్యూనికేషన్, హ్యూమన్ రిసోర్స్, లీగల్.

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, పీజీ డిప్లొమా, సీఏ/సీఎంఏ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

ఎంపిక ప్రక్రియ: స్క్రీనింగ్/రాత పరీక్షలు, ట్రేడ్/స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూలు తదితరాల ఆధారంగా

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మే 20

వెబ్‌సైట్: jobs.hurl.net.in/

లిటిల్స్



మీకు తెలుసా?


- అంటార్కిటికా, ఆస్ట్రేలియాలో కాకుండా మిగతా ప్రపంచంలో 285 రకాల ఉడుతలున్నాయి. కొన్ని చెట్లమీద, నేలమీద బతుకుతాయి. ఎగిరే ఉడుతలు కూడా ఉంటాయి.
- వెనక కాళ్లలోని డబుల్ జాయింట్ వల్ల ఇవి వేగంగా చెట్ల మీద పరిగెత్తగలవు. 20 ఫీట్లను సునాయసంగా ఎగరగలవు.
- తన తోటి ఉడుతలను వాసనతో ఎక్కడున్నా కనుక్కోగలవు. వీటి చూపు అద్భుతం.
- ఇవి చాలా తెలివైనవి ఇతర జంతువులను చూసి ఇట్టే నేర్చుకోగలవు.
- తన శరీరానికి 180 డిగ్రీల కోణం ఎగరగలవు.



- చలికాలం కోసం గింజలను దాచుకునే గుణం వీటికి ఉంది.
- తన శరీరం బరువు ఎంత ఉంటే అంత ఆహారాన్ని వారంలో తింటాయి.
- వీటి తోక స్పాంజిలా ఉంటుంది. అయితే చురుగ్గా కదిలేది దానివల్లే. వాన, గాలి, మంచునుంచి తోకతోనే రక్షించుకుంటుంది.
- ఉడుతలు 30 మీటర్ల పైనుంచి దూకినా ఏమీ కాదు. ఎందుకంటే వీటి బరువు తక్కువ. దీంతో పాటు గాలిలో తనకు తాను నియంత్రించుకుంటూ.. భూమ్యాకర్షణకు లోనుకాకుండా పడుతుంది. ఇందుకు ఉడుత శరీరమే కారణం. అందుకే కిందపడినా ఉడుతలు చనిపోవు.
- ఆకులు, ఎండు కొమ్మలతో గూళ్లు కట్టుకుంటాయి.
- ఉడుతలు బ్రతికి ఉన్నంత కాలం వాటి దంతాలు పెరుగుతూనే ఉంటాయి. ఈ దంతాలు 15 సెం.మీ.దాకా పెరుగుతాయి.





ఎంత మంది మనుషులు ఉన్నారు?




దారి కనుక్కోండి

సరైన నీడ ఏది?







7 తేడాలు గుర్తించండి

డైలీ సుడోకు - 293

	4					1		
8	6	7			4	5		
3	5	1		9	8	2		
		2		3			6	
		6	4		5	7		
	1			8		3		
		8	3	4		6	7	5
		5	2			8	3	4
		3					1	

సుడోకు - 292 సమాధానం

4	8	2	9	3	5	1	6	7
1	7	3	6	8	2	9	4	5
6	5	9	1	4	7	2	3	8
2	3	8	4	5	1	7	9	6
9	1	5	8	7	6	4	2	3
7	6	4	2	9	3	8	5	1
8	2	7	5	6	4	3	1	9
5	9	1	3	2	8	6	7	4
3	4	6	7	1	9	5	8	2

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.